88/2

భారతి

సాహిత్య మాసపత్రిక



సంపాదకుడు

శివలెంక శంభుప్రసాద్

జూలై 1958

సంపుటము 35 : : సంచిక 7

విడిపత్రిక వెల ఒక రూపాయి

విషయానుక్రమణిక

జూలై 1958

దీపాంగన

శ్రీ దాశరథి

దీపశిఖ పిల్చినది పురంధ్రీ లలాట
పట్టి దీర్చిన కుంకుమ బొట్టు వోలె,
దీప శిఖ పిల్చినది, చనుదెంచినాను
తనువు తనువెల్ల ఆజ్యపాత్రమ్ము వోలె

ఎరకలు వచ్చె నా యెడద కిప్పుడు, దీపకుమారికా భుజాం
బరమున తేలియాడెదను పాడెద, మంచులు పేరినట్టి ఈ
ధరణి జడత్వమూడ్చుటకు తాపము పెంచెద, వేడిలేని ఈ
పరిసరముల్ కవోష్ణరసవారిధిలో నెసలాడజేసెదఁ

నాకుఁ దీపశిఖాకుమారికకు ఈ నాడా! శతాబ్దాల ముం
దే కానుండెను పెండ్లి! కాని పవనద్వేషమ్ము దీపానకుఁ
నాకుఁ మధ్య నఖాతముల్ నిలిపె, నైనన్ దాని చేలాంచలం
బాకంపించె మదీయ శీర్షమున ప్రేమామోద సంవాహమై

శలభమ నైన నన్ శరభ సామజ సింహ బలంబులిచ్చి ది
వ్వెల దొరసాని పెంచినది, ప్రేముడితో ముడివేసి వాన గా
డ్పుల తొలిదాడినాడు నను బ్రోచిన, దెంతటి రాగబంధమో!
చలి యన లేదు దీపక భుజా భుజగీ పరిరంభణమ్మునన్

బందీయయ్యె జగమ్ము దీపకళికా ప్రత్యగ్ర బాహా యుగం
బందుఁ నా యెదవోలె, అంధ తమస వ్యాధూత కోకారి వ
న్నిందా బంధుర లోకమున్ విడచి మద్దీపాంగనా లింగ నా
నంద స్యందన మెక్కి రివ్వుమని పోనా స్వర్గమార్గమ్ములన్!

ప్రతి యింట నొక చిన్ని ప్రమిద వెల్గించిన
అవిరళస్నేహ రాజ్యాధిరాజ్ఞి,
ప్రతిగుండె నొక ప్రభాప్రతిమ నిర్మించిన
కల్పనా నల్ప శృంగార ధాత్రి
ప్రతి తోటలో నవప్రసవమై విచ్చిన
కాంతార కాంత వాసంత లక్ష్మి,
ప్రతి మానవీ ముఖాంబరమందు ప్రాకిన
గోరోచనా చంద్ర చారు మూర్తి,

దీపభామిని, ఆకాశదీప్త కీర్తి,
మంచు కరగించి, వేడికల్పించి, వాగ్వి
పంచి నవరించి వాయించి ప్రకృతి నెల్ల
మూర్ఛ తేరిచి చేతనాంబుధిని దేల్చె:

కాలిన రెక్కలకా పులుగుకై పడి నీపద కంజ సన్నిధిక
వ్రాలితి, నిన్ను మ్రింగుటకు వచ్చిన గాడుపు దుండగీనితో
అలముసేసి గెల్పుగొనునప్పుడు రెక్కలు కాలిపోయె నీ
జ్వాలలు సోకి; నీకొరకు ప్రాణములైన పణమ్ము వెట్టెదక

నీలోతేజము తగ్గిపోవునెడ నందింతున్ కవోష్ణాస్రమున్
తైలంబట్టుల—అశ్రుధారలను సంతప్తాజ్యధారం బలెన్,
జ్వాలా చేల విలోల తావక వపుర్వల్లీ విలాసంబుతో
భూలోకంబును పొంత మొక్కత్రుటి సమ్మోహింపగా జేతువే:

నన్ను స్నేహము చేసికొన్నావు నీవు
వెల్గుచున్నావు నామనః పీఠి పైన
ప్రతి రుధిర బిందువును సమర్పణ మొనర్చి
నిన్ను వెల్గించుటకు మరణింతు నేను:

దీపాంగన

నీ కేలా పరిచుంబితంబయిన నా స్నిగ్ధా ధరోష్ఠమ్ముపై
ప్రాకేళా కమ్మదనాలు ద్రాక్షరసమై, ప్రత్యగ్ర మాధ్వీకమై;
లోకాతీత సుఖమ్ము కూర్చినవి నీ రోచిష్ణు బాహాయుగ
ప్రాకారాంతర జృంభమాణ లికుచాభస్వర్ణ వక్షోజముల్

వెలుతురు మొగ్గవై బ్రతుకు వీథుల నూత్న పరిమళమ్ములన్
జిలికిన నీకుగాను విరచించితి గుండియ కొండమీద ది
వ్వెల రతనాలమేడ, పదవే అటనుందువుగాని, కోటి గుం
డెల వెలిగింప గల్గు రమణిన్ నిను గాడుపు పాలొనర్తునే

నీ నృతి జూచి లోకము ఖణిల్లను గజ్జెలతో నటింపగా
బూనెను, జారిపోయినది పో భవదంసగతాంబరాంచల
శ్రేణి, కటీపటంబు శిథిలీ కృతమయ్యె, వివస్త్రవైతివే
రాణి! రవీంద్రకల్పిత విలాసిని ఊర్వశివోలె, దీపికా!

నిను కౌగింటను గొన్న నా తనువు పోనేపోవుగానీ భవత్
తను తేజః పరిణాహ పింజరితమీ ధాత్రీతలంబెల్ల ఆ
త్మనుగా జేసి వసింతు సప్తజగతీ మధ్యమ్మునన్ దీప భా
మిని ప్రేమించిన దీప్తిమంతుడనుగా మిన్నెక్కి క్రీడించుచున్

హరవిలాసము: కుమారగిరి

శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి

శ్రీనాథుఁడు తన కృతులలో నేదియో యొక రీతిని ప్రసక్తిని గల్పించుకొని కర్ణాట రాజుల ప్రాభవము నభివర్ణించుచు వచ్చినాఁడు. ఏ ప్రబంధమునందే విష యమును వర్ణించినను నది చారిత్రక ప్రమాణము చే బలపడునదియే యగును. సమకాలిక కవిరచనముల వాని కుపోద్బలకములై నిలుచుచుండును. హరవిలాస కృతి భర్త కాంచీపుర వాసియైన యవచితిప్పయ సెట్టి. అతఁడు శ్రీనాథునకు బాల్యసఖుఁడు. కొండవీటి రెడ్డి రాజులతో వాణిజ్య సంబంధ మేర్పఱచుకొని, వైభవ ప్రాభవముల వ్యాపించి చక్కకెక్కినవాఁడు. కావున కొండవీటిలో పెదకోమటి వేముని సామ్రాజ్య మంత రించిన తరువాత, శ్రీనాథునకుఁ గృతిభర్తగా, శివ భక్తుఁడు, కుమారగిర్యధీశలబ్ధ రాజలాంఛనుఁడు, మహా విభవ సంపన్నుఁడు నగు అవచి తిప్పయ్యసెట్టి గాన వచ్చినాఁడు. ఈ విషయమును శ్రీనాథుఁడు హరవిలా సము కృత్యాదియం దిట్లు తెలిపియున్నాఁడు

వ. ‘‘త్రిపురాంతక దేవ దివ్య శ్రీపాద పద్మారాధ కుండును, ఉరీకృత నిఖిల భూభుజాండుండును, పతిత త్యాగ ధ్వజాంకుండును, వినిర్మల కులశీలుండును, గవి జన స్తోత్రపాత్రుండును నగుచుఁ, జంబూ ద్వీప భూ భువనమండలి మకుట మండనాయమానంబగు కొండ వీడుపురంబు రాజధానిగాఁ గీర్తిలతాధిష్ఠితాష్టాదశ ద్వీపాంతరంబులకుఁ గోమటి కుమారగిరి వసంత నృపాలుండలన సాంబ్రాణికా ఛత్ర చామర తురంగ భద్రదంతావళాది రాజ్య చిహ్నములు వడసి, యమ్మహారాజునకుఁ బ్రతివత్స రంబును వసంతోత్సవంబులకుం దగిన కస్తూరి కుంకుమ ఘనసార సంకుమద హిమాంబు కాలాగరు గంధసార ప్రధానంబులగు సుగంధ ద్రవ్యంబు లొసఁగూర్చియు, చీని సింహళ తవాయి హురుముంజి జోణంగి ప్రభృతి నానా ద్వీప నగరా కరంబులకు ధనకనక వస్తువాహన మాణిక్య గాణిక్యం బులు తెప్పించియుఁ, గవి గమకి వాది వాగ్మిక వైతాళి కాదులకు నర్థిజనంబులకు నర్థంబులు గుప్పించియు, దిగంతపద ముదాకాంతపద గంధేభాంతపద సదాచారాంతపద భువన విఖ్యాతి గైకొను నవచితిప్ప ప్రభుండు’’

ఈ వర్ణనమున ముక్కెన్నియో విషయములు విశ దములగుచున్నవి. అవచి తిప్పయ యనునతఁడు కోమటి వారఁగు కవిజన కల్పకము. ఇతనివలన మొదటి విష యము ఆ వైశ్య కొండవీటి పాలకుఁడైన వసంతరాజ బిరుదాంకితుఁడగు కుమారగిరిరెడ్డి రాజచిహ్నముల బడసిన వైటి కిరాటుఁడని తెలియవచ్చుచున్నది. కుమారగిరి ప్రతివత్సరము వసంతోత్సవములను జేయు చుండెడివాఁడనియు, ఆ యుత్సవములకు వలయు కస్తూరీ కర్పూర గంధసారాది సుగంధ ద్రవ్యములను ద్వీపాంతరములనుండి రావించి, యొసఁగూర్చు చుండెడివాఁడనియు, తిమ్మలకు మగ కుమారగిరితో నవచి తిప్పయకు వ్యాపారిక సంబంధము ఘనిష్ఠ మయ్యెననియు, ఆ నాఁటి యాంధ్రుల నౌకా వ్యాపారము చీని సింహళాది ద్వీపాంతరములతోఁ గొనసాగు చుండెననియు విదితమగుచున్నది. అవచి తిప్పయ కవిప్రియుఁడనియు నర్థిజనుల కర్థములు గుప్పించువాఁడనియుఁ దెలియుచున్నది.

అవచితిప్పయసెట్టి కుమారగిరి కెట్టి ప్రతి వత్సర వసంతోత్సవముల కే యే ద్వీపములనుండి యే యే సుగంధ ద్రవ్యములను గొనివచ్చుచుండెడివాఁడో, ఆ నాఁడే యే యోడలు నౌకా వ్యాపారమునందుప యోగపడుచుండెడివో వానినీ కృత్యాదియందే శ్రీనా థుఁడు తెలిపియున్నాఁడు

సీ. పంజారఁ గర్పూర పాదపంబులఁ దెచ్చె
జలనొంగి బంగారు మొలకఁ దెచ్చె
సింహళంబున గజసింధురంబులఁ దెచ్చె
హురుమంజి బలు జాతి హరుల దెచ్చె
గోవ సంశుద్ధ ఘటిక మద ద్రవము దెచ్చె
యాంపఁ గట్టాణి ముత్యాల దెచ్చె
పోటఁ గస్తూరికా పుట కోశముల దెచ్చెఁ
జీనిఁ జీనాంబర శ్రేణిఁ దెచ్చె

జగద గోపాల రాయ వేశ్యా భుజంగ
మల్లికార్జున భూదాన పరశురామ
కొమరగిరి రాజదేవేంద్రు కూర్మిహితుఁడు
రాగ తెగసెట్టి దేవణా చామిసెట్టి

హర. 1-26

మ. కరుణా చీనిచాయి గోవ రమణా
స్థానంబులం జంవరా
గల కర్పూర హిమాంబు కుంకుమ రజః
కస్తూరికా ద్రవ్యముల్
శిరధిం గప్పలి తోడ నల్లరికా
పయ్యన్న దెప్పించు నీ
ర్పరి దేశ వైశ్య కులోత్తముం డవచి తి
ప్పం డిల్పుఁ దే యుమ్మహిన్

హర 1-28

దీనిఁబట్టి అవచి తిప్పయసెట్టి తన పోవకలతో ద్వీపాంతరముల నుండి బహు మూల్య వస్తువులను దెప్పించి, వానిని గొంపోవుట, విక్రయించుట, కుమారగిరిరెడ్డికిష్టుఁడై కూర్మిహితుఁడై వర్తకుఁడై యుండెనని తెలియుచున్నది. అవచి తిప్పయ వంశము వారికి వ్యాపారిక సంబంధ మీ కొమరగిరి నాఁటికే గాక తత్పూర్వమునందు అవచిసెట్టికి, కుమారగిరి రెడ్డి తాత యగు ప్రోలయ వేముని నాఁడుకూడఁ గలదని యీక్రింది పద్యము తెలుపుచున్నది

క. శ్రీ పర్వతి సోపాన
స్థాపకుఁడగు రెడ్డివేము జగతీపతికిన్
బ్రాపైన యవచి దేవణి
యాపావని కిలిసి చెట్టి వభ్యుదయముతోన్

హర 1-18

ప్రోలయ వేముని ప్రశస్తి విధానము శ్రీశైలమునుండి కృష్ణానదికి సోపానములు గట్టించుట. రెడ్డిరాజుల శిలాశాసనములలో ప్రోలయ వేముని పాతాళగంగకు సోపానములు నిర్మింపఁజేయుట ప్రధానముగ నిరూపింపఁబడినది. తన్నిదర్శకమైన యీ క్రింది శ్లోకము పెక్కుశాసనములలోఁ గానవచ్చుచున్నది.

శ్లో. సోపానాని కృతాని యేన కృతినా
పాతాళ గంగాతటే
శ్రీశైలస్య మహీశమౌళిమణినా
కాశ్యైక చిత్రంపునః
సోపానాని ధరన్తి
మేరుశిఖరారోహాయ నాకౌకసాం
సోపానో త్రిదశాంగనా జన
మహో పాదాధిరోహాయ చ ।

శ్రీశైలవాసి మల్లికార్జునదేవుని సాన్నిధ్యముగఁ బ్రవహించు కృష్ణానదికి పాతాళగంగ యని పేరు. శ్రీశైలమునుండి పాతాళగంగా ప్రవాహమునకు ప్రోలయవేముఁడు సోపానములు నిర్మింపఁజేసెను గాన, తద్వారమునఁ బాతాళగంగలో స్నానము చేయువారికి నా సోపానములే స్వర్గారోహణమునకు సోపానము లగుచున్నవని యీ శ్లోక భావము. ఈ వేముని ప్రధానపదానము శ్రీనాథుఁడు పొగడించినాఁడు. మఱియు నీపద్యమునందు యవచిసెట్టి ప్రోలయ వేమునికి ప్రాపుగ నుండెనని తెలియవచ్చుచున్నది. అవచి తిప్పయ వంశమువారు సముద్ర నౌకావ్యాపారమున ప్రఖ్యాతిఁ జెంది, నీలాగ గనమూల్యంచినవారు. అనాఁడు ఆంధ్రదేశమునందలి రేవుపట్టణములలో ముకుశ్పురము (మోటుపల్లి — గుంటూరుజిల్లా బాపట్లకు సమీపమున నున్నది.) ప్రసిద్ధమైనది. దానిమీఁద నధికారము సన్నిహితుఁడైన రెడ్డిరాజుల కేర్పడియుండినది. ప్రోలయ వేముఁడు తన తమ్ముఁడైన మల్లారెడ్డిచే ముకుశ్పురమును వశము చేసికొనెననియు, తిమ్మాలమున గొంత యాదాయము లభించుచుండెడిదనియు వారి వంశములోని యీ క్రిందిపద్యము తెలుపుచున్నది

శా. బాహాదర్పమునం బ్రదీప ధరణీ
పాలాశనీంద్రోలి యా
త్మాపాదుఁడగు మోటుపల్లిఁ గొని స
ప్తద్వీప సద్వస్తు సం
దోహంబుం దవలిచ్చి తెచ్చిరి పయ
గ్రం బ్రీతిఁ గావించుచుం
మాహాత్మ్యంబు వహించె మల్లరధి నీ
నాథుండు గాఢోద్ధతిన్.

—హరి 687.

దీనినిబట్టి ప్రోలయ వేమునినాఁడు మోటుపల్లి నుండి ద్వీపాంతర వ్యాపారము సాగుచుండెననియు, తదధికారము అద్దంకి ప్రభువుల వశమందుండెననియు, తెలియవచ్చుచున్నది. ప్రోలయ వేముని తరువాత

1. చూ. రెడ్డిసంచిక - అనుపర్తి శాసనము.

నా రాజ్యము సేసిన అనవోతారెడ్డి మోటుపల్లి రేవు నుండి ద్వీపాంతర వ్యాపారము సుకరముగ సాగించుటకు ద్వీపాంతరములనుండి వచ్చెడి బహుమూల్యవస్తువులపై సుంకములు తగ్గించియు, నౌకావ్యాపారులకు వసతులు కల్పించియు, వ్యాపారానుకూల్యములను గలిగించు శిలాశాసన స్తంభమొకటి వెలయించియున్నాడు 2 వీరిమూలముగ అనవోతుని తరువాత కొండవీటి రాజ్య పాలకుడైన కుమారగిరితో పాటు నౌకావ్యాపారియగు అవచి తిప్పయ్యకు ఘనిష్ఠ సంబంధ మేర్పడి తిప్పయ మాన ప్రభుడై కోటలలో మేటియగుచుండి యను మూహింపబడును తిప్పయ్య కొండవీటి సుగంధ భాండాగారాధ్యక్షుడై, రాజవైద్య సముపేతుడై యుండెననియు, అట్టి వైభవము కుమారగిరి వసంతే ఒప్పించెననియు, శ్రీనాథుని యీ క్రింది హరవిలా సావతారికములు తెల్పుచున్నవి

సీ కొమరగిరి వసంత
గమకస్త్రీ గంధసార కస్తూరి కుం
కుమ కర్పూర హిమాంబు
ప్రముదంబిచ్చి బహు సుగంధి శాల్యన్నము

—హర 1-30

చ కొమరగిరి క్షమా రమణ
కుంజర చాగ వసంత వైభవ
క్రమ సముపార్జిత శ్రీ నవ
గంధ హిమాంబు కురంగనాభి కుం
కుమ ఘనసార పంకిల ద
కుంభ మనోహర గంధశాలికా
పమదయ సార్వభౌమ శివ
సంఘ మనోరథ కల్పభూరుహా!

—హర 4-108

క. శ్రీ కుమారగిరి శైల,
శ్యామల వపుః చరిత్ర శౌర్యరతి విభవా!

—హర 5-1

శా. వీరకుమారగిరర్ధిగాన లక్ష్మీభోగ భాగోచిత!

—హర 6-59

ఈ యుదాహృతులనుబట్టి కొండవీటి కొమరగిరి నృపతి యవచి పాలన నవరసమున వసంతోత్సవములు బహు వైభవముతో జరుగుచుండెననియు, వానికి వలయు కర్పూర కస్తూరి హిమాంబు పంకమద ఘన సార కుంకుమాది బహుమూల్య సుగంధద్రవ్యములు సుగంధశాలలో నిల్వయుంచెననియు, తన్సుగంధ భాండాగారాధ్యక్షుడైన యవచితిప్పయ శెట్టియుండె ననియు, తిప్పయ్య లనున వచితిప్పయ రాజభోగము లను భవించుచుండెడివాఁ డనియుఁ దెల్లముచున్నది. ద్వీపాంతరాగతములై రాజభోగయోగ్యమైన రత్న వికసుమల నెరిఁగి తారెదర వస్తువుల విక్రయించుచుండెడి వాఁడని ఈ క్రింది పద్యమును బట్టి యూహింపవచ్చును

సీ పంచపాండ్య ఢిల్లి రాఘాది పట్టణముల
సౌరభములు మూలఁ దాల్చు రత్నాంకురంబు
అవచి త్రిపురాంత కాదిత్యానపాత్ర
సింహళద్వీప ముంపెల క్షేత్రజములు

—హర 1-19

అవచి తిప్పయ శ్రేష్ఠుడైన వాఁడు కుమార గిరి నెలవు వసంతోత్సవములు గాంచి మిక్కిలి సాను కూల మిక్కుటిగ నెయ్యరౌసుచుండెడివాఁడట

చ హరిహర రాయ ఫిరోజ స
హో సురధాణ గజాదిపాల ధూ
వరుల విజ్రవభోగ ముఖ్య
వస్తువసేయఁ గుమార గిర్యధి
శ్వరుని వసంతవైభవము
పర్వము నొక్క పె నిర్వహించు మా
తిరుమలనాథ సెట్టికిని
ధీగుణధటి శిక్యఁ ఛీఁ సెఁగన్

—హర 1-24

ఈ తీరుగ శ్రీనాథుని హరవిలాసమున నవచి తిప్పయ వ్యాపార వైభవములను, తిప్పయ్యముఖముగఁ గుమారగిరి వసంత నృపాలుని విభవము నభివర్ణించి నను కట్టె పదు సేనత కెట్టి యుండిరి యాంధ్రుల ద్వీపాంతర నౌకా వ్యాపారమునకొక సమగ్ర స్వరూప చిత్రము చేసియున్నాఁడు శ్రీనాథుఁడే యంతకుమును వివరింపఁ జేఁబట్టినను తిప్పయ్య స్వరూపమును చిత్రించుటయే యాతనికిఁ బరిపాటి గావున, ఆనాఁటి తెలుఁగు వ్యాపారుల యోడలే యే ద్వీపములనుండి యే యే వస్తువులఁగొని తెచ్చుచుండెడివో, వాని వివరమెట్లు జరుగుచుండెడిదియో స్పష్టముగఁ దెలిపినాఁడు ప్రబంధములయందు చారిత్రకాంశములు

2. మా అనవోతరెడ్డి మోటుపల్లి శాసనము S I I X Vol X

సువ్యక్తము చేయుటలో శ్రీనాథుని కొక ప్రత్యేకత యున్నది. అది యీ హరవిలాస కృత్యాదిలో సహాప్రముఖముల భాసిల్లినది.

కుమారగిరి తండ్రియగు అనపోతారెడ్డి మహావీరుఁడు పరమశివభక్తుఁడు, అద్భుతాకారుఁడని యాతని శాసనములవలనఁ దెలియుచున్నది. అతని కాలము ఇరుగు పొరుగులనున్న విజయనగరము, రాచకొండ, దేవరకొండ రాజధానులు గాఁగల వెలమరాజుల తోడను మహమ్మదీయుల తోడను యుద్ధములు చేసి విజయములు సాధించుటతోడనే కాలము గడచి పోయినది. అతని తరువాత వాని తమ్ముఁడైన అనవేమారెడ్డి మహావీరుఁడై విజయములు సాధించుచు, పరమధార్మికుఁడై యగ్రహారము లొసఁగుచుఁ గొండవీటి రాజ్యమును గొంతకాలము పాలించెను. అనవేమ తరువాత కుమారగిరి రాజ్యపాలకుఁ డయ్యెను. ఇతఁడు తండ్రి మహావీరుఁడై విజయములు సాధించిన శౌర్యాన్నము లేనివాఁడు గావచ్చును. విద్యావినోదియై కళాప్రియుఁడై ధార్మికుఁడై గ్రంథ రచనయందును వసంతోత్సవ నవాభినయ నర్తనములందును మనస్సుగల వాఁడై విరాళిమయముగఁ గాలము గడుపుచుండెనని తెలియవచ్చుచున్నది. జీవితమున యుద్ధావసరములు లేవగుటచే ప్రభువు ఉత్సవ దృశ్యోత్సవములు కళా వినోదముల కాలము కుమారగిరికి ప్రియ విద్యానవ విధి యగుచుండెను. ఆ ఎరి యుండియు వానిని పోషించి భక్తి స్నేహపాత్రుఁడు మహావీరుఁడు నగు కాటయ వేమఁడు నిర్వహించుచుండెనువాఁడు. అందువలన రాజ్యభారమంతయుఁ గాటయ వేమునిపైఁ బెట్టి కుమారగిరి మనోహర వసంతోత్సవములతోడను, అభినవాభినయ ప్రవర్తనములతోడను ఎంతో నాట్యనయములతోడను గాలము నానందముతో గడుపుచుండెడి వాఁడు. ఈ విషయమును కాటయ వేమఁడు మాళవికాగ్నిమిత్ర వ్యాఖ్యా ప్రారంభమునందిట్లు వాకొనియున్నాఁడు.

శ్లో॥ భాగ్యం నాను సమగ్ర మీదృశమతి

స్నేహైకపాత్రింయత్

వీరం కాటయవేమ మూర్తి రిపు వ్యాంకే

నియుజ్య స్వయమ్

నిత్యం నర్తకి నర్తనై రభినవైః కాంతై

ర్వసంతోత్సవైః

సంతానాభ్యుదయైః కుమారగిరి

భూపాలో నృపాలో త్తమః

యుద్ధములం గడ్డకుడైన శ్రీకుమారగిరులకు ధ్యానము చేయుటకై, స్నేహపాత్రుఁడును బావమఱఁదియగు కాటయ వేముని నియోగించి, తాను నిత్యము నవ ధీనయముల తోడను వసంతోత్సవ నర్తనములతోడను, సంతానాభ్యుదయముతోడను గానందించు భాగ్యము కుమారగిరికి సమగ్రముగఁ గలిగెనని యీ శ్లోక భావము. కుమారగిరి వసంతోత్సవము రెండెడిభవముతో జరిగెడిదో యా విషయమును శ్రీనాథుఁడు హరవిలాసమునఁ దెలిపియే యున్నాఁడు. అభినయ ప్రదర్శనములతోఁ గాలముగడుపు తీరెట్టిదో దానిని కాటయ వేమఁడు తాను రచించిన అభిజ్ఞాన శాకుంతల వ్యాఖ్యానమున కుమారగిరి రాజు ప్రారంభమునం దిట్లు వివరించినాఁడు.

శ్లో॥ జయతి మహీయా లోకోత్తరః కుమారగిరి ప్రభోః

వదని లకుమాదేవీ మన్మథ శ్రీకర వశ్యక్రియా,

నవనుభినయం నాట్యగ్రాహం తనోతి సహ్యప్రథా

వితరతి చహారా నర్తావి ప్రజ్ఞాసు సహస్రకః

—అభి శకు - 4 శ్లో॥

కుమారగిరి ప్రభువు సభలో లకుమాదేవి యను నర్తకీ ప్రియప్రియురాలగు లకుమాదేవియను లాస్య కత్తె, నాట్యార్థములను దెలుపఁగల నాట్యకర్తనములను ప్రదర్శించి ప్రశస్త్యముగాంచు చుండుట, నర్తకీగ నభినయాదులను జేయఁగల ఘనము లిచ్చుచుండుట, ఆమె యాపాత్యల యాశ్రితగా నుండుటచేఁ గొమరగిరి నృపాల మహియు లోకోత్తమ వినిర్లుచుండెనని భావము. కుమారగిరి వసంతరాజ బిరుదాంకితుఁడై వసంతరాజీయమను నాట్యశాస్త్ర గ్రంథమును రచించెను. దానిలో భరతాదుల గ్రంథములందు విలక్షణముగఁ గొన్ని విషయములు అతిగూర్పఁబడినవి. అట్టి విషయములకు నాట్యాభినయము ప్రదర్శించుట కైలకుమాదేవి యుపయోగపడుచుండెడిదిగాఁ దెలియవచ్చుచున్నది. కుమారగిరి వసంతరాజీయమను నాట్య శాస్త్ర గ్రంథమును రచించినట్లు కాటయ వేముని నోటనే మనకుఁ దెలియవచ్చుచున్నది.

శ్లో॥ మునీనాం భరతాదీనాం భోజాదీనాంచ

భూ భుజామ్

శాస్త్రాణి సమ్యగాలోచ్య నాట్యవేదార్థ వేదినామ్
ప్రోక్తం వసంతరాజేన కుమారగిరి భూభుజా
నామ్నా వసంతరాజీయం నాట్యశాస్త్రం
యథాస్థితమ్
శ్రోత్రైక పాత్రైర మారేణ వర్ణ్యతే వేమ లక్షణమ్
కవితా మాత్రేణా మంత్రి కాటయభూప కుమారకః
పాయం వేమవిభుః కుమారగిరిరాజాజ్ఞాని
యుక్తః కృతి
నాట్యానాం త్రితయం కృతం కృతధియా
శ్రీకాళిదాసేన యత్,
తస్యోద్దిష్ట రహస్య వస్తు రసికైః కామంగలాభే
వ్వ్యయమ్
వ్యాఖ్యార్థం కురుతే కుమారగిరి రాజీయాఖ్య
మన్వైకహితమ్
అభి. శకు. పీఠి శ్లో—16, 17, 18, 19

కుమారగిరి భూపాలుఁడు భరతకోహలాదుల నాట్యశాస్త్ర గ్రంథములను బాగుగ పరిశీలించి, 'వసంతరాజీయము' అను పేరఁ బ్రసిద్ధమైన నాట్యశాస్త్ర గ్రంథమును రచించెను. వసంతరాజీయోక్త పద్ధతిని నాట్యలక్షణ సమన్వయము సేయుమని కుమారగిరి మంత్రియైన కాటయవేముఁడు కాళిదాసు రచించిన శాకుంతలాది నాటకత్రయమునకు, అతని నియోగమును బాటించి, కుమారగిరికిఁ బ్రీతిగ 'కుమారగిరి రాజీయ'మను పేర వ్యాఖ్యాన త్రయమును రచించెను. కుమారగిరి నాట్యశాస్త్ర రచయిత యగుటచే, ముందుగఁ దద్గ్రంథస్థ విషయములను కాటయవేముని వ్యాఖ్యానములందు వినియోగింపఁ జేసెను. కాటయవేముఁడును తాను రచించిన కాళిదాసీయ విరచిత రూపకత్రయ వ్యాఖ్యానములలో, భరతాదుల లక్షణములకు మీరిన విషయము తెలిపినయెడల వానిని సమన్వయించునపుడు వసంతరాజీయోదాహృతులను గైకొనెను. తత్కాలముగ వసంతరాజీయ విషయమే వ్యాఖ్యానములందుఁ గొలఁది తావులందుమాత్రమే కానవచ్చును. అన్నచోట మాత్రము లక్షణము పట్టి స్పష్టపరచుట విశేషదిగా నున్నది. ఆ విషయమును బట్టి యుక్తమై తోచును. నాట్యశాస్త్రము ప్రధానముగ నభినయ విషయమును తెలుపును. తదుపాధి నడు కాలమున నిత్యనిర్వహణముఁ గాంచినపుడుగాని యందలి లాభములు తెలియఁ జేరవు. తన్నిర్వహణమునకే ఉపయోగపడు నాట్యార్థములకు నవాభినయములు ప్రదర్శించు నాస్థాన లాస్యకత్తెయగు కుమారగిరి స్వయముగ నాట్యశాస్త్ర గ్రంథకర్తయగుటచే నభినయ రీతి ప్రదర్శనములతో నానందించుటలో నాశ్చర్యమేమి యున్నది.

రాజ్య శ్రీత్రిగా రాజ్యపాలనమునకు తప్పిన నాఁడు గావింపవలసిన శ్రమవిగ్రహము అనవి నారతినుండు రాజ్యపాలకుఁడైన యనవేమారెడ్డియు కావించియున్నాఁడు కాఁబట్టియున్నందునఁ గాటయవేముని వినియోగించినాఁడు కుమారగిరి. కావున నీతని కార్యము విలాసముగలలో నే గాని సమరరంగమునఁ గానరదయ్యెను కావునఁ గుమారగిరి మహారాజయుఁ గలాప్రియుఁడు అత్యంత వినోదయు యానందముతోఁ గాలము గడుపుచుండెను. వాసెను విషయము కుమారగిరి పేరిట దానము చేయించిన అనపర్తి దానశాసనమున స్పష్టముగఁ దెలియుచున్నది.

శ్లో॥ అనవ్నతో క్షితి పాంబుకా శా
కుమారగిర్యాఖ్య నృపాలచంద్రః,
అఖండ విభ్రాజతి మంజుల శ్రీః
ప్రియాప మం ప్రాదుర భూ ర్లలామ్
వసంతకేలా సు తిరా వధూనాం
కర్పూరఖండైః కృత మండన శ్రీః
కుమారగిర్యాఖ్య వసంతరాజః
కీర్తి ప్రతాపాభరణోవిభాతి

అయ్య న్నతోతి భూపాలుఁడెవు సమ్రుద్రముకంగు కుమారగిరి నృపాలుఁడెను చంద్రుఁడు, అఖండ మంజుల విభవములవాఁడై కాంతుఁడై లక్ష్మీ సేవకుఁడై యావిర్భవించెను. దీనిని బట్టి కుమారగిరి అఖండ భూమండలుఁడు కళాకాంతుఁడు, భాగ్యసంపన్నుఁడు నై యుండెనని తెలియుచున్నది. వసంతరాజు విలాసాంకితుఁడైన కుమారగిరి వసంత కేళలో కర్పూరఖండములచే తిరాను వధూ ముఖముల నలంకరించు చుండెడి వాఁడనుటచే, నీతని నాఁడు వసంతోత్సవములు సుగంధ వస్తు వినియోగముతో మహావిభవముంగాఁ జరుగుచుండెనని తెలియుచున్నది. ఈతనికిఁ గీర్తి ప్రతాపములు ఆభరణములనుటచేఁ బ్రతాప మలంకార మాత్రమే యనుట విదితము. ఆవిషయమునకే క్రింది శ్లోకములు ప్రోద్బలకములు.

శ్లో॥ పుత్రః ప్రాదురభూత్తస్య కుమారగిరి భూపతేః
అన్నవోత ఇతి ఖ్యాతః స్వపితామహవిక్రమః॥
తం బాల మంక మారోప్య కుమారగిరి భూపతిః
దాక్షారామే కులాదాన ముక్త్వా దదిరాటు కాన్॥
అథ తస్మై కుమారాయ యౌవరాజ్య విభూషితే
కేళం దిగ్విజయాక్రాంతం దాతుకామ
స్వభూపతిః॥

చతుర్విధోపాయ వశ ప్రవీణం
సామ్రాజ్య నిర్వాహ మహాప్రభావం
స్వస్యః పతిం కాటయ వేమ భూపం
రాజా దదానీ దదిరాటు కేశ.
ఉదీచ్యా దాక్షిణాత్యాశ్చ ప్రతీచ్యాశ్చ మహీశ్వరాః
ఆచాంతి సదా సేద్రితి మహ్యద్రిరతి రాటుకాన్॥
తస్యాద్వింహాద్రి పర్యంత ప్రాచ్యదేశమహీశ్వరాః
జేతవ్యాస్త న్మహీపాలా వసుధా జయ లీలయా॥

ఆ కుమారగిరి భూపాలునకు అన్నవోతుఁడను కుమారుఁ డుదయించెను. ఆ కుమారుఁడు తాతయగు అన్నవోతునితో సమానము పరాక్రమము గలవాఁడై యుండెను. ఆ బాలు నొకనాఁ డంకమునఁ జేర్చి కుమారగిరి దక్షారామమునం దతికౌతుకముతో గుణ పుష్పదానము గావించెను. పిమ్మట నాకుమారునకు యౌవరాజ్యమున పట్టాభిషేకము చేసి, దిగ్విజయముచే నాక్రమించిన కోటదేశము నతనికిఁ బలపెట్టి, సామదానాది చతుర్విధోపాయ నిపుణుఁడును, సామ్రాజ్య నిర్వహణ దక్షుఁడును, తనసోదరీ భర్తయు నగు కాటయవేముని గౌరవించి ప్రేమ పూర్వకముగ నిట్లనెను "ఉత్తర దక్షిణ పశ్చిమ దిక్కులందున్న భూపాలకులు మనతో నెల్లప్పుడు మైత్రి నాచరించుచున్నారు. సింహాచల వింధ్య పర్వతములందున్న తూర్పునాఁటి భూపాలురే మనకు జయింపవలసినవారుగా నున్నారు. కావున నీవిప్పుడు పోలగా జయింపుము" ఈ ప్రసంగముచే నీతి చతురుఁడు సామ్రాజ్యనిర్వహణ దక్షుఁడును విజయసాహసుఁడును కాటయవేముఁ డేయనియు కుమారగిరి ఎంతధార్మికుఁడై కేవల రాజ్యపాలకుఁడు మాత్రమే యనియు తెలియుచున్నది.

శ్లో॥ తత స్త్సైల పురా త్తస్య కుమారగిరి భూపతేః
రమ్యం రాజమహేంద్రాఖ్య నగరీం ప్రత్య పద్యత॥
తిష్ఠగర్భం గిరి యథాత్యం ప్రాకారం తేన భూపతిం
ఆస్తే శ్రీ గోపికా ధీశ స్స్వక బ్రహ్మ ప్రతిష్ఠితః॥
ఇత్థం ప్రభాకోదయ భాసమానం
తం గోపికా నాథ మహేశ దేవం

మహామతిః కాటయ వేమ శౌరి
ర్జయ ప్రతిష్ఠైక మనసా ప్రణమ్య॥
అస్మి న్నిగ్రజయే కర్తవ్యం గ్రామ మహత్యాగ్రహం విభో
దాస్యామీతి ప్రతిశ్రుత్య పత్రాణాం నైధనః॥
ప్రాతిష్ఠత ప్రాచ్య ప్రతీచ్య దేశం॥
తతో వింధ్యాద్రి సింహాద్రి మధ్యవర్తి మహీశ్వరాన్
జిత్వా కీర్తిర్దురేషు నియుజ్య స్వాధికారిణః॥

అటుపిమ్మటఁ గాటయవేముఁడు కొండవీటి నుండి కుమారగిరి యాధికారమునందున్న రాజమహేంద్రవరమునకుఁ దరలివచ్చి ఆ పురమున ప్రాకారాంతరాంతర్భూతుఁడై మహాబ్రహ్మ ప్రతిష్ఠితుఁడైన గోపాలదేవుని పూజించి విజయము లభించుటకై నమస్కరించి, "ఓ దేవా! నాఁటి జయము లభించిన నీకు మహావైభవముగ నున్నదైన గ్రామము నర్పింతునని మ్రొక్కుకొని, దిగ్విజయమున ప్రయాణాభేరి మ్రోగించుచు తూర్పునాఁడు జయించుటకు బయలుదేరెను. ఆ సైన్యముతో సింహాద్రి వింధ్యాద్రి మధ్య నుండు మహీపాలకులను జయించి, జయించిన దేశములందుఁ దనవారిని సచివులుగా నియోగించి మరలివచ్చెను.

శ్లో॥ తతో నిజ భుజా బల మహా విజయ హేతవే
శ్రీమహాచల పుష్కరం పతిం పతితే॥
రమ్య రాజమహేంద్రాఖ్య పురీవర్తి నివాసినే
శ్రీమదో పాలదేవ యశ శ్వతైశ్వర్య దాయినే॥
కుమారగిరి భూభర్తు స్సు తేన రవి తేజసా
అన్నవోత కుమారేణ సామ్రాజ్య భవిత శ్రియా॥
కుల్యభాగ పటీతీరే గ్రామ ముత్తమ ప్రథితం
సోమం కాటయ వేమాంక ప్రాదాప మదుదారధీః॥
శాకాబ్దే క్షేత్రచంద్రజ్యేన శేమితే మాసి వైశాఖ సంజ్ఞే
సప్తమ్యాం శుక్లపక్షే కుమారగిరి విభోసూను తం ప్ర
ప్రతాపః
గ్రామం శ్రీ యన్నవోత ప్రథమ రమ పతిని ప్రాఘ
నామాభిరామం
ప్రాదా దాచంద్ర తారం నిజ విజయ కృతే గోపికా
ధీశ్వరాయ॥

తరువాత కాటయ వేముఁడు తన భుజబలలబ్ధ విజయమునకుఁ గారణభూతుఁడై రాజమహేంద్రవరమందున్న గోపాలదేవునకు, కుమారగిరి కుమారుఁడైన కుమారాన్నవోతునిచే కుల్య భాగాపటీతీరమున మహావిభవ సంపన్నమైన గ్రామమును దానము చేయించెను. శ.సం.౧౩౧౨ క్రీ. శ. 1890 వైశాఖ శుద్ధ సప్తమినాఁడు అన్నవోత ప్రభువు గోపాలదేవునకు తనకు విజయము కలుగుటచే

దానికి అనుబంధమైన యొక్క పేరుగల గ్రామమును గూర ముగా విచ్చెను. 'అనపోతపురము' అనబరగెడు దేవాలయ తుల్యభాగా నదితీరమునం దీ తీరమునం దీ గ్రామము మహోదార సంపన్నమైనది ఈ శాసనము కుడిని 'కొమరగిరి వ్రాలు' అని కలదు ఈ శాసనదానమునకు సంబంధించినంత మట్టుకు మిడటి వాడు గ్రామ మిచ్చెదనని ప్రమొక్కకొనిన కాటయ వేముడు. తండ్రిగారు దానముచేసిన కుమారుని పోతుడు పూనికొని అనుమతించిన కుమారగిరి కాని యీ శాసనము కుమారగిరిని గూర్చిన సత్యచరి త్రాంశముల కిన్నిటితో నిక్కముగా చేసినవి

చారిత్రకాంశము లీతీరుగా కుమారగిరి చరిత్ర మును వివరించుచుండగ కొందఱు విమర్శకులు "కుమార గిరి విలాసియై లకుమా సంగతమున రాజకార్యముల మఱ గించి, శాస్త్ర ప్రసంగములతోడను వసంతోత్సవ ములతోడను కాలము గడుపుచుండెనె గాదె వెనుక, తన్మూలముగ రాజమహేంద్రవర రాజ్యము కాటయ వేమునకు నిచ్చివేసెనని యూహించుచున్నారు దానికి ప్రమాణముగా "జయతి మహీమాన్ గోత్రా తీతః" ఇత్యాది శ్లోకమున "ప్రియా సద్మ శ్రీవిహారా" అను పాఠము సంగ్రహించియున్నారు వసంతోత్సవము లతి వైభవముతో జరుపుచున్నదని విలాసజీవితమునకు సంబంధించినదిగా కాని యుటూహించుచు యెరిగాగు కుమారగిరి ప్రభువు నాటకశాలలో లకుమ యను లాస్య కత్తె యుండెనని తెలియవచ్చు మనుకుల్యులు కాటయవేముడు అతనితోపాటు నేర్పాటును స్రవ్రాణి కము అల్లిలను పనుమాట వొదలిన్న గాని గాగు లక్ష్మీ కృష్ణ తిమ్మకము 'లకుమ' యను కలము అమె 'ప్రియా సద్మశ్రీ' యై సత్యమే, అనబడు మామె పేరునకు సరిపడును మరియు నామె దక్షినాసున్ అయినపుడే యూదక బృందమునకు కేళికాలండిక ధనము నిచ్చుట పొసగును అమె యూర్థాన లాస్యకత్తె నాట్యాదులకు నవాభినయము ప్రదర్శించునదియు అమె భోగినియే యైనచో కుమారావ్రహిని స్వపితా మహాకులక వి శ్రమునిగా వెంకటరాయల చేయించెద అని ఏర్పడిన కాటయ వేముడే విమయము తెలిగింపగా మూనదు

కాటయవేముని శాసనములను బట్టియేగాని మనము కుమారగిరి చరిత్రము నిర్ణయింప వలసివది కుమారగిరి నాట్యశాస్త్ర కర్త యైన కోమటి వేమునితోట మనకునిని వచ్చుచున్నది కాటయ వేముని శాసనములనుబట్టి, కుమారగిరి యే శాస్త్రము విలాసిని ప్రియుండుగాక నారాయణ ఇత వసంతోత్సవ ములను మహావైభవముతో జరుపుట కుమారగిరి నాటక శాలకు, యూతనికి యాద్యము కొంపవిటకి పాలించిన వరమ ధార్మికుండని ప్రసిద్ధికెక్కిన యావేముని నాటు

గూడ కలదని యూతని నాటి శాసన వచనములు తెల్పుచున్నవి

శ్లో ॥ సోఽయం వసంతరాయః

కర్పూర చంద్ర చందనైః
నకేసరాం ఘనదార్ఘ్యం చ తత్పాం
గంధతైల ద్రవైర్
యద్వసంతోత్సవ త్వ వ భూరి కర్పూర రేణుభిః
యాచకానాం తు తత్సాన్ చకార
జగత్రాంత్రయమ్ 3.

అన్న వేమునకును వసంతరాయ బిరుదముగల దు కర్పూర మాయబ కర్పూరాది సుగంధద్రవ్యములను వసంతోత్సవములలో ఉపయోగించుట గూర్చి నాటను గలదు లాటయముగాక వసంతోత్సవములు కేవల సమారాధన రూపములు కళాభివృద్ధి భూపా లుగు నాడిని మహావైభవముతో సాగించుచు ఇవ్వ నిశేష మేమన కర్పూరప్రియుండైన కుమారగిరి యూ వసం తోత్సవముకు అనచిని ప్రముఖపెట్టి ద్వీపాంతరముల నుండి తెప్పించిన సుగంధద్రవ్యములను బహుళముగ నుపయోగించి మిత్రులు సామంతులు నను స్వాగతులు కొమ్ము నానిన్ను రిబిక చేయుటయే. తాను కళా ప్రియుండై నాట్యశాస్త్రమును రచియించియుండుటచే లకుమా కవిచే వఖినయముచేయించి నాట్యార్థముల వాదించి వేదించుచుండుట విలాసజీవితమునకు నిదానం కాటకుమ రాజమహేంద్రవర రాజ్యము కాటయవేమునకు కుమారగిరి, వ్యయముగ నిచ్చింది నదియే కాని యూతడు సంగ్రహించినది కాదని, యీ క్రింది శాసన శ్లోకము తెల్పుచున్నది.

శ్లో ॥ కుమారగిరి భూపాలో యస్మై విక్రమ తోషితః
ప్రాదాత్ప్రీతిం ధురం రాజమహేంద్ర నగరి
ముఖామ్ 4

కుమారగిరి కాటయవేముని పరాక్రమమునకు సంతసించి, రాజమహేంద్రవర మొదలగు భూమి నిచ్చెనని దీని భావము.

ఈతీరుగ కుమారగిరి విద్యాకళాభిజ్ఞ సంప న్నుడును, పరమ ధార్మికుడును, ధీమన్ముద్రుడుగా జరిగి పుండెనటకాదే గాని విలాసిగా డనుట సుస్పష్టము. అట్లు కాని నాడు పరమధార్మికుడైన కాటయ వేముడు కుమారగిరియొక్క కృతజ్ఞత వహించువాడు గానేరడు ప్రశాస్త్రుని వానికి పాత్రుడుడుగానేడు.

---

3 See Epi Ind Vol III page 286-291. Nadupuru grant of Annavema Saka 1296.

4 See Epi Ind Vol IV p. p 318-327 Tottaramudi grant of Kataya Veema.

నివురుగప్పిన నిప్పు

"కావ్యశ్రీ"

శ్రీపతి సినిమా చూస్తున్నాడన్నమాటేగాని అతని మనసు మనసులో లేదు. చూస్తూ, చూస్తూ తన జీవిత గాథ తెరకెక్కించినట్లు అన్న అనుమానం మరీ బల పడటంతో శ్రీపతి పూర్తిగా మునిగిపోయి గడిచిపోయిన కమ్మని జీవిత ఘట్టాల మధుర స్మృతులను నెమరువేసుకొంటూ సినిమా అయిపోయిన సంగతి గమనించలేదు. చుట్టూ లేచిన జనాన్ని చూసి ఉలిక్కి పడి లేచి నిలుచున్నాడు! రమణ కూడా లేచాడు. ఇద్దరూ బయటకు వచ్చి రమణ ఇంటివైపు నడవటం మొదలుపెట్టారు. శ్రీపతి మౌనం దూరంగా రైలు పట్టాల అవతల ఉండటంతోటి ఎప్పుడు సినిమాకు వెళ్ళినా రమణ ఇంటి దగ్గర పడుకోటం మామూలైపోయింది. దారిలో నీలిరంగు వేసిన విద్యుత్ స్తంభాల దాకా దగ్గరకు వచ్చాక రమణ పక్కకి పక్కకి తిరిగి ఆ దారి సన్నటంలోనికి మాయమవటంతో శ్రీపతికి అర్థం కాలేదు. ముందుకు వెళ్ళిన శ్రీపతి ఒక అడుగు వెనక్కి వేసి తానూ చూసేటప్పటికి, ఆ దారి సన్నటంలోనుంచి లోపలకు! ఇంతలో గొంతెత్తి బిగ్గరగా పలుకుతూ — గాలికెగిరి తన ముఖం మీద ముసురుపడ్డాయి. చీరపైట తీసుకొంటూ తిరిగి ఆశ్చర్యంగా చూసి చిరునవ్వు నవ్వి మల్లెపూల ఘుమ ఘుమలు వెదజల్లి వెళ్ళిపోయిన ఓ సింగారి పాంకోళ్ళ చప్పుళ్ళు చూసి నీలిరంగు వేసిన విద్యుత్ స్తంభాల దాకా సంగతి మరిచిపోయాడు శ్రీపతి. రమణ వచ్చాడు. ఇద్దరూ కలిసి రమణ యింటికి వచ్చి ఎప్పటిలాగే వాకిట్లో పడుకొన్నారు.

రమణ గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. శ్రీపతి జాగ్రదవస్థా స్వప్నావస్థా తెలియని అయోమయ స్థితిలో సినిమాలో చూసిన దృశ్యాలు తలుచుకొంటూ కళ్ళు మూసుకొని పడుకొన్నాడు. మధురమైన తొలినాటి మంచి సంఘటనలు సుందరమైన కలలతోటి ఊహల్లోని సుందరమైనవాటిని తెచ్చి తొందరగా మరింత ఆనందం కలుగుతుంటే శ్రీపతి హృదయాంతరంగంలో నిక్షిప్తమైన [illegible] కాల అగాధాలలో పడి నలిగి ఉండిపోయిన [illegible] ఉన్నాయి. పారిపోయిన [illegible] కళ్ళల్లో తారలు కట్టి ప్రకాశిస్తుంటే ముడివిడిన జుట్టు భుజాల మీద చిందరవందరగా పడివుండగా, కొంగు బిగించిన [illegible] వచ్చి తన ఎదుట నిలుచుని నిట్టూర్చిన [illegible] "[illegible] లక్ష్మి" కనుపించగానే ఉలిక్కిపడి లేచాడు శ్రీపతి. అతని గుండె వేగంగా [illegible] గదిలో వున్న కొంత మాత్రపు వెలుగు [illegible] గది తలుపులు గడియ [illegible] కాని చూసింది కలో నిజమో తెల్చుకోలేకపోయాడు శ్రీపతి. ఇన్నాళ్ళకు లక్ష్మి కలలోనైనా కనుపించినందుకు సంతోషించ లేకపోయాడు శ్రీపతి. కానీ మగతనంలో లక్ష్మి కన్నీళ్ళు పెట్టుకుంటూ వచ్చి పడుకొన్న మంచంలో జొరబడి [illegible] పోయాడు.

శ్రీపతి బాల్యంలో ఆ వూరు వచ్చినప్పటినుంచి రమణ, శ్రీపతి స్నేహంగావుంటున్నారు. ఆ వేళ ఆదివారం కావటంతో పనికోసం బజారుకెళ్ళిన మిత్రులు గోదావరి ఒడ్డున కూర్చొని [illegible] సరదాగా తిరుగుతున్నారు. [illegible] పంచలు [illegible] లేత వన్నెలలో వదిమల్లె జడతో చీర కట్టుకొన్న [illegible] మెరుస్తూ ఉంది.

"ఏరా శ్రీపతి! ఇక బ్రతుకంతా బ్రహ్మచారిగానే గడిపేయదలచావా?"

"నువ్వెన్నైనా చెప్పు [illegible] సమాధానం [illegible] రమణ! చెప్పవా అప్పుడు?"

కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా శ్రీపతి వంక చూసి ఓ సిగరెట్టు అంటించి తీశాడు రమణ.

"నీ మనస్సు చెప్పిన దాన్ని కథ ఉన్నాకదా చెప్తావా?"

"ఏ కథ?"

"అదే! నువ్విలా బ్రహ్మచారిగా ఉండటానికి కారణమైన కథ!" అంటూ సిగరెట్టు వెలిగించటానికి

అగ్గిపుల్లగీశాను రమణా! ఆ వెలుతురులో రమణ రూపము చేతి మణికట్టు క్రిందవున్న కాలిన మచ్చనుచూచి మచ్చ చూడాలనే పట్టుదలతో తిలకించి నిట్టూర్పు విడి చాడు శేషగిరి!

“నీ రూపముచేతి మణికట్టు క్రింద ఆ మచ్చేమిటి రమణా!”

“ఇన్నప్పుడు తెలియక నిప్పు తీసుకొందా మని కుంపట్లో చేయిపెడితే కాలిందది! అవసరలే! నీ కథ ప్రారంభించు”

శేషగిరి బరువుగా నిట్టూర్పు కథ చెప్పటం ప్రారంభించాడు

“మా స్వగ్రామం పల్లెగని, ... పల్లెటూరు చదువుకోసమని మా పినతల్లిగారింటికి పంపించారు నన్ను. అక్కడే రెండు సంవత్సరాలు చదువుకుంటూండగా నా జీవిత శకటం తొలిసారిగా పట్టాలు తప్పింది మా చిన్నాన్న హైమాక్లోలు ఏదరు కొంటంవల్ల మా యింట్లోనే అద్దెకు వచ్చిన డిప్యూటీ కలెక్టరుగారి అమ్మాయి అమాయన్నిపా కూడా నాతోబాటు మా చిన్నాన్నదగ్గర చదువు ప్రారంభించింది అప్పటికి నాకు పదహేను సంవత్సరాలుంటాయి అమెకి నాకన్న పెద్దదో చిన్నదో తెలియదుగానీ శారీరకంగా పెద్ది వాళ్ళల్లోనే జమకాసంది అప్పసంవత్సరాలు పరీక్షలయి పోయాయి. సంక్రాంతి పండుగు సెలవులు ఒకనాటి సాయంకాలం మరీ చలిగా వుంది నేను మా డాబామీద ఒంటరిగా కూర్చుని జాషువాగారి స్మశాన వాటిక చదువుకుంటున్నాను అమాయన్నిపా వచ్చింది. ఆనాడు ఆమె పెదవులమీద చిరునవ్వు ముఖంలోని మారిన వికాసం ప్రతిక్షణం మారుతున్న నాకు క్రొత్తగా తోచింది తెలియని కాంతితో ఆమెను మహామ్మద్ దీయా కన్య అనికోగా అచ్చంగా హిందూ బాలికలాగే వుంటుంది బొట్టు మినహాయిస్తే! వస్తూనే నా దగ్గరగా నిలుచుని గిరీ ప్రేమంటే ఏమిటంది? “నాకు తెలియదు” అన్నాను “నేను చెప్పనా” అంది చెప్పమన్నాను వెంటనే నా రెండు చేతులూ పుచ్చుకొని తన మెడకు చుట్టబెట్టుకొని నన్ను తన గుండెలకద్దుకొని బలంగా కౌగిలించి ముద్దుపెట్టు కుని “ఇదే ప్రేమంటే!” అంది అప్పటికి ఇంతు మిందుగా నేను మూర్ఛపోయిన స్థితిలో వున్నాను ఒళ్ళంతా గగుర్పాటుతో వేడెక్కిపోయింది రక్తపు పోటుతో ముఖంలోని నరాలు ఉబ్బిపోయాయి అనుకొన్నాను చలిజ్వరం వచ్చినవాడిలా గజగజలాడి పోయాను “ఏమిటి గిరీ అలా అయిపోతున్నావేం?” అంది నా గడ్డం పట్టుకొని అప్పటికి పూర్తిగా తెలివొచ్చింది మరు పెట్టుకొన్న బుగ్గ తడుముకొంటూ “ఛీ ఛీ” అన్నాను అమాయ చిన్నబుచ్చుకొని వెళ్ళి పోయింది ఆ రాత్రి భోజనము, చదువు రెండూ సాగలేదు. అయింపచేసింది పెండలకడే ప్రక్కచేరను ఎంత ప్రయత్నించినా నిద్దర రాలేదు అప్పుడే వలయాలు నిర్మించుకొంటున్న ఆమె యౌవనసంపన్నతలు నాచుంచెం కొంకొని ఊతలు పెడుతూనే వున్నాయి ఆ సంగతి తలకెక్కలేదు నాలో సుగంధాలు ఉబ్బిరించసాగాయి ఆ పరిష్వంగానుభవంతో నా ఒళ్ళంతా ఉష్ణరక్తం ప్రవహించింది కలలోనూ ఆ అనుభూతి మరలా మరల పొందాలనే కోరిక క్రమక్రమంగా బలీయం కాజొచ్చింది నా హృదయ యౌవన ప్రకోప రేఖలతో బాటు తూర్పు దిక్కునుండి అరుణారుణ రేఖలు ప్రస్ఫుటించాయి. తెల్లవారి ఉన్నిహాముఖం చూపటం దేనిలాగా అని నాలో నేనే తర్కపడిపోతున్నాను ఆమెమీద యింతకుముందున్నదూ లేని యేదో అధికార మమకారం—మనసులో కొంచెం మోహం, పసి దొంతరలు మంచుతెరలలాగ క్రమ్మసాగాయి నేనంత బాపతుగాను పుంజే యింకా రెండుగంటలు కాకుండానే అమాయన్నిపా అప్పుడులా తయారై వచ్చి చిరునవ్వుతో “ఏం గిరీ! కళ్ళెర్రగావున్నాయి రాత్రి నిద్దరపట్టలేదా” అని కిలకిలా నవ్వేసింది ఆమె కౌగిలికి నిల్చలేక అల్లుకుపోతూ తలవంచుకొని వెళ్ళిపోయాను

ఆనాటినుంచీ అటువంటి అనుభవం యెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూనే వున్నాను అప్పట్లో నా కోరికను ప్రస్తావించే ధైర్యము లేక పోయింది కోరికంటే పిరికితనం బలీయమయింది ఆమే పాపానికి ఒప్పుకుంటానని చెప్పలేదని నాకిష్టం లేదనుకొందేమో నా బాధ తెలియనట్లుగా ప్రవర్తించింది ఆ పిరికితనంతోనే ఊహాసౌధాలు మహాబాధగా మనసు మనసులో లేకుండా విరక్తంగా గడిపాను పెద్ద పరీక్షలైపోయాయి అనుకోకుండా శెలవుపడింది ఆ ముందు వేసవిలో అమాయ తండ్రి డిప్యూటీ కలెక్టరుగారు స్వయంగా వచ్చి పుట్టింట్లో తీసుకొని ప్రక్కవాటాకు తీసుకొని హాస్పిటల్లో చేరిక

నుండే మరణించాడు అమ్మాయికి తల్లి లేదు అలా జరిగిన మరుక్షణమే అమ్మాయిని వాళ్ళ తమ్ముణ్ణి తీసుకొని వాళ్ళమ్మమ్మ తన యింటికి తోలుకొని వెళ్ళిపోయింది

కాలం కూడా తెలతెలవారింది మరుక్షణపు నిప్పుల్లా మమతలు బయటపడిపోతాయి అమ్మాయినిప్పుడు చూసే పోటులో నా హృదయంలోని ముగ్ధానంద పారిజాత పరిమళమంత సుకుమారమున్నగా మారిపోయింది. ప్రపంచమంతా చీకటిగా తోచింది పాతికమంది పిల్లా పెద్దలతో కిటకిటలాడే మా చిన్నాన్నగారింట్లో నేను భరించరాని ఒంటరితనంలో బాధ పడేవాడిని! నా హృదయంలో వాంఛాకాంక్షలు రెండూ ఒకేసారి గంగాయమునల్లాగ కలిసి పెనవేసుకొని మథింప జొచ్చాయి" అని నిట్టూర్పు విడిచాడు శేఖర్

"ఇంతకూ నువ్వు కథ చెబుతున్నావా కవిత్వం చెబుతున్నావా?"

"ఆనాటి నా హృదయంలోని బాధ అర్థమయ్యేటట్లు వివరించాలంటే భాష దొరకటంలేదు రమణా నేను వాడిన పదాలు నా భావము ముందు చాలా పేలవాలు"

"సరే తర్వాత కథ కానీయ్" అన్న రమణ మాటలతో తిరిగి చెప్పసాగాడు శేఖర్

"ఆ బాధాకాలంలోనే తర్వాతి సంవత్సరం కూడా గడిపాను. ఆ సంవత్సరంలో ఒక్కసారయినా అమ్మాయిని చూడలేకపోయాను కనీసం ఆమె దగ్గరనుంచి ఉత్తరమైనా రాలేదు నేనూ వ్రాయలేదు మార్చిలో ఫైనలు పరీక్షలు రాగానే వ్రాశాను సెలవుల్లో కూడా స్వగ్రామం వెళ్లకుండా అక్కడే వుండి హిందీ చదువుతున్నాను నా హృదయానికి నిజమైన వసంత ఋతువులతో లక్ష్మే వచ్చిపోయాయి మా యింటి యెదురుగావున్న వారి అమ్మాయి పెళ్లికి వాళ్ళమ్మా వాళ్ళు మా పిన్నిగారితో పాటు నేనూ వెళ్ళాను పెళ్ళికి పెళ్లికొడుకు తాళికట్టే ఆ శుభముహూర్తంలో అప్రయత్నముగా పేరంటాళ్ళలో నిలుచున్న ఓ అమ్మాయివంక చూశాను అప్పటికే ఆ అమ్మాయి నావంక చూస్తూవుంది "ఆగండోయ్ ధీమంతులూ" అని పురోహితుడు అరిచేవరకూ మేమలా ఒకరినొకరు చూసుకుంటూనే వున్నాం పెళ్ళయిపోయిన పది రోజులవరకూ ఆ అమ్మాయి అక్కడే వుంది ఆ పది రోజుల్లో మా ప్రణయం రహస్య సమావేశాలవరకు వచ్చింది ఒకనాటి సంధ్యాసమయంలో లక్ష్మితో నేను "పెళ్లంటూ చేసుకొంటే నిన్నుతప్ప మరెవ్వరినీ చేసుకోను" అని ప్రమాణం చేశాను. ఆమె చటుక్కున వంగి నా పాదాలకు నమస్కరించింది

"ఆ అమ్మాయిపేరు లక్ష్మీ?"

"అవును. అసలుపేరు చాల పెద్దది. అందుకు కొంచెం చిన్నదిగా లక్ష్మి అని పిలిచేవారు నేనూ అంతే"

"ఊఁ తర్వాత?"

"నాలో పరిణమించిన ఒక్క ప్రేమప్రవాహమంతా ఆమె పాదాలదగ్గరకు ప్రవహించింది మా రహస్య సమావేశాలు ఎలాగో బయటపడ్డాయి పెద్దలదాకా ప్రాకాయి మా చిన్నాన్న నన్ను సన్న సన్నగా మందలించారు ఆ రాత్రి వాళ్ల తమ్ముడు కృష్ణారావుచేత చీటి పంపించింది లక్ష్మి ఒక్కసారి మాట్లాడమని ఆ మరునాడే తను యింటికి వెళ్లిపోతూ వుంటుందట అనుకొన్నట్లుగానే మా పెరటిలో పసుపుతోటం అరటిల గడ్డిమేటి ప్రక్కన మూన్నాని లక్ష్మి రాకకోసం యెదురుచూస్తున్నాను. "పారిపోయిన బుగ్గలమీద కన్నీళ్లు చారలుకట్టి ప్రవహిస్తుంటే, ముడివిడిన జుట్టు మొహంమీద చిందరవందరగా పడివుండగా గుడ్డి తగ్గించిన లైటు పట్టుకొనివచ్చి, నీళ్లు నిండిన కళ్లతో నావంకే చూస్తూ చటుక్కున నా కాళ్ళకు నమస్కరించింది ఆమె కోరకృత్యం యెలాగో నాకు తెలియలేదు సంగతులన్నీ చెప్పింది మా ప్రణయగాథ బయట పడినందువల్లనే తనను బలవంతంగా పంపించేస్తున్నారట! మేమలా మాట్లాడుతూవుండగానే ఎవరో ముసలమ్మవచ్చి లక్ష్మిని గొక్కపట్టుకొని లాక్కుపోయింది అప్పటినుంచి యిప్పటివరకూ లక్ష్మి నాకు కనిపించనే లేదు

"లక్ష్మిని పెళ్ళాడటానికి వాళ్లు అంగీకరించలేదా?"

"లేదు"

"ఎందుకనీ?"

"వాళ్లకొళ్ళ నాయిగారాట! వ్యభిచారట! అసంబంధం మాకు సరికాదట"

"లక్ష్మికి పెళ్లయిందా"

"అయిందట"

"ఏ వూరు?"

"పాలకొల్లు"

రమణ ముందుకి జరుక్కున్నట్లయ్యాడు. అనుమానిస్తూ అడిగాడు.

"లక్ష్మి పుట్టిల్లు ఏవూరు?"

"రాజవరం"

"రాజవరమా" ఈసారి నిజంగా కంగారు పడ్డాడు రమణ!

"ఏం అలా అడుగుతున్నావు?"

"ఏం లేదు మా అత్తగారుకూడా రాజవరమేగా! మా లక్ష్మిని నీ కెరుగునేమో అని"

"అవును మా అత్తగారుకూడా అవూరే కాబట్టి నీకు తెలియక పోయినా మా చెల్లాయికి తెలిసి వుంటుంది! ఇంటికెళ్లాక కనుక్కో లక్ష్మి యెలా వుందో"

"అలాగే! లక్ష్మి మొగుడి పేరు తెలుసా?"

"తెలియదు"

"తండ్రి పేరు"

"వెంకన్న"

రమణముఖంలో రంగులు మారుతున్నాయి ఉన్నట్టుండి ఒక్కసారిగా నవ్వి అన్నాడు.

"ఓరి! చంపావుపో! వాళ్లింట్లో మా అత్తవారి యింటిప్రక్కనే! నీ లక్ష్మి మా ఆవిడ ప్రాణస్నేహితురాలు కూడాను ఇద్దరూ ఒకేచో అన్నట్లుంటారు. అయితే ఫరవాలేదు నీ లక్ష్మి సుఖంగానే వుంది"

"అదే నాకు కావలసింది ఆమె పవిత్రతే ఆమెను కాపాడుతుంది అన్నిసార్లు రహస్యంగా కలుసుకొన్నా ఒక్కసారికూడా ఆమెను నేను స్పృశించలేదు నిప్పులాంటి మనిషి" రమణ యీ మాటలువింటూ ముఖం త్రిప్పుకొన్నాడు. కాస్సేపు నిశ్శబ్దం తాండవించింది. చివరకు రమణరావే అడిగాడు,

"మరి ఆమెగన్నినా యేమయ్యింది?"

"చెప్తున్నాగా కంగారుపడకు" అని తిరిగి ప్రారంభించాడు శేషగిరి

"ఎక్కాలకైనా పెద్దమనుష్యులు మా మేనమామ కూతురునిచ్చి పెళ్లిచేయాలని పెద్దలలో అద్దాలం బయలుదేరాయి చదువు పూర్తయేవరకూ పెళ్లిమాట తలపెట్టవద్దని చెప్పి అంతలో కాలేజీలు తెరవటంవల్ల కాకినాడవెళ్లి కాలేజీలో చేరాను నా తండ్రికి [illegible] వీలుకాదని దృఢనిశ్చయంతో బలవంతంగా [illegible] చేసినా ఇంటరు చదువుకు మొదలుపెట్టాను మొదటి సంవత్సరం అయిపోయింది సెలవు సెలవులో స్వగ్రామం వెళ్లటానికిష్టంలేక మా పిన్నిగారి యింటికి వెళ్లాను ఒకనాడు సాయంకాలం అలా బజారుకు వెళ్లి తిరిగి వచ్చేటప్పటికి నా గది కిటికీపక్కనున్న నేను పడుకొనే మంచం మీద కూర్చుని మా పిన్నితో మాట్లాడుతున్న ఒక స్త్రీమూర్తిని చూచి నేను నిశ్చేష్టుడనై నిలబడిపోయాను సంపెంగ నుత్తిలా ముందమైన ముక్కూ, పచ్చగా బొద్దుగా మిలమిలలాడుతున్న యౌవ్వనంతో చూచిన ముఖాన్ని తొల్చుకొంటూ వెలుగుతున్న నన్ను చూచి ఆమె నవ్వుతూ అంది "ఏం సీ! మరిచిపోయా నన్నుటే_"

"మన అమ్మాయిగన్నీ కాదా" అంది మా పిన్ని! సరిగా అప్పటికే నేను పోల్చుకొన్నాను. మూగురం కూర్చుని కబుర్లు మొదలుపెట్టాం అమ్మాయి మా యింట్లో [illegible] కొంత కాలం గడిపిందట సెలవు లాభంగా పంతులమ్మగా పనిలో ప్రవేశించిందట

ఆ రాత్రి మరల నాలో కల్లోలం ప్రారంభమయ్యింది. అమ్మాయిని చూచినప్పటినుంచి ఆ నాటి యేకాంతముఖంతో లక్ష్మి నాకళ్ళలో మెదలటం ప్రారంభించింది లక్ష్మికి అప్పటికే పెళ్లి అయిపోయిందని విన్నాను ఎంత మానవాలనుకొన్నా ఆమె తలపులు నన్ను వెంటాడుతూనే వున్నాయి ఆ పలోదినల తోనే తెల్లవారుఝామున ఎప్పుడో మగత కునుకు పట్టింది దివ్యంగా తెల్లగా [illegible] కళ్లు తెరిచేటప్పటికి అమ్మాయి నీపానా బుగ్గమీద ముద్దుపెట్టుకొంటూవుంది ఆవేశం అణచుకోలేక మాట మాట లాడలేక పోయాను నేను చేసింది తప్పే! అయినా నిజం చెప్తున్నాను అప్పట్లో ఆమె కౌగిలినుండి తప్పించుకోవటం నా చేత కాలేదు అసలు తప్పించుకోవాలని దృష్టి రానేలేదు నాకు—మరునాడు ప్రొద్దుట ఎండెక్కాక మెలకువచ్చి తలుపువిప్పి బయటికి వచ్చేప్పటికి [illegible] కళ్లల్లో నీళ్లు తిరిగాయి [illegible] నా పిన్ని వచ్చి "అమ్మాయి వెళ్ళిపోయిందిరా! నీతో చెప్పమంది." అంది అమ్మాయి రాత్రి మనస్తత్వం అంతగా తెలియలేదు. ఇలా జరిగి ఆరేళ్లయింది అప్పటినుంచీ

నివురుగప్పిన నిప్పు

యిప్పటివరకూ అదేమీ కనిపించలేదు. కానీ ఒక రంగూను వ్యాపారితో లేచిపోయిందని, మరలవచ్చి ఒక కొడుకు డెల్టాలో ఉంటుందని కబుర్లు విన్నాను. ఇప్పుడెక్కడుందో తెలియదు. లక్ష్మీపతి అసలు తెలియకే తెలియదు. ఈ ఆరు సంవత్సరాల నుంచీ పెళ్ళిచేసుకోమని మా వాళ్లు పోరుతూనే వున్నారు. నేనిలా చెప్తున్నాను. ఇది నా కథ!" అని ముగించాడు శివగిరి. ఇద్దరూ యిళ్ళకు వెళ్ళిపోయారు.

శివగిరి పనిచేస్తున్న ఆఫీసులోవున్న టైపిస్టు కృపాబాయికి శివగిరి అంటే అటువంటి ప్రేమ ఎందుకు కలిగిందో ఆమెకు కూడా తెలియదు. ఎప్పుడూ ముభావంగా వుండే శివగిరి ముఖంలో చూచినా కోపంగా కనిపించే అతని ముఖమంటే తన కెందుకింత యిష్టం కలిగిందా అని కృపాబాయి చాలా సార్లు ఆలోచించింది. కాని సమాధానం దొరకలేదు. ఆ వేళ మధ్యాహ్నం లంచ్ టైములో ప్యూనువచ్చి రమణను శివగిరిని కృపాబాయి పిలుస్తున్నారని చెప్పి వెళ్ళిపోయాడు! మిత్రులు చిరునవ్వులు తెక్క చేసుకుండా యిద్దరూ టైపింగు రూములోకి వెళ్ళారు. అప్పటికే టిఫిన్లు పెట్టిన ప్లేట్లు, కాఫీ నిండిన గ్లాసులు యెదురుచూస్తున్నాయి. అతిథులకోసం ప్లేట్లు కప్పులు కాళీ చేస్తున్నారు. ఇంతలో ద్వారకా లంచ్ హోంనుంచి యెవరో ఫోనులో రమణను పిలుస్తున్నారని ప్యూను కబురుతెచ్చాడు. రమణ మేనేజరు దగ్గర సెలవు తీసుకొని ఇంటికి వెళ్ళిపోయాడు.

"ఇవాళ మనం సినిమాకు వెళ్ళాలి" గోముగా అడిగింది కృపాబాయి.

"దానికేం? అలాగే" అన్నాడు శుద్ధసత్వ పదార్థం లాగ.

"అయితే మూడు గంటలకు మా యింటికి రండి! అక్కడ నుంచి యిద్దరం కలిసి వెళదాం"

"సరే" అని శివగిరి అక్కడనుంచి వెళ్ళిపోతూ వుండగా అతనితో పనిచేస్తున్న మరొక గుమాస్తా శ్రీనివాసం అలా వెళుతూ వెనకనుంచి చూశాడు. కృపాబాయి నవ్వుని మృగతృష్ణం చేసి ప్రేమ నిండు గర్వంతో టైపుమిషను మీద వేళ్ళు ఉత్సాహంగా కొట్టసాగాయి.

అయిదు గంటలకే ఆఫీసునుంచి బయటకువచ్చి ఇంటికెళ్ళి కాఫీ తాగి కాఫీ త్రాగి తిన్నగా కృపాబాయి యింటికి వెళ్ళాడు శివగిరి. అప్పటికి సినిమాకు వెళ్ళటానికి సిద్ధంగా వున్నది! పరిమళాలు గుబాళిస్తున్న చీర సింగారించుకొని ఆ గుమ్మంలో నిల్చుంది. ఆ తోటి ఆట లాభం లేదు. కాబట్టి రెండవ ఆటకు వెళదామంది. సరే అన్నాడు! మరొక అరగంటలో అయిదారు రకాల స్వీట్లు— పళ్ళు—పాలు పట్టుకొచ్చి తినమనిమంటోంది. కష్టంతో సవేమిటా అని తీరాలంది. చేయలేక సతమతమయ్యాడు. అన్నీ చేయాలని చెప్పినట్లుగా స్పష్టంగా తెలుస్తూనే వున్నాయి. ఆ కాని తప్పించుకోవాలని యత్నం చేసిందిగా ఆమె చెప్పినట్లు చేయక తప్పింది కాదు శివగిరికి. అప్పటికే చీకటైపోయింది. ఇద్దరూ సినిమాకు బయలుదేరారు. హాలుదగ్గరకు వెళ్ళేటప్పటికే ఆట ప్రారంభమయ్యింది. ఇద్దరూ లోపలకు వెళ్ళి కూర్చుంటూ వుండగా వెనక సీటులో గాజులు గలగలలాడాయి. శివగిరి వెనక్కి తిరిగి చూశాడు. ఆ వెనక సీట్లో ఆవిడ ముఖం ప్రక్కకు త్రిప్పుకొని పైట కొంగు ఓరగా ముసుగు వేసుకొంది. అంతేకాదు ఆమె ప్రక్కను కూర్చున్న తను పట్టుకున్న చేతి వేళ్ళు గాజులతో ఆడుతూవుంది. ఇంటర్వెల్ లో లైటు వెలగానే వెనక్కి తిరిగి చూశాడు గిరి. ఆ వెనక సీట్లో ఆవిడ లేదు. ఆమె ప్రక్కన తిరిగి రాలేదు. సినిమా అయిపోయింది. శివగిరి లేచి చూశాడు. ఆ వెనక సీట్లో ఆవిడ లేదు. అతడు కృపాబాయిని రిక్షా ఎక్కించి వంటరిగా రమణ యింటికి నడక ప్రారంభించాడు. కొంతదూరం వచ్చేటప్పటికి తన వెనకాల యెవరో వస్తున్నట్టుగావుందని ఆగి చూశాడు! పరిచితురాలు కాదు. ఎవరో ఆడవాళ్ళు—అన్నట్టు ఆ వెనక సీట్లో ఆవిడ ఇంకా ముఖానికి ముసుగుతో వస్తుంది. ఆమె యెవ్వరూ కాదు అంటే కొంత సమయం ... అనుకున్నాడు. ఇంతలో పెదిరంగు తెల్లని కొంగుతో వచ్చిన స్త్రీ ఆమె దగ్గరకు వచ్చాడు! అదాటుగా అటు చూశాడు. తెలుపు చీర కట్టుకున్నాయి. ముందుకు నడిచాడు. "శివగిరి" అన్న ఆ పిలుపును వినిపించింది అదేమిటి అని వెనక్కి చూశాడు ఎవరూ లేరు. ఆ కొంగుతో తెల్లని చీర స్త్రీ కనబడలేదు. కొంచెం ముందుకు వెళుతున్నాడు! చూస్తున్నాడు! మరలా వినిపించింది అదే పిలుపు "గిరి" ఆశ్చర్యం! అదే! తన వెనక సీట్లో ముసుగు వేసుకుని కూర్చున్న అదే ఆ తెల్లని చీర స్త్రీ.

దాకా తలుపులు తీసి తలను పైకెత్తి చూస్తూవుంది. విస్మయంతో కూడా దాకాలో కెటు కలిగాయి. ఆ మొక్కటీపవు కాంతిలో ఆమె బంగారుబొమ్మలా మెరుస్తూవుంది "అమీర్" అని గట్టిగా అరవాలను కున్నాను. కాని నోరు పెగలలేదు. తలుపు తీసి ఆమె చేతితో సైగ చేసి రమ్మంది. యాంత్రికంగా నడిచి లోపలకు వెళ్ళాను. ఆమె తలుపులు గడియ పెట్టింది.

"తలుపు వేస్తావేం?"

"పక్కల వుండారు"

"రాత్రి మీ ఆయన రాడా?"

"అగ్నివర రేపు రాడు"

"అంటే" అమీరాదేవి దాంపత్యం లేకుండా వున్న పంగతులన్నీ యథార్థంగా చెప్పింది. తను చేసిన తప్పులు తక్కువచేసిగా చూపిస్తూ అనుభవిస్తున్న నరకం వివరించింది. తనని గెంటివెయ్యటం కూడా చెప్పింది.

"మరి సినిమాలో నీ ప్రక్కన కూర్చున్నాడెవరు?"

"నాకు తెలియదు. హోటలుకు భోజనానికి వచ్చేవాళ్ళ చిరునామాలు భోజనం పెట్టేవాళ్ళకేం తెలుసు? చెప్పు దుప్పుకుని అప్పగించినాడు! అంతే" శేషగిరి మాట్లాడలేకపోయాడు.

"నీకు పెళ్ళయిందా" అడిగింది.

"లేదు" అన్నాను.

"చేసుకోవా?"

"ఉహూ"

"ఎందుకని?"

"ఇష్టంలేక"

"ఇంతకు నీతో సినిమాకు వచ్చిన అమ్మాయెవరు?"

"మా ఆఫీసులో టైపిస్టు"

"ఆవిడతో యెందుకొచ్చావు?"

"రమ్మంది."

"ఎవరు రమ్మంటే వాళ్ళతో వచ్చేస్తావా?"

శేషగిరి మాట్లాడలేకపోయాడు.

"గిరీ! నా జీవితంలో నీవు తెలుసుకోవలసింది చాలా వుంది. ఒక్క తప్పటడుగు ఎన్ని అనర్థాలు తెస్తుందో నాకు తెలుసు."

ఈసారికూడా శేషగిరి మాట్లాడలేదు.

"ఈ రాత్రి యిక్కడ పడుకుంటావా?"

"ఉహూ! వెళ్ళిపోతాను."

"సరే! అమ్మ కులాసాగా వుందా?"

"ఆ!"

"ఒక్కమాట! నీతో చెప్పాలని యెన్నాళ్ళ నుండో అనుకొంటున్నాను. దైవికంగా చెప్పలేంటే నా యీ అభాగినికి కోరిక మన్నించు! ఇలా అంటున్నానని కంగారుపడకు! నా తొలియౌవన ప్రాణాలు నీ కర్పించాలనుకున్నాను. కాని నీవు నిరాకరించావు! ఆ కసితో కొంతకాలం తప్పుడు మార్గం పట్టాను. అయినప్పటికీ నీమీద వ్యామోహం నాకు పోలేదు. అందుకే ఆనాటి తెల్లారుఝామున అలా చేశాను. అప్పుడే కాదు ఇప్పటికీ నా హృదయం నీకే. కాని యిప్పుడు నువ్వు కోరలన్నా నా వంటి మీద చేయి వేయనివ్వను. నా శరీరం మాత్రం కలుషితమయం, నా మనసు, నాకున్న సర్వస్వం నీది. నీకు జీవితంలో కావలిసిన ఆస్తి వుంచుకున్నాను. వేలు సంపాదించాను"

"నా కెందుకు?"

"ఏమో నాకు తెలియదు. నాకు నీవు తప్ప మరెవ్వరూ లేరు. నా మనసు ఎప్పుడో నీ కంకితం చేశాను. నా సంపదకూడా నీకే" అన్నది మనస్ఫూర్తిగా. అర్థంగాక తెల్లబోయి నిలుచున్నాడు శేషగిరి.

"సరే వెళ్ళు! త్వరగా వెళ్ళు! నిన్ను చూస్తూవుంటే నాకు పాపబుద్ధి పుడుతుంది. వెళ్ళిపో! కాని నేను చనిపోయేలోగా వచ్చి యీ ఆస్తి అంతా పుచ్చుకో! వెళ్ళు గిరీ" ఆమె ఉద్రేకం ఆపుకోలేదు.

"అమీరా" అన్నాను గట్టిగా.

"ఆ అమీరా నన్ను చచ్చిపోయింది. ఇప్పుడీ శరీరం పేరు కూడా"

"పేరు మార్చుకొన్నావా?"

"అవును"

"ఎందుకు?"

"ఇక్కడికి అవసరం అటువంటిది. నీకు తెలియదులే! వెళ్ళు" అంటూ అతను మాట్లాడకుండా బయటకు వచ్చాడు. వెంటనే తలుపులు వేసుకుని గడియ వేసుకొంది లోపల! ఆ యింటిముందు నిలబడివున్న శేషగిరి మీది కొందరు చూడగా చిటచిటగా వచ్చాయి. కాళ్ళు వణుకు కాని అర్థం కాకపోయినా అయినట్లుగానే తలపంకించి తిన్నగా ఇంటివైపు నడిచాడు శేషగిరి. అప్పటికే రమణ హాల్లో పడుకొని నిద్రపోతున్నాడు. శేషగిరికూడా ప్రక్కనున్న మరొక మంచంమీద పడుకొన్నాడు. తోయాగా మారిన అమీరాదేవిని తలచుకొంటూ మెల్లగా నిద్రలోకి ఒరిగిపోయాడు. తోటల దగ్గర కనిపించిన దర్శకుడి

నివురుగప్పిన నిప్పు

రమణకు మెలకువ వచ్చింది. హఠాత్తుగా కాంతి తాకు తున్నట్లుంది. పడుకొన్న వాకిలిలోకి వస్తున్నట్లుంది, కళ్లు మూసుకొని దొంగనిద్ర నటిస్తున్నాడు రమణ. ఒక అమ్మాయి పాలిపోయిన బుగ్గలమీద కన్నీళ్ళధారలు కటి ప్రవహిస్తూవుంటే ముడివిడిన జుట్టు భుజాలమీద చిందరవందరగా పడివుండగా కొంత తగ్గించిన లైటు పట్టుకొనివచ్చి శేషగిరి పాదాలదగ్గర నిలుచుని నిలుచుని తొంగిచూచిన కళ్లతో గిరవంక చూచింది. ఇంతలో లోపల ఏదో చప్పుడు కాగ టంతో చటుక్కున లైటార్పి తన గదిలోకి వెళ్ళి తలుపు గడియపెట్టుకొంది. ఈ దృశ్యమంతా నిద్ర పోయినట్లుగా నటిస్తూ చూచిన రమణకు ఇక నిద్ర పట్టలేదు. ఆలోచిస్తూ ఆ రాత్రంతా జాగరం చేశాడు.

ఆ మర్నాడు రమణ కాలేజీ లేవు ఎందుకు వెళ్లడో అర్థం కాలేదు శేషగిరికి. ఆఫీసు టైము కాగానే ఇండియన్ కాఫీ హౌసులో కాఫీ తాగి రమణ యింటికి బయలుదేరిన శేషగిరి సాయంకాలం సినిమాకొరకు పిలవాలనుకొచ్చి పలకరించే మిత్రుల నందరినీ వదలకొని తీరా రమణ యింటికి వచ్చేటప్ప టికి ఏడున్నర అయింది. రమణ గుమ్మాలగా వుంటే చోట ఏదీ దారిలో లేదు. కాసేపు అలాగే నిలబడి "రమణా" అనిగట్టిగా పిలిచాడు. శేషగిరిని చూచీ చూడగానే రమణతల్లి బావురుమంది. శేషగిరి అర్థంకాక కొయ్యబారిపోయాడు. రమణతల్లి ఏడుపు పూర్తిగా ఆగిన తరువాత చెప్పింది. "రమణ తన భార్యను ప్రొద్దుటనుంచీ నానా హింసలు పెట్టి కొట్టి చివరికి సాయంకాలం ఆగకుండా పుట్టిం టికి ఒంటరిగా బలవంతంగా పంపించేశాడు."

"కారణమేమిటి?"

వ్యాసభారతమును విక్రమార్జున విజయమను పేరిట పంపకవి వ్రాసెనని యిదివరకే తెల్పితిని. ఈ కావ్యమున భారత కథతో పాటు తన కృతిభర్తయైన అరికేసరి చరిత్రను కూడ జేర్చియున్నాడు. అరికేసరియొక్క విజయములను అర్జునునికి అర్జున సాహసమును అరికేసరికిని పోల్చుచు ఒకరి ప్రశంస వచ్చినప్పుడింతయు వేరొక్కని గరిమ సూచితమగునట్లు చిత్రణము గావించియున్నాడు. ఇతని భారతమున అర్జునుడే నాయకుడు. ద్రౌపది పంచభర్తృక కాదు. అర్జునుని భార్యమాత్రమే యగును. ఈ సంగతి జైనభారతమున స్పష్టముగ తెల్పబడినది. సుభద్రార్జునుల వివాహమును కవి లోకోత్తరమైన వర్ణనలతో వివాహముతో సమ్మేళనము చేయించి వర్ణించియున్నాడు. సుభద్రార్జునుల ప్రణయకథకు పంపకవి యొక్క ప్రాశస్త్యము నిచ్చియున్నాడు. ఇదొక్క తన ప్రభువున్న, ప్రభుంత్వని మర్యాదలకై యుద్ధోపదేశించియుండు నేమో! కౌరవ పాండవుల రాజ్యపట్టాభిషేకము జరిగినది ధర్మరాజునకు కాదు, అర్జునుకే. ధర్మరాజు గూడ దీనికి సమ్మతించినను సమ్మోహనమే ప్రతిబంధకమని ధర్మరాజే చెప్పి అర్జునునకు పట్టాభిషేకమొనర్చెను. పంపని వ్యాసభారత కథాంశములను అనేకచోటుల మార్పు చేసియున్నాడు. చాల చోటులలో మార్పు చెప్పబడకపోయినను కాని లోటులేనట్లు కాని కృపాణ కొరతమునకు తగిన ప్రాశస్త్యమిచ్చినాడు. మహాభారత ప్రధాన నాయకుల గుణగణములను పేర్కొనుట సందర్భమును కూడ స్పష్టము చేసెను.

అర్జునుని కంటె ప్రాధాన్యమిచ్చిన పంపకవి కర్ణుని కూడ ప్రశంసించకపోలేదు. గుణగణములను కర్ణునిచేర్చినను అదియొక్క ఆపాదనయే. కర్ణునికగల్గిన దురదృష్టపరిస్థితులను జాలిగొని వర్ణించియున్నాడు.

"కర్ణుని కల భారతం" అను మాటతొని పంపకవియే సమర్థించినాడు ("కర్ణం నొడెయుంటే భారతం") ఈ మాటను కృష్ణునితో చెప్పించును. అది చాలక అర్జునునితో కూడ చెప్పించి సమర్థించెను. కర్ణుని త్యాగము, స్నేహము, గర్వము, శౌర్యమును గూర్చి పలికి పొగడినాడు, స్వామిభక్తి పరాయణునిగ చిత్రించెను. కర్ణుని గూర్చి వర్ణించిన పద్యములలో నొక్కటి!

"నెనెవుదనెన్నె భారతదోళ్ –
ఇన్ పెఱర్ నామమ్, ఒందదెగిదిం
నెనెనెనెదొడె కర్ణనం నెనెయ, కర్ణనోళ్ –
అరె దొరెర్! కర్ణనేరు, క
ర్ణన పడెమాతినోళ్ పుదిదు
కర్ణరసాయన మల్తె భారతం"

అతని రెండు కృతులలోను పంపకవికి గల హైందవ ప్రతి మెండుగనుండెనో తెల్లమగుచున్నది. ప్రభుని మెప్పించుటకై భారతమును, తన ఆత్మ సంతోషమునకై ఆదిపురాణమును వ్రాసినాడు. జైనేంద్రుని చరిత్రను కావ్యముగ వ్రాసి పుణ్యమును కూడ నొందోరని యీతనిని ఆదిపురాణము వ్రాయుటకు చేసెను. ఆది పురాణమును రచియించిన పంపకవి "పురాణకవి" యని పేరుపడెను. రన్నయను కవి (రత్నత్రయములోని రెండవవాడు) యీ కావ్య

యును “ఉపమాతీతముని” పొగడెను. ఇతని కృతులు కన్నడ సాహిత్యమున కొక క్రొత్తరీయుగమును సృష్టించెను. జైనయుగమనుటకు మారుగ పంపయుగమయ్యెను ఛందఃపూరణములో ప్రశస్తి గాంచినవి, వారు జైనులు కాని, కాలావధి, క్రీ శ 1800 వరకు పంపకవి కావ్యములే ఆదర్శములైనవి. ఆదిపురాణమున గద్య పద్యములలో దీర్ఘములైన సంస్కృత సమాసములు కొంత కొన్ని పద్యములలో పాదాంత్యములందలి కన్నడ ప్రత్యయములను తొలగించిన యవి కేవల సంస్కృత రచనలే యనిపించును. ఇతని రచన “లలితపద” భూయిష్ఠము “ప్రసన్న కవితాగుణము” లతో కూడినది “అక్షర రమ్యత”గలదు. పంపని రచనలోని యీగుణములనే మన నన్నయ్య అనుకరించెను.

భారతము రచించునపుడు ఇతనిలో సంస్కృతముపై కొంత మోజు తగ్గినది. అచ్చకన్నడ పదములను అనేకచోట్ల వాడుచువచ్చెను. లోకానుభవము కూడ అప్పటికి అతిశయించినది. ఇన్నినాళ్ళ కవిత్వము కవి మనుష్యహృదయమును తెలియచేయును. యుద్ధసన్నివేశములలో నీతినికాయానుకూల్య ముండెను. అతడు స్వయముగ వీరుడు. రణరంగమున పోరాడి అక్కడి సన్నివేశములను, విన్యాసములను కన్నార గాంచినవాడు. అందువల్లనే యీతని యుద్ధవర్ణనలు స్వభావోక్తులు. ఇతడు “ప్రసన్నకథా” కథనమందు దక్షుడు. కొన్ని—సత్యవతీ సందర్శనము, కర్ణజననము, కుంతీ కర్ణ సంభాషణము, శతశృంగ పర్వతమున పాండురాజ కథ మొదలైనవి ఇందుల కుదాహరణములు

నవీన కల్పన, రసానుగుణమైన కథాశరీర రచన, వస్త్వనుకూల రసనిర్మాణము, రసమునకు తగినటు ఛందస్సును వాడుట, కావ్యసౌందర్యమును చినిపియొక అంగోపాంగములను వర్ణించుట, పంపని రచనలకు కావలసిన అతడు పాత్రలకు జీవమిచ్చి యెదుట నిల్పి మాట్లాడునటు చేయును. సహజముగ వర్ణించును. సన్నివేశమునకు తగినట్లు మితిమీరక కథను నడిపించును. బహువిధప్రయోగ చతురతను చూపును. సమన్వయములను విరివిగా వాడుట ఇతనికి ఇష్టము. “హితమిత మృదువచన,” “ప్రసన్న గంభీర రచన చతుర,” “శబ్దాలంకారం సూక్తిగర్భం, మృదుసందర్భం, విచారచతురం, ఉచితపదం, శ్రవ్యం” అని ఇతకావ్యగుణములను గూర్చి నిరూపించుకొన్నాడు “లలిత పదం” “ప్రసన్న కవితాగుణం,” “అక్షర రమ్యత”—వీనినిగూర్చి కూడ చెప్పికొన్నాడు

పంపకవి మహాభారతములోని యొక అపూర్వమైన భీముని కోపావేశముల గదాయుద్ధ కథకే రన్నకవి “గదాయుద్ధ” అను గొప్ప కావ్యముగా వ్రాసినాడు. పంపని శైలిని మెచ్చుకొని యీతని కొన్ని వాక్యములను చిన్నమార్పులచే తన గ్రంథమున చేర్చికొన్నాడు ఇతని కల్పనా చాతుర్యమున కొక యుదాహరణము

“ఇదరోళ్ శ్వేతాతపత్ర స్థగిత దశదిశా
మండలం, రాజచక్రం,
పుదిదత్తొందిత్రిసంగిత్రి దత్తోళ్
కురురాజాన్వయం, మత్రపాప
క్క దతిందం నోడెనల్ యోధునిదిదువ
మహాభారత క్కాదియాద్ధ
ద్ద దరొళ్ కేళ్ పాయాన్వయ మెనగరూ
ధిక్కారే యాకె ప్రపంచం”

ద్రౌపదీ కేశపాశమే ఒక ప్రపంచమైనది. దాని యందు అనేక రాజాధిరాజులు అణగిపోయిరి. కౌరవ వంశమే దానియందు అంత్యమయ్యెను. మహాభారత సంగ్రామమునకు అది నాంది అయ్యెను. కౌరవుల నుంచి ద్రౌపదికి కల్గిన అవమానమే మూలకారణము కదా! ఇది పై పద్యము యొక్క భావము.

నన్నయ అనుకరణ

పంపకవిని నన్నయభట్టు కొన్ని సందర్భములలో అనుకరించి యున్నాడు. తనకు సహాధ్యాయుడును, ఇష్టుడునైన నారాయణభట్టుచే పంపని రచనా రీతులను, వర్ణనా కౌశల్యమును, ‘ప్రసన్న కవితార్థ యుక్తిని’, ‘అక్షర రమ్యతను’ తెలిసికొన్నాడు. అనుకరించవలసిన వానిని అందుకొన్నాడు. చాళుక్యులు కన్నడము తెలియనివారు కారు. చాళుక్యులు కన్నడిగులు సంబంధీకులు (చూ. డా. నేలటూరి వెంకటరమణయ్యగారి “వేములవాడ చాళుక్యులు” “భారతి” డిశంబరు 1948) ఒక శతాబ్దము ముందే రచించబడినట్టి పంపభారతము సంగతి రాజరాజనరేంద్రుని ఆస్థానమున ప్రసిద్ధికి వచ్చియే యుండును. కన్నడకవి నారాయణభట్టు యొక్క సహాయమునుగూర్చి నన్నయ గ్రంథాదిని గొప్ప ఉపమానము

లతో ప్రకాశించుటనుబట్టి పరికించినచో పంప భారతమును నన్నయయు అతిసూక్ష్మముగ పరిచయము చేసికొనెనని తెల్లమగును.

నన్నయ అనుకరించిన పట్టులు కొన్ని మాత్రము సూచింతును.

నన్నయ గ్రంథాదిని వ్రాసిన "సారమతిన్" అను పద్యముతో దీటైనది పంపభారతమున "లలితపదం ప్రసన్న కవితాగుణ" ఇత్యాదితో ప్రారంభమగుచున్నది. అంకితపద్ధతి, గ్రంథాదిని దేవతా స్తుతము పంపని అనుకరణయే. ఆదిపర్వమున శకుంతలోపాఖ్యానమున కణ్వాశ్రమమును దుష్యంతుడు దర్శించినప్పుడు, ఆశ్రమప్రాంతమున వైరి వర్గమును విడి జంతుజాలము అన్యోన్యముగ నుండుటయు, ఋషులు వేదపఠనము చేయుచున్నదియు పంపకవి భారతములోనిదే. పంప భారతమున పాండురాజు శతశృంగ పర్వతమునకు పోయినప్పుడు అందలి మునులాశ్రమము లిట్లుండెనని పంపకవి వర్ణించియున్నాడు.

"[illegible]"

నన్నయ :

"[illegible]
[illegible]
[illegible]
[illegible]"

కృతిపతి వర్ణన

పంప "శ్రీ పతిగె యుద్ధమల్ల మహీపతిగె [illegible]" మొదలైన పద్యాలు

నన్నయ "రాజకులైకభూషణుడు" "విమలా[illegible]" మొదలైన పద్యములలో ఇందు [illegible] పోలికలు గలవు.

ఛందోనుకరణములు, పద్యముల ఎత్తుగడలు, విభక్తి పల్లటములు, కర్తకారకములు కొన్ని పట్టులలో పంపని అనుకరించినాడు నన్నయ.

పంపకవి "కవితా గుణార్ణవ" "సుకవిజన మనో మానసోత్తంస హంస," "సంసార సారోదయ" మొదలైన బిరుదావళిని సంపాదించినాడు. [illegible] (భారతము) [illegible] కన్నడిగుల [illegible].

ఆధార గ్రంథములు

1 "పంప" శ్రీ టి. ఎస్. శ్రీకంఠయ్య ఎం. ఎ., (మైసూరు విశ్వవిద్యాలయ ప్రకటన)

2. "కన్నడ సాహిత్య" శ్రీ [illegible] ఎం. ఎ., (మైసూరు విశ్వవిద్యాలయ ప్రకటన)

3 "నాడోజ పంప" శ్రీ ముళియ తిమ్మప్పయ్య (మంగళూరు)

4. కన్నడ సాహిత్యచరిత్ర శ్రీ రం. శ్రీ ముగళి.

పరీక్ష

శ్రీ ఆర్. యం. చిదంబరం

గంటలు గణగణమని ఒక్కసారి మ్రోగాయి. దీపాలవెలుగులో ఆ దివ్యమంగళ రూపం వెలిగి పోతున్నాది. రకరకాల పువ్వుల సువాసన ఉక్కిరి బిక్కిరి చేసింది. మనసులో ఆకాశపు టంచుల్ని అధిగమించి పైకి లేచిపోతున్నాయి భావాలు. మానవాతీతమైన ఆ శక్తి ప్రకటితమౌతుంటే అహంకారం లేని వాతావరణం. రెండు నిముషాలవరకూ వంచిన తల పైకెత్తలేక మూసినకళ్లు తెరవలేక ఏదో ఊహాతీతమైన తృప్తి కలిగింది.

నీటి చుక్కలతో కళ్ళు మిలమిలలాడుతున్నట్లున్న ఆ రెండు పువ్వుల్నీ కళ్ళకద్దుకుని అవతలవాటి బయట కొచ్చాను. సుందరి కంగారుగా నడిచిపోతోంది. ఆమె నడకనుబట్టి గుర్తుపట్టాను. ఎంతగా వస్తున్న మనిషిని ధీరోపోయింది కూడా—ఒకటి రెండుసార్లు చీర కాళ్ళ అడ్డంపడ్డి ఆమెను తూలా కొట్టింద పోయింది. గర్భాలయం దగ్గర మాత్రం ఆగుకొంటెంది అయిగున్నదికే రమణ వచ్చివుండాలి దవ్వుల్లు దరిచి పిలవగానే సుందరి ఆగి వెనక్కి తిరిగిచూసి ఏదో తప్పుపంచేసిన దానికమల్లే నాలిక కొరుక్కుంది ఒక వేళ ఆమెకళ్ళలో నన్ను చూసివుండి కూడా పలకరించ లేదేమో!

'సుందరీ! ఏమిటిది? ఎన్నడూ లేనిది ఇవాళీలా వచ్చావు? రమణ ఇంకా రాలేదా?' అడిగాను.

'ఇంకా రాలేదు. మీరింటికెళ్తున్నారుగా! అక్కడింతా చెపాను' ఆమె కంఠం ధ్వనిస్తూవల లేక వణుకుతోంది. రెండుకళ్ళలో తొందరగా ముందుకు వేసి ఛటుక్కున ఆగిపోయింది.

'చూడండి! మీరు నాకో సాయం చెయ్యాలి. చెవిలా ఒక్కొక్కరిచ్చినట్లు అయస్కాంతం చెప్పకండి. అసలా ప్రస్తావనే ఎత్తవద్దు ప్రమాణం చెయ్యండి!

మూలల్లో తిరిగేకొద్దీ ఆమె ఎంత వేగంతో పోతున్నదీ నేను గమనించకలిగాను. సుందరి రమణను చూసి ఎందుకు జడుసుకొంటోందో నాకు తెలుసు. ఆ కారణం తెల్సుకుంటే ఆశ్చర్యపోవలసి వచ్చింది.

రమణ ఇల్లు చేరుకునే సరికి మరో పది నిముషాలు పట్టింది.

'ఎవరది?' అంటూ రామయ్యగారు కళ్ళజోడు అరచేయి పుంచుకుని నేనెవరో కనుక్కుందికి ప్రయత్నించారు.

'నేనండీ! రాంబాబుని' అని వాక్యం పూర్తిచేయటం, సుందరి వెంకటేశ్వరస్వామి గుడినుండి ప్రాగలు తక్కువున్నా కాఫీని నామందర వుంచటం ఒక్కసారి జరిగాయి. నేననుకున్నది సరైనదే—రమణ ఇంకా ఇంటికి రాలేదు.

'అప్పన్నా! సుబ్బంకాదగ్గరగా వున్నా కనపడటం లేదు మనిషి. విశ్వాసం లేకపోయినా ఎలాగోలాగ బతుకు ఈడ్చుకుపోగలడు కాని, చదువులేకపోతే జీవించలేడు. అది లేనంతకాలం నిలబడూ—చీకటే—ఆ నిశ్శబ్దం వుంటేను' ఆమాటలు శిథిలమయిన కట్టడంలోంచి వస్తున్నట్లున్నాయి. ఏదో లోతైన ఆవేదన—కుళాయి చెలు ధ్వనితో వూగిన లాగున్నట్లు.

"అలా ఎందుకనుకుంటారు? ఎలాగూ లేపుడగారు వుండిగా! తెలకోవాలో మీకళ్ళకు యోగ్యం కనుమవుతుంది" అంటూ నన్వయాలి ప్రయత్నించాను. ప్రతి చిన్న విషయానికీ బాధపడుతూ, ఆతురపడుతూ వుండే వృద్ధుల మనస్సుకు తృప్తినివ్వడం వృదయమైపోవున్న నలిగిన్ని కూడా నమ్మలేను. రామయ్యగారిది నిరాశ బద్ధమైన విచారితలిపిం.

"రాబు ఏదీ! కనపట్టం లేదు!" అడిగాను.

సుందరి ముఖంలో విచారరేఖలు విస్తరించాయి.

"ఏం చెప్పనండీ!... ఆ కేకటి నుండి ఒక చెయ్యరం మగ్గమున్న గిన్నెతుంది మర్గా వస్తుంది. అప్పుడప్పుడు వాంఛలు—ఏవో సంకల్పాలు—అనుకుంటున్నా దని తెలిసే ఆయన దిద్దించుకోరు, ఏం చేయను! ధర్మ అంటో తెలియాలనుంది

'అసలు వంక లేదు కాదు నాయనా! బాబు రంజేస్తున్నప్పుడు సరిగా అబ్బు చేసింది. జ్ఞాపకం వుందా! బతుకు కాదని ఎవరూ అనలేరు. అప్పుడు మనవల్లే దక్కిందని తిరుపతి దేవుడికి మొక్కు కున్నాను. అప్పట్నుంచి తిరిగి దగ్గర బుర్ర బద్దలుకొట్టు కుంటున్నాను. అతను దిద్దించుకోడు. తిరిగి లాంటి కమ్మకోలు చేసుంటారు. వింత కెక్కరిస్తాయి. కోసం రాకుండా వుంటుందా!' అని వ్యాఖ్యానించింది రమణమ్మ. 'ఇలాంటి నాస్తికులమైన బతికేం నాయనా! మా తిమ్మకేమి నిన్న కి పుత్రిరంగం గాడు కళ్లు తెరవట్లేదు తల దగ్గరకు వచ్చి వుంచేమని—' అని చెప్పుకున్నాను గామయ్య గారు

మూడవ తరం వాళ్ళ పురాణ ఉత్సవాలు కమ్మగ చేసుకుంటున్నారు ఒక అర్థాన్ని పదే పదే చెప్పటం వలన అదే నిజంగా మారుతుందని, దాన్ని ప్రజలు విశ్వసిస్తారని షేక్స్పియర్ ప్రతిపాదించాడు. దాని వివా వివాలు ఎలా వున్నా కొన్ని మూర్ఖులు మాత్రం నిత్యకార్యక్రమం ఉన్నట్లుండా మనలో పాతుకు పోయాయి. వాటిని ఖండించటం అంత సులభం కాదు. విజ్ఞానశాస్త్రం పెరిగి గణాపురుషి - దీన్ని ఆమోదం దగ్గ కాని వేదాంతం ఎలాంటి ఉపపత్తి ఇవ్వకుండా పాడింది. పాపంచేసే మనలో కొంత దాగి వుంటుంది. తమకు దాపరించే పీడ మనం చేసిన కోరికలకోసమా? జరిగినదానిలో దంత మూఢ నిర్మితమైనప్పుడు నిజం కోసం కవసిన దేవుణ్ణి గురించి ఆలోచించటం వృధాగా కాలాన్ని పాడుచేయటం కాదా!' అని రమణలాంటి వారు ప్రశ్నిస్తే వాళ్ళకు సరియైన సమాధానం ఇవ్వలేని పరిస్థితి, ఎగురుగాలులు దాహాన్ని లా మృష్టి చేసాయి కన్న తిరిగింపులు కూడా అతన్ని ఆచార్యులుగా చేసి మారలేరు

పక్కగదిలో బాబు నిద్రపోతున్నాడు. మంచి మీద చేయి వుంచి చూశాడు. జ్వరం లేదు. మళ్ళీ గోళ్ళకి నవనాయని నక్కిలిరి గేలంకూ అతని మెడలో వున్న సమస్యను పరిష్కరించలేదు. నా కళ్ళల్లో వున్న ప్రశ్న అర్థం చేసుకున్న సుందరి చెప్పింది

'అయిందో చెప్పాను కదా - తెలుసుకోండి. మూర్ఖచిత్త వున్న ఆచారిగారు మంత్రించి ఇచ్చారు. తల్లి ఆ వస్తువిల్లా బాబు కిలకిలమని నవ్వుతూ లేచి తిరుగుతున్నాడు ఏం చేయను మరి! మా తాయంత్రం మళ్ళీ కలిస్తే మొక్కుబడి చెల్లించమన్నారు అయితే నల్లేస్తా రేపు మాలని కంగారు పడ్డాము—ఇంకేముంది! దేవుడిదయ!'

ఒక వక్తికి తనకున్న అభిప్రాయాన్ని మరొకరి మీద గద్దించి ఆమోదింపజేసింది రమణతో పరిచయం కలిగాక ఈ నాలుగేళ్లలో అతనిలో చాలా విచిత్రాలు మార్పు సుందరిని ఏ ప్రతిమా— పూజా—చేసుకోనివ్వడు అంటే ఆమెమీద చేయి చేసుకోడం కాదు, నచ్చచెప్పటం కాని ఆ గదు మన సుమ చీలి, కనీసం తెలుపుగా కలుగు చెప్పేదాని దే సామర్థ్యం అతనికి వుంది. అలాంటి దృశ్యం ఇంకా నాకు సులుంది

'ఇవాళ పూరీ భాగోలక్షేపం వుంది అద్భుతాల్ని వినడానికి నేనూ వస్తున్నా ' అంది సుందరి

'ఇదివరకే నేనూ వచ్చాను ' అన్నాడతను నిరసనగా సుందరి తెల్లమొహం వేసింది.

'రామాయణంలో యుద్ధకాండ ' అంది అసలు రామాయణం పేగ తిరగేస్తే ఎవ్వరికి నాడి వున్నాదా? అని ఆమె అనుమానించినా కాను అర్థంగ్రహించను

మాట్లాడ్డానికి గదిలోకి వచ్చిన పెద్దమనిషి అవతారం లేచి చిన్నపిల్లాడి లాగింది లేదా 'అర్జున కిరాయి మనాడంటే ' అంటూ మొదలెట్టి 'అది కాదా నేను చెపాను అలాగుంటుంది ' అన్నాడు సుందరి కోసం, ఏమైనా కలిసినాయి తిరిగా అలా ఆమెతో పాడుకోలేను ఆ నీకి భావాన్ని తల్లితో వహో చెప్పగలిగి గిరి గాలి చెట్లాడికి ప్రతిఘటించటం వృధా ఇదంతా చూస్తున్న నాకు ఎవరివల్లం తొందరలో తెలిసింది కాదు సుందరి మనసు నుంచి తొలిగింది ఎన్ని మెరకలు తిన్నా దోంకి తిరుగుతూనే చెప్పినా దాంట్లో వున్న 'కోరం' ఆమె రక్తంలో కలిసిపోతుంది మరి నాడు మూర్ఖం మీ మిత్రుడి తెల్లికి బయటపడేరా. నేను

అందుకనే ఆ అనుమానాన్ని లేవదీశాను 'ముగ్గురం కలిసి పడితే ఆ పని ముక్కలవుతుంది' అని. రజని నాకేసి చింతగా చూసి 'మీకు కొన్ని కోణాలలు ఔదార్యం ఆపాదించి వుండవలసింది. అదే నిజమయితే నాన్ని పరీక్షించటానికి ఇక అనువైన సమయం' అంటూ బయలుదేరాడు. అతని మాట కాదు చెప్ప లేకపోయాం. ఇంతలో పుంకుమీద కారంజల్లినట్లు పైనుంచి ఎవరో కుమ్మడం—ఒంటి ప్రాణాలు ఎగురుగా రాలటం జరిగాయి. రజనికు అనుకోకుండా విధిద్రోహనంత సంతోషం కలిగింది. నా గుండెలు మాత్రం అతివేగంతో కొట్టుకున్నాయి. అనాటి నుంచీ ఎముకల్ని అంటిపెట్టుకుని వున్న నమ్మకాల్ని ఎలా విడలించగలం?

రెండు పక్షంగా జరిగిపోయింది. రజని మమ్మల్ని పక్కరించాడు. సాయంత్రం మేడమెట్లు దిగుతూ కాలుజారిపడ్డాను. ఎముకలు విరగవలసిందే కాని అదృష్టవశాత్తూ అంతపనీ జరగలేదు. ఈ సంఘటనను ఆధారంగా తీసుకుని అతనిలో పరివర్తన తీసుకురావడానికి యత్నించాను. సరాసరిగా పుంచలందలన అలా జరిగిందే కాని, శకునాలూ, దీనికీ ముడిపెట్టటం తెలివితక్కువన్నాను. 'ఇదంతా ఆ వేళ జనుసుకున్న దానిఫలితం!' అంటూ సుందరి ఆలోచనా ప్రవాహానికి అడ్డం తగిలింది. అప్పుడప్పుడు ఆ సంఘటన ఎలా మరవగలను? నాలుగో రోజు రాత్రి ఆదివారం నాడు కథాగమనం చిత్రవ్య వత్యాసం.

అస్పష్టంగా కనిపిస్తున్న వదనంలోంచి బయటికి జారుతూన్న విలాపకాంతుల్లో కేవు మునిగిపోయాను. నాలో ఏదో కొలుకొక్కన్నాను. గుహ ప్రతిధ్వనించింది. తొమ్మిదడుగుల ఎత్తున్న బుద్ధుని మళ్లీ చిత్రపట్యం బిగిరాడు

ఏదో వింతగా కోల్పోతున్న అనుభూతి. ఈనాడు ప్రపంచంలో కొన్ని సంవత్సరాల క్రితం వున్న వైభవంలో వైభవాన్ని ముగింపు చేసుకుని విహరిస్తున్న మనకు ఒక్కసారిగా ఈ లోకంలోకి వదులుకోవాల్సి వచ్చింది

అవతల కొంత ప్రకాశం—ఏ కొంత చీకటో— పాపం కాలికి చుట్టుకునివుంటేకి భయంతో తల తిరిగి చూసి ఆశ్చర్యపోయాను

'మానవుడా! మానవుడా!' అంటూ గంతులేస్తూ వస్తున్నాడు అతని బుగ్గలు సొంటపడి అనాయాసత్వంతో నిండిపోయాయి. అతని చుట్టువున్న ప్రకృతులు అటూ యిటూ, గాలికి రెపరెపలాడింది

బాబూ! ఇలా ఇక్కడికెలా వచ్చావు? ఎవరు తీసుకొచ్చారు!' అంటూ గభాలున ఎత్తుకున్నాను.

నావెనకాల కంగారుగా రజని-సుందరి పరుగెత్తుకురావటం చూశాక అంతా అర్థమైంది

'పోకిరివాడా! మమ్మల్ని విచిత్రంగా భ్రమల్ని చేసి బాగా ఆడిస్తున్నావురా! మీరువచ్చినట్టు నాకు తెలియదు సుందరి చేతివుంగరం ఎక్కడో పడిపోయింది అది వగలగానుంటే వెతుకుతున్నాను నిజ లేదు అసలు ఏ దుర్మార్గుడూ కాజేయలేదు కనుక ఇప్పుడు వచ్చిన ప్రమాదమేమీ లేదు ఆ రాతిమీద బాబును కూర్చోబెట్టి వెతుకు దామని వచ్చాం ఈలోగా వాడు పరిశోధకుడిలా బయలుదేరాడు' అన్నాడు రజని వక్కిపోకి కొండంత బరువు తీసుకున్నట్టు సుందరి నవ్వింది రజనిముఖంలో విరాగరేఖలు కదిలాయి

'కానీవ్ శకునాలంటే ఏమిటో అనుకున్నాను— ఇందుకేనా పొందాయినుండి ఇరవైమైళ్ళ ప్రయాణం చేసివచ్చావు? అంతా సెటిల్ కాకుండానే హాస్నే అన్నట్టు మనం చూడని ప్రదేశంలో ఏదో వింత వుందని అనుకోటమే కాని, అది పత్యేవూరమన్న మాట నిజం'

మేం వస్తూనే కొంచెపకం చూశాం

'అయితే రజనా! ఈ గుహలు నీలో ఆధ్యాత్మిక చింతల్ని లేవదీయటం లేదా? పోనీ నీకు దానిమీద నమ్మకం లేదు కనక వదిలేద్దాం. చరిత్రాత్మకంగా - కళారూపంలో నీ లాంటి ఉత్సాహికా కలగటం లేదా? సుమారు వెయ్యి సంవత్సరాల క్రితం ఈ గుహల్లో నివసించిన బౌద్ధ భిక్షువుల జీవితక్రమం, ఆచార వ్యవహారాలు, వీటిని గురించి ఆలోచించాలనిపించటం లేదా?'

'లేదు! తెలుస్తూనే వుంది కొంచెం కష్టం లేకుండా, బుద్ధుని చేత చెప్పటుని పోయినా, గాల

తంగా బతికారు — ఇందులో మెస్మరిజం తగ్గదేమో లేదు ?

అతనితో వాదించి లాభం లేదని ముందే చెప్పాను.

కొంత ఎత్తైన కొండల మధ్య పెద్దలోయ — నా కా కాలంలో అలా ఈ చీకటిలో నిండి వుంటుందని అనిపించి అవతల కొండమీద కొన్ని శిఖరాలు కనిపించాయి కాని అక్కడకు వెళ్ళేమార్గం మాత్రం కనపడలేదు. రమణ ఆ దృశ్యం ఫోటో తీయటానికి కెమెరా సరిచేస్తున్నాడు సుందరి లోయలోకి తదేక దీక్షగా చూస్తోంది నేను ట్రైపాయిడ్ సరిచేస్తున్నాను.

సుందరి ఒక్కసారిగా కెవ్వుమంది

బాబు కనపడలేదు ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ మమ్మల్ని మేం మర్చిపోయి అతన్ని గురించి ఆలోచించనే లేదు అసలే అల్లరిపిడుగు. అంతలోనే కొత్తకోటు రమణ కంగారుగా నాలుగు వైపులా చూశాడు 'అబ్బాయ్' అని అరుస్తూ బాబు గుహ లోంచి పరుగెత్తుకొచ్చాడు

ఆ గుహలోపల ఎడంపక్కకి చిన్న గది వుంది అక్కడంతా చీకటితో నిండివుంది ఒంటరిగా వస్తే ఎంతటి గుండెనిబ్బరం వున్నవాళ్ళైనా జడుసు కుంటారు అయినా అతనా చీకట్లోకి ఏముందని వెళ్ళాడో? కళ్ళు తేలుకున్నాయి ముఖమంతా చెమట బొట్లు మళ్ళీ గట్టిగా అరిచాడు

'ఏం బాబూ? ఏమయింది? అప లక్కడి కెందుకెళ్ళావు?' అని కంగారుపడ్డాడు రమణ. బాబు సమాధానం చెప్పక వెర్రిగా చూశాడు

'జడుసుకున్నట్టున్నాడు రాక్షసుడికి మళ్ళీ మీరు అరవకండి. ఇంక దిగి పోదాం — పదండి — బాబూ' అని సుందరి సమాధానం కోసం ఎదురుచూడకుండా గబగబా దిగిపోయింది చేసేదిలేక మేం కూడా అనుసరించాం అది! అప్పుడు జడుసుకున్నాడు — అందుకే యీ జ్వరం

నా ఆలోచనలు ఒకచోటికి వచ్చి ఆగిపోవటం రమణ నన్ను నవ్వుతూ పలకరించటం ఒక్కసారే జరిగాయి హఠాత్తుగా ఆఫీసులో ఇన్స్పెక్షన్ వచ్చి పడిందని, ఫోన్ చేసి మళ్లీ వెళ్లవలసి వుంటుందని చెప్పాడు. ఆఫీసుదుస్తుల్లోనే విప్పకుండా తిన్నగా బాబుపడుకున్న మంచందగ్గరకు వచ్చాడు. ఆయాసంగా నవ్వుతూ నిద్రపోవటం అతని కొవ్వాగ్యాన్ని కలిగించింది మెడచుట్టూ దుప్పటి కప్పి వుండటంవలన మెడ లోని త్రాడు అతనికి కనిపించే అవకాశం లేదు సుందరి తెలివైంది కనక ముందుజాగ్రత్త పడింది వ్యక్తిగతాభి ప్రాయం ఎలావున్నా ఈ ప్రత్యక్ష నిదర్శనాన్ని ఖండించలేకపోయాను. రమణ బాబు నుదుటిమీద చెయ్యివుంచి చూశాడు

'అరే! జ్వరం నార్మల్‌కు వచ్చినట్టుందే! చిత్రం! డాక్టరు చూడగానే టెంపరేచర్ డౌన్ చేసుకున్నాడే! సుందరీ! వెళ్ళొస్తా! ఇదుగో వస్తున్నా' అంటూ కదిలిపోయాడు

సుందరి విడిచిన దీర్ఘమైన నిట్టూర్పులో వుంటే అర్థం నా ఒక్కడికే తెలుసు పెదవుల మధ్యనుంచి తొంగిచూస్తూ వెలుగుతూ సిద్ధంగావున్న నవ్వును బలవంతంగా అణచుకుని వంటింట్లోకి వెళ్లింది

నాటకరంగంమీద ఓపాత్ర ఎడంపక్కనుంచి వెళ్ళగానే కుడిపక్కనుంచి మరోపాత్ర ప్రవేశించినట్టు రమణ గేటులో డాక్టరుగారితో ప్రత్యక్షమయ్యాడు ఇంకో నిమిషంలో బాబు చుట్టూ చేరుకున్నాము టెంపరేచర్ చూసే ప్రయత్నంలో ఆ 'మంత్రపు తాయెత్తు' కనుక్కున్నాడు

'సుందరీ!' అని పిలిచాడు

నాలుగుకళ్ళు మళ్ళీ రంగంమీదికి చేరుకున్నాయి

'చూడండి! మీరు కోటి నమస్కారాలు నన్ను మీరేమన్నా చేసినా, ఫరవాలేదు కాని బాబునుమాత్రం దక్కనీయండి మీకు తోచదు. ఒకరు చెబితే అర్థంకాదు పిల్లల్లో జడుసుకోటం సహజం — అందుకు ఏ డాక్టరూ ఇంతవరకూ మందు కనిపెట్టలేదు వైద్యం చేయలేదు'

సుందరి దీనంగా చెప్పుకుపోయింది

రమణ ఫక్కున నవ్వేసి ఆ తాడు కాస్తా పుటుక్కున తెంపేశాడు

'పట్టెవెర్రిపిల్లవి సుందరీ' అంటూ హాస్యయుక్తంగా పలికాడు ఈ సందడిలో బాబు మేల్కొని గట్టిగా ఏడవటం మొదలెట్టాడు అతని దృష్టిలో ఇలాంటి నమ్మకాలకు ప్రాధాన్యం లేదు.

'ఇది పూర్తిగా అశాస్త్రీయత—దేన్నైనా పరీక్షించకుండా నమ్మేయటం బుద్ధిమంతుడి లక్షణం కాదు' అన్నాను.

'అంతే కదూ! భూమి గుండ్రంగా వుంది కనక అమెరికాలో పుట్టి, అమెరికాలో బయలు దేరి అక్కడికే చేరుకుంటాం. అది సరే కాని రేపు రెండు గంటలకు ఆపరేషన్ ముగుస్తుందని నమ్ముతున్నాను' అంటూ టెంపరేచర్ చూసి కంటైనర్లో పెట్టాడు.

ఆ రామయ్యగారికి ఆపరేషను చేయాలి. కంటి పాపలో మల్లెపువ్వు మాదిరి క్రమంగా తెలుపు అక్కడ కూడా వ్యాపిస్తుంది. అప్పుడు కళ్లు కనిపించటం మానేస్తాయి గనక "కేటరాక్ట్" అంటారు. దీనికి ఆధునిక విజ్ఞానంలో చికిత్సవుంది. ఆపరేషన్ ద్వారా దృష్టిని తిరిగి రప్పించవచ్చు. రామయ్యగారు ఆపరేషన్‌కు ముందు ఓ చిన్న శాంతి జరిపించాలని, సత్యనారాయణవ్రతం జరిపించాలని కోరుకున్నారు. కాని రతన విదేశంనుంచి అడ్డు చేశాడు. అందుచేత ఆయన కోర్కె తీరింది లేదు.

మర్నాడు అంతా సవ్యంగానే జరిగింది. సర్జన్ మిత్రుడు అతన్ని పిలిచి అడిగాను. అతడు పెదవి విరుపులో అశాస్త్రీయుల్ని ఖండించలేను, యాత్రికుల విజయం—ఏదో పేషంటు విషయంలో ఎలాంటి ఫలితమూ చెప్పలేం—అది ఆ రోగి అదృష్టం మీద ఆధారపడి వుంటుంది, అన్నాడు. నా నరనాడులు కృంగిపోయాయి. అంటే కాపాడవస్తే పాయపడిన కళ్లు అంధకారంలో మునిగిపోతాయన్నమాట! ఈ విషయం తెలిస్తే రామయ్యగారు ఇదంతా దైవకార్య మని గోడకేసి దుమ్మెత్తిపోస్తారు. సముద్రంలో పాతాళంగా కురిసినట్లు ఈ సంఘటనల్లో ఆ కుటుంబంలో కలహాలు జరిగాయి. పోలరాం లోంచి అమృతం లభించినట్లు దీనివలన రతన మారితే బాగానే వుండును. ఈ విషయం ఆ సాయంత్రం రతనతో ప్రస్తావించాను.

'అంటే నాకు ఫుల్ ఓవ్ సరిగ్గా చేయలేదన్న మాట. అలా అనుమానంగా వుంటే ఆపరేషన్ నాకు యింకా ఇష్టం కలిగింది. ఇదేనా ఫెయిల్యూర్ అయితే నా కేసి వర్న్ అంటు కనుక్కుంటాను' అంటూ నవ్వు పటపట కొరికాడు. దాని కన్నా కంటి చూపు పోతే ఏంపోయింది?

రతన ఆ రాత్రి వచ్చిందంటూనే ఇంటికి రమ్మన్న సంగతి చెప్పటానికి వెళ్ళాను. సుందరి భూగోళంతో చూస్తున్నట్టు కనిపించింది.

'చూడండన్నయ్యగారూ! మామయ్య మర్చి జ్వరం వచ్చింది. నిద్దరలో పిచ్చిగా పలవరిస్తోంది. ఎంతో ఏం కొత్తకొత్తగా గుర్తిస్తున్నాం! కళ్లు తెరిచినప్పుడల్లా నన్ను పటకరించి నాయనవైపులా చూస్తున్నారు. ఇప్పటికి వారంరోజులైంది. అదే పరిస్థితి అయోమయంగా కొనసాగుతుంది. ఆయన కంతా వేగిరంగా వుంది. ఏం చేయమంటారు చెప్పండి?'

'అయితే సుందరీ! ఆ కాయకటువంటివల ఏదైనా ఫలితం కనిపించిందా?'

'అయ్యో! ఆ రోజు టీవ అయిపోగానే కళ్లా జ్వరం తిరుగుముఖం పట్టింది. ముఖంలో కళ్ళు వచ్చింది.'

'అయితే మరో రోజు మంత్రించి తీసుకుని పరిపోతుంది.'

'ఎలా? ఆయన తెలిసి చేస్తారా?'

'రతన వున్నన్నాళ్లు తీసిదా చెయ్—దానికి వినడు!'

'అలా పనికిరాదు. కనీసం మామూలుగా తెలిసే మనసులో వుండాలని ఆచారికారన్నారు. ఇదంతా గిట్టదు తీస్తే దాంట్లో మనకు విశ్వాసంలేదని గుళ్లు చేయటమన్నమాట. దాకా వచ్చి మాగాడు ఉదయం ఇంతకు విచ్చారు. మాతోస్ బ్రాడి కీరంలో మాడి పుచ్చుకుంటే మామా నిలబడారయన—నిజం చెబు తాను. ఇలా అనుగడుక్కు ఈ మాతో జగడం పెట్టుకుని కాపరం చేయటమెలా?'

సుందరి కళ్లు నీటితో నిండిపోయాయి. ఆమె కెలాంటి సలహా యివ్వలేక పోయాను.

భార్యాభర్తల మధ్య తెగతెంపులు కాకటానికి పెద్ద పెద్ద కారణాలు అవసరం లేదు. మన శాస్త్రీయ శాస్త్ర దృష్ట్యా దీని పరిణామమూ నిర్ణయించలేం—నాకు తెలిసిన ఓ మిత్రుడు వున్నట్టుండి కర్ణాటక సంగీతం నేర్చు కోటం మొదలుపెట్టాడు. ఇంటిదగ్గర ఒక్క గంట మాత్రమే సాధకం చేసేవాడు. వినలేని విధంగా ఉండలో మెలగిన సతీమణి ఓపికతో వుండలేక అతన్ని విడిచి వెళ్ళింది. అలాగే వీళ్ళద్దరిమధ్యా ఏదైనా అనాంతరం పుట్టుకొస్తుందేమో అని భయపడ్డాను. కాని రతన

సుందరిని ప్రాణం కంటె ఎక్కువగా ప్రేమిస్తున్నాడని నాకు తెలుసు. ఆమె కోసం అతను చేయగలిగిన త్యాగం అంటూ ఏదైనా వుంటే అది ప్రాణాలందివ్వడమై ఉంటుంది.

ఏవో నా చుట్టూ కారుమబ్బులు కమ్ముకుంటున్నాయి.

తరువాత వారం రోజులు వడిగానే జరిగి పోయాయి. డాక్టరు మొదట్లో 'మ్యాలేరియా' అన్నాడు. తరువాత టైఫాయిడ్ అన్నాడు. జ్వరం పోయే దాకా వుంది. కనక హాస్పిటల్‌కు వెళ్ళి రామయ్యగారిని చూసి వస్తున్నాను. తరువాత రెండు రోజులకు రామయ్యగారిని డిశ్చార్జ్ చేశారు. కాని కంటికున్న కట్టు మరో వారం రోజులదాకా విప్ప కూడదన్నారు. రతన తల్లి వెంకటేశ్వరస్వామి ముందు చేసిన తప్పులకు చెంపలు వాయించుకుని బాబును దక్కించుకోమని కోరుకుంటో పొంగబెట్టి ఆమెకు రెండు తూముపాల్ల గిన్నెలు కలిపించి, మాట వినిపించుకోకపోతే పంతొస్తుకుంటూన్నారట!

ఆ రాత్రి ఓ పెద్ద కేసులో వాదించి ఓడి పోయాను. కొండంత నిరాశతో ఇంటికి తిరిగి వచ్చి ఆకేసు తాలూకు వివరాలన్నీ తెలుసుకుని నా వాదనలో బలహీనత ఎక్కడ వుందని ఆలోచిస్తుంటే రతన ఫోన్‌లో పిలిచాడు.

'నాటకంతో తల్లిదండ్రులతో సంబంధం తెంచుకోటానికి సిద్ధంగా వుంటే కొత్త దారిందిట — విన్న నాన్నా పాపం, ఆ రోగంతిని దాటిపోయాడు కనక అలాగే నాకూ జరిగింది. కాని నేను జరుపుకోటానికి సిద్ధంగా లేను. ఇకో ఘనాలైతే దాన్ని ఒప్పుకుంటున్నాను'

ఈ వుపోద్ఘాతం భయాన్ని కలిగించింది.

'బాబు మధ్యాహ్నం పన్నెండు గంటలకు మమ్మల్ని వదిలి వెళ్ళిపోయాడు. వెంటనే రావాలి'

అరగంటలో మెట్లు ఎక్కుకుంటూ ఇంట్లో వాలాను.

ఎవరో కిలకిల నవ్వుతూ 'మామయ్యా! మామయ్యా!' అంటున్నట్లనిపించింది. దయామయుడైన బుద్ధుడు ప్రసాదించే వరాలు ఇలాంటివేనా?.. కళ్ళు చెమ్మగిల్లాయి.

దీపం ఆరిపోగా మిగిలిన చీకటి అక్కడ వుంది.

సుందరి నన్ను చూడగానే ఇంకా గట్టిగా గుండెలు బాదుకుని ఏడవసాగింది.

'నా బాబును చేతులారా చంపారు నా మాట విన్నారు కారు'

అంతకంటె ఎక్కువగా తిరుగుబాటు చేసే శక్తి ఆమెకు లేదు.

'మన ప్రారబ్ధం అంతే—ఏం చేస్తాం? రాసి వున్నది జరక్క మానుతుందా!' అంటూ ఓదార్చటానికి ప్రయత్నించారు. రామయ్యగారు కదలిక లేని శిలలా కూర్చుని వున్నారు. ఆయన ముఖంలో ప్రతి ముడతలోనూ కొన్ని లక్షల బాధలు ముళ్ళుగుచ్చుకుంటూ పాములా మెలికలు పోతున్నాయి. చెప్పి చూశాను నాలుగురకాలా ప్రయత్నించాను ఫలితం లేక పోయింది. కన్నతల్లి బాధ ఒక కంట—ఇది రెండో కంట.

రతనమాత్రం గంభీరంగా వున్నాడు.

'డాక్టర్ లాడ్ని పిలవ తలపెడితే పొరపాటైంది, అతను సరిగా డయాగ్నోస్ చేసివుంటే బాబు'

ఆ గుణం సుందరిలో ఉపశమించదు.

రెండు రోజులు గడిచాక నన్ను కోర్టులో కలుసుకున్నాడు.

'సుందరి ఏమీ సుఖంగా లేదు. వుండు మీద కారం జల్లినట్లుగా బాబును చంపింది నేనని బాధిస్తోంది. మా యిద్దరి అభిప్రాయాల మధ్య ఎంత మాత్రం పొందిక్యం కాని, పోలిక కాని లేదు. కన్న పుట్టింటికి వెళ్ళటానికి అన్ని ఏర్పాట్లూ చేసుకుంది. ఆమెను ఆపటానికి నేను ప్రయత్నించలేదు. స్త్రీ పురుషులు ఎంతకాలం చెలిమిగా ఉన్నట్లు నటించగలరు?'

పచ్చటి సంసారాన్ని ధ్వంసం చేసుకోటం సులువుగానే జరుగుతుంది.

రతనకున్న నా పేర కోపాన్ని తొలగించాలన్నది నా అభిప్రాయం కాదు. నిర్ణయమైన అభిప్రాయాన్ని మార్చటమంటే కొండలను పిండి చేసి తల్లిమీద అతికించటమూ లాంటిది. రతన దేవుణ్ని నమ్మనందుకు నా కేలాంటి బాధా లేదు. ఎందుచేతనంటే నేనూ దేవుణ్ని చూసి లేను. నా పరిశీలనలంగా ఇతరు లందరికీ ఎన్నో రకాల బాధలు కలుగు

తున్నాయి. ఇతరులకు హాని కలగనప్పుడు వారిని సంతోష పెట్టటానికి మన క్షేమం లేకపోయినా ఓ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నట్టు నటించటంలో తప్పులేదు. కూతుర్ని చూపిస్తూ అక్కడేదో విచిత్రమైన వస్తువుందని ఎవరైనా వాదిస్తే ఆ వాదాన్ని ధిక్కరించి, విమర్శించి పోరాడేందుకోటం అనవసరం.

పది రోజులు గడిచాయి.

ఆరోగ్యం సరిగ్గా వుండకపోవటంవలన రజని ఇంటికి వెళ్ళటం వీలుపడలేదు. అందుచేత అక్కడి వాతావరణం ఏ విధంగా తయారైందీ నాకు తెలియదు. ఓ నాడు సాయంత్రం కిటికీ దగ్గరగా పడక్కుర్చీలో పడుకుని కిటికీలోంచి చూస్తున్నాను. ఎప్పుడొచ్చి టాక్సీ రోడ్డువారగా ఆగింది. చెయ్యిపట్టుకుని రామయ్యగారిని రజని నడిపించి తీసుకువస్తున్నాడు. నాకేం అర్థంకాలేదు. రామయ్యగారిని మంచంమీద కూర్చోబెట్టిం తరువాత అడక్కుండానే రజని మొదలుపెట్టాడు.

'నాన్నగారు నా దగ్గర వుండటానికి ఇష్టపడటంలేదు. చిన్నాన్నగారి వూరెళుతున్నారు. మిమ్మల్ని చూడాలంటే తీసుకువచ్చాను.'

'మాతం నాయనా! చిన్నప్పట్నుంచీ కట్టుబాటంతో, దైవభక్తిలో పెరిగాను. ఈ ముసలితనంలో నా నీతులన్నీ ఎలా వదలగలను? ఆపరేషన్ చేశాక వున్న కన్నుకూడా పోయింది.'

'శాస్త్రిగారూ! నేనదికే చెప్పాను. తప్పంతా ఆ సర్జన్‌దే - దానికేమైనా నీకు ఏదైనా అభ్యంతరం వుంటేమో చూడండి - నేను సిద్ధంగావున్నాను.'

'నువ్వు వృధాగా శ్రమపడకు. నేను చేసుకున్న పుణ్యం అంతే - దేవుడికి నామీద దయతప్పింది.'

'అలాగనకండి! కాలం ఒకేరీతిగా వుండదు - ఈ పరిస్థితులలో మీరు కన్న కొడుకుకి దూరంగా వెళ్ళిపోవటం మంచిది కాదు.'

రామయ్యగారు నవ్వారు.

'నేను ముందే చెప్పాను. ఇది రెండురకాల సిద్ధాంతాల మధ్యవున్న పోరాటం. నా కిది కుదరదు. దూరంగా వుండటం మంచిది.'

రజనంటే నాకూ కూడా అసహ్యం వేసింది. కట్టుకున్న పెళ్ళాన్ని పంపేశాడు. తండ్రిని తరిమేశాడు. అతను సాధించిన దేమిటి? తనకూ తన సంఘానికి ఎంతో సేవ చేయలేదు — ఇద్దరూ తిరిగి వెళ్ళిపోయారు.

నేటి విజ్ఞానం దైవాన్ని గురించి ప్రస్తావించదు. సిద్ధాంతాలను అలుసుకుంటూపోయి చివరకు అనంతంలో అస్తమిస్తుంది. నిప్పులేనిదే పొగరానిదన్నట్టు, దేవుడంటూ లేకపోతే ఈ చరిత్ర ఎలా పుట్టింది? కారణరహితంగా ఏదీ జరగదు. తరతరాలుగా వస్తున్న నమ్మకాల్ని కాలదన్ని, కుచున్న స్వల్పతార్కిక జ్ఞానంతో అనంతమైన వెలుగులో ఓ కిరణం కాలాడు అణువుమాత్రం చూడగలిగి నేను సర్వస్వం తెలుసుకున్నానని గుండెమీద చేయివేసుకుని చెప్పటం సులభం కావచ్చు. కాని అంగుళాలుగా ఏర్పడే చిక్కులు అనంతం. అవన్నీ విస్మయాతిరేకంతో వున్న మృగాన్ని కొండచిలువలా చుట్టేసి బాధిస్తాయి.

* * *

నాలుగుమాసాలు గడిచాక ఓ నాడు రజనిఇంటికి వెళ్ళాను. నాలుగోసారి, అప్పుడప్పుడు కలుసుకుని యోగక్షేమాలు విచారించడమే కాని, ఇంటికి వెళ్ళటం ఇదే మొదటిసారి. హాల్లో ఎవరో అమ్మాయితో ఎకసక్కెం నవ్వుతూ కబురు చెబుతున్నవాడల్లా నన్ను చూసి కొంచెం కంగారుపడ్డాడు. ఆ అమ్మాయికూడా వినయంగా లేచి నిలబడింది. నాకేం అర్థంకాలేదు. కట్టుకున్న పెళ్ళాన్ని కన్నతండ్రిని ఏవిటి పగటి వేషాలనిపించింది. అయినా, నిజానిజాలు తెలుసుకోకుండా తొందరపడకూడదని నిగ్రహించుకున్నాను. కుర్చీలో కూర్చోబెట్టాడు. 'నామీద కోపం ఇంకా పోలేదా? నేను మీకు చేసిన ద్రోహమేమిటి?' అడిగాడు.

'అబ్బే! అలాంటిదేమీ లేదు. తీరుబడిలేక.' అని నేనింకా వాక్యం పూర్తి చేయకుండానే 'అవునవును తలపెట్టుకున్న పనులు సరిపోయిండి. ఇంక పరిచయాలు చేస్తాను. ఈమె నా ద్వితీయ కళత్రం. పేరు సుజాత. వివాహం గప్‌చుప్‌గా జరిగినందుకు క్షమించండి. ఈయన నా క్లాస్‌మేట్ సాంబమూర్తిగారు — ఫేమిలీ ఫ్రెండ్' అనగానే ఆ అమ్మాయి నమస్కరించింది. క్షణంలో ప్రతిక్రియ చూపక కోపంతో పొంగిపోయింది. ఆ అమ్మాయి వయ్యారంగా లోపలకు నడిచివెళ్ళి

పళ్లెంలో మైసూరు పాకోలు, గ్లాసు నిండా పాలూ తీసుకొచ్చి నా ముందర వుంచింది.

'ఛీ! . నిన్ను మనిషిగా అనుకోవటం నా పొరపాటు. నిష్కారణంగా సుందరి జీవితం నాశనం చేసినందుకు బాధ లేదు. నిస్సిగ్గుగా మరో అమ్మాయిని పెళ్ళి చేసుకున్నావు, ఎవరెస్టు శిఖరం ఎక్కినట్టు గొప్పగా చెబుతున్నావు. ఇదుగో రమణా! ఈ నాటి నుండి నీకూ, నాకూ సంబంధం నాస్తి' అంటూ అరిచాను.

'ఎవరూ! అన్నయ్యగారా! గదికప్పు కొత్తగా పైకెగిరి పోగలదు. ఏమిటంత గట్టిగా అరుస్తున్నారు?' అంటూ సుందరి ప్రత్యక్షమైంది.

'నాకళ్ళను నమ్మమంటారా? వద్దా?' అడిగాను.

'అప్పుడేనా! ఎదురుగా కనిపిస్తుంటే ఎలా కాదనగలం? మూడు మరి ఇప్పుడే స్నానం చేసి వచ్చినట్టుంది జుట్టు తడిగావుంది' అన్నాను.

'ఏమిటిదంతా?' అడిగాను.

'మీకో పాత్రని రచించినందుకు క్షమించండి. సుజాత సుందరికి స్వయానా చెల్లెలు. సుందరికన్నా రెండు రోజులైంది మిమ్మల్ని రమ్మన్నది ఇందుకే'

'అలంకారాల కార్యాల్లో అద్దంమీద అతగింజ' లన్నపాత సామెతను జ్ఞప్తికి తెచ్చుకున్నాను.

తరువాత రమణ జరిగినదంతా వివరంగా చెప్పుకుపోయాడు. 'నేను ముందే చెప్పాను అతను సుందర్ని విడిచి బతకలేడని. మామగారింటికి వెళ్ళి సుందరిని వచ్చేయమని సామదానభేద దండోపాయాలు ప్రయోగించి బతిమాలి విజయం సంపాదించాడట.

'తర్వాత అమ్మా, నాన్నకప్పుడు వారం రోజుల క్రితం చిన్నాన్నగారి వూరు వెళ్ళాను. ఇద్దర్నీ ఒప్పించేసరికి తలప్రాణం తోకకు వచ్చింది. దేవుడు నాస్తికుడనయితే గనుక నన్ను దండిస్తాడు కాని అమాయకులైన వాళ్ళెందుకు దండిస్తాడని నచ్చచెప్పాను. మరో పర్మిషన్ చేత ఆ రెండో కంటికి ఆపరేషను చేయించాలి'

మనుష్యుల మనస్తత్వాలు ఎంత స్వల్పకాలంలో మారిపోయాయి!.

నాలుగైదు రోజులు గడిచాక ఓ నాడు నేను వచ్చేసరికి రమణ ఆఫీసుకు వెళ్ళిపోయాడు. ఇల్లంతా చిక్కా చిక్కుమంటూవుంది. బాబు అటూఇటూ నవ్వుతూ గెంతుతుంటే చీకటి గదిలో మెరుపు మెరిసినట్టుంది. సుందరి శుచిగా పూజ చేస్తోంది.

'ఏమిటిది?' అడిగాను ఆశ్చర్యపోతూ.

రమణ తల్లి చెప్పుకుపోయింది

'ఏముంది నాయనా! ఆ దేవుడికింకా మామీద దయ కలగలేదు. పుట్టిన ఒక్క నలుసూ అలాపోయిందా మరి—ఇంక దానికి సంతాన ప్రాప్తి లేదని మొన్న ఎవరో జ్యోతిష్యం చెప్పారు. అప్పట్నుంచి అది తెగ ఏడుస్తుంది. వాడితో చెబితే జ్యోతిష్యమంతా కట్టుబోటని అంటున్నాడు. చివరకు బతిమాలి దాన్ని సత్యనారాయణ వ్రతం చేసుకోనిమన్నాను. మొగుడూ, పెళ్ళాం కలిసి ఏ అన్నవరమో వెళ్లి వ్రతం చేస్తే పిల్లలు వెంటనే పుడతారని? కాని మావాడు దైవ నామస్మరణ కూడా చేసాడా? అందుకని ప్రతిశుక్రవారం అదొక్కతే ఇలా చేసుకుంటోంది. దేవుడికి కనికరం కలక్కుండా వుంటుందా?'

'అతను ఇలా తప్పుకున్నాడు! ఆశ్చర్యంగా వుందే!'

'పాపాయి కావాలని అతనికి మాత్రం వుండదా ఏమిటి? అదలావుంచి ఇది దేవుడికి పరీక్ష—సరే చూద్దాం—అన్నాడు ఒకసారి. పాపాయి పుట్టినా అది దైవప్రసాదమని నమ్మడనుకో' సుందరి ఈ మాట విన్నదంటూ సిగ్గుతో తల వంచేసుకుంది. ఆమె బుగ్గలు ఎర్రగా కందిపోయాయి.

ఆ వ్రత ఫలితం ఏమిటో తెలుసుకోటానికి కొంత కాలం పట్టింది.

ఓనాడు రమణ నన్ను 'ఇరానీ రెస్టారెంట్'లో పట్టుకున్నాడు

'చిన్న పార్టీ వుందండి మీరు కూడా రండి' అంటూ తీసికెళ్ళి రకరకాల బొమ్మలు, చీరలూ, పువ్వులు కొన్నాడు. నన్ను కూడా ఇంటికి రమ్మన్నాడు.

'ఈ బొమ్మలెవరికి?' అడిగాను.

'మా చిన్నాన్న కుటుంబం నిన్ననే దిగింది చిన్నాన్న కొడుక్కి' అన్నాడు. ఆ కుర్రాణ్ని నేనింతవరకూ చూసిలేదు. వాళ్ళ పరిచయం చేసుకుందామనుకుని అతన్ని వెంబడించాను. తీరా లేచి ఇలు చేరుకున్నాక అక్కడ కొత్త మొహాలేవీ కనపడలేదు

'మా చిన్నాన్న పాపాయి ఏదీ?' అడిగాను.

'ఆ పాపాయి మా రెండోకంటిదే! మా ఇంట్లో కి పాపాయి రాబోతుందే! . మరి బొమ్మలన్నీ ఎందు కుతున్నారు?' అని సమర్థించాడు. ఆశ్చర్యంగా సుందరివైపు చూశాను

సిగ్గుతో తలవంచుకుని అక్కడనుంచి కదిలి పోయింది.

'కంగ్రాచ్యులేషన్స్ - సత్యనారాయణమూర్తి గారూ' అన్నాను

'అంతా హంబగ్' అన్నాడు

ప్రస్తుతానికి రత్న కుటుంబంలో అందరూ నవ్వుతూ గడిపేస్తున్నా అతని విపరీత సిద్ధాంతాలు ఏదో రోజు వాడు కుటుంబంలో ఎదురౌతాయని నాకు తెలుసు. అందుకని అతనిలో శాశ్వతమైన మార్పు తీసుకురావట మెలాగని ఆలోచించి ఆలోచించి ఏ నిర్ణయానికీ రాలేకపోయాను. రత్న వ్యక్తులతో పోరాటం సాగించటం మానేసి గడియారంగా వున్న నమ్మకాలతో ఏ రాతి గుండెలాంటిదో కొంచెం కాలం పడిపోతూ గడుపుతుంది

మామూలుగా తొమ్మిదింటికి నన్ను తెలిసిన నిద్ర పట్టేసుంది. ఆ నాడు ఎంత ప్రయత్నించినా కన్ను మూతపడలేదు. అంటే దానికేదో కారణం వుందని తెలిసిపోతుంది. చిన్న అర్థంకాటానికి మంచం మీదనుంచి లేవటం, ఎవరో తలుపుతీయటం ఒకేసారి జరిగాయి తలుపు తీస్తుంటూ తెలుస్తుంది రత్న లోపల కొచ్చాడు. పున్నమినాడు దివ్యంగా వెలుగుతున్న చంద్రుడు ఒక్కసారి కాంతి విహీనంగా తయారవునే ఎలా వుంటుంది? రత్న ముఖం కూడా అలాగే వుంది. చొక్కా చెమటతో తడిసిపోయింది. పెదవులు వణుకుతున్నాయి

'మా రీగారూ! తక్షణం రావాలి—సుందరికి నెప్పులు ప్రారంభమై అయిదుగంటల పైచిలుకైంది. డాక్టర్ లార్డ్ ప్రసవం సులభంగా జరగదని, ఆపరేషన్ చెయ్యాలని అంటున్నాడు. అదికూడా ప్రమాదంతో కూడుకుంటున్నాడు. ఏంచేయను? చెప్పండి—' అంటూ మరీ దీనంగా ప్రాధేయపడుతున్నాడు

'రత్నా! ఇందులో నిమిత్తం చేసుకునేదేముంది? డాక్టర్ని నమ్మటం మంచిది...'

'అల్లే!. అదంతా పూర్తయింది. ఇంక కేవలం అదృష్టమే తేలాలి, అంతా దేవుడి చేతిలోనే వుందని అన్నాడు—'

'అప్పుడు అడిగిన్నది వదిలేసే—దేవుణ్ని నువ్వు ధిక్కరించలేవు. నీ యుక్తి విశ్వాసాలతో అతనికి సంబంధం లేదు. నన్ను దీనికి తేసుందరిని దక్కించగలిగింది ఒక్క భగవంతుడే!'

రత్న అయిదు నిముషాల వరకూ మాటాడలేదు. ఒక్కసారిగా ఆవేశం వచ్చినవాడిలా గోడమీదున్న శ్రీకృష్ణుని పటానికి నమస్కరించి, చెంపలు వాయించుకుని, 'కృష్ణా! నన్ను క్షమించు, నా అభిప్రాయాలు పుణాల లేవని నా సుందరిని దక్కించు' అన్నాడు

నా కళ్ళలోని ఆనందంలో పూర్తిగా నిలిచిపోతుం డటంకున్నాను

ఇద్దరం టాక్సీలో హాస్పిటల్ కు వచ్చాం

డాక్టర్ లార్డ్ చిరునవ్వుతో ఎదురొచ్చాడు

'కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ రత్నా!' మొగపిల్లాడు

భయపడవలసిన అవసరం లేదు మారీగారూ!

'మీతో కొంచెం మాట్లాడాలి ఇలారండి' అంటూ నన్ను తన గదిలోకి తీసుకుపోయాడు.

'చిరంజీవి దక్కడే! డంసం పెట్టాడా లేదా?'

'ఆ అంతా అనుకున్నట్టే జరిగింది'

డాక్టర్ లార్డ్ కన్నుగీట పెద్దగా నవ్వాడు

గదిలోంచి బయటకొచ్చాను. రత్న ముఖం ప్రశాంతంగా వుంది.

'రత్నా! నువ్వు ఏమనుకున్నావ తే! ఈ లోకంలో సుఖంగా బతకాలనివుంటే నలుగురూ అను సరించాల్సి, కొనసాగుండా, ఖండించకుండా వుండాలి దాన్ని సుఖం నమ్మినా, నమ్మకపోయినా, నమ్మినట్లు నటించటంలో తప్పులేదు ఈ నటనవలన ఇతరులకు హానిలేదు నీకు మానసిక బాధలేదు. సత్య శ్వేషణకు బయలుదేరితే ముందలో మానవుడిగా బతకలేం ఏ నాస్తికుడుగానో—ప్రొటెస్టెంట్ గానో—గలీలియోగానో—లూథర్ గానో బతకవలసి వుంటుంది సుఖం బతికేది స్వల్పకాలం ఈ మాత్రం దానికి కోరి కోరి అన్ని కష్టాలు కొనితెచ్చుకోవటం ఎందుకు?'

రత్న అంగీకార సూచకంగా తల వూపాడు.

చివరకు నాకో సందేహం కలిగింది—ఇందులో గెలిచిందెవరు? ఓడిపోయిందెవరు? ఏమో!.. జయాప జయాలు దైవాధీనాలు—

సరైన సమాధానమాత్రం రాలేదు.

రాదు కూడా—

మన స్వీయచరిత్రలు

శ్రీ డి. రామలింగం

నేటి గద్య రచనాప్రక్రియలలో స్వీయ చరిత్ర ఒకటి. పూర్వం మన సాహిత్యంలో స్వీయ చరిత్రలంటూ లేవు. అసలు చరిత్ర రచన విషయంలోనే మన దేశీయులకు మొదటినుంచీ అంత శ్రద్ధవున్నట్టు కన్పించదు. మన పూర్వీకులు ఎందుకో పారమార్థిక విషయాలకే ప్రాధాన్యమిచ్చారు గాని లౌకిక విషయాలపై వారికి అంతగా ఆసక్తి లేదు. అందుచేతనే కాళిదాసు ఏ కాలం నాటి వాడు? రామాయణం వ్రాసిన మొల్ల కుమ్మరి వారి ఆడపడుచా, కమ్మరివారి ఆడపడుచా? అనే ప్రశ్నలు ఉదయించినప్పుడు సందిగ్ధంగానే సమాధానం చెప్పుకోవలసి వస్తున్నది. మన ప్రాచీన కవులు తమ కావ్యాల అవతారికలలో తమ పుట్టు పూర్వోత్తరాలు, తమ కృతిని అంకితం పొందేవారి వంశ చరిత్రను కొంత వ్రాసుకున్నారుగాని వాటివల్ల ఆ కృతికర్తల, కృతిపతుల జీవిత విశేషాలు అంతగా తెలియవు. అలాంటి విశేషాలను తెలిపే గ్రంథాలను వారు ప్రత్యేకంగా వ్రాయలేదు. ఈ మన సంప్రదాయం కొంతకాలం కిందటిదాకా సంకోచించి నడిచింది. అయితే ఆధునిక కాలంలో వచన రచన బాగా వ్యాప్తిలోకి వచ్చిన తరువాత అనేక సాహిత్యరూపాలతో పాటు స్వీయ చరిత్ర అనే కొత్త రీతికూడా ఆవిర్భవించింది. అప్పటి నుంచి తెలుగు సాహిత్యంలో కొన్ని స్వీయచరిత్రలూ, ఆత్మకథలూ వెలువడ్డవి.

స్వీయ చరిత్ర అనగా తనను గూర్చి తాను వ్రాసుకోవడం. అలా వ్రాసుకోవడంలో కొన్ని చిక్కులున్నవి. ఇతరులను గూర్చి వ్రాయడం సులభం కాని తన్ను గూర్చి తాను వ్రాసుకోవడమంటే అనేక చిక్కులలో కూరుకొన్న పని. ఆత్మ చరిత్ర వ్రాసుకొనేవారికి వ్యక్తిగతంగా కొంత ప్రతిభ వుండాలి. అంటే ఇతరులకు చెప్పదగ్గ వృత్తాంతమంటూ ఒకటి వుండాలి. సార్థకమైన జీవితం గడిపి, తమకూ కొంత చరిత్ర వున్నదన్న గౌరవం కలిగితేనే ఆత్మ కథలు వ్రాయడం సాగుతుంది. అటువంటి చరిత్ర ఏదీ లేనప్పుడు అది ఆత్మకథ గాక ఏదో అన్నట్టు ఆత్మశ్లాఘ అవుతుంది. అయితే చెప్పుకోదగ్గ చరిత్ర వున్నప్పటికీ ఏదో సంకోచం వల్ల తన్ను గూర్చి తను చెప్పుకోవడమేమిటి అనే భయంతో ఆ పనికి పూనుకోవడానికి కొందరు వెనకాడుతారు. ఒకవేళ వ్రాయాలనే అభిలాష వున్నా ఆత్మస్తుతి, పరనింద అవుతుందేమోనని జంకుతారు. పైగా స్వీయ చరిత్ర సమగ్రంగా వ్రాయాలంటే మొదటినుంచీ ఎప్పటి విశేషాలను అప్పుడు డైరీలలో వ్రాసి, ఆ డైరీలను భద్రపరచుకొని వుండాలి. అలా దినచర్యలు వ్రాసే అలవాటు మన వారిలో చాలామందికి లేదు. మరి పాశ్చాత్యులు అలాంటి దినచర్యలను ఆధారంగా చేసుకొనే పెద్ద పెద్ద గ్రంథాలు కూడా రచించుకొనగలిగారు. అటువంటి డైరీలు లేనప్పుడు కేవలం జ్ఞాపకశక్తిమీదనే ఆధారపడవలసి వస్తుంది. అలాంటి సందర్భాలలో కొన్ని తప్పులు దొర్లిపోవడం సహజం.

ఇన్ని చిక్కులున్నప్పటికీ కూడా తెలుగులో స్వీయ చరిత్రలు వెలువడ్డవి. కొందరు పెద్దలు మిత్రుల ప్రోద్బలంచే వ్రాసి, మరికొందరు వారికి బుద్ధిపుట్టి వ్రాశారు. మానవుడు సంఘజీవి. తన కష్టసుఖాలను తోటివారికి చెప్పుకోవాలనే కోర్కె ప్రతివారికీ వుంటుంది. ఆ కోర్కెననుసరించే తాము చేసిన పనులను, పడ్డ కష్టాలను, తమకు కలిగిన అనుభవాలను ఇతరులకు చెప్పాలన్న అభిలాషతో స్వీయచరిత్రలు వ్రాశారు. ముందు తరాలవారెలా జీవించాలో విషయం వచ్చినవారు తెలుసుకోనే అవకాశం లేకపోతే అనుభవం అనే మాటకు ప్రయోజనం వుండదు. కనుక తమ చరిత్రలను చూచి తమ సంతతివారు, బంధువులు, కుటుంబ గౌరవాన్ని నిలబెట్టాలని, స్వశక్తిమీద ఆధారపడి ఉత్కృష్టపదవులలో జీవించాలన్న ఆశయంతో కొందరు వ్రాశారు. మరి కొందరు తమ చరిత్రలను తమ ఆనందం కొరకే వ్రాసుకున్నారు. ఇంకా కొందరు కాలం గడిచినమీదట తమకెదు

కష్టాలు పడుతూవాడు తను చరిత్ర చూచి, పూర్వం తను వంటి వ్యక్తి ఒకరు వుండేవారని తెలుసుకొని ఊరట పడతారన్న ఆశతో వ్రాశారు. ఏ ఆశయంతో, ఏ ప్రోద్బలంతో వారు వ్రాసినా వాటివల్ల మన సాహిత్యంలో స్వీయచరిత్రలు లేని కొరత తీరడమే గాక, ఆ పెద్దల జీవితచరిత్రల మూలకంగా దేశచరిత్ర కూడా తెలుసుకొనే అవకాశం కలుగుతున్నది.

ఆంధ్ర సాహిత్య లోకానికి వచన రచన, ఉపన్యాసాలు, నాటకాలు, ప్రహసనాలు, జీవితచరిత్రలు, ప్రకృతి శాస్త్రాలు, నవలలు మొదలైన అనేక సాహిత్యాంగాలను చేకూర్చి, ఆధునిక వాఙ్మయ రూపాలకు బాటలు వేసి, ఆంధ్రదేశ చరిత్రలో యుగకర్త అని పేరు పొందిన మహనీయుడు కందుకూరి వీరేశలింగం పంతులుగారే తెలుగు సాహిత్యంలో స్వీయచరిత్రలేని కొరతను తీర్చారు. మన మొట్టమొదటి స్వీయచరిత్రకారిగా వారు తమ చరిత్రను వ్రాస్తూ "తెలుగుభాషలో స్వీయచరిత్రమును వ్రాయబూనుట కిదియే ప్రథమ ప్రయత్నము. తన్ను గూర్చి తాను వ్రాసుకొనునప్పుడు ఈశ్వర ముఖమును చూచి సత్యమునే చెప్ప బూనినను సమకాలపు వారికి అతిశ్రుతిగానో పరనిందగానో భావించి అన్యథా తలచవచ్చును. ఒకానొకప్పుడు పరులనుగూర్చి అప్రియములగు సత్యములను బయలుపరుపవలసి వచ్చినప్పుడు వారికిని, వారి మిత్రులకును, బంధువులకును మనస్తాపము కలుగవచ్చును. అయినను సాధ్యమైనంతవరకు అన్యుల మనస్సులకు నొప్పి కలిగించెడు విషయములను అనావశ్యకముగా ఇందు జొప్పింపమానితిని" అని చెబుతూ ఇటువంటి దుష్కరమైన కార్యానికి తాము పూనుకొన్నందుకుగాను దానిని సమంజసంగా నిర్వహించేందుకు శక్తిని ప్రసాదించవలసిందిగా ఈశ్వర ప్రార్థన కూడా చేశారు. వీరేశలింగంగారి స్వీయచరిత్ర ఒక విధంగా ఆంధ్రదేశ సాంఘిక చరిత్ర అంగంలో ఆ మహామహుని జీవిత విశేషాలేగాక అప్పటి దేశ స్థితి విద్యావిధానం, సంఘంలో అమలులోవున్న దురాచారాలు, మూఢవిశ్వాసాలు మొదలగువాటి నన్నిటినీ బహిర్గతం చేశారు. అట్టి సాంఘిక స్థితిని సంస్కరించదలచిన ఉద్యమంలో వారు ఎట్టి ప్రయత్నాలు చేశారు? ఏయే ఇబ్బందులెదుర్కొన్నారు? ఎటువంటి అభియోగాలు వారిపై మోపబడినవి? వాటి నన్నిటినీ తట్టుకొని ఎలా నిలవగలిగారు? ఆనాటి తెలుగు సాహిత్యం ఏ పరిస్థితిలోవుంది? ఆంధ్రజాతి అభ్యున్నతికి ఆయన చేసిన సేవ ఏమిటి? మొదలైన అనేక విషయాలు ఈ స్వీయచరిత్రలో విశదంగా వ్రాయబడిన వీరేశలింగం పంతులుగారికీ, వారి ప్రతిద్వంద్వులకూ జరిగిన వ్యాజ్యవివాదాల వ్యవహారాలు, కోర్టు కేసులు, మిత్రులతో వారు జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలు, వారి ఉపన్యాసాలు, వ్రాసిన పత్రాలు, ఆకాలంనాటి సంఘసభలపై పత్రికాభిప్రాయాలు, దాఖలాలకు యథాతథంగా ఉదహరించడం చేత అప్పటి ఆంధ్రదేశ విశేషాలు ఏ విధంగానైనా తెలుసుకొనే వీలు కలుగుతున్నది. సామాన్య కుటుంబంలో జన్మించి, పెద్ద వయసులో లేకపోయినా, సంకల్పబలంతో ఆంధ్రజాతికి చరిత్రను కల్పించిన మహాపురుషుడు వీరేశలింగం పంతులుగారు. సంఘ సంస్కర్త, వచన రచనా పితామహుడు, బహుళ గ్రంథకర్త, వారి మహానుభావుడూ అయిన ఆయన స్వీయచరిత్ర ఏ తరంవారికైనా ఉత్తేజకరమైన గ్రంథం.

తిరుపతి రాంబొట్ల జగన్నాథ శాస్త్రిగారు తమ స్వీయచరిత్ర వ్రాసుకున్నారు. ఈయన విశాఖపట్నం జిల్లా వాసి. రెండు గావంచాలు చేతబట్టుకొని ఇల్లు వదలి, జీవయాత్ర కెరిగిన సామాన్యుడీయన. అయినా చివరకు ఏవి ఈయన పంచకేరక తప్పించుకొని స్త్రీవశిస్థితిలో అటు వ్యాకరణ దారులకూ, ఇటు వ్యాపారులకూ కొరకరానివాడై ఘనత గాంచిన వ్యక్తి. ఈయన స్వీయచరిత్రకు విలువేదో బంధుమిత్రుల కోసమే ప్రచురింపబడింది.

కృష్ణాజిల్లా దివి తాలూకా కొక్కిలిగడ్డ గ్రామ వాసి, బలభద్ర కోటయ్య తమ ఆత్మకథ వ్రాసి ప్రకటించారు. వీరు విశ్వబ్రాహ్మణులు, బ్రాహ్మణ ప్రభావంతో స్వీయ సంఘోద్ధరణకై పాటుపడ్డ వ్యక్తి.

రాయసం వెంకట శివుడుగారు తమ స్వీయచరిత్ర వ్రాసి ప్రకటించారు. ఈయన వీరేశలింగం పంతులుగారికి శిష్యుడూ, సహచరుడూ. బాల్యంనుంచి సత్ప్రవర్తన కలిగి ఉన్నత విద్యాభ్యాసం చేసి, ఉపాధ్యాయ పదవిలో వుండి, కటకపట జిల్లాలోని వెంకటగిరి మహారాజా వారి కళాశాలకు ప్రధానాచార్యులై 'సత్యసంవర్ధని,' 'జనానా' మొదలగు పత్రికలను నడిపి, స్త్రీ జనాభ్యుదయానికై కృషి చేసి, గుంటూరులో కొన్ని వేల రూపాయలు ఖర్చుపెట్టి ఒక

మందిరమును నిర్మించి ప్రజల కర్పించిన ఉదార పురుషుడీయన. వీరి ఆత్మచరిత్రకు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు పీఠిక వ్రాస్తూ 'ఇది వెంకటశివుడుగారి సొంత కథ కాదు. ఆంధ్రదేశంలోను, హిందూదేశంలోను, ప్రపంచమంతను కలిగిన భావపరివర్తన కూడా ఇందున్నది' అన్నారు.

'సూర్యనారాయణీయము' మరొక స్వీయ చరిత్ర. ఇది 'సామాన్య సంసారి జీవిత కథ' అని రచయిత వల్లూరి సూర్యనారాయణరావుగారు చెప్పుకున్నారు. బందరులో వకీలుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వాదిగా పేరుపడ్డవారీయన. అన్ని విషయాల లోను స్వతంత్రాలోచన గల వ్యక్తి. పరోపకారం ఆదర్శంగా పెట్టుకున్నవారు. తాము స్వార్జితంగా సంపాదించిన డెబ్బదివేల రూపాయల ఆస్తిని విద్యాసంస్థ కిచ్చివేసిన వదాన్యులు. మానవుడు స్వశక్తి మీదనే ఆధారపడి జీవించడం గౌరవమనీ, కర్తవ్యోన్ముఖులుగా ఉండి ప్రజాసేవ చేయవలెననీ, ఆయన తమ స్వీయచరిత్రద్వారా ప్రబోధించారు.

'కళాప్రపూర్ణ' చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారి స్వీయచరిత్రకు ఒక ప్రత్యేకత ఉన్నది. ఆయన పుట్టంధులు కాదు గాని తరువాత దృష్టిని కోల్పోయారు. పుట్టింది బహు సామాన్యకుటుంబం. కాని వ్యక్తిత్వం గొప్పది. చిలకమర్తివారు వీరేశలింగంగారి అనుయాయుల్లో సంఘ సంస్కరణోద్యమానికీ, సాహిత్యానికీ, తెలుగు నాటకరంగానికీ అపారమైన సేవచేశారు. మొదటినుంచీ వీరికి ప్రజాహితజీవనం గడపవలెనన్న వాంఛ ఉండేది. స్వయంగా ఎక్కడికీ పోలేకపోయినా, ఎవరినో ఒకరిని వెంటబెట్టుకొని ప్రతి మహాసభకూ హాజరై వక్తల ఉపన్యాసాలను శ్రద్ధగా విని, నిస్సంకోచంగా తమ అభిప్రాయాలను వ్యక్తీకరించి, ప్రజాహిత జీవనంలో ఉద్వేగం కలిగించిన ప్రతిభాశాలి ఆయన. హాజరైన మహాసభలు, ఇచ్చిన ఉపన్యాసాలు అనేకం. ఆంధ్రదేశంలో విద్యావ్యాప్తికి, సంఘ సంస్కరణకు, మతోద్ధరణకు, విద్యార్థుల సంక్షేమానికి, మహిళాభ్యుదయానికి రాజకీయ సంస్కరణలకు, లలితకళల అభివృద్ధికి ఎంతో పాటుపడడమే గాక అనేక గ్రంథాలు రచించి ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి 'కళాప్రపూర్ణ' బిరుదు పొంది, తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా ఉండే స్థానం సంపాదించుకొన్న ప్రజ్ఞావంతులు. మన స్వీయ చరిత్రలలో చిలకమర్తి వారి స్వీయచరిత్ర పాఠకుని అత్యంతాసక్తి కలుగజేస్తుంది. కారణం వారి సరళ రచనాశైలి, వినయ పూర్వకము, నిగ్రహాయుతము అయిన వారి చెప్పే విధానమూను.

ఆంధ్రోద్యమంలో, భారతదేశ రాజకీయ రంగంలో, విజ్ఞానోద్యమంలో పనిచేసిన పలువురు ప్రముఖుల స్వీయచరిత్రలు తెలుగు సాహిత్యానికి అలంకార ప్రాయమైనవి. ఒకరు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు, శాసనసభ్యునిగా, ఆంధ్ర మహాసభాధ్యక్షునిగా, కాంగ్రెసువాదిగా గాంధిమహాత్ముని గౌరవాదరాలకు పాత్రుడైన మహావ్యక్తి ఈయన. భారత ప్రథమ స్వాతంత్ర్య సమరం గడిచిన కొన్నాళ్ళకే దేశభక్తుడు పుట్టాడు. ఆయన స్వీయచరిత్ర డెబ్బయి ఏండ్ల ఆంధ్రదేశ చరిత్ర భారతదేశ చరిత్రకూడా అందులో ఉన్నది. సత్య తత్పరత, ఆస్తిక్యము, వినయం, నిరంతర సేవాసక్తి, ఆత్మనిగ్రహం—ఇవి దేశభక్తుని ఉత్తమ గుణాలు. "జీవితములో సుఖదుఃఖము లనునవి వ్యక్తికి మాత్రమే సంబంధించినవి. పరుల కుపకరించునదే సార్థక జీవనమని యెంచుచు అయితే ఈ నిశ్చయము లోకులు చేయగలిగినచో సాధారణముగ ఎవ్వరి జీవితమందైనను సుఖదుఃఖములు రెండును అనుభూతములగుచుండును. దినదినమును నూతనానుభవములు కలుగుచుండుటచే, జీవితము నూతన కళలతో శోభిల్లు నొక నాటకరంగమువలె నుండును. నిర్మల చిత్తము కలిగి, సత్యనిష్ఠతో ప్రవర్తించువారికి మనఃక్లేశమునకు కారణముండనేరదు." అని కొండా వెంకటప్పయ్య పంతులుగారు తమ జీవితానుభవమును కూర్చి చెప్పినారు.

రెండవది టంగుటూరి ప్రకాశం పంతులుగారి 'నా జీవితయాత్ర' అనే ఆత్మకథ. ఆంధ్రప్రజానాయకులుగా ప్రకాశంగారు అనితరమైన స్థానం పొందారు. లక్షలు సంపాదించి, లక్షలు ఖర్చుపెట్టిన త్యాగి. గుండె నిబ్బరానికీ, ధైర్య సాహసాలకూ, త్యాగాలకూ ప్రకాశం పంతులుగారిని చెప్పుకొని మరొకరిని చెప్పాలి. ఆంధ్రుల గుణగణాలకు ఆయన ప్రతినిధి. కాంగ్రెసువాదిగా, పత్రికా సంపాదకుడుగా, మంత్రిగా అవిభక్త మద్రాసుకూ, ఆంధ్ర రాష్ట్రానికీ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవ అనుపమమైనది. అసలు దక్షిణ భారతంలో జాతీయోద్యమానికి ఊపిరిచ్చిన ధీరోదాత్తుడు ఆయనే. ప్రకాశం పంతులుగారి స్వీయ

చరిత్ర రచయితలాదికి అవశ్య(ప్రాయమైన వీరగాథ. పైగా ఇది సాహితీమూల్యం కూడా సంతరించుకొన్నది.

పూర్వకవి ‘ కను-నా దేశం ’ అను పేరుతో గదర్ వీరుడు దర్శి చెంచయ్యగారు వ్రాసుకున్న స్వీయ చరిత్ర ‘బాంబుల అర్థ శతాబ్దిలో మనదేశంలో ఆర్థిక, సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో వచ్చిన ప్రతి మహోద్యమం దర్శి చెంచయ్యగారి జీవిత పర్వం మిగిల్చింది’ అని ఒకరు కరంలన్న మాట అక్షరాలా నిజం. అటు నాయకుడూ కాక ఇటు అనుచరుడూ కాక, ముక్కుకు సూటిగా పోయే తనకు తోచిన ఉద్యమంలో పాల్గొన్న చెంచయ్యగారి ఆత్మకథ ఉద్యమాకరమైంది. తమ స్వీయచరిత్రకు ప్రధాన ప్రాతిపదిక ‘మనదేశ మహోద్యమాలకు ప్రాయ మయిన గాంధీ మహాత్ముని జీవితచరిత్ర తెలుపుకు వచ్చి నాడిపోయాను. అంతగొప్ప ఆత్మకథ తమకాని నేను వ్రాయడమేమిటని నాలో నేను సర్దుకున్నాను. కాని ఆ మహోద్యమంలో మహాత్ముని జీవితమెంత అల్లుకుంటుందో నా పరిస్థితి అందులో కొంత లేక పోలేదు. అన్నభావం ద్రాతిమ నన్ను ఈ రచనకు ప్రేరేపించింది” అని చెంచయ్యగారు చెప్పుకున్నారు. భారతదేశం పరాధీన స్థితినుంచి బయటపడటానికి ఎన్ని రాంత జాతి నేతలలో ఎంత బలీయంగా వుండి ఇలాంటి విప్లవ వీరుల జీవిత చరిత్రలవల్ల తెలుస్తుంది.

డాక్టర్ వి యస్ కేసరిగారు ‘నా చిన్ననాటి ముచ్చట్లు’ అంటూ తమపత్రిక గృహలక్ష్మిలోనూ, ఇతరత్రా కొన్ని వ్యాసాలు వ్రాశారు. అవే పుస్తక రూపంలో వెలువడ్డాయి. డాక్టర్ కేసరిగారు రాజకీయ నాయకులు కారు. వైద్యులు. పత్రికా సంపాదకులు. కేవలం వరాయణులు, చిరస్మరణీయులు. వైద్యరూపంగా, పత్రికా ముఖంగా, విజ్ఞానం స్త్రీ కల్యాణ ప్రచారకరూపముగా అయిన స్త్రీలకు చేసిన సేవ సంస్మరణీయమయినది. ముద్రాసులో మైలాపూరులోని కేసరివిద్యాలయము, త్యాగరాయనగర్‌లోని కేసరి ప్రాథమిక పాఠశాల అయిన దాతృత్వానికి చిహ్నాలు. దాదాపు రెండులక్షల రూపాయలు ప్రజోప హితార్థ కార్యాలకు దానంచేసిన వదాన్యులాయన. అంతేకాగ పండితులకు నాయకులకు సత్కరించిన గోష్ఠాపకుడుకూడా. ప్రాచీనకళా సంస్కృతుల పట్ల అపారాభిమానం గల వ్యక్తి డాక్టరు కేసరిగారు.

పండితులూ, పరిశోధకులూ, భాగవతోత్తములూ అయిన వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ‘ప్రజ్ఞా ప్రభాకరం’ అను పేరుతో ఆత్మకథ వ్రాసుకున్నారు. మరి కొందరు పద్యరూపంలో తమ స్వీయచరిత్రలనూ స్వీయానుభవాలనూ వ్రాసుకున్నారు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన శ్రీ చెళ్ళపిళ్ల వెంకటశాస్త్రిగారు ‘కాశీ చర్య’ ఈ సందర్భంలో సంస్మరించదగినది.

సాధారణ జీవిత చరిత్రకూ, స్వీయ చరిత్రకూ ఒక భేదం వుంది. ఒకరు మరొకరి జీవిత చరిత్ర వ్రాసినప్పుడు అన్ని వివరాలు సమగ్రంగా లభించక పోవచ్చు. కాని ఎవరి చరిత్రను వారే వ్రాసుకొన్న పక్షంలో సంగతులన్నీ సంపూర్ణంగా ఉదహరించ డానికి వీలవుతుంది. అయితే స్వీయచరిత్రలో కూడా ఆత్మకథలు వ్రాసుకొని దుర్గుణాలను, లోపాలను వెల్లడించడం జరగక పోవచ్చు. అయితే మన స్వీయచరిత్ర కారులు వారిలోపాలను చాలవరకు నిష్పక్షపాతంగా వెల్లడించారు. మహాపురుషులైన వారి చరిత్రలు అత్యంతం పఠనీయమైనవి. అవి మనకు గర్వాన్ని, తెల్పి, ధైర్యమును ప్రబోధించి, వెలుగు నీడ లలో కూడిన ఈ జీవనయాత్రలో మార్గ సూచికలుగా ఉపకరిస్తాయి.

మన గద్యరచనలో స్వీయచరిత్ర విభాగం ఇంకా విస్తృతం కావడం అవసరం. ఇంకా ఎందరో పెద్దల స్వీయచరిత్రలు వెలువడాలి. ముఖ్యంగా పద్మ భూషణ మాడపాటి హనుమంతరావు పంతులుగారు, గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు, తల్లావఝుల శివశంకరస్వామిగారు, విశ్వనాథ సత్యనారాయణగారి వంటి అనుభవజ్ఞులు సాహితీపరులు తమ స్వీయ చరిత్రలను వ్రాసి ప్రకటించాలి. ఆ స్వీయచరిత్రలు వెలువడడానికి వారి మిత్రులు ప్రోత్సాహం చేసి, తద్వారా స్వీయచరిత్ర విభాగాన్ని మరింత సంపన్నం చేయాలి.

చతుర్ముఖులు

శ్రీ అంగర సూర్యారావు

పాత్రలు:

గోపాలరావు	రామచంద్రకవి
కీర్తిశ్రీ	కమలాకరం
విశ్వనాథం	గణపతి
వెంకటసుబ్బయ్య	పాపారాయుడు

రంగమణి.

స్థలం: కళామంటపం

సమయం: రాత్రి 7 గంటలు.

హాలుమధ్య ఒకద్వారం కనిపిస్తోంది. తలుపులు మూసివున్నాయి లోపలి నుంచి నృత్యంచేస్తున్నట్లు మువ్వల ధ్వని, పాట - తక్కువస్థాయిలో విని పిస్తున్నాయి హాలులో — సింహాసనం ఆకారంలోవున్న ఒక కుర్చీ, దాని ముందు అందంగా అలంకరించబడిన ఒక టేబిలు వున్నాయి టేబిలుకు కుడి వైపున మూడు కుర్చీలు వున్నాయి. కుడివైపునుంచి కీర్తిశ్రీ వస్తాడు. వయస్సు 35 సంవత్సరాలు. ఖద్దరు లాల్చీ, పంచె, భుజంమీద ఖద్దరు శాలువా-చూడగానే 'కవి' అని తెలుస్తుంది కీర్తిశ్రీ హాలు ఖాళీగా వుండడం చూసి నిరుత్సాహపడతాడు ఒకక్షణం ఆలోచించి హాలుమధ్య వున్న ద్వారం దగ్గరకు వెళతాడు. చెయ్యి వెయ్యగానే ఒక్కసారిగా తలుపులు తెరుచుకుంటాయి ఉధృతంగా మువ్వలధ్వని, క్షేత్రయ్య పదంలోని చివరి చరణం వినిపిస్తాయి.

"...దేవరే వరుడు కావలెనని
భావజుని పూజ లొనరించిన
ఆ వనిత పేరేమి సెల వీరా,
సిగ్గేల రేరా!"

లోపలినుంచి గణపతి వస్తాడు వయస్సు 18 సంవత్సరాలు. లాల్చీ, పరాయి వేసుకున్నాడు కాళ్ళకు మువ్వలు వున్నాయ్.)

గణపతి (కీర్తిశ్రీని పరీక్షగా చూస్తూ) ఎవరండీ మీరు?

కీర్తిశ్రీ నేను కీర్తిశ్రీని—విశ్వనాథం గారు వున్నారా?

గణ మీ పేరు ఎక్కడో విన్నట్టుందే! (ఆలోచిస్తాడు)

కీర్తి (తేలిగ్గా) అహా! దాని కేముంది! వినే వుంటావు.

గణ (ఏదో జ్ఞప్తికి వచ్చినట్లు) మీరు పత్రికలలో యేమైనా రాస్తూవుంటారా?

కీర్తి కవిత రాస్తాను.

గణ అద్దదీ! అలా చెప్పండి. మిమ్మల్ని చూడగానే అనుకుంటేనే కవిగారని తెలిసిపోయింది. లోపలికి దయచేయండి

కీర్తి తీరిక లేదు. యిప్పుడు నేను రాచకార్యంమీద తిరుగుతున్నాను.

గణ: కవులకు రాచకార్యాలేమిటి చెప్మా!

కీర్తి: అబ్బాయీ! నువ్వు చిన్నవాడవు. నీకు యీ పెద్ద విషయాలు తెలియవు ఇటీవల సాహిత్య

రంగాన్ని మేం రాజకీయరంగానికి దగ్గరగా తీసుకువచ్చాం.

విశ్వనాథం (లోపలినుంచి) గణపతీ! గణపతీ!

గణ (ద్వారం దగ్గరకు వెళ్ళి) యిక్కడే వున్నానండి మీకోసం యెవరో వచ్చారు

విశ్వ (లోపలినుంచి) యిప్పుడెవరురా దిగబడ్డారు?

గణ (పేరు మర్చిపోయి) శ్రీ... శ్రీ...

(విశ్వనాథం లోపలినుంచి వస్తాడు. తెల్లగా, లావుగావున్నాడు గుండ్రటి ముఖం, గిరజాలు, గావంచా లాల్చీ, పంచె—నాటకాచార్యుడికి కావలసిన లక్షణాలన్నీ వున్నాయి వయస్సు 30 సంవత్సరాలు)

విశ్వ: (శ్రీశ్రీని గుర్తించి చిరునవ్వుతో) ఓహో! మీరా శ్రీశ్రీగారూ! ఎవరో అనుకున్నాను

శ్రీశ్రీ: రామచంద్రకవిగారు రాలేదా?

విశ్వ లేదండీ నేనూ వారికోసమే చూస్తున్నాను

శ్రీశ్రీ (రిస్టువాచీ చూసి) ఎంతో టైంలేదు ఏర్పాటులు యింకా పూర్తికాలేదు నేను వెళ్ళి రామచంద్రకవిగార్ని తీసుకువస్తాను (కుడివైపు వెళుతూవుంటాడు)

విశ్వ శ్రీశ్రీగారూ! చిన్నమాట! (శ్రీశ్రీని సమీపించి) గోపాలరావుగారివంటి సుప్రసిద్ధ నాయకుడు మీ రచయితల సమావేశానికి వస్తున్నందుకు నాకు చాలా సంతోషంగావుంది

శ్రీశ్రీ: (ప్రసన్నుడై) మీవంటి సహృదయులకు సంతోషంగానే వుంటుంది (కోపంతో) కాని . వుంటారు చూడండి కొందరు

విశ్వ పోనిద్దురూ! వాళ్ళ మాటలను పట్టించుకుంటే మనం తుగంపేళ్ళ మర్యాదగా బ్రతికేం

శ్రీశ్రీ మీకలా చెప్పలోయి మానేశారు

విశ్వ అహా! మరేంలేదు యీ సమయంలో గోపాలరావుగారికి నాపేరు కొంచెం సిఫారసు చేయించాలి

శ్రీశ్రీ: తప్పకుండా చేయిద్దాం మన రామచంద్రకవిగారు యెంత చెబితే అంత దానికి తిరుగులేదు

విశ్వ మీరు కలుగురూ కలిసి నాటక సంఘంలో నాపేరు పడేలా చూడాలి

శ్రీశ్రీ తప్పకుండా చూద్దాం. యిప్పుడే వస్తాను (కుడివైపు వెళ్ళిపోతాడు)

విశ్వ (ఆలోచిస్తూ) యిది మంచి సమయం

గణ దేనికండి?

విశ్వ గోపాలరావుగారిని మంచిచేసుకోటానికి

గణ ఆయన్ని మంచిచేసుకోవటం యెందుకు?

విశ్వ ఈనాడు కళారంగం అంతా ఆయన చేతుల్లో వుంది ఆయన తలుచుకుంటే యేమైనా చెయ్యగలరు

గణ అయితే మన వర్తకాలకు ఆహ్వానించండి. నేను నాలుగు నాటకాలను అభినయించి చూపిస్తాను

విశ్వ నువ్వు అభినయిస్తే లాభంలేదు — సర్వాంగ శోభితమైన, సింహమధ్యమ అయిన లలనామణి కావలి

గణ అటువంటి వర్తి యిప్పుడు యెక్కడ దొరుకుతుందండి?

విశ్వ అదే ఆలోచిస్తున్నాను మంచి చిక్కువచ్చి పడింది గోపాలరావుగారిని ఆహ్వానిస్తాం బాగానే వుంది కనీసం ఒక శిష్యురాలిద్వారా ఆయనకు పూలమాల సమర్పించాలి

గణ (గుండెలమీద చెయ్యివేసుకొని) నేను స్వయంగా సమర్పిస్తానండి.

విశ్వ (కోపంతో) పూజకోసమోయ్ అందుకు నువ్వు పనికిరావు

గణ (నిరుత్సాహపడి) అదేమిటండీ? నాకేంలోటు?

విశ్వ (విసుగ్గా) నీకేం లోటులేదురా నాయనా!— కానీ ఆడవాళ్ళద్వారా సమర్పింప చెయ్యడం ఒక ఫాషన్

గణ యింత అకస్మాత్తుగా శిష్యురాలు యెలా దొరుకుతుందండి?

విశ్వ యిదివరకు కోమల, కల్పవల్లి వుండేవారు. వాళ్ళు వుంటే ఈ బాధలో

గణ (మధ్యలో అందుకొని) వాళ్ళు యిప్పుడు గోపాలయ్యగారిదగ్గర నేర్చుకుంటున్నారండి

విశ్వ ఆ గోపాలయ్య మన ప్రాణానికి యముడిలా తయారయ్యాడు.

గణ ఆయనదగ్గర చాలామంది నేర్చుకుంటున్నారండి.

విశ్వ యీ రోజుల్లో బాబూ, సర్వం కొనాలి. విద్య కూడా వాళ్ళకేదు అందుకే గోపాలయ్యలాంటి వాళ్ళు కిలారుడే అప్పుచేస్తున్నారు గోపాలయ్యని మించిపోవాలంటే నాకు ఒకటే ఉపాయం తోస్తోంది.

గణ ఏమిటండీ అది?

విశ్వ : నాటక సంఘంలో స్థానం సంపాదించడం

గణ : దానివల్ల లాభం ఏమిటండీ?

విశ్వ అంతా లాభమే. ఎక్కడకు వెళ్ళినా రాత్రిలో వెళ్తున్న మనమీద "సుప్రసిద్ధ నాట్యాచార్యులు" అనే ముద్ర అమాంతంగా పడిపోతుంది యీ రోజుల్లో మనకు కావలసిన విద్యకంటే ముద్రపడడం అత్యంతముఖ్యం అర్థమయ్యిందికదూ! ఒకొక్కసారి ముద్ర పడిందనుకో—యిహ దానికి ధక్కే తిరుగుండదు

(చీకటిపడుతున్న సమయంలో కుడివైపునుంచి వెంకటసుబ్బయ్య వస్తాడు సిల్కు చొక్కా గావంచ, వేళ్ళకు ఉంగరాలు—ధనవంతుడని తెలుస్తుంది చేతిలో బ్రీఫ్ బాగ్ వుంది)

వెంకటసుబ్బయ్య (వస్తూనే) ఏమిటండోయ్ విశ్వనాథంగారూ తిరుగులేదంటున్నారు?

విశ్వ ఓహో! వెంకటసుబ్బయ్యగారా! ఏమిటి— ఎప్పుడూ లేనిది యిలా దయచేశారు?

వెంక యిక్కడ దగ్గరలో సమావేశం వుంటేనూ! కాస్సేపు కూర్చునిపోదామని వచ్చాను యింకా ఎవరూ రాలేదా?

గణ (ఆశ్చర్యంగా చూస్తూ) మీరు సిల్కుస్టోర్స్ ప్రొప్రయిటర్ గారు కదండీ?

వెంక (గణపతి కేసిచూసి) అవును. (విశ్వనాథంతో) యీ కుర్రాడెవరండీ?

విశ్వ : వీడు నా శిష్యుడు గణపతి యీ వూళ్ళో ఏ నాట్యాచార్యుడైనాసరే నా శిష్యుడితో సమాన స్థాయిలో నాట్యం చెయ్యగలుగుతాండేమో చూద్దాం

వెంక . మంచి శిష్యుణ్ణే సంపాదించారు.

విశ్వ : సంపాదించడం కాదండీ—తయారుచేశాను.

గణ : (ఆశ్చర్యంతో) సిల్కుస్టోర్స్ ప్రొప్రయిటర్ గారికి కళయెడల సమావేశానికి సంబంధం ఏమిటా అని నా సందేహం!

విశ్వ (గణపతి కేసి కోపంగా చూస్తూ) ఛస్! ఫూలిష్! (వెంకటసుబ్బయ్యతో) చూడండి వెంకటసుబ్బయ్యగారూ! మా వంటి కళాకారులను ఆదరించకపోతే యే సంస్థా బ్రతకలేదు.

వెంక అవి వెనకటి రోజులు యిప్పుడు మనుష్యుల్ని కళలలో పెట్టి కొలవటంకాదండీ డబ్బుంటే పన్ను! నుంచుంటే పన్ను! సినిమాకెళితే పన్ను! కారెక్కితే పన్ను! చివరకు కాలం చేసినా పన్ను వేస్తున్నారు దానధర్మాలమీద కూడా పన్నేసేరాయిక దా!

విశ్వ మీరు చెప్పింది నిజమే అనుకోండి మీలాంటి వారు మనుష్యుల్ని కొంచెం ఆదుకోవాలి

వెంక అయినా రూపాయలు దాటి దండా యిస్తూ ఆదాయం ఒప్పుకోరు అ అయిదు రూపాయలకైనా వచ్చి రెడీ ఒప్పించాను.

విశ్వ మా దయ!

వెంక మీ శిష్యుణ్ణి—ఓ రెండు నిముషాలు—విడిచి పెట్టగలరా?

విశ్వ అలాగే తీసుకు వెళ్ళండి నాకూ కొన్ని పనులు వున్నాయి నా వక్తృత్వం సంగతి విద్యాయింత్ర కలిసిన రోజు యిది (మధ్యద్వారంలోనుంచి వెళ్లిపోతాడు.)

వెంక (గణపతిని ఒక ప్రక్కకు తీసుకువెళ్ళి) అబ్బాయ్ నీకు హేండ్ కెమెరాతో ఫోటోలు తియ్యడం వచ్చునా?

గణ (సంతోషంతో) ఓ! అద్భుతంగా తీస్తాను నేను స్నాప్ షాట్సు తియ్యడంలో ఎక్స్‌పర్టును.

వెంక యిదివరకు ఎప్పుడైనా తీశావా?

గణ చాలాసార్లు తీశాను—ఓసారి సుందరకేశీ గార్డెన్ ప్రక్కనుంచి వస్తోంది. అప్పుడు నేను ప్రిన్సిపాల్ గారి రూం దగ్గర వున్నాను. చూశాను. వెంటనే స్తంభం వెనక్కి వెళ్లాను. జేబులోంచి చిన్న కెమెరా తీసి ఒకేఒక స్నాప్ షాట్ .

వెంక (నవ్వుతూ) యిహనేం! నీకు బాగా తెలుసు.

గణ : (తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ) కెమెరా క్లిక్ మంది. వెంటనే వెలిగిపోయింది. వెళ్ళి తీసి చూశాను. నా ప్రిన్సిపాల్ గారు ఆశ్చర్యకారంలో కనిపించారు. కెమెరా అద్భుతమైనది.

వెంక : అరరే! దొరికి పోయారన్నమాట!

గణ : నేను మూడు రోజులు అహోరాత్రాలు విచారించాను.

వెంక : కెమెరా పోయిందనా?

గణ : కాదు. సుందరవేణి ఫోటో పోయిందని

వెంక : సరే! అదంతా యిప్పుడెందుకు? నాకు నీతో చిన్న పనివుంది

గణ : నన్ను పూర్తిగా చెప్పనివ్వండి. ఆ తర్వాత నేను కొన్నాళ్ళ పాటు వర్తమానాలలో అడుగుపెట్టాను. ఇప్పటికీ నా కెమెరా కాలేజీ మ్యూజియంలో వుంది. మీకు కావాలంటే మా కాలేజీకి వెళ్ళి దాన్ని చూడొచ్చు

వెంక : నువ్వు—అవసరానికి తగిన మనిషివి దొరికి నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను

గణ : ఇప్పుడు చెప్పండి ఏం చెయ్యమంటారో?

వెంక : (సంచిలోంచి కెమెరా బయటకు తీసి) యీ కెమెరా జాగ్రత్తగా పట్టుకో. మునసబు గోపాలరావుగార్ని ఎరుగుదువా?

గణ : తెలియదండి

వెంక : (ఆశ్చర్యంతో) అరే! గోపాలరావుగారినే ఎరగవా?

గణ : నేను విన్నానండి మంచి పేరుంది. ఊరిలో ఎవరినైనా కలుసుకొని తీయించుకున్న ఫోటోలో చూశానండి. మనిషిని మాత్రం చూడ్లేదు.

వెంక : ఇప్పుడు ఆయన మధ్యాహ్నం భోజనం చేయగానే కలిసిండా?

గణ : అదే తెలియడం లేదు

వెంక : గోపాలరావుగారు రాగానే ఆయనతో కలిసి ఒక ఫోటో తియ్యి. ఆ తర్వాత నేను పేపర్ కెంపించాను అయన ప్రక్కకు వెళతాను. వెంటనే మేం యిద్దరం కలిసివున్నట్టు—అతి జాగ్రత్తగా ఫోటో తియ్యాలి. అదే ముఖ్యం.

గణ : (తేలిగ్గా) ఓ! అదెంతపని!

వెంక : మేం యిద్దరం కలిసి మాట్లాడ్డం మొదలెట్టిన తర్వాత ఒక ఫోటో తియ్యి. యిద్దరం నవ్వుతూ వుంటే మరో ఫోటో తియ్యి. నువ్వు తీసిన ఫోటో లన్నిటిలో మేం యిద్దరం తప్పకుండా వుండి తీరాలి

గణ : అదంతా నాకు వదిలిపెట్టండి. యే పోజ్ లో యే రకంగా, యే యాంగిల్ లోంచి తియ్యాలో అదంతా నేను చూసుకుంటాను. అలా చూస్తూ వుండండి ఫోటోల వర్షం కురిపించేస్తాను.

వెంక : యేమయ్యోయ్! పిల్లంత ఉత్సాహపడకు! మూడ్నాలుగు ఫోటోలంటే చాల్ను తియ్యి

గణ : అదికూడా నాకు వదిలిపెట్టండి. కెమెరా నా చేతిలో పడితే యింకేం విహారం చేస్తానంటే నమ్మండి (ఒక్క సారి ధనుంజయ్) ఫోటోలు తీసి యిచ్చారు యేమంటారు కదా?

వెంక : యిచ్చారు యేమనకు. పైగా సంతోషిస్తాను. (కెమెరా గణపతికి యిస్తూ) యిదిగో! తీసుకో!

గణ : (కెమెరా భుజానికి తగిలించుకొని) మీకు కావాలంటే గా ఒక ఫోటో తీసి చూపిమంటారా?

వెంక : (వారిస్తూ) వద్దొద్దు వృధాగా ఫిల్ము పాడు చెయ్యకు—కెమెరా జాగ్రత్తగా చూడాలి మంచి కాదు. యిది యివ్వాలి తెలిసిందా?

గణ : యింకొక సలహాను మీ చెప్పినట్టు సొంత వస్తువులాగే చూసుకుంటాను. మీకే భయం అక్కర లేదు.

వెంక : మరేం చేస్తావో నీ ఇష్టప్రకారం నీకు ఇష్టమైన రేటుకు పిల్మ్ కొనే యిస్తాను!

(వెంకటసుబ్బయ్య ఎడమవైపు వెళ్ళిపోతాడు. గణపతి కెమెరా పరీక్ష చేసి చూస్తూవుంటాడు కుడివైపునుండి పాపారాయుడు వస్తాడు. లావుగా పొట్టిగా వున్నాడు, పిల్ల సంచి, కోటు, పంచెకట్టు, బొడ్డుమీదుగా—వయస్సు 50 సంవత్సరాలు)

పాపారాయుడు : (గణపతిని సమీపించి) యేమయ్యా యిక్కడ యిలా ఉన్నావ్ అబ్బాయ్?

గణ : ఓ! బోల్డంత పన్లున్నాయి

చతుర్ముఖులు

పాపా : నాకు తెల్ల కవిగారనుకున్నారా?

గణ : (పాపారాయుడ్ని ఆపాదమస్తకం చూసి) మీరు కూడా రచయితల సమావేశానికి వచ్చారా?

పాపా : అ! అందుకే వచ్చాను.

గణ : మీ పేరు?

పాపా : పాపారాయుడు గారు.

గణ : మీరు పత్రికల్లో ఏమైనా రాస్తూవుంటారా?

పాపా : పత్రికల్లో రాయడంలేదు — రాయాలేదు (విసుగ్గా) పాత్రికేయులతో మా పోలిక ఏల విద్యార్థులను ఏడిపించరా?

గణ : మీరు విద్యా సంస్థకులన్న మాట! అలా చెప్పండి.

విశ్వ : (లోపలనుంచి) గణపతీ! గణపతీ!

గణ : (బిగ్గరగా) పాపారాయుడు గారితో మాట్లాడుతున్నానండి.

విశ్వ : (ప్రవేశించి) ఓహో! పాపారాయుడుగారా! రండి. రండి ఇదే మా నివాసం!

పాపా : వారి మాటలేంగాని యువ్వనాగంగారూ! మీ పాతబట్టలు అలాగే వుండిపోయింది. ఈ కొత్తలో యేమైనా అనుకుంటారా?

విశ్వ : చెప్పుకుంటా కథలూ. రండి. ఒకసారి లోపలికి దయచేయండి.

పాపా : యెల్లిపోయాలన్నాను వచ్చాను. (ఎవరు వస్తు వస్తున్నారు)

గణ : పాపారాయుడుగారూ! మా సంకీర్తనల్లో పాతవాళ్ళు మీరు వచ్చారా?

పాపా : (కోపంతో) యేమి పనా అయ్యా! మీ సంబరాలకొత్త కాని మాకు తెలియకుండా. (ఎవరు వస్తు వెళ్ళిపోతారు)

గణ : రచయితల సమావేశానికి కర్తలూ, కా పొల్లూ, పత్రికా, అధికారులూ — అందరూ వస్తున్నారు కాని రచయితలు కనిపించరేమండీ?

విశ్వ : మీకు చెప్పాలంటే రచయితలమీద గౌరవం యేమి లేదు కాని వ్యక్తులు వస్తారు అహా! ధ్యానం. అది కొత్తపోయినా తెలుసు రచయితల సమావేశంలో పాల్గొంటే — ఆ సమావేశానికి శక్తి వస్తోంది. కొద్ది కొద్ది అద్భుతంగా, పెద్ద పెద్ద వ్యక్తులు తెలుగు పెట్టిన సదస్సులో

మాట్లాడితే చాలు. ఆ సమావేశం నిలబడిపోతుంది.

గణ : (విసుగ్గా) అలాగటండీ!—అయితే ఇక్కడ నా కేమి రావాలి అన్న కోపాలతో కలువవలసి వస్తుంది.

విశ్వ : (కొంచెం నవ్వి చూస్తూ) యింకెక్కడికి వెళ్ళాడి గణపతి?

గణ : ఇంతకీ గొప్ప కొంత. పెద్దలంతా వస్తున్నారు.

రంగమ్మ : (తెరవెనకనుంచి) యేవిటండీ గణపతిగారు?

విశ్వ : (పక్కకు తిరిగి ఎదురుగా చూసి) రావాలి గణ పతిగారు! యీ అవతారం యేం చేయగలదు? రాజకీయాల్లో పడి అవమానాలకే కష్టాలు — ఒకే గణపతి పేరు చెప్పి — అంతకన్నా మనిషిని వెంటనే పంపించెయ్యి.

(తొందరగా లోపలికి వెళ్ళిపోతాడు. పక్కనుంచి రంగమ్మ వస్తుంది. ఆమె చిందరవందరగా ముఖం మీద పడుతోంది ఎర్రని జాకెట్టు, నూలు చీర కట్టుకొంది. ముక్కుకు ముక్కుపుడక ఉంది. ఆమెలోని సహజ సౌందర్యాన్ని ఆమె వేషం కనుమరుగుచేస్తోంది. చూడగానే సంస్కారం లేని మనిషని తెలుస్తుంది. వయస్సు 20–25 సంవత్సరాల మధ్య యుంటుందనిపిస్తుంది)

రంగ : (ముందుకి దగ్గరగా) యేంటి? యేంటండీ గణపతి?

గణ : ఎందుకు?

రంగ : అదంతా నీకెందుకంట

గణ : అవ్వ—గొంతెత్తి—రచయితల సమావేశానికి రాలేదు కదా?

రంగ : (కోపంతో) పాలించమన్నారు, పాలించమని యీ రోజు సభకి, యేం తెలియాలి నా దగ్గిర సంబరాలకు — యీ కాగితం గారికి వస్తున్నారని చెప్పు.

గణ : అలాగా మారేం తెలుసు?

రంగ : యెక్కడైతేనా?

గణ : లేదు.

రంగ : యెందుకు లేదు నేను చూస్తాను (చుట్టూరా చూసి) యీ గదిలోపల యెవర్లున్నారు?

గణ : అమ్మతో నీ కేమిటి.

రంగ (చేతి ప్రింటు చూసి) అబ్బా కుర్రోడు కబురు చెప్పాడు, కబురు—తప్పలో నేను గదిలోకెళ్ళి చూసొస్తాను. (దరదరా గదిదగ్గరకు వెళుతుంది)

గణ (అమాంతంగా గదిద్వారం వద్ద అడ్డుపడి) లోపలికి వెళ్ళడానికి వీల్లేదు.

రంగ ఎందుకు యీ లేదో నేను చూస్తాను (పైట కొంగు నడుముచుట్టూ తిప్పి నడుంలో దోపుకుంది)

గణ (కెమెరా తీస్తో పట్టుకొని) ఆ పోజ్‌లో ఒక ఫోటో తీస్తాను కదలకుండా నిలబడు

రంగ ఓహో! కుర్రోడో!—ఫోటోవ్ తీస్తావా! ఫోటోవ్, కుర్ర వెధవ్వాగలు (గణపతిని రెక్క పట్టుకొని పక్కకు లాగేసి తొందరగా గదిలోకి వెళ్ళి పోతుంది)

గణ (బిగ్గరగా) గురువుగారూ! వ్యవహారం నా చెయ్యిదాటి పోయింది

(వెంటనే రంగమ్మ విశ్వనాధాన్ని చెయ్యి పట్టుకొని గదిలోంచి లాక్కొస్తుంది)

రంగ (గణపతి కేసి చూస్తూ) ఏం కుర్రోడా? నా కళ్లు మూడాయనుకున్నావా? పుష్పకు చెప్పి యిక్కడ నాదంగా రెక్కడున్నాడో?

గణ ఇద్దరూ మా గురువుగార్ని విడిచి పెడతారా లేదా?

రంగ (బిగ్గరగా) యిడిచిపెట్టను గాక యిడిచిపెట్టను, రెక్క పట్టుకుని యీడుస్కు పోతాను. మధ్యని నువ్వెవరివ్రా అంట!

గణ (కోపంతో) యీడ్చుకు వెళ్ళడానికి నువ్వెవరవ్రా అని నే నంటాను!

రంగ ఈయనకీ నీకూ సంబంధం యేంటో చెప్పు?

గణ ముందు నువ్వు చెప్పు

రంగ నాతో దొందు కబుర్లా? నీతో ముందు నాకు జవాబు చెప్పాలి!

విశ్వ (యేంచేయక యిద్దరికేసీ చూస్తూ వుంటాడు. మధ్యలో అందుకొని) యేమిటి శ్రీరంగం

గణ (కోపంతో) మా గురువుగార్ని నిలదియ్యడానికి నీకు గల హక్కు యేంటో ముందు చెప్పు!

రంగ: మా యిద్దరిమధ్యకీ రావడానికి నువ్వెవరవ్?

గణ యీ కొంపమొండపంలో రావడానికి నీకు వున్న హక్కు ఏమిటి?

విశ్వ (గణపతిని బతిమాలుతూ) ప్రాణంలో రావాబూ!

రంగ (విశ్వనాధాన్ని చూపిస్తూ) యీయన్ని నా కట్టడానికి నీ అక్కేంటి?

విశ్వ శ్రీరంగం! నా మాట విను. గోలచెయ్యకు యిక్కడికి పెద్ద మనుషులు వస్తారు

రంగ (కోపంతో) రానియ్ ఆ పెద్ద మనుషుల ముందే పెడతాను — నన్నిలా అన్యాయం చెయ్యడానికి కళ్ళెంకెంతగాను?

విశ్వ నే నేం అన్యాయం చేశాను?

రంగ అన్యాయం కాదూ! (యేడుస్తూ) ఓహ్! ఓహ్! నన్నిలా అనుమానపెడితే నీకేమొస్తాది నేను చెప్పనివ్వండి

విశ్వ (మధ్యలో అందుకొని) ఉష్! ప్రాణంతో శ్రీరంగం! అదంతా యిప్పుడెందుకు?

గణ (సంతోషంతో) గురువుగారూ! ఈవిడ ఎవరండీ?

విశ్వ (చిరాగ్గా) నా కిప్పుడు రాలేనోయ్! ప్రాణంతో!

గణ (మరింత ఆశ్చర్యంతో) మరి అపస్వరాలు పలుకుతోందేం?

విశ్వ (విసుగ్గా) అబ్బా! అంతలేనివలకు పోకురా!

రంగ రెండు రోజులైంది యింటిక్కొచ్చి పెట్టింలేదు! నిన్నే దిక్కని నమ్ముకున్నానా!

విశ్వ (బతిమాలుతూ) శ్రీరంగం! నామాటవిని యిప్పటికి వెళ్ళిపో నేను ఓ గంటలో వస్తాను.

రంగ నిన్నొదిలితే ఒప్పుకోను.

గణ ఇచ్చిరోయిన తరువాత యిటురంటే నాకేం కావాలి ధూతరావడం!

రంగ (అమాంతంగా గణపతి చొక్కా పట్టుకుని) యేంటి కుర్రోడా అంటున్నావ్?

గణ (ముందుకు చూస్తూ) హా! వాళ్ళొచ్చారు! (గడియారం చూపిస్తూ) నాటకం ప్రదర్శనిగారూ అంతా చాలామంది వస్తున్నారు.

విశ్వ (తొందరగా) రంగమ్మా! నువ్వు గదిలోకి వెళ్లిపో. కొంచెం సేపు వరకూ యిటువైపు రాకు సుమా!

రంగ: నే నెందుకెళ్ళాలి?

గణ. అబ్బబ్బా! నీతో అర్థాన్ని చెప్పడానికి టైం లేదమ్మా... ఇక్కడ వుంటే ఎట్టుంటుంది!

విశ్వ కమలా! కమలా! అలసత్వం చేస్తే కొంపమునుగుతుంది. (విశ్వనాథం గణపతి కలిసి ఆమెను లోపలికి పంపి తలుపులు దగ్గరకు వేసాడు యుద్ధానికి ఒకరికి ఒకరు విషాదంగా చూసుకొని—యేమీ తోచక బిత్తరపోయి చూస్తూవుంటారు. రామచంద్రకవి, కీర్తి, కమలాకరం మాట్లాడుకుంటూ కుడివైపునుంచి వస్తారు. రామచంద్రకవి పెద్దలాల్చీ, గ్లాస్కో పంచె కట్టుకున్నాడు. భుజం మీద కాశ్మీరు శాలువా వుంది. ముఖం ప్రశాంతంగావుంది. చిరునవ్వు నవ్వుతూ మాట్లాడ్డం అలవాటు. వయస్సు 60 సంవత్సరాలు— కమలాకరం సన్నంగా, పొడుగ్గా వున్నాడు. కళ్ళు లోతుకుపోయి వున్నాయి. కలిసిపోయిన దవడలు, పొట్టిచేతుల షర్టు—జుట్టు చిందరవందరగా వుంది వయస్సు 40 సంవత్సరాలు.)

రామచంద్రకవి (కమలాకరంతో) మీరు చెప్పింది నిజమే! అతను పండితుడే కావచ్చు—ఎవరు యే మంచిపని చేసినా విమర్శించే స్వభావం అతనిది.

కమలాకరం వారిని ఆహ్వానించినంతమాత్రాన నష్టేముందండి?

కీర్తి అంతా వద్దులే! అనుకున్నది అడ్డుతగులుతూవుంటే మీరేం చెయ్యగలరు!

రామ : కమలాకరంగారూ! నాసంగతిమీకుపూర్తిగా తెలుసు వారితో కలిసి యిరవై సంవత్సరాలు పనిచేశాం

కీర్తి అయినా కొందరు అభిప్రాయభేదాల్ని వెదికితీసి ఒక మాటా కదుపుతూవుంటారు

కమ వారిలో చాలా మంది రచయితలు వున్నారన్న విషయం మనం ఒప్పుకోవాలి

కీర్తి అప్పుడు ఉన్నమాట వాస్తవమే కాని వారి అందరినీ యిప్పుడు ఆహ్వానిస్తే యీ సమావేశం రసాభాసమవుతుంది,

కమ : (ఆశ్చర్యంతో) రచయితల సందర్భాన్ని విడిచిపెట్టి యీ సమావేశానికి యెవర్ని ఆహ్వానించినట్లు?

కీర్తి : కమలాకరంగారూ! ఆ విషయాల్ని మన కెందుకు? చెప్తాను—రామచంద్రకవిగారి షష్టిపూర్తి విడిగా జరపడం శ్రేయస్కరం.

రామ : అటువంటి గొప్పవాళ్ళను, నాయకులను ఆహ్వానించినప్పుడు సభ ప్రశాంతంగా వుండాలి. గందరగోళం జరగకూడదు

కమ : రామచంద్ర కవిగారూ! మీరు అన్యథా భావించకపోతే నా అభిప్రాయం చెబుతాను

రామ చెప్పండి

కీర్తి : దానికేం చెప్పండి. మనలో మనం అన్ని విషయాలూ కూలంకషంగా చర్చించుకోవటం మంచిది

కమ సాహిత్య సభలకు రాజకీయనాయకులను ఆహ్వానించడం మంచిది కాదని నా నమ్మకం

కీర్తి మీ ఉద్దేశం?

కమ సాహిత్య రంగంలో ప్రవేశం లేని వారు యేం మాట్లాడతారు? వారి వ్యక్తిగత అభిప్రాయాలు వినటానికి చాలా సహనం ఓర్పు కావాలి

రామ గోపాలరావుగారు అందరు నాయకులవంటి వారు కారు. ఆయన కొన్ని శాస్త్రాలు రాశారు. సంగీతం, నృత్యం మొదలైన కళలలో కూడా ఆయనకు అపారమైన పరిచయం వుంది

కమ : అయితే సాహిత్యాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వుపయోగించుకోరంటారా?

రామ మేం అందరం వుండగా అటువంటిది జరగనివ్వం

విశ్వ (రామచంద్రకవిని సమీపించి) నమస్కారం.

రామ (నమస్కారం అందుకొని) ఏమిటి విశ్వనాథం గారూ మనవాళ్ళు యెవరైనా వచ్చారా?

గణ (కలగజేసుకొని) చాలా మంది వచ్చారండి పెద్దపెద్ద వర్తకులు, అధికారులూ, చాలామంది గొప్ప వాళ్ళంతా (వెనుకవైపు చూపిస్తూ) ఆ వరస కుర్చీలలో కూర్చున్నారు వాళ్ల [illegible]

రామ (కీర్తితో) టీ ఏర్పాటు చేద్దాం.

కీర్తి (ఎడమవైపు చూపిస్తూ) [illegible]

రామ (విశ్వనాథంతో) మీ వర్తకులతో యేర్పాటు చేశా?

విశ్వ : (యేం చెప్పాలో తోచక) యిక్కడ [illegible].

గణ : (వెంటనే అందుకొని) అంతా బాగా వుందండి.

రాము: ఒకసారి లోపలికి వెళ్ళి చూద్దాం. (గదిలోకి వెళ్ళి పోతాడు)

విశ్వ: (ఆతృతతో) ఉండండి. వద్దండి

కీర్తి (అనుమానంతో) ఏం?

గణ (ముందుకు వచ్చి) అన్ని సామాను చిందర వందరగా అస్తవ్యస్తంగా వున్నాయండి ఇంకా ఏమీ సర్ద లేదు

కీర్తి అటువైపు పోలీసు స్టేషను వుంది అక్కడ పార్టీ ఏర్పాటుచేద్దాం తరవాత సమావేశం ఇక్కడ జరుపుకోవచ్చు

(కీర్తి ముందు—వెనుక రామచంద్రరావు, కమలాకరం ఎడమవైపు వెళుతూ వుంటారు)

విశ్వ రామచంద్రరావుగారూ!

(రామచంద్రరావు ఆగి వెనక్కి తిరిగి చూస్తారు కీర్తి, కమలాకరం నిష్క్రమిస్తారు)

రాము: ఏమిటో త్వరగా చెప్పండి

విశ్వ: నా మాట మరచిపోయారా?

రాము దేన్ని గురించి?

విశ్వ నాటకసంఘంలో నా సభ్యత్వం గురించి

రాము అహా! ఆవిషయం నేను మరిచిపోలేదు నాటిక తయారుచేసేటప్పుడు నేను దగ్గరే వుంటాను

విశ్వ మీ మేలు మరచిపోను నాటకసంఘంలో నేను మీ సిద్ధాంతాలకు అనుకూలంగా నడుచుకుంటాను.

రాము తరవాత వివరంగా మాట్లాడదాం (వెళ్లిపోతూ వుంటాడు)

విశ్వ: మరో చిన్న మనవి

రాము: నాకు టైం లేదు త్వరగా చెప్పండి.

(రంగమ్మ ఆకస్మికంగా తలుపులు తెరిచి ద్వారం దగ్గర నిలబడుతుంది)

రంగ: (చిరాగ్గా) అబ్బబ్బా! ఏమిటి గోల.

(ఆమెను చూసిగానే విశ్వనాథం, గణపతి కంగారుపడతారు గణపతి ఆమెను లోపలకు నెట్టి తలుపు దగ్గరగా వేస్తాడు)

రాము ఆవిడ ఎవరు?

గణ: ఆవిడ మా నాన్నగారి...

విశ్వ (అమాంతంగా ముఖంలో ఆందోళనతో) కిష్టమ్మగారు లెండి

రాము అలా వుందేం?

గణ జానపద నృత్యంకోసం వేషం వేయించామండి (గణపతి తలుపు గట్టిగా పట్టుకొని నిలబడతాడు)

విశ్వ రామచంద్రరావుగారూ! మీరు నాకు మరో చిన్న సహాయం చెయ్యాలి

రాము చెప్పండి

విశ్వ గోపాలరావుగారు మీమాటకు ఎదురు చెప్పరు.

రాము అతనికి నామీద గౌరవభావం వుంది సాధారణంగా నేను చెప్పింది కాదనరు

విశ్వ: మరేమీ లేదు మీరందరి సమావేశం ముగిశాక నాకే వారు నా వస్త్రశాలకు వచ్చే ఏర్పాటు చెయ్యాలి

రాము చెబుతాను.

విశ్వ చెప్పడం కాదు తమరు తప్పకుండా ఏర్పాటు చెయ్యాలి!

రాము మా సమావేశానికి మీరు కూడా వస్తారు కదా అప్పుడు మాట్లాడదాం (ఎడమవైపు నిష్క్రమిస్తాడు)

గణ తలుపు పట్టుకోలేక ప్రాణం పోతోంది లోపల్నుంచి ఆమె బలం పట్టు పట్టి లాగుతోంది

విశ్వ ఇదెక్కడి ఖర్మ వచ్చి పడిందిరా!— ఈ పెను వెంటనే ఇక్కడినుంచి పంపించక పోతే మన మర్యాద దక్కదు.

గణ ఆమె మర్యాదగా వెళ్లిపోతుందన్న ఆశ నాకు ఏకోశానా లేదు

విశ్వ ఇప్పుడీ అపాయంనుంచి తప్పుకోవడం ఎలాగరా నాయనా?

గణ: (ఆకస్మికంగా) నాకో అద్భుతమైన ఉపాయం తోచిందండి

విశ్వ ఏమిటో వేగం చెప్పితగలడు! గోపాలరావుగారు వచ్చే సమయానికి ఈమెను పైకి పంపించాలి.

గణ: ఎక్కడికీ పంపనక్కర్లేదు.

విశ్వ: ఎక్కడైనా దాచేద్దామంటావా?

గిరి : కాదనక్కర్లేదు దర్జాగా కుర్చీమీద కూర్చో పెడదాం

విశ్వ నువ్వు చెప్పేదేమిట్రా బాబూ!—నీ సుజాత గారు యిలా మర్యాదగా బతకడం నీకు ఇష్టం లేదా?

గిరి : నే చెప్పేది పూర్తిగా వినండి యిప్పుడు రంగమ్మగారిని బయటకు పంపడం మంచిది కాదు

విశ్వ అలాగే కనుక్కోండి

గిరి మనం వెంటనే ఆమెను దర్జాగా అలంకరించి సరిగా చూద్దాం

విశ్వ యీ వుపాయం వెనుక అపాయం వుంది సుమా!

గిరి మనం రంగమ్మగారిని జాగ్రత్తగా కాపాడాలి. ఆమెను నోరు విప్పకుండా చెయ్యాలి కొయ్యబొమ్మలో మైనపుబొమ్మలా దూరాన్నుంచి తిలక్కం పెట్టిస్తాం గోపాలరావుగారి

విశ్వ (నవ్వులో అందుకొని) నీ కవిత్వం కట్టిపెట్టు! అసలు విషయం చెప్పు

గిరి (తేలిగా) అబ్బే! యేం లేదండి గోపాలరావు గారు రాగానే మన రంగమ్మగారు యేకులు వెళ్లాలి పూలమాల ఆయన మెడలో వెయ్యాలి తరవాత ఎవరి ఆసనంలో—దిక్కరిని దింగమాలో—శిల్ప సుందరిలా కదలకుండా కూర్చోవాలి

విశ్వ : (భయంతో) యేమీ ప్రమాదం లేదంటావా?

గిరి యేక్ ప్రమాదం లేదండి వెంటనే మనం పని ప్రారంభించాలి (తలుపు విడిచి వెళతాడు రంగమ్మ కోపంతో ధూమధుమగా ప్రవేశిస్తుంది)

రంగ ఏమ్మా—లోపల యేంకలాగ—లోపల పెట్టేసి వారిద్దరూ మనుకుంటున్నారా? నే విక్క నుంచి కదల్నా

గిరి నువ్వు కదలకుండా కూర్చుంటే మేం మాకు కావలసింది (ఒకకుర్చీ ప్రక్కనేలా!) కూర్చో!

విశ్వ చూడు శ్రీరంగం! నువ్వు మాకు ఒక సహాయం చెయ్యాలి.

గిరి నీ మేలు ఛ నే మరిచిపోం

విశ్వ : యిక్కడకు పెద్దపెద్దవాళ్లు వస్తారు.

రంగ అకట్ రానియ్. కాకేం!—యీ పెద్దోళ్లి బండారం ఎవళ్ళకి తెలియదంట!

గిరి : నీతో మంచితనంగా చెప్పి పడిందంట!

రంగ (కోపంతో గరుడి కేసిచూసి) యేం! యిలా సుంచేంటి!

విశ్వ రంగమ్మా! నా మర్యాద నీ చేతుల్లో వుంది. నేను చెప్పినట్టువిని నా పరువు నిలబెట్టు.

రంగ నువ్వు చెప్పిన మాటలా గంగిరెద్దులాగ తలూపు తున్నాను అంటే నా బతుకు ఇలా కొచ్చింది

గిరి (విసురుగా) ఉష్! యీ ఒక్కసారికి నా మాట వినరమ్మా మహాతల్లి!

విశ్వ యేక్ భయంలేదు రంగమ్మా! నువ్వు ఒప్పుకోక బాకీ లాభం లేదు.

రంగ (కొంచెం మెత్తబడి) ఏం చెయ్యాల్నేను?

గిరి యేమీ చెయ్యొద్దు కూర్చుంటే చాలు!

రంగ (నవ్వుతూ) ఓస్! యింతేనా! అలాగే కూచుంటాను

విశ్వ అయిదు నిముషాలపాటు నేను ఏం చెప్పినా నువ్వు వినాలి నీ వేషం మార్చేశాం

గిరి సినిమా నాట్యకత్తెలా తయారుచేస్తాం అంటే సినిమాలలో నాట్యం చేస్తారు చూశావ్! వాళ్లలా చేస్తాం.

విశ్వ ఒక గొప్పవాళ్ళు డాక్టరాయన వస్తున్నారు. ఆయన రాగానే నువ్వు నీకు అభినయించి

గిరి (మధ్యలో అందుకొని) ఆ అభినయం నేను చెప్తాను!

విశ్వ పూలదండ ఆయన మెళ్లో వెయ్యాలి

రంగ (బిగ్గరగా) అమ్మ బాబోయ్! ఆ పనిమాత్రం నేను చచ్చినా చెయ్యను (విశ్వనాథం మీదకి వెళ్లి కోపంతో) యింతదయినా నీకు నీతి లేక పోతే నాకు లేదనుకున్నావా?

గిరి హా! చచ్చితిమి! అనుకుంటున్నంత పనైంది!

విశ్వ అందులో తప్పేం లేదు శ్రీరంగం.

రంగ మీ పెద్దోళ్ళకి సిగ్గులేకపోతే తిప్పుకొంటారు. మేమిన్ని మిత్రులుగా రాజని చెయ్యి గట్టిగా (గుండెలని చూపిస్తూ) యిలాంటి పుర్రెడొకడు పెంగట్టుకు లాగేదంట!

గిరి (బిగ్గరగా) హా చచ్చితిమి! నేను కాదు.

రంగ అప్పు తీరుయ్యిందో యింకా వుందో నా! కులకా క్కిందరూ వొచ్చి కొంత రూపాయలు తెప్పించేశారు.

విశ్వ అదంతా యిప్పుడెందుకులే రంగమ్మా! పోనీ దంప చేతికిచ్చెయ్యి చాలు

రంగ అలాగంటే ఒప్పుకుంటాను

విశ్వ నా వ్యవహారం నోరు తెరచి మాట్లాడకూడదు

గణ . యెవరేం ప్రశ్న వేసినా (అభినయించి చూపిస్తూ) యిలా ఓరచూపుచూసి, చెయ్యివూపి విసిరి వూరుకోవాలి

విశ్వ : మూగంగా కూర్చొని చూస్తూవుంటే చాలు.

గణ : నోరు తెరిచావో మేం అఘోరిస్తాం

రంగ (విశ్వనాథంతో) యిదంతా అయిపోయినాక యింటికొస్తావా మరి?

విశ్వ ఓ! తప్పకుండా!

గణ (కళ్లు పెద్దవిచేసి) మరో కోరికవేవీ కోరు— కారులోకి యింటి విశ్లేషం

విశ్వ : పంచి పట్టుకురా గణపతీ!

(గణపతి ఒక్క దూకు దూకి గదిలోకి వెళతాడు)

రంగ యిదంతా యేంటి?

విశ్వ తరవాత చెప్తానుగా!

(గణపతి పంచి తీసుకువచ్చి దానిలోని పూసలు డబ్బాలు, రంగులు వగైరా టేబిలుమీద పెడ తాడు.)

విశ్వ (రంగమ్మతో) కూర్చో

(రంగమ్మ కుర్చీలో కూర్చుంటుంది గణపతి ఒక బల్లగుడ్డ తీసుకువచ్చి—వాళ్ళు ముఖంమీద పడకుండా తెలుపు కడతాడు విశ్వనాథం ఆమె ముక్కుకు వున్న కమ్మి తీసేస్తాడు ముఖానికి పౌడరు అద్దుతాడు గణపతి "ఐబ్రో పెన్సిల్" తో కనుబొమలు దిద్దుతూ వుంటాడు ఎవరు క్రిందనుంచి వెంకటసుబ్బయ్య, పాపారాయుడు మాట్లాడుకుంటూ వస్తారు)

పాపా : (వస్తూనే) నే మాయలోపడుతా! ఘట్టిగా అడిగేశాను "పాతివుయ్యం కావాలన్నమాట తెలుసు చెప్పకేలేదు నా దగ్గరున్నయ్యి మూతేసికొలు, వంకరన్నాలు, కిష్టకోటులు అక్కడ—యేం చియ్యం కావాలో తమరే చెలవియ్యండి." అన్నాన్నేను.

వెంక వస్తువులమీద మనుషు ఎంత గౌరవం వుంటేది! (ముంగుకుమూసి పంతోషంతో) ఏమండోయ్! విశ్వనాథం గారూ! ఇదేం నాటకం కట్టిస్తున్నా రేమిటి?

విశ్వ (తొందర పడుతూ) అదెప్పుడూ యేం లేదండి.

పాపా (రంగమ్మను పైకి కిందికి చూసి) ఓహోహో! ఏదం రూపం ఎక్కువగావుంది! వెంకటసుబ్బయ్య గారూ! మీరు చెప్తే నమ్మలేదుగాని—యెవరి ప్రోగాలు యేం కోవాలండి!

వెంక (రంగమ్మకేసి చూస్తూ వణికిగా నవ్వి) అహహా! ఆ ఆ బాకి అంత!

పాపా యేకేటా భాగోతం కట్టేవోరు. వీర సింగా రింమోని తెరలోంచి భాను వచ్చేసరికి తెల్లారి పోయాడు.

గణ (తల పైకెత్తి) అయితే పాపారాయుడు గారూ! మరి భాగోతం యెప్పుడయ్యేది?

పాపా భాగోతం కూడాని కొండెల్లి పర్చాపెయ్యా! వీలాంటి మురగుటలంతా భానువేషం వచ్చే దాకా వూపిరి బిగబట్టుక్కూర్చుంటయి గదూ! యాలోపుని వంత పాటగాడు చెప్పి కోడిన కేకలాగ కుదుర్చుకుని ఒకటే అరుపు.

గణ (విశ్వనాథంతో) గురువుగారూ! ఇక్కడవుంటే మన పని అవదు

విశ్వ సరే! లోపలికి వెళ్లిపోదాం వెంకటసుబ్బయ్య గారూ! మరి మీ చందామాట మర్చిపోతు న్నారు

వెంక (రంగమ్మకేసి చూస్తూ) అలాగే ఇస్తాలెండి.

గణ (జేబులోంచి చటుకున రసీదుల పుస్తకం తీసి) ఒక యాభై రూపాయలు రాయమని చెలవా?

వెంక (తొందరపడుతూ) వద్దొద్దు ఇప్పుడు నాదగ్గర పది రూపాయలకంటే యెక్కువ లేవు (జేబు లోంచి పర్సుతీసి పదిరూపాయల నోటు గణపతి కిస్తాడు గణపతి వెంకటసుబ్బయ్యకు రసీదు ఇస్తాడు)

గణ పాపారాయుడు గారూ! మీరుకూడా ఒక పది రూపాయలు రాస్తారా!

పాపా (భయంగా వణుకుతూ) ఏమయ్యోయ్! ఆ పని మాత్రం చెయ్యకు. పదికే మనకే పనదు. ఈయన కటి భాగోతం లోకాన్నిక్యంచి ఇవ్వకుండా కొ మండోకటే కేటు! మాదూమువ్వెల రాసుకో. అంతేకంటే చిమ్మటి మాయ్కు విద్యను.

గణ: ముక్వెల అంటే యేమిటి?

వెంక ఆ మాత్రం తెలీదు చటమూర్ఖ! ముక్వెల అంటే మూడు పాదలాలు

విశ్వ: (గణపతితో) తొందరగా కానియ్. మనకి టైం లేదు.

(గణపతి రసీదు సి పాపారాయుడికియిస్తాడు. పాపారాయుడు రసీదు జాగ్రత్తగా పరిశీలించి చూసి—జేబులోంచి చిన్న సంచితీసి—సంచి చుట్టూ కట్టివున్న తాడు జాగ్రత్తగా విప్పి మూడు రూపాయల ముప్పాతలా లెక్క పెట్టి యిస్తాడు)

గణ (డబ్బు తీసుకొని విశ్వనాథంతో) మనవుగారూ మీ రిద్దరూ లోపలికి వెళ్ళండి. నేను అన్నీ సర్దుకొని క్షణంలో వస్తాను.

వెంక (రంగమ్మను పరిశీలనగా చూస్తూ) యీవిడే యిదివరకెప్పుడూ మా సినిమా లేదే, కొత్తగా చేరిందా?

గణ అవ్వే! లేదండి. పాతావిడే! యింతవరకూ రంగం మీదికి తీసుకు రాలేదు

వెంక: పేరేమిటి?

గణ పేరా? అటువంటి యిటువంటి పేరు కాదు (విశ్వనాథం భయంతో గణపతి కేసి చూస్తాడు గణపతి తన ధోరణిలో) అసలు మేం పేరుకే ప్రాముఖ్యం యిస్తాం మనిషితోపాటు పేరు కూడా నాట్యరంగానికి అనుకూలంగా వుండాలి. (కళ్ళు పెద్దవిచేసి) యీమె పేరు రంగమణి!

(విశ్వనాథం రంగమ్మ లోపలికి వెళ్ళిపోతారు)

పాపా: (విరగబడి నవ్వుతూ) పేరు మాత్రం మహా ముద్దుగా వుంది

(గణపతి రంగు పెట్టెలు వగైరా టేబిలు మీద నుంచి తీసి సంచిలో సర్దుకొని లోపలికి వెళ్ళిపోతూ వుంటాడు.)

వెంక: అయ్యోయ్! మాట! (గణపతి ఆగి వెనక్కి తిరిగి చూస్తాడు) ఫోటోల మాట మర్చిపోయేవు మనిషీ!

గణ యెంత మాట! మరిచి పోవడమే! ఫోటో తియ్యవలసిన సమయంలో నాకు కొంచెం జ్ఞాపకం చెయ్యండి చాలు! మిగిలిన వ్యవహారం నేను చూసుకుంటాను

(గణపతి లోపలికి వెళ్ళిపోతాడు)

పాపా (వెంకటసుబ్బయ్యతో) ఫోటో లెందుకని?

వెంక (తేలిగా) ఆఁ! యేం లేదు అలాంటి పెద్ద వాళ్ళతో ఫోటో తీయించుకుంటే సరదాగా వుంటుంది చూడండి

పాపా బాబ్బాబు! గోపాలరావు గారితో కలిసి నాక్కూడా ఒక ఫోటో తీయించుదురూ! అలాంటి ఫోటో ఒకటి మా కొట్లో వుండాలి. పేటికి మాటికి చిన్నా పెద్దా మా కొట్టుమీద కొలబడుతుంటారు.

వెంక అలాగే చేద్దాంలెండి.

(బయట కారు ఆగిన ధ్వని వినిపిస్తుంది ఎడమ వైపునుంచి తొందరగా రామచంద్రరావు, శ్రీప్రి వస్తారు వారి వెనుక కమలాకరం వస్తాడు గది లోనుంచి విశ్వనాథం వస్తాడు. అంతా యెదురుగావెళ్ళి కుడివైపునుంచి గోపాలరావును తీసుకువస్తారు గోపాలరావు తెల్లగా, లావుగా వున్నాడు. నల్లటి లాంగుకోటు, పంచె కట్టు, కళ్ళజోడు—ముఖంలో—ఆ ఠీవి వుట్టి పడుతూవుంటుంది వయస్సు 40 సంవత్సరాలు)

రామచంద్రరావు, శ్రీప్రి } యిలా దయచేయండి యిలా

గోపాల (అంతా కలయజూసి) సాహితీ వర్తకుల గోష్ఠిలో పాల్గొనడం నాకు చాలా సంతోషం

శ్రీప్రి అసలు మీరు వచ్చేదే అదృష్టం.

రాము (ఒకొక్కరినీ పరిచయం చేస్తూవుంటాడు) వీరిపేరు శ్రీప్రి

గోపా (శ్రీప్రి నమస్కారాన్ని అందుకొని) హోరిక భావకు వ్యాకరణం రాస్తున్నది వీరే కదూ?

రాము: అవునండి. వీరే!

శ్రీ పూర్తిచేసేదాకండి. ముద్రణ భాగ్యమే యింకా నోచుకోలేదు

రామ వీరు వెంకటసుబ్బయ్యగారు ప్రఖ్యాత చిత్రకారులు. సాహిత్య పోషకులు (వెంకటసుబ్బయ్య నమస్కరిస్తారు.) వీరు పాపారాయుడుగారు, వీరుకూడా ప్రముఖ చిత్రకారులు. సారస్వతాభిమానులు (పాపారాయుడు నమస్కరిస్తాడు) వీరు విశ్వనాథంగారు ప్రసిద్ధ నాట్యాచార్యులు

గోపా (నమస్కారం అందుకొని విశ్వనాథంతో) మీరు కొర్కె నాయకుడు అనే రాంగారికి యేదో అవుతారుకదూ?

విశ్వ ఆయన నాకు స్వయంగా మేనమామేనండి.

గోపా మిమ్మల్ని సంఘంలో సభ్యత్వం యిప్పించమని ఆయన నాకు చెప్పారు

విశ్వ తమరు యీ సమావేశం ముగిసిన తర్వాత నా నర్తనాలకు దయచేయాలి

గోపా చూస్తాను ఆలోచిస్తాను

రామ విశ్వనాథంగారి నర్తనాల (ద్వారంకేసి చూపిస్తూ) యిటండి.

గోపా చూద్దాం, టైముంటే తప్పకుండా వస్తాను

రామ వీరిపేరు కమలాకరంగారు, ప్రస్తుతం పత్రికలలో యెక్కువగా రాస్తున్నవారిలో వీరొకరు

(కమలాకరం దూరాన్నుంచి నమస్కరిస్తాడు)

గోపా : (కమలాకరంకేసి విచిత్రంగా చూసి) పత్రికలు నేను చదవను నేటి పత్రికా రచయితల పేరు నాకు తెలియవు

రామ యిలా దయచెయ్యండి

(ముందు రామచంద్రరావు, వెనక గోపాలరావు ఆ యింటికి వెనకే మిగిలినవారు ఎడమవైపు నిష్క్రమిస్తారు — కిటికీ తలుపు అమాంతంగా తెరుచుకొని ఒక్కదూకు దూకి గణపతి ప్రవేశిస్తాడు. అతని భుజాన కెమేరా వుంది)

రంగ : (ద్వారంవైపు కనిపించి) లోపలికొచ్చేటంటే చెప్పు పెడతాను నేను పిలిచేదాకా రాకు (తలుపుల దగ్గరకు వెడుతుంది)

గణ ఏ పనీ చెయ్యకుండా కూర్చోబెడుతుంటే మనకు వచ్చివుంటాననీ (తలుపుదగ్గరకు వెళ్ళి) రంగమ్మా! రంగమ్మా!

రంగ : (నీ సద్దంతా కోపంతో) చూడూ దొంగంటే మనిషి కాదూ!

గణ కాని ఆ కాగితాలు అయినా యిలా కారకథ్య కమ్మతెచ్చి, కొంచెం ప్రాక్టీసు చేసుకుంటాను.

రంగ నువ్వు గింజకు వచ్చినా తలుపు తియ్యను

గణ : (గట్టిగా) నమ్మకం చెయ్యకూడదా?

రంగ (కోపంతో) ఎందుకలా విందుల్లాకు కాన్?

గణ (నవ్వుతో) ఛీ! నాగా జ్ఞాపం సెగల్ చిందులు! (కిటికీమీద దరువేస్తూ పాటపాడతాడు)

నువ్వు తెచ్చిన మల్లె మొగ్గలు
ముడుచుకుంటున్నది — చిలకా
పలుకవేంటమ్మ!

పాపా (ఎడమవైపునుంచి వచ్చి) నిజోన్కదా! మంచి గానం పాడేటివన్నావే!

గణ పాటపాడటం గొప్పతనం కాదండీ పాపారాయుడుగారూ! పాటకు తగ్గట్టుగా అభినయం చేసి అర్థమయించాలి

పాపా ప్రాచీనతం పాశ్చాత్యమాస్ట్రీ పెద్ద పెద్దోళ్ళకి తియ్యటోయానోను పాటపాడి అనుగుణంగా చెయ్యాలి, తలా, కన్నూ అన్నీ ఒకటే తిప్పడం!!

(వెంకటసుబ్బయ్య, శ్రీశ్రీ మాట్లాడుకుంటూ ఎడమవైపునుంచి వస్తారు)

వెంక (ప్రవేశిస్తూ) రంగమాత్రం నటనకు రంగు గ్యారంటీ యిచ్చేగలను కాని సిద్ధాంతం యివ్వలేను

శ్రీ అది విడిచిపెట్టి మరోటి యిమ్మండి ఖరీదు ఎక్కువగా వుండాలి ఓ అరడజను ప్రస్తుతానికి చాలు

(వెంకటసుబ్బయ్య, శ్రీశ్రీ మాట్లాడుకుంటూ కుడి చివరకు వెళ్ళగా ఎడమవైపునుంచి శ్రీ గోపాలరావు వస్తాడు అతని వెనక రామచంద్రరావు వస్తాడు)

రామ (గోపాలరావుతో మెల్లిగా) యీ అబ్బాయి విశ్వనాథం కొంచెం ..

గోపా: (మనస్సులో అనుకొని) అద్భుతం జ్ఞాపకం వుంది అని చూస్తున్నాను.

రాము: ఏదో ఒక కాథలో.

గోపా: ఆలోచిస్తాను.

రాము: (మనస్సు వున్న పెద్దకుర్చీ చూపిస్తూ) దయచేయండి. (గోపాలరావు కొంచెం మీద కొంచెం కేసి, మెడ ఓరగా పెట్టి కూర్చుంటాడు. ఎవరున్నారో నుంచి విశ్వనాథం పూలదండ తీసుకొనివస్తాడు)

రాము: శ్రీశ్రీ గారూ!

(శ్రీశ్రీ విశ్వనాథం చేతిలో వున్న పూలదండ తీసుకొని గోపాలరావు మెడలో వేస్తాడు. అందరూ చప్పట్లు కొడతారు.)

వెంక: (గణపతితో రహస్యంగా మాటాడి గోపాలరావును సమీపించి) అయ్యా! తమరు మా కర్తల సంఘానికి ఒకసారి దయచేయ్యాలి.

గోపా: ఇప్పుడు తీరిక లేదు. కొలకొత్తాలో (గణపతి ముందుకు వచ్చి ఫొటో తీస్తాడు.) తిరిగి వచ్చాక అప్పుడు మీ సంఘానికి రావడానికి ప్రయత్నిస్తాను.

వెంక: మళ్ళీ సారి వచ్చినప్పుడు తమరు తప్పకుండా దయచేయ్యాలి.

(ఆ మధ్యంగా, శ్రీశ్రీ, విశ్వనాథం ఒక కుర్చీలో, వెంకటసుబ్బయ్య, కమలాకరం మరో కుర్చీలో కూర్చుంటారు. గణపతి అందరికీ వెనుక ద్వారపాలకుడిలా తలుపుదగ్గర నిలబడతాడు.)

రాము: (లేచి నిలబడి) ఇది శుభదినం. గోపాలరావు గారిని నేను మీకు వేరే పరిచయం చెయ్యక్కర్లేదు. సారస్వతరంగంలో వారు చేసిన కృషి అపారమైనది. కేవలం సాహిత్యంలోనే కాక యితర అంశాలలో కూడా వారికి పరిచయం వుంది. పత్రికల భాషను మారుస్తున్న విషయాన్ని మొదట విశ్లేషించినది వీరే! నేటి రచయితలు కట్టే చెత్త రాస్తున్నారు. వాటిని పత్రికలు ప్రకటిస్తున్నాయి.

కమ: (మనస్సులో అనుకొని) మీరు పత్రికలు చదువుతున్నారా?

రాము: పత్రికలు చదవడం నేను యెప్పుడో మానేశాను.

కమ: చదవకుండా 'చెత్త' అని మీరెలా చెప్పగలరు?

శ్రీశ్రీ: కూర్చోండి కమలాకరం గారూ! రామచంద్రరావు గారికి అంతా తెలుసు.

కమ: పోనీ నేను చెత్త రాస్తున్నాననుకోండి మీరు ఏ రచనలను అందించి మాకు దారి చూపించవద్దు కదండీ!

రాము: కూర్చోండి. ఆ విషయంకూడా చెబుతాను. (కమలాకరం కూర్చుంటాడు) రచయితలెంతటి వాళ్లో ప్రజలు మరచిపోతున్నారు. అంతా చూస్తుంటే చిరాకేస్తోంది. కొత్తగా కావ్యాలు రాసేకంటే భాషవిషయంలో శ్రద్ధ తీసుకోవడం మంచిదని నాకనిపించింది. నేటి రచయితలు భాషకు ప్రాధాన్యత యివ్వడం లేదు. భాషను భ్రష్టు చేస్తున్నారు. నేను కృషి చెయ్యదలచివుంది సాహిత్యరంగంలో వున్న అపత్తును తొలగించాలి. భాషను గురించి శ్రీశ్రీగారు విపులంగా చర్చిస్తారు (కూర్చుంటాడు)

శ్రీ: (లేచి) వ్యావహారిక భాషకు వ్యాకరణం వుండి తీరాలి యీ విషయం నేను

కమ: (మనస్సులో అనుకొని) అప్పుడు వ్యావహారిక భాష తిరిగి గ్రాంథిక భాష అవదా?

వెంక: సుబ్బారావుగారయ్యా! ఆయన్ని మాటాడనివ్వండి

శ్రీ: కొన్ని నియమాలు అవసరం, ప్రస్తుతం వున్న తీరుతెన్నులు చూస్తే వ్యాకరణం చాలా అవసరమని తోచింది. వెంటనే నేను కృషి ప్రారంభించాను

కమ: మీ వ్యాకరణం కేవలం మాదిరిగా వుంటే మేం ఒప్పుకుంటాం. యిలా వుండితీరాలని శాసించడానికి వీల్లేదు

పాపా: కూర్చోండి అయ్యా! అన్ని మాటాడనీయ్

గోపా: (మనస్సులో కలవరపడి లేచి) నాకు పెంకొకొస్తున్నది. అన్ని విషయాలూ యిక్కడ చర్చించడానికి వ్యవధి లేదు. మీకు ఒక విశేషం తెలియజేసి శాయిస్తాను. నేను తరువాత పరిశీలిస్తాను. — యీనాడు రచయితల మీద యెన్నో బాధ్యతలున్నాయి. వారు కొన్ని గుణాలు తీర్చిదిద్దవలసి వుంటున్నారు. చర్చ చేస్తూవుంటున్నారు. విధి కార్యాలలో

పనిచేసే కార్మికులు చీటికీ మాటికీ సమ్మెలోకి దిగుతున్నారు. ఈ పరిస్థితిని ప్రతిపక్షాల వాళ్లు చక్కగా వినియోగించుకుంటున్నారు. వాళ్లు కూడా కొంతమంది రచయితలను చేరదీశారు. ఆకలి, సమ్మె, చావు, ఏడుపు— ఎప్పుడూ ఇవే సమస్యలు —ఈ సమస్యలతో కేంద్రీకృత ప్రచారాలు తయారుచేస్తున్నారు. ప్రజలను దారితప్పిస్తున్నారు. ఈ పరిస్థితులలో మన రచయితలపైవున్న బాధ్యతలు అపారమైనవి. కాబట్టి సమస్యలనుంచి ప్రజల దృష్టిని మళ్లించాలి. మన పూర్వీకులందరూ కావ్యంగా రాసిన సూత్రమే కవితావస్తువుగా స్వీకరించారు. ఇది గమనించవలసిన విషయం (కమలాకరం తప్ప అందరూ హర్షధ్వానాలు చేస్తారు) రాజకీయ శక్తుల ఉనికి(?) పూల పాన్పుకంటె సుకుమారంగా ఎంతమాత్రం కాదు. అన్ని సమస్యలే ఎదురౌతూ వస్తూ వుంటాయి. ఒకవైపునుంచి ప్రతిపక్షాన్ని కాచుకోవాలి. ప్రతిపక్షంవాళ్ళు ఎప్పుడూ మందు మంచే పాడుపాట గనక వాళ్ళను కాచుకోవటం తేలిక. కాని మన పక్షంవాళ్ళు వున్నారే— వాళ్ళను కాచుకోవటం మనతరంగాదు. మన పక్షంగా ఎప్పుడూ మనతోనే వుంటూ— వున్నట్టుండి కటీఫ్—వెనకనుంచి ఒక్క పోటు పొడుస్తారు

కీర్తి (చప్పట్లుకొట్టి) చక్కగా సెలవిచ్చారు.

గోపా (ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ) ఇలాంటి కుట్రలను సి. ఐ. డీలు కూడా పసిగట్టలేరు.

కమ (మధ్యలో అందుకొని) ఈ మధ్య రచయితల సమావేశాలకు కూడా సి. ఐ. డీలు వస్తున్నారు

గోపా: సి. ఐ. డీల పోస్టులు అనవసరం అని నా వ్యక్తిగత అభిప్రాయం ఎందుకంటారా? సి. ఐ. డీలు చేసే పనులన్నీ ఈనాడు పత్రికలవాళ్లే చేస్తున్నారు కాక సి. ఐ. డీల పోస్టులు 'సూపర్ ఫ్లూయస్' (అందరూ బిగ్గరగా హర్షధ్వానాలు చేస్తారు) పరిశీలించి చూస్తే మన ప్రాచీన సాహిత్యంలో అనేక లోపాలు కనిపిస్తాయి. రామాయణాన్ని పోతన రాసివుంటే ఎన్నో రెట్లు బాగుండేది. అద్భుతంగా చక్కని భాగవతాన్ని, ఎంతో మధురభక్తితో రాసి తరింపజేశాడు(?). (రామచంద్రకవి, కీర్తిశ్రీ ఒకరిముఖం ఒకరు చూసుకుంటూ) అసలు కవిత్వం అంటే రామాయణ భాగవత చిత్రణం మాత్రమే. రచయితలుగా ప్రసిద్ధులైనవారికి కొంత భూమిని కానుకలుగా అప్పగించాం. త్వరలో సాహిత్యాన్ని కొంత క్రింద కొట్టునుంచి పైకి తీసుకువెళ్ళి స్వర్ణసింహాసనం అధిష్ఠింప చేస్తాం (అందరూ హర్షధ్వానాలు చేస్తారు) ఇటీవల మా సభాపతులు ఒకరు రామాయణ భాగవతాలను పాఠ్యగ్రంథాలుగా ఉపయోగించ చూస్తున్నారు. ఈ విషయాన్ని చాలామంది అపార్థం చేసుకున్నట్లు కనిపిస్తోంది. ఈనాటి రామాయణంలోని వానర సైన్యంలో డిసిప్లిన్ లేదు. అటువంటి విషయాలు చిన్నపిల్లల మనస్సులమీద చెడుగా పనిచేస్తాయి. అటువంటి విషయాలను రచయితలు జాగ్రత్తగా పరిశీలించాలి. రచయితలు కావ్యతలను కుదించాలి. ఈ నవరచయితలు ఉద్రేకంతో దారితప్పే అవకాశం వుంది. అందువల్ల అరవై సంవత్సరాలు దాటిన రచయితలు మాత్రమే అగ్రశ్రేణిలో వుండాలి అని నా అభిప్రాయం. మిమ్మల్నందరినీ కలుసుకో గలిగినందుకు చాలా సంతోషిస్తున్నాను (గోపాలరావు హర్షధ్వానాల మధ్య కూర్చుంటాడు. గణపతి ముందుకువచ్చి ఫోటో తీస్తాడు)

రామ ఈ సమావేశానికి హాజరై తమ అమూల్యాభిప్రాయాలను తెలియజేసిన గోపాలరావు గారికి ధన్యవాదాలర్పిస్తున్నాను. (అందరూ హర్షధ్వానాలు చేస్తారు)

కీర్తి (రామచంద్రకవితో) మన నివేదికమాట సెలవిచ్చారు కాదు

రామ: (గోపాలరావును సమీపించి) కొంత రెండు విషయాలలో నివేదిక తయారుచేసుకు వస్తాం

విశ్వ ఈలోగా తమరు నా కర్తవ్యాలను బోధింప కోర్తాను

గోపా సరే కానివ్వండి

రామ కమలాకరం గారూ రండి.

కమ: నాకు వేరే పని వుందండీ. సెలవ్. (కదిలి వెళ్ళిపోతాడు.)

శ్రీ : (కోపంగా) రేపటినుంచి యితనిని కూడా మనం దూరంగా ఉంచాలి.

(రామచంద్ర కవి, శ్రీ శ్రీ, వెంకట సుబ్బాశాస్త్రి పాపారాయుడు ఎవరి వైపు వాళ్ళు వెళ్ళిపోతారు. విశ్వనాథం గణపతికి సైగ చేస్తాడు. గణపతి గది లోకి వెళ్ళిపోతాడు)

విశ్వ యిదేనా నరకాలు! తమరు

(గోపాలరావు లేస్తాడు. వెంటనే గది తలుపులు తెరుచుకుంటాయి. దక్కగా అలంకరించుకొని, కనుముక్కు తీరుతో—రెండు చేతులతో పూల మాల పట్టుకొని రంగమ్మ ప్రవేశిస్తుంది. ఆమె రూపంలో గుర్తించలేనంత మార్పు వచ్చింది. ఆమెను ఒక క్షణమయినా విడిచిపెట్టకుండా—అంగరక్షకుడిలా—గణపతి ఆమె వెనకే తిరుగుతూ వుంటాడు. ఆమె యెటు అడుగువేస్తే తనుకూడా అడుగువేస్తూ వుంటాడు. గోపాలరావు యెటువైపు చూస్తే విశ్వనాథం కూడా అటే చూస్తూ ఉంటాడు)

గోపా (సంతోషంతో) అన్ని కళలుంటే భరత నాట్యంమీద నాకు అభిమానం యెక్కువ (రంగమ్మను పరిశీలిస్తాడు) ధీర నారీమణి అన్న కవి యీ కొనమానే చేసివుండాలి

గణ అద్భుతంగా సెలవిచ్చారు

(రంగమ్మ గోపాలరావుకు దండ ఇవ్వబోతుంది. అతను దండ తీసుకోకుండా ఆమె ముఖంలోకి చూస్తుంటాడు. రంగమ్మ వెనక్కి అడుగు వెయ్యబోతుంది. వెంటనే గణపతి ఆమె చేతిలోని పూలదండ తీసుకొని తనే వేసేస్తాడు)

గోపా విశ్వనాథం గారూ! మీ శిష్యురాలికి ధైర్యం ఎక్కువ అనుకుంటాను.

విశ్వ చిత్తం! తమవంటి పెద్దలదగ్గర మాలాంటి అతి తెలివివాళ్ళకే ధైర్యంగా వుంటుంది.

గణ అందులోను యీ ధైర్యం వుంది చూశారూ! యిది పిన్నలకు సంబంధించినది.

గోపా స్త్రీలకు సిగ్గు సహజమైన అభరణం అంటారు.

విశ్వ చిత్తం

గోపా (రంగమ్మతో) యిలా రా అమ్మాయీ నీ పేరేమిటి?

గణ (వెంటనే అందుకొని) 'రంగమణి' అండి.

గోపా రూపానికి, విద్యకు తగినదే పేరు చక్కగా వుంది. ఈమెను 'చంపకమణి' అని పిలుద్దామనుకున్నాను.

గణ : (ప్రశంసిస్తూ) ఒహోహో! యెంత చక్కని పిలుపు!

విశ్వ తమది కళాహృదయం!!!

గోపా (జేబులోంచి సెంటుబాటిల్ తీసి) రంగమణీ! యిదిగో! నీకు యీ సెంటుబాటిల్ బహూకరిస్తున్నాను (రంగమ్మ చేతికి యివ్వబోతాడు. రంగమ్మ తీసుకోకుండా వెనుకకు అడుగు వేస్తుంది. ఆమె వెనుకనుంచి చెయ్యిచాచి గణపతి సెంట్ బాటిల్ తీసేసుకుంటాడు)

విశ్వ : (ప్రశంసిస్తూ) యెంతటి—యీ సమయంలో—యెటువంటి బహుమతి యివ్వాలో—తమకు అంతా తెలుసు!

గోపా (రంగమ్మకు దగ్గరగా వెళ్ళి) ఏదీ! ఒక పాట పాడి వినిపించు.

విశ్వ (వెంటనే అందుకొని) ఆర్కెస్ట్రా లేనిదే పాట పాడలేదండి.

గణ తమకు యే పాట కావాలో సెలవివ్వండి సార్! నేను పాడి వినిపిస్తాను.

గోపా (కోపంతో) యితడెవరు?

విశ్వ నా శిష్యుడేనండి. యీ ప్రాంతంలో కళలు కలిగిన వాళ్ళంతా యెప్పుడో ఒకప్పుడు నా దగ్గర నాట్యం నేర్చుకున్న వాళ్ళేనండి.

గోపా ఆర్కెస్ట్రా లేకుండా సహజమైన కంఠస్వరంతో మీ శిష్యురాలితో ఒక పాట పాడించండి (మళ్ళీ రంగమ్మవైపు తిరిగి తినేలా చూస్తుంటాడు)

గణ (ముందుకువచ్చి కెమెరా పైకెత్తి) తమరు అలాగే కూర్చోండి. రంగమణిగారూ! మీరు కూడా యిటు .

(రంగమ్మ గణపతి కేసి ఉరిమిచూస్తుంది.)

విశ్వ (రంగమ్మకు నోరు తెరవద్దని సైగ చేస్తాడు. గోపాలరావుతో) తమరు యీసారి వచ్చేటప్పుడు ముందుగా నాకు తెలియజేస్తే ..

గణ (మూసుగొని ఫోటో తీసి వెంటనే అందుకొని) ప్రత్యేకమైన నాట్యప్రదర్శనలు ఏర్పాటు చేస్తామండి.

విశ్వ : ఊర్వశి నుండి శిష్యురాండ్రతో ఒకసారి అడుగు, తాళం తప్పకుండా నృత్యం చేయిస్తానండి.

గణ అది సర్కస్ కంటే అందంగా వుంటుందండి.

గోపా: ఆ విషయం తరవాత ఆలోచిద్దాం. (రంగనితో) నీకు సర్వత్రా రాణించగల ప్రత్యేకించి వ్యక్తులకు, నటీమణులకు నీకు అవకాశం చేస్తుంది — ఏది! ఒక్క చిన్న పాట పాడి వినిపించు.

శేషన్నలో పారే ! చెల్లగాం!!

గణ (వెంటనే కుడివైపు వెళ్ళి, చిన్న కలం తీసుకొని వస్తాడు చిరునామా చూసి) తమకే పారే!

(గోపాలరావు కలం అందుకొని చూసాడు. కోపంతో అతివినయం ప్రకటిస్తుంది గణపతి, విశ్వనాథం అతనికి చెరోవైపు నిలబడి ఆత్రుతతో చూస్తూవుంటారు)

గోపా (లేచి) నేను అనుమానించినంత జరిగింది. (కోపంతో) అన్యాయం! — అన్యాయం!!

(గోపాలరావు తొందరగా కుడివైపు నడుస్తూ వుంటాడు. రామచంద్రరావు, కీర్తి ఎడమవైపునుంచి వస్తారు)

రాము (గోపాలరావు వెళ్ళిపోతూవుండడం చూసి తొందరగా) వెళ్ళిపోతున్నారేమండి?

గోపా: (మన్నలో అందుకొని) ఉద్యోగం తీరిక లేదు పోయేలో పంపండి చూస్తాం.

(గోపాలరావు విసవిసా కుడివైపు వెళ్ళిపోతాడు. అతని వెనకే రామచంద్రరావు, కీర్తి నిష్క్రమిస్తారు)

రంగ (లేకులపువ్వు అధరణాలు వగైరా తీసిపారేస్తూ కోపంతో) ఏదో తెలుసా లేకుండా నన్ను పలుకరిస్తూ నిలబెడతారా? మీపని వడతా మండండి (అలంకారం లన్నీ తీసేస్తూవుంటుంది)

గణ : రంగమ్మా! కదలకుండా మా గురువుగారి ప్రక్కన నిలబడు మీ ఇద్దరినీ ఒక ఫోటో తీస్తాను.

రంగ (కోపంతో) ఛీ! ఫోటోకెందుకేంటి!

(గణపతిమీదికి రాబోతూ వుంటుంది విశ్వనాథం అడుగు పట్టుకుంటూ వుంటాడు ఆ సమయంలో గణపతి వెనక్కు అడుగువేసి ఇద్దరినీ ఫోటో తీస్తాడు సరిగా ఫోటో తీస్తున్న సమయంలో ఎడమవైపునుంచి వెంకటసుబ్బయ్య, పాపారాయుడు వస్తారు)

వెంక (అమాంతంగా గణపతి చేతిలోని కెమేరా లాక్కొని) ఫీలుయింతో దంచుతుచేసేగావు

పాపా గోపాలరావుగారేరి?

విశ్వ ఏదో అర్జంటు పనిమీద వెళ్ళిపోయారు అకం రాలేదువారు!

వెంక అరరే! అప్పుడే వెళ్ళిపోయారా?

పాపా పదండి! బంగాళాకెల్దాం

(వెంకటసుబ్బయ్య పాపారాయుడు తొందరగా కుడివైపు వెళ్ళిపోతారు)

గణ ఇది మన వర్తకాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు!

రంగ (కోపంతో) వుండుండు! నీపని చెప్తాను!

(రంగమ్మ గణపతిమీదికి వస్తూవుంటుంది. గణపతి ఒక్క దూకుదూకి ముందువైపు నిష్క్రమిస్తాడు రంగమ్మ ధూకుడుగా ముందువైపు నడుస్తూవుంటుంది విశ్వనాథం అతిశిలాయ వాడిలా కుర్చీలో కూలబడతాడు.

[తెర]

జాతక శాస్త్రప్రయోజనము

శ్రీ రాళ్లపల్లి గోపాలకృష్ణమాచార్యులు

రమారమి ఇరువది యేండ్లకు పూర్వము ఒకప్పుడు నేనేదో కార్యార్థినై బెంగుళూరునగరమునకు పోయి అచట నా మిత్రుని యింట విడిసియుంటిని. ఉత్తర దేశమునుండి ఒక గొప్ప జ్యోతిష్కుడు తీర్థయాత్రలు సలుపుచు వచ్చి కొన్ని దినములుగ ఆ నగరములో ఒక సంపన్న గృహస్థుని యింట విడిసియున్నాడని ప్రస్తావవశమున నా మిత్రుడు నాకు తెలిపెను. ప్రచారమునకై దేశసంచారము చేయు జ్యోతిష్కుల వంటి వాడు కాడనియు, అడిగినవారికి ఉచితముగ, జాతక ఫలమో, ముహూర్తములో అతడు సూచించుననియు, వినుటచే అతనిని చూడవలయునని సంకల్పించితిని. జాతకశాస్త్రమును గురించి అతని అనుభవవిశేషము తెలిసికొని ఏవిధముగ అతడు అవలంబించుచుండెనో, దైవ పురుషకారముల పరస్పరసంబంధమునుగూర్చి అతని తలంపులు, అనుభవము తెట్టిదో, నూతన గ్రహముల ఫల ములపై అతని విశ్వాసమెట్టిదో, మున్నగు సమస్య లనుగూర్చి అతనితో చర్చించుట లాభకారి యనుకొంటిని. జ్యోతిషమే జీవనోపాయముగా నేర్చుకొన్నవారు ఇట్టి చర్చలతో కాలయాపనము చేయుటకు ఇష్టపడరని నాకు మహాశయులు సుల భముగా గ్రహించలేరు.

అనుకున్నట్టే ఉదయమున ఎనిమిది గంటలకు నేనును, నా మిత్రుడును, ఆ జ్యోతిష్కుడున్న గృహస్థుని ఇల్లు చేరితిమి. ఆ ఇంటి వసారాలోని చిన్న గది లోనే ఆ జ్యోతిష్కుని బస. ఆగదిలో అర్ధభాగమునకు ఒక చిన్న తెర కట్టబడి, లోపల అతడేమో పనిలో నుండెను. గదివాకిట మేము నిలుచుకొన్న కొంత విరామమునకు అతడు కొంచెముగా తెరతొలగించి, మాకు గదిలోపలికి వచ్చి కూర్చుండుమని చేసైగతో తెలిపెను. లోపలికేగి అందున్న చాపపై మేము కూర్చుంటిమి. "కొన్ని నిమిషములపై వత్తును. త్వరలో వత్తును" అని చెప్పి తన పని ముగించి, నిమిషకాల ములో వచ్చి మా యెదుట కృష్ణాజినముపై కూర్చుండి, వచ్చిన పని ఏమని ప్రశ్నించెను. మా సంభాషణ మంతయు ఆంగ్లభాషలోనే జరిగినది.

సంగనమునకున్న గల దేహచ్ఛాయ, బ్రహ్మ తేజస్సు తొణుకుచుండు ముఖవర్చస్సు, విభూతితో దిద్దిన మూడు తిర్యక్ పుండ్ర ములతో విరజిల్లు విశాలఫాలము, సౌజన్య మును సూచించు గొప్ప నేత్రములు, విశాల భుజాంత రమున ప్రేలుచున్న తెల్లని ఉపవీతము, మోకాలి వంటిగా కట్టిన ధౌతవస్త్రము, కలిసి వర్చస్వంతమున ఆకారమైయున్న ఆ మహనీయుని చూచినవారికి, అత డొక ఉత్తమసంస్కారయుతుడనియు, గొప్ప సంస్కృతి గల పండితుడనియు, తపస్సంపన్నుడగు యోగి యనియు తోచకమానదు.

"తాము గొప్ప జ్యోతిశ్శాస్త్రవేత్తలని, విని దర్శనమునకై వచ్చితిని" అంటిని.

"జాతకము తెచ్చినారా?" అని ప్రశ్న.

"నేను విద్యార్థిని, సందేహములను కొన్నింటిని మనవిచేయవలచితిని"

"సంతోషము కొంత విరామముగా కూర్చుంటి రేని, తెలిసినది చెప్పగలను"

అతని సౌజన్యమునకు సంతోషించితిని. ఒక్కొ క్కటిగా నా సందేహములను చెప్పి, అతని ప్రత్యు త్తరములను బడయగలిగితిని. ముఖ్యముగా, పరాశర వరాహమిహిర, శ్రీపతి ప్రముఖుల సంప్రదాయమునే అతడవలంబించుచుండుట, నేటి ప్రాచీన పంచాంగ ములకు భిన్నమైన సాయన పద్ధతిలోనే ఫలములను గణించుట ఉపయుక్తమని స్పష్టముగా అతడు వివరించెను. నూతనముగా నవీనశాస్త్రజ్ఞులచే కనుగొనబడిన ఇంద్రదర్శనాదులకు సంబంధము ఫలప్రదత్వము గలదని అనుభవము తెలుపు చుండుటచేత, జాతక మహాగ్రంథములలో వానిని

నిరాదరించుట శాస్త్రమునకు నష్టమనియు, పాశ్చాత్త్య పద్ధతిక గ్రంథములనుండి సాయన గ్రహాదులయొక్కయు సాయన లగ్నాది భావములయొక్కయు, స్థితిని గుర్తించుట సులభతరమనియు, ఏకరూపితా ప్రయోగముగా సర్వజాతకములకును, ఏకోత్తర దిద్దినట్టి ఫలములు చెప్పుట శాస్త్రసమ్మతము కాదనియు, యవనులనుండి నేర్చుకొని, మన ప్రాచీన పండితులు అభివృద్ధిపరచియున్న తాజిక సంప్రదాయమందలి దృష్టియోగములు, వర్షజాతకాదులు ఉపయోగించుట ఎంతో ప్రయోజనకారి యనియు, విపులముగా అతడుపన్యసించినాడు.

"దైవపురుషకారముల పరస్పర సంబంధ మెట్టిది? దైవము అనగా గ్రహగతి, దృష్టమైనట్టిది, పురుషకార మేమి చేయగలదు" అని అడిగితిని

"ఇది చాల చిక్కు సమస్య. స్థూలముగా నిట్లు నిర్వచించవచ్చును. మంచిదైనా, చెడ్డదైనా దశలను నిర్మూలించుటకుగాని, తలదన్నుటకుగాని, మన కధికారము లేదు. వ్యక్తుల పురాకృత కర్మ ఫలమునకే దైవశక్తి అని పేరు. అది ఈ జన్మయందు ఏ కాలములో, ఏ స్వభావముతో, వ్యక్తము కాగలదో, జాతకశాస్త్రము దశాదులద్వారా, మనకు సూచించగలదు. ఈ దైవశక్తి ప్రవాహమును నిషేధించుటకు కాని, నిరోధించుటకు కాని పురుష కారమునకు సాధ్యము కాదు. అయినా, ఆ శక్తి ఏకాకినముగా పురుషకారము తోడుపడనిదే, ఫలము లేదనుట ముఖ్యసూత్రము. తన స్వభావముతో సరిపడు భావములు మనలో ఆ శక్తి రగులగొలిపి ఉద్రేకింపజేయును సాధారణముగా, ఆ భావములు మన హృదయములను ఏ వైపునకు లాగునో, ఆ మార్గమునందే, తెలిసియో, తెలియకో, మనము పురుషకారమును చేయుచుందుము. అట్లని, ఆ భావములకు దాసులుగా ప్రవర్తించి తీరవలెనని నియమము లేదు. తగిన సంస్కారములవలన, వివేకమువలన ఇంద్రియముల నిగ్రహించి స్వాధీనములో నుంచుకొని, ఆ దైవశక్తి ప్రవాహమునకు మార్గాంతరమును కల్పించవచ్చును. పురుషకారమున కనుగుణముగా దైవశక్తి ఫలము యొక్క స్వభావము భిన్నస్వరూపములతో గోచరించగలదు. అనగా, దైవశక్తి యొక్క స్వభావము మార్పులేదు కాని, దాని స్వరూపమును పురుష కారము మార్చగలదనుట. దైవపరిపాకఫలము అనుభవించక తీరదు. తగినరీతి ప్రవర్తించి దాని స్వరూపము మార్చవచ్చును.

> అవశ్యమనుభోక్తవ్యం,
> కృతం కర్మ శుభాశుభం"

అను సిద్ధాంతమునకు, ఈ ఉపపత్తిచే ఏవిధము బాధలేదు. శంకర భగవత్పాదాచార్యులు సన్యసించి మొసలిపట్టునుండి విముక్తినొందుట, కృష్ణదేవరాయలు రాజ్యత్యాగము చేసి ప్రబల కుహూయోగదుష్ఫలమును తప్పించుకొనుట, మున్నగునవి ఈ సందర్భమున వెలలేని దృష్టాంతములు.

"సామాన్యజీవితము నుండి యొకచిన్న ఉదాహరణము చూపుదును. వేసవిలో, వాయు సంచారములేని దినములలో, దుర్భరమగు తాపములో కంటికి నిద్ర అంటక బాధపడుదుముకదా! ఈ అవస్థల పరిస్థితి తగ్గించుకొనుటకై విద్యుచ్ఛక్తితో తిరుగు పంకాలోకదానిని రెండో మూడో వందల రూప్యములకు కొనితెచ్చి ఉపయోగించుకొంటిమేని, ఆ బాధ కొంత తగ్గించుకొనగలము. ఈ ఉదాహరణములో మనము చేసిన కార్యమున కర్థమేమి? ఒకరకపు బాధను తగ్గించుకొనుటకై, మరియొకరకపు బాధను ఓర్చుకొన్నాముకదా! ఆ రెండు మూడు వందలు సంపాదించుటకొరకు అనుభవించదగిన కాయకష్టమునకు పరిశ్రమలవలని క్లేశమును అంగీకరించి వేసవి బాధను తగ్గించుకొనుటే కదా ఇది! విమర్శించి చూచితిమేని, దుష్టదశాకాలపు ఫలమును తగ్గించుకొనుటకై శాస్త్రము విధించిన జపతపములు, దానధర్మములు పూజాప్రయోగములు, మున్నగునవి, అన్నియు, ఇట్టి తత్త్వము పైన ఆధారపడినవే. ఇదే యుక్తితో, సందర్భానుసారముగా, దైవఫలస్వరూపమును మార్చుకొంటిమేని కొంత హితకరముగా అనుభవించుటకు వీలున్నది. కాని, దీనికి గొప్ప సంకల్పశక్తి, మహత్తరసంస్కారము, కావలసియున్నది."

అని ఉపన్యసించి అతడు మౌనమూనెను. అతని సమన్వయశక్తి చాలా రమ్యముగా నుండెను. సంతోషించితిని.

"ఈ విషయమున తమ అనుభవము ఎన్నటిదో, వినుటకు కుతూహలము కలదు" అంటిని.

జాతక శాస్త్రప్రయోజనము

“అకస్మికముగా మనవి చేయుదు. ముందుముందు రానున్న దురదృష్టకాలమును గమనించి, దానికి ఏ వ్యయాపమున్నదో హితవుగా, యోచించి, తగినట్టి పురుషకారము జాగ్రత్తచే జాతకజ్ఞానము వలికాలము రానున్నదనగా, ఉన్నమనుష్యుల విధము తెలుసుకొనుటకు కదా? దైవము తెలుసుకొనుటకై పురుషకారము చేయు పన్నాగము ఇదికాక మరియేమి? జాతక శాస్త్రము వలన మనకు కలుగు ప్రయోజనమింతే. ధని వ్యక్తులలో ఎవ్వరేమి జరుగనున్నదో, ముందుగా తెలుసుకొని, దానిని అనుభవించుటకు సన్నద్ధులమగు గాని కాదుగాని యుండవలెనని కాదు. నా ఇప్పటి జీవితము వహో ద్వీపకాక గొప్ప ఉదాహరణము. సముద్ర లేదిట్లో, వినవచ్చును.”

“అంతకంటే భాగ్యమా?” అని నా అత్తరి ఉల్లసించితిని. ఆ మహనీయుడు తెలిపిన ఆత్మకథ సారాంశముగా విని వంతపించితిని. సంగ్రహముగా అందలి ముఖ్యాంశము ఇది.

అయోధ్యానగర ప్రాంతమందలి ఒక నిష్ఠ కుటుంబమున జనించిన శ్రోత్రియ బ్రాహ్మణు డితడు. చిన్ననాటే తండ్రియొద్ద సంస్కృతకావ్యాదులను పఠించి, జ్యోతిశ్శాస్త్రములో ప్రవేశము సాధించి, తరువాత ఆంగ్లభాష నభ్యసించి పట్టభద్రుడై, దొరతనమువారి కార్యస్థానములో చిన్న ఉద్యోగిగా చేరి, అతను జీవితమును గడుపుచు వచ్చినాడు. అయిదు సంవత్సరముల క్రిందటి వరకు యోగ్యతల చేతనముతో తాయాకు కార్యాలయములో గణకోద్యోగిగా అతను పని చేయుచుండెను. అప్పటి కతని వయస్సు ఏబది. ప్రాతకాలపు తెలిదొరలకు వంగి సలాములు కొట్టి పూలమాలలు వేయుటకు, వారి దొరసానుల దాసీజనమునకు ఉపాయనము లర్పించి ఆశ్రయించుటకు, తగినంత స్తోత్రము చేయుంచేసియు, కొంతమందికి స్వతంత్రాభిప్రాయములు కల ధిక్కారవాది యనుటం చేసియు, సర్వసాధారణముగా రావలసినట్టి ఉద్యోగాభివృద్ధి అతనికి రాలేదు. ఉన్నంతలో తృప్తిపడు స్వభావముతో, ఆ విషయమున అతను ప్రయత్నించినవాడు కాదు. చిన్న వయస్సులో అతనికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు కలిగిరి. తరువాత అనుకూల పతియగు అతని వలెకొంత అనారోగ్యముతో కొంత కాలము బాధపడినది. అతను జాతకమును పరిశీలించి మనకు ప్రబల శనిదశ సిద్ధమగుచుండుట గమనించి, మరల గర్భధారణ సందర్భము వచ్చెనేని, ప్రమాదకారి కాగలదని నిర్ధరించి, బ్రహ్మచర్యమును సాధించుటకై కృతనిశ్చయుడై, ఇంద్రియనిగ్రహమునకు అనుకూలించు ఆహార విహార నియమములను అనుష్ఠించుచు, మంత్ర జపాదులను అతను సాధించుచు రాసాగెను. తరుణోపాయమున అతని భార్యకు ఈ దీక్ష ప్రారంభములో కొంత కష్టముగా తోచినది కాని, తగిన ఉపదేశము వలన భర్తృప్రవృత్తాంతముగల అతని సహ క్రమముగా ఆ దీక్షను అలవరచుకొనినది. కనికరము మార్గాంతరములతో నాయమ్మ! భార్యకు ఆరోగ్యము చక్కబడినది. అధ్యాత్మికజ్ఞానము వికసించినది. నకాలములో కూతురును, కుమారులకును వివాహములు జరిపి ఆ దంపతులు తగినవిద్యగరపించి కుమారులను వృత్తిలో ప్రవేశించి తమ కుటుంబములతో హాయిగా నున్నారు. అల్లుడు యోగ్యతకల జ్ఞానవంతుడు అగుటచే, కూతురు జీవితము రమ్యముగా సాగుచున్నది. సత్సంతానసౌభాగ్యము వారందరకును కలదు. అందుచే, ఆ దంపతులకు సాంసారికముగా తొందరలు లేవు. ఉన్నంతలో తృప్తులై సుఖముగా కాలము గడుపుచుండిరి.

ఇట్లుండగా 61వ సంవత్సరము నడుచుచుండి మూడేండ్లు ఉండిన వేళ, తరువాత రెండు సంవత్సరములు గడిచిన వేళ, క్రమముగా తన జాతకమునకు రాగలదనియు, ఆ కాలమందే భార్య జాతకమున లగ్నమునకు మరణ సమయసూచక వేళ, రవికి అష్టమాధిపతియందే చంద్ర వేళ, సిద్ధమగుననియు, ఆ శాస్త్రజ్ఞుడు ముందుముందే గమనించినాడు. అప్పటికే తన సంతానమునకు సహా ప్రారబ్ధము చూపెట్టినది తన లగ్నమునకు మాత్రము దక్కని శుభవృష్టి యుండుటచే, తన ఆయుర్దాయమునకు భంగము లేదనియు, కుటుంబవియోగము తప్పదనియు, అతడు నిర్ధరించుకొన్నాడు. ఆలోచించి, ఆలోచించి ఈ దుష్టదైవఫలమునకు ఉపాయాంతరమును కల్పించ సంకల్పించినాడతను. ఏబదియొకటవ యేట తిట్టాలనే ఉద్యోగమును చాలించుకొని, ఉపకార వేతనము సంపాదించుకొని, మూడువింట కొన్నాళ్లు, కుమారుల ఇంటిలో వరుసగా కొన్నాళ్లు, విశ్రాంతిగా భార్యతో కాలము గడిపినాడు. ఎవరికి కాని, ఏమాత్రమైనా సంతోషము కలుగకుండు

పటంగా నాగయ్యగారితో ప్రదర్శించుటయు, తరువాత తన మొకటి మాదు గాని యుండి, చెప్పెట్టుగాని యుండిన రెండువేల రూప్యములను భద్రపరచి తీసికొని, ఇతరులకు తెలియకుండ ఆనాటి అర్ధరాత్రమున కటుకుట్టంతో ఇలు వదలి, రైలులో హుటాహుటి ప్రయాణము చేసి శీఘ్రముగా కాశీ క్షేత్రము జేరి చేరుకొన్నాడు. సాధువుల సంఘంతో చేరుటకు తలచిన కేమాకుండు సంతరించుకొనుచు, వారముదినము లచట నిలిచియుండు కాలములో, వార్తాపత్రికలలో అతని అదృశ్యగాంత్రత కథ ఛాయాచిత్రముతో కూడ ప్రకటించబడినది. తన్ను గూర్చిన సమాచారమును తెలిపె వారికి ఐదువందల రూప్యముల బహుమతి ఇవ్వబడునని భార్యాపుత్రులు చేసిన ప్రకటనమును, ఏ అపరాధమునేని ఎఱుంచి ఇంటికి తిరిగి రావలయునని అత్యంత విధేయతతో నాకు తనకు వ్రాసిన విన్నపమును, వార్తాపత్రికలలో చూచిన అతనికి గొప్ప పరితాపము కలిగినది. కాని, వియోగాల్లాభ ఉద్యోగాల అనుభవించు ఐశ్వర్యము కోరక అతని మనస్సు పరిపడినా ధ్యేయం తిరిగి నేను ముందు సంకల్పించుకొని చేసుకొన్నది కొన్నాళ్ళలో ఉన్నాడని బహిరంగముగా చేసుకొని కొంతకాల ముంగుండి అతను బ్రహ్మచారులను కాదని క్షేత్రము గంగోత్రి, యమునోత్రి కైలాసము, మొదలగు దివ్యక్షేత్రముల నంటి తిరుగుచు మూడుసంవత్సరములు (తిరుపతి కాలము) హిమాలయములో కడపినాడు. తిరుగాతిరుగా దేశములు అనేక పుణ్యక్షేత్రములను సందర్శించుచుండగా కాలగతియందు కడచినది. ఎనిమిది సంవత్సరము లిట్లు సమీపించుచున్నది. తరువాత దక్షిణయాత్ర ముగించుకొని, తిరుపతి, కంచి, చిదంబరము, శ్రీరంగము, మధుర, రామేశ్వరము, ధనుష్కోటి, క్షేత్రములు సేవించి, కన్యాకుమారి ప్రాపించి, దశకాలము (గురుసేవ) ముగియగానే, శీఘ్రముగా గైరిక్కు అభ్యాసమునా తిరవాసిని చేయుటకై తలచెనని అతని సంకల్పము గురువగారికాలమును ఈ రూపముగా మార్పుబడును, తనవారికి ఇతరదినముగా క్షేమసమాచారములను అతని అటే కొంతకాలము వియోగమునకు మనస్థిమించినా, గుడకు పూర్వాంతముగా పరిణమించునని అభిప్రాయవిశ్వాస మతనిది. ఏకాకిగా తిరుగుచు, సద్గురువియోగము, బ్రహ్మచర్యము, ప్రయాణ క్లేశము, మొదలగా అతను పరమతను కవను లభ్యము చేసినా విముల తాత్కాలిక. కాని యీ యాత్రలో అనేకులను యోగులను ఆశ్రయించుచుండగా, చిత్తశాంతి లభించుట కోరె, మంత్రశక్తులు, యోగసాధన ప్రక్రియలు, ఉపాసనములకు అనేక మంత్రరహస్యములు మొదలగు విద్యలు కొన్ని సమగ్రముగా అతనికి లభించినవి. అనారోగ్యము, దేహదార్ఢ్యము, లక్ష్యగా నున్నది. అయినా నగరములలో ప్రసూతి ఇంటికి వచ్చెను. వైద్యములకు కాని, జ్యోతిషములకు కాని, అదేపనిగా ఉచితముగా ఉపకరించుచు, నగరంతో రము చేగటకు తలచినంత ప్రదర్శమును ఏ దారి నుండియా స్వీకరించి ముందు ప్రయాణము సాగించుట అతని కార్యక్రమము ఎల్లుండి తిరుపతికి వెళ్ళగలడు!

అక్కడ్కొస్త్రాగినకు ఆ మహానీయుని ఆత్మకథ విని ఆనందమయుమ్మైన ప్రతిమ అతని సంస్కృతి, శాస్త్రజ్ఞానము, తన్మయమై వినీతినైర్మల్యము విరుపమానములు కృష్ణగిరితో తంపనము లర్పించి 11 గంటలకు ఇల్లు చేరుకొంటిమి

ఇట్టి దృష్టితో ఉపయోగించినప్పుడే జాతకము మానవులకు ప్రయోజనకారి యగుననే నమ్మకము అప్పటి నుండి నాకు బలపడినది. ఓపికగలది, విద్యావిషయముల గొన్ని సంపాదించితిని నాదిగో, ఒకటి రెండు మాత్రము పాఠకమహాశయులకు నివేదింతును

1943 వ సంవత్సరములో ఒకనాడు ఆ శ్రమ కష్టముకు రెండవ గొప్ప రవిజ్యోతిష్కాడు యెరుక గా పనిచేసినవారితో పరిచయమాత్రము కోటి సంపాదించుకొని నాకు తచ్చెను. యోగ్యతానుసారముగా, అతనిని గౌరవించి, అతని వర్తమానము జరిపి అతి జోక్యంత విశ్రాంతినందినతరువాత, అతని కార్యభారం మెరా, ఏకిరిగా అతనికి కలుగిరింద గలదో, తెలియగోర ప్రశ్నించితిని

“ నేను గొప్ప కష్టములో నున్నాను! నా జాతకము మాచి తగిన సలహా ఇచ్చుడు అనిరా దచ్చితిని ”

అని చెప్పి, తన జాతకకుండలి విచ్చినాడు. తను నాకిక నేను విప్పపరచిన ఫలితవాక్య మిది:

బు 12-20 శు 7-19	ర 1 17 గ ఉచ్చ 2-20 శ 16-51 I 22-4 శు 26-18	కేతు 19-5	ల 17-48
పుష్య 18-48 శ 6-42	(సాయనము) — జాతక చక్రము		ల 0 50 విశాఖ 18-40
చ 28-0 X 16 58 భరణి 18-40			
శ 25-36		కు 9-47(వ) రా 16-51	

సూచన —

విద్యార్థులకు ఉపకరించు సామగ్రి అంతయు ఈ చక్రమునందు కలదు. కేతు, నక్షత్ర, నక్షత్రపాద, నక్షత్రభాగములను ప్రత్యేకముగా ఇచట పేర్కొనలేదు. చదువరులు ఊహించుకొందురు గాక.

లగ్నములో నవమాధిపతి శుక్రుడు, దశమ కేంద్రములో చతుర్థాధిపతి చంద్రుడు పుణ్యస్థానములో చేరి వ్యత్యస్తులు లాభస్థానములో దశమాధిపతి రవి, కనుక ఈ జాతకుడు గొప్ప అదృష్టశాలియో, అభివృద్ధి కరమగు ఉన్నత ఉద్యోగములలో నుండదగుట నిశ్చయము గాదు. దశమాధిపతితో మిత్రదృష్టికలిగి, కేంద్ర బలి సంయోగమందున్న రాజ్యస్థానము పైకము పైయుక్తముగు బలపడియున్నది. ప్రకాంతికోపముల హృదయము, దయాదాక్షిణ్యశీలత, లలితకారుణికత, ధారాళస్వభావము, సౌజన్యవృత్తి, జాతకునికి కలవి కైశ్యహృదయముల సూచించగలవు. వివేకవాపరత, నిష్కల్మష హృదయము, త్యాగశీలత, అతనికి గల గురు కేంద్రయోగములవలని ఫలము శుక్ర కేతువుల వలనమున్న లగ్నమునకు చంద్రదృష్టి యుండుట అకారణోత్పన్నము సామాన్యమగుటకు కారణము కాకోలేక నిరంతరహాస్య ముఖము, సౌజన్యము తోలు గాదు నిర్మలనేత్రములు, మృదుమధురసల్లాపధోరణి, అతని ముఖమునకు సహజమైన అలంకారము.

అది యట్లుండె. దశమాధిపతియే లగ్నాధిపతి కేంద్రము తనయుని మిత్రదృష్టిలోనుండి వెలువడి శుక్రుని స్నేహదృష్టిని అందుకొనుచున్నది. దశమాధిపతి నీచబలించి లగ్నాధిపతి యగు కుజునితో పరివర్తనా త్రికోణ శుభదృష్టిలో నుండెను. అట్టిచో ఉద్యోగగౌరవములందేమి, ఆర్థిక సౌభాగ్యమునందేమి, అభివృద్ధి కలుగుచుండుటచే, ఆ విషయములలో అతని కిప్పుడు అలజడి కలుగుట అసంభవము. చరితలగ్నమునకు గాని, దశమమునకు, గాని ఏ కీడయు చూపట్టదు.

మరి ఇతని క్లేశమునకు కారణ మేమి?

జాతకములో గొప్ప లోపమనదగిన యోగ మొక్కటియున్నది. కర్కాటకములో తృతీయభావ మందున్న ఇంద్రునినుండి వ్యయభావమునందున్న మేషరాశి వరకు కేంద్రమేష కలుగు ఈ గ్రహములు రెండును అష్టమస్థానములో నుండుటచే ఈయోగముయొక్క దుష్ఫలము వ్యక్తి సుఖముల వంటక పరిస్థితులవలన కలుగు అన్యగత్య, అంతోషము తెలుప గలుగు సోదరులనుండిగాని బంధువులనుండిగాని లేక ఇతరు లెవరు వారినుండిగాని, ఇబ్బందులు కలుగవచ్చును. అవసరమునగా అపనిందలు రావచ్చును. జాతకుని దయాశీలత్వమును, దాక్షిణ్య స్వభావమును ఇతరులు దుర్వినియోగపరచుట అసంభవము కాదు క్లేశము ఫలమగును.

గతుర్థ (గృహ) భావాధిపతి యగు చంద్రుని కుజునివలన అష్టకేంద్రమేష వ్యయభావమునుండి కలుగుచున్నది ఇట్టిపరిస్థితులు అధికవ్యయమునకు కారణము కావచ్చును.

కాని, ఈ యోగము లేకనే అన్యవిషయములు. ఇప్పటికి దీనికి వచ్చిన ప్రత్యేకత ఏమియు చూపట్టదు.

చరితచంద్రుడు చిత్రకు జాతక భావములో సంచరించుచుండుట. జన్మ చంద్ర శుక్రుల కేంద్రము కదలి ఈ చంద్రుడు కలిసెను పొవుచున్నాడు. క్లేశమేదయినా, అది ఇంటి పరిసరములకు సంబంధించి యుండగలదు. వేరేమీ చూపట్టదు.

"ఉద్యోగాదులలో దోషము కానరాదు. మీకు మనఃక్లేశము కలిగించు పరిస్థితులున్నచో, అవి గృహకృత్యములకు సంబంధించియుండునని తోచుచున్నది" అంటిని.

"ధనవంతుని దయతో ఉద్యోగాదులలో నాకు ఏమీ అత్యస్థికాని, ఇబ్బందులుకాని, ఇప్పటివరకు

లేక పాపిష్టి వాడు ప్రత్యక్షనరకము కాదుట ఎందుకు? నా భార్య గయ్యాళిగంప! ఆమె నోరు పస లేక తింటిను దుర్భరముగానది. ఇదే నా గోడు" దీనముగా అతడు ప్రతి ఇచ్చెను

"కళత్రస్థానములో రాహుకేతువులున్నారు మీ భార్య అభిమానశాలిని, సమర్థురాలు, కోపశీల, కాంతమ్మనూ."

అని, మూలాగి, మరల, "లగ్నాధిపతి సప్తమ స్థానములో నున్నాడు

'సప్తమే లగ్నపే భార్యా
దుశ్శీలా పతిర్ధృతః'

అను న్యాయము ననుసరించి, ఆమె ఇష్టాను సారము మీరు నర్తించవలసియుండును" అని పలికితిని

"ఆమె ఏమి కోరినా, ఎంత కష్టమైనా, చేయుటకు సర్వదా సిద్ధమేనండీ! కాని అవి చేయగలను కాని, చేసినా తప్పు, చేయకపోయినా తప్పు, మాటలాడితే తప్పు, ఊరకుంటే తప్పు, ఇంటిలో ఉంటే తప్పు, బైట పోతే తప్పు! భరించలేకున్నాను

"సంతానము?" అంటిని

"ఆరుగురున్నారు పెద్దదానికి పెండ్లికి సిద్ధముగ నున్నది కుమారులు చిన్నవారు వారినిచూచి ఇంత కాలమోర్చినాను కానిచో స్త్రీ హత్యాపరాధమునకై ఎప్పుడో ఉరికంబము నెక్కియుందు నేనే!

ఆ పెద్దమనుష్యుని మాటకు చలించిపోయితిని. పరిస్థితి ఎంతో ఘోరముగా, ప్రమాదకరముగా నున్నదని స్పష్టమైనది కాని, అతని దశలలో ప్రమాదమైనది ఏదీ చూపట్టదు భార్య జాతకములో ప్రబలములు దుర్దశలు ఏర్పడి, ఆమె గ్రహములలో ఇతని గ్రహములకు క్రూరమైన ఇబ్బంది వచ్చియుండనిచో, ఇట్టి స్థితి వచ్చుటకు అవకాశము లేదు.

"మీ భార్యగారి జాతక మున్నదా?" అని అడిగితిని.

"ఉన్నది ఇరువదియొక్క సంవత్సరములైనదని, దోషభూయిష్ఠమున్నదని, మహాయోగజాతకమని, ఏమేమో చెప్పి నా కొంప ముంచినారు"

అని జాతక చక్రమొకటి ఇచ్చెను. దాని పోలిక చక్రమిది:—

I 28-51 రా 25-24	చ 19-44 వివాహ 29-43	-	కు 15-7 శ 16-44
శ 4-49 (వ)	(సాయనము) — భార్య జాతకము —		యు 0-47 కు 17-35 ఇ 26-56
ర 8-19 (వ)			బు 9-45 ర 27-55
X 29-8	పుష్య 20-40 ధన్య 28-30		శ 25-24

లగ్నదశమాధిపతి గురువు దశమ కేంద్రములో, పుణ్యస్థానము ధర్మస్థానముతో చేరి భాగ్యభావములో, పంచమాధిపతి చంద్రుడు నవస్థానములో, కల జాతకురాలు గొప్ప అదృష్టశాలిని అని చెప్పుటలో ఆశ్చర్యమేమి?

ఈమెకు వివాహమైన అనంతరమే ధనయోగము పట్టియుండవలెనా? అతని దశమకేంద్రములో ఈమె బృహస్పతి, అతని లగ్నగతశుక్రునికి ఈమె సింహరాశినుండి త్రికోణ దృష్టి అతని దశమ చంద్రునితో ఈమె ధర్మగ్రహమునకు వికరమగు అర్ధకోణ దృష్టి! ఈ యోగములు శ్రేష్ఠములు కానేరవు.

కాని, అతనికి క్లేశము కలిగించు కారణములను మన మిప్పుడు గమనించవలసియున్నది ఈమె జాతకములోనున్న ప్రబల దోషములు రెండు వాలింట కుజశనిసంయోగ మొకటి! దినదిన ప్రాకుచున్న మంటలో చమురు పోయుట వంటి యోగ మిది అందులో అది యుండుట చతుర్థ కేంద్రములో (గృహము, మనస్సు), శుభములో మంటలుబుట్టించు యోగము. జాతకురాలి మనోధర్మము నకు ఈ స్థానమున్నది కోపము పెలరేగినపుడు, తీవ్రముగా తనకైనా, ఇతరులకైనా, కారణమైనా ప్రత్యక్షమైనా, కలుగజేయునది ఆమె మనిశి మ్మరించును. శని, బుధ శుభుల సమదృష్టి చేత

రెండవది. ఉక్తిగోష్ఠి కాని, అది సత్యవిరోధమగు చేసుకొను కౌశల్యము కేవలము సామాన్యము కాదు. 'మురారివర్గము' ఇతరుల యందో, ఉపదేశమునో, అంగీకరించు సహనము, సౌగ్యము తెలుపుమించిన స్వాతంత్ర్యప్రీతి, శాశ్వతము, సౌందర్యము, ఇవి సామాన్య ధర్మముల విశేషములుగా, జాతకములో చతుర్థ, సప్తమ భావముల అధికారి బుధుడు స్వక్షేత్ర మిత్రక్షేత్రములలో, ధన క్షేత్రములో, ఈ బుధ కరుణా దైవత్వము ఫలించవలయునట! కారణమో తెలుసుకొన్నంటుండును ఈ కెట్టో ది స్వభావము ఇట్టి స్వభావముతో ఈమె భర్తను కేకలేసేటు మేల వింత!

కాని, ఇటువంటి అన్యోన్యయోగములు ఈ స్వభావము ఆమెకు అలంకృతిద్దమైనది పదునాలుగు సంవత్సరములకు పైగా భర్తతో సంసారము చేసినది యీ కుటుంబిని సత్కాంతాన సౌభాగ్యమున్నది ఇంతకాలము ఈమె స్వభావమును సహించి సౌఖ్యముగా కడిపిన భర్తకు ఇప్పుడీ అసహన మేల?

భార్యాభర్తల జాతకములను కొంత పోల్చి చూచుచో అన్యోన్యముగా వీరి రవి చంద్రులకు స్నేహ దృష్టి లేదు. కనుక, ఈ దాంపత్యబంధములో భక్తికి ప్రాధాన్యము లేదు కాని పరస్పరముగా ప్రబలాకర్షణ మును వీరికి సంతరించుటకు కొన్ని యోగములు ఏర్పడినవి.

(I) భర్త శుక్రుని పైన భార్య వివాహసహమము,

(II) భర్త రవినుండి, భార్య చంద్రునినుండి, వైశ్యుక్రునికిని, వివాహసహమమునకును అనుకూల త్రికోణ దృష్టి,

(III) భార్య సప్తమాధిపతి చంద్రుడు భర్త లగ్నమునకు తప్పుట;

(IV) భర్త చతుర్థభావ బిందువుపై ఆమె శుక్రుడు,

(V) భార్య సప్తమభావమందలి శుక్రునితో భర్త ప్రేమసహమమునకు శుభదృష్టి;

ఈ యోగముల ప్రాబల్యమున, భార్య స్వభావములో కార్కశ్యముండినా, కోమల స్వభావుడగు భర్త సహించుకొని, ఆమె ఇష్టానుసారముగ ప్రవర్తించుచు వచ్చినాడు. అట్లా,- అనురాగమూర్తి పానుభవ కాలములో అందంద పూనట్టిన ఆమె పిచ్చిచేష్టలు, శ్రీనాథ కవిసార్వభౌమునకు పొందిచ్చినట్లు,

"ఇక్షుఖండరసంబు పాకములో,
మిరియపుకారంబులో వలె"

రుచికరముగా నాకలిచ్చి యుండును.

కాని, దేవమానవులలో అప్పటి జయత్నువలన భార్య జాతక గ్రహములనుండి ప్రబల దుష్టదృష్టియోగములు భర్త జాతకగ్రహముల కేర్పడినవి అగుటచే, ఆ బాధులలోడు భరింపలేనంత కర్కశత్వము, కాఠిన్యము, భార్య స్వభావములో ఇప్పుడు కానవచ్చినవి అనగని అణిముత్యమైనది భార్య భర్త క్లేశపడక ఏమి చేయగలడు?

"మూడు సంవత్సరముల నాడు మీరు పరస్పరముగా ప్రబల దుష్టదశ లారంభమైనవి ఇంకా కొంత కాలము మీరు ఓర్పుకోవలసియుండును కేమో?" అంటిని.

"నేను సహించినంత, ఓర్పుకొన్నంత, ఏ యుగములో, ఏ మానవుడైనా, సహించి, ఓర్చియుండుటను జాతకములు విన్నచో, మీ రిట్లు చెప్పియుండరు. వినండి"

అతను తన పురాణము చెప్పుచుండగా అత్యంత ముగ్ధ వింటిని దాని సంగ్రహ మిది

అతనికి తమ్ముళ్ళు కలరు. ఏక కుటుంబము తోడి కోసంస్థపైన అనుత్తరము వ్యాపారిచేయుట ఇతని భార్యకు కాగా అలవాటైనది స్వతంత్ర జీవనమునకు చాలినంత సంపాదనము తన భర్తలకు లేకపోవుటం చేసియు, వయస్సులో చిన్నవారగుటం చేతయు, అత లే, అనుభవించలేక, తాను పడుచున్న బాధలు చూచి, చూచి, సహించలేక దయాకాలిన జాతకుడు రెండు సంవత్సరముల పూర్వము తన భార్యతో వేరు కాపురము పెట్టి, సోదరులకు నెలనెలకు ద్రవ్యసహాయ్యము చేయుచుండినాడు. అతని భార్య ఈ దయాకాలిత్యమును సహించలేకపోయి భర్తను తీవ్ర విమర్శలకు గురిచేసినది. ఏమైనా, సోదరులను నిరాదరించలేదతడు. భార్యకు అతృప్తి హెచ్చినది ఏకకుటుంబములో పనులన్నియు తోడికోడండ్రు నిర్వహించుకొని పోవుచుండగా, వారి సానిహిత్యమునకు మాత్రము లోబడిన భార్యకు స్వంత కాపురము నిర్వహించుట కష్టమై, వేరు కాపురము పెట్టించుట భర్తకు తాల

వాడుదు వచ్చెను. వంటవాండ్రులకు, సైపనులకు, పనివారి కీర్వరచిగా, జీతము తప్పలేదు ఆమెకోల ధరింపలేక, వంటవాడు మూడుదినములకు, పనికి తె వారమునకు కొలువు చాలించుకొని, కూలి సయితము తీసుకొనక పలాయనమైరి క్రొత్తవారిని వెదకి తెచ్చినా, వారు సయిత మంతే తిరిగిపనివారిని సంపాదించు యోగ్యత లేదని ఎత్తిపోకుపు పనివారిని సంపాదించుట అసాధ్యము కాగా, హోటలునుండి భోజనము తెప్పించుకొను ఏర్పాటుచేసినాడు భర్త. కాని, తిండి బాగుగాలేదని మూడు నాలుగుదినముల కొక హోటలు మార్చవలసి వచ్చినది. కోపమూ, చెప్ప వలెని కాదు. ఆక్రోశము తర్జనాభర్జనము మించి మాటలు చెప్పినతో, మంచితో చేయిపోనిచ్చే! దండించినా వ్యవహారము బజారున కెక్కినగు కోపము వచ్చినప్పుడు, (అది రత్నమ్మతో రాగలదు) ఏందార్థము చేతికి దొరికినా, సర్వనాశనమే సమీపమునగు దశపిల్ల అన్నతో కిలపైబడి విలవిల తన్నుకొనుచునగా వారిని బాగుచుంచగా చూచి సహించుట అసాధ్యము ఇరుగు పొరుగువారు సమాధానము చెప్పవచ్చినతో, వారికి ఆయుక్తి మాడినట్లే బంధువులు వచ్చి ఇంటికి రాగ స్నేహితులు దూరమైనారు ఇరుగు పొరుగులవారితో రామరావణయుద్ధము సంఘములో తలఎత్తి తిరుగుట అవమానమైనది. పుట్టినింటికి వెళ్ళనుంటే వెళ్ళగు పిలుచుకొనిపోయి విడిచివచ్చినా మరుదినమే తిరిగి వచ్చును తిరిగిము దుర్భరమైనది వారముదినములు వెను! వొకనాడు అవసరముగా కుమారుని బాలిం పమువట్లు క్రరతో కొడుచుండగా చూచి ఓర్వలేక రివాల్వరు తెచ్చి కాల్చుటకు సిద్ధమై, కొందరు మనసవికిందులమమూచి మనుకొన్నాడట! మంచిదే!

చలితదశలో భార్యరవి భర్త కుజునిమీదికివచ్చినాడు ఆమె బుధునికి భర్త చలితకిని పనువపకము, చలిత దుర్ద్ధము ఇంద్రగుని సంయోగములో నున్నది ఆమె చలితలగ్నము చలుణుని కేంద్రకోనకు పోయినది. భార్య చలితకిని భర్త చలిత శుక్రునితో సంయోగము భర్త చలిత పూర్ణవిహారము భార్య జన్మసమునికి కేంద్రము భార్య చలిత శనునితో భర్త చలిత శుక్రుడు పార్శ్వకేంద్రము భర్త చలితశుజుడు భార్య చలిత శనునితో పార్శ్వకేంద్రము!

ఏమి యుద్ధమిది? ఇంకను కొన్నికలవు. కాని, జరుగుచున్న కథను ఈ దశలే చాలు. వాస్తవముగా అతని అదృష్ట దశానీచమైనది పాపము!

"ఇంకా అగ్రముపక్షము తోమిత్రదియాసముగా చూవ చే లుండగలవు ఈ కాలములో మీరు ఒకరికొకరు దూరముంటుట మంచిది. లేనిచో, దగ్గరపావకాలము సన్నిహితముగుకాలది, ఎవరికైనా అత్యుగ్రమును కలుగవచ్చును ఏనువ్వగిదానిముయగా సాధ్యమే"

"అది నా పరిస్థితులలో సాధ్యముకాదేమో కదండీ?"

"ఒక యుక్తిచేయండి హిమాలయప్రాంతమునకు మీ ఉద్యోగమును మార్చు చేయించుకోండి. స్త్రీలు పిల్లలు నివసించుటకు వీలుకాదను నెపమున కుటుంబమును వదలి వెళ్ళవచ్చును గుప్తకాలము తీర తిరిగివారిని మరలిరావచ్చును" అంటిని

"ఎంత! ప్రయత్నించవచ్చును. కాని నేను లేని కాలములో ఏమి జరుగునో అని భయము"

"అధికము అవసరము లేదు. సంతానమునకు చెరుపు కలుగ ఏమీ లేదు. నిశ్చయముగా వెళ్ళవచ్చును"

"అప్పుడు ఈ దశల ఫలమేమగును?" అతని సందేహము ఇది

"మీరు లేనప్పుడు, ఆమె కష్టపడుచుండు, మీ పైన కోపముతో పండ్లు కొరకుట, చింతించుటలను తలచుకొని మీరు క్షేమపడుట, ఇంతటితో ఫలము చెల్లిపోగలదు"

అతనికి నచ్చచెప్పితిని ఆ పెద్దమనుష్యుడు కొంత తృప్తిపడి స్వస్థానమునకు వెళ్ళినాడు తరువాత రెండు నెలలో ఏదో ప్రయత్నపడి మార్పు సంపాదించుకొని వెళ్ళుచు మార్గమధ్యమున నా ఇంట ఒక పూట నిలిచి పోయినట్లునకు చెప్పి ప్రయాణము సాగించెను. ఆ రెండు మాసములు దాటినతరువాత మరల స్వస్థానమునకు ఉద్యోగమును మార్చుకొనివచ్చి అతడు తన కుటుంబమును చేరుకొనెను. దుష్టదశలు గడచినవి. భార్యలో అప్పటి ఉగ్రస్థితి తగినది. స్వభావము మారలేదు కాని, సహజముగా తరువాతి కథ నడుచుచున్నది. అతడును తృప్తితో కాలము వెళ్ళబుచ్చుచున్నాడు. అట్లే తొందర లేక [illegible]

జాతక శాస్త్రప్రయోజనము

ఒకప్పుడు ఒకానొక కుటుంబినికి గొప్పకీడు వచ్చినది. భర్త జాతకమందలి పాపగ్రహములతో ఆమె జాతకమందలి క్రూరగ్రహములకు దేవమానవులలో పరస్పరవైర మచ్చియుండినగాని మరి భర్త స్వభావములో నున్న అభంగకల్యాణగుణములు కొన్ని మిగిలిపోవుచుండుట కతమున ఆ గృహిణి సహించుట అశక్యమగుటచే ఆ విషయమును భర్తకు మనవి చేయుచు, తీవ్రముగా వీరావేశమువచ్చిన భర్తమండి ఆమె నానాప్రకారములుగా శారీరక మానసిక బాధలనుభవించుట నిత్యకృత్యముగా నుండెడిది. ఆ పీడనుండి ప్రార్థనచే వారి జాతకములను చూపదలచి వచ్చినది. అప్పటికి పంచాంగము తెలుసుకొని, ఆ వేళ తీరిపోవునదియు, గడ్డుకాలము రానున్నదియు, గమనించితిని. ఈ దుష్కాలమును బహు దూరముగా పోయి వియోగముతో కష్టపడవలెననియు, చేతిబిడ్డను తప్ప ఇతరుల రక్షణభారమంతయు భర్తకైన చేకడలి వర్ణిసేకరాక, భర్తలేకుండ ప్రతినపో గ్రామముసెదనియు చెప్పితిని. శాస్త్రనిర్దేశము కలదనుట, నాలుగుదినములలో ఆమె వెడలిపోయి దూరప్రాంతములందలి బంధువుల ఇండ్లలో సంవత్సరము గడపినది. దుష్కాలముముగియగనే అంతవరకు క్రూరుడైయుండిన భర్త మెత్తబడి ఆమెయందున్న స్నేహమునకై పొయ్యి ఖేదపడి, తనవార్తలు కొన్ని ఆమెకు హితకముగా నుండునట్లు మార్చుకొందునని ప్రమాణములు పలికి, సమాధానపరచి ఆమెనింటికి పిల్చుకొని పోయినాడు. అతని స్వభావములో గొప్పమార్పు వచ్చినది—అనగా, భార్యకు ప్రియముగా నుండునంతటి మార్పుచే వారి కుటుంబములో ఇప్పుడు శాంతి, తృప్తి నెలకొనియున్నవి.

భార్యాభర్తల కలహములలో ఇట్టి వియోగమును ఉపదేశించుట భావ్యమా! అని ఆక్షేపించువారుందురు కాబోలు! ఆ వియోగము ననుభవించిన భార్యాభర్తలే ఈప్రశ్నకు సరియుత్తరము చెప్పగలవారు. ఒక్కమారు దాంపత్యము నిలుపుకొనుటకు, వియోగము తగినమందు ఏల కారాదు? దీర్ఘవ్యాధిని ననుభవించి కొన్ని సందర్భములలో విరహము సహించియు ఔషధరూపమున అమృతమగుననుట పాతకముపోయియు నెఱుంగని విషయము కాదు.

వియోగము శాశ్వతముగా కోరబడదు. గత కాలములో అనేకులు కొంత సహించినచో తీరిపోవు బాధలు సంవత్సరములలో, దానిని దోషమున కేల?

> “సద్వ్యాల్పవ్యయకృతే భూరి,
> జాతోయో వ్యతిమాన్ నరః,
> ఏ తదేవహి పాండిత్యం,
> యత్ స్వల్పాద్భూరి రక్షణం ॥

అని కదా పెద్దలు చెప్పిరి!

ఊహాకలాపం

శ్రీ యస్వీ జోగారావు

అదిరొక సుఖస్వప్న సుముహూర్తము !
ముహుర్ముహు రీహాదోహల
మధురోహా మహావర్తము !
అదివివిక్త మహోరాత్ర మిహాజనిత
మహా యాత్ర కవిముక్తము !

* * *

అదిఅపూర్వశరత్పూర్ణిమా శర్వరీ సర్వ
సౌందర్య సర్వస్వధూర్వహసర్వంసహా!
అదివిశ్రాంత తమిస్ర విధూ దయ మృదూస్ర
విశస్వరవలాహకశకలైక ప్రకాశమాకాశము!
అదిఆకాశ విపులా తలాంచల విశాల
వివిధాశావకాశ పేశల
రాకాసుధాకరాలోకవ్యాకుల
సలిలౌఘ దీర్ఘసమానము సముద్రము !
ఆ సముద్ర తీరమ్మున
అదిగో రొక శివాలయము
అతి శిథిలము ! శివాలయము !
శిథిలాలయ సవిధమ్మున
చిత్రభవుని చితి రగిలిన
స్థాణ్వాశ్రమ శ్మశానమ్ము
నా నదిగో రొక సమాధి !

* * *

ఆ చోట నావేళ అంభోధి అలలపై
గయ్యాళిగాలి వాహ్యాళికేళి-

ఆచోట నావేళ ఆకాశ వీథిలో
జాబిల్లి మొగిలు దోబూచులాట

* * *

ఆ సమాధి వేదికపై
ఆసీనుండై కవి యొక
డున్నా డున్మత్తుని వలె
మిన్నువంక కన్నిగిడ్చి-
కలనైనా కనిపించని
తన ప్రేయసి సాకి ఆ
కాశం బన్నట్లు కటా
ఉన్నా డున్మత్తుని వలె
మిన్నువంక కన్నిగిడ్చి-
వెన్నెల కను సన్నలలో
వెలిమబ్బుల వెనుక నొదిగి
ఊహాల కందీ యందని
మోహనాంగి హొయలు దలచి
కావ్యాలాప కలాపము
కడుకొని చేయుచు పాపము
ఉన్నా డున్మత్తుని వలె
మిన్నువంక కన్నిగిడ్చి!
అపు డకస్మికముగ నల
చంద్రకిరణ మొకటి జారి
సంద్రములో పడి యెక్కడ
నొక యల చెలరేగి విగు
ర్వించి విసరె నొక గాడుపు !

ఐశ్వర్యము!
కదలి బయల్వెడలినదో
చదలనుండి జారినదో
కాని యొకానొక లతాంగి
మేనంతా మేలిముసుగు
మేఘములో చంద్రరేఖ!
అదిగో తన కభిముఖముగ-
అడుగులు తడబడ
వడివడిగానవ్వడి లేకుండగ
నడచుచున్న దొంటరిగా!
అలో నొక అభిలాకారు
డతి క్రూరుడు
ముష్కర తస్కరు డతిదుష్కర
కార్యదీక్షా ధుర్యుడు
కాంతదాసి కత్తిదూసి
నగలక్కడ పెట్టి మరి
కదలు మనుచు బెదరించెను
ఆ ధృష్టాధరోష్ఠ
చటుల స్ఫోట నోద్భూతోద్ధుర
వాతవిధూత మై
మే ఛాసెను మేలిముసుగు!
అహో సహజ మహోరాశి!
లోకోత్తర రూపోజ్జ్వల!
తన ఊహా దాత్యూహ
వ్యూహములో
విరిసిన విద్యుల్లత!
తన ఆశాకాశములో
వికసించిన తారాశశి!
అచ్చముగా తన ప్రేయసి!
గతచంద్రగ్రహణవేళ-
అతికామార్తాతురులై
అభిసారము, కాదు కాదు
వ్యభిచారము లాడ మనెడు
బంధుజనుల బాధకోసి
సంద్రములో సాగోరిన
చంద్రవదన! జలదవేణి!

* * *

ఆ క్షణమ్మున అంగ మెల్లను
అతులుగ వీక్షించి యామెను
సొమ్ములుంచిన చొవ్వ లేదని
తట్టలేదో తట్టినా యొక
ఆశ మొట్లను నాశమైనది
పొరుగు నేలను పొందరా దని
అనవడుచున్నాడు చోరుడు.
'అన్న కన్నగ! ఆభరణములు
మున్న నీవిక తప్పకొ'మ్మని
ఆమె యన్నది.
'ఏమి వగుసిది! యేమి మన్నన!
ఏకతము ఎలనాగ లెవ్వరు
నడికిరేయి పరాయి పురుషుని
పలుకరించెడి పాడిగా' దని
వాడు గండర గండమిండడు!
'ఛావ పోనీ ఛాకుగా!
రొండిలోపల రొక్కమున్నద?'
అన్నదామె మహాద్భుతమ్ముగ
అపు డకస్మికముగ నల
చంద్రకిరణ మొకటి జారి
సంద్రములో పడి యక్కడ
నొక యల చెలరేగి విరు
ర్వించి విసరె నొక గాడుపు!

శిథిలాలయ గర్భములో
శివు డొనర్చె సత్కారము!
సమాధిచాటున కేకల
సన్యాసి దొక నృకపాలము!
కలవరపడి కల మేలుకువ
సవధరించె కవీశ్వరుడు.
ఏరీ యీ నిశాచరులు
వామకర్మ వశంవదులు?
అదుగో ఘోర విషాణము,
సమాధి సవిధమ్మున నొక
పటుకర్కశ పాషాణము!

అదిగో మరి అభిసారిక,
శిథిలాలయ శిల్పములో
శివుని వెనుక చిత్ర మనెడు
చిత్తభవుని పరిచారిక!
అవేమిటా ఊళలు?
కడతేరిన కవిస్వామి
కడతేరని ముడి యూహలు.
అదేమిటా సమాధిపై
చిత్రముగ శిలాక్షరములు?
"భావకవి కట్టిన ఊహాకలాపములో
భామవేష మెప్పటికీ తెరవెళ్లదు"

చిన్న సంసారం

శ్రీ పంతుల కృష్ణారావు

సాయంత్రం సత్యనారాయణ ఆఫీసునుంచి వచ్చేవరికి ఇంట్లో అతని తమ్ముడి భార్య కమల కనిపించింది. ఆమెను చూడగానే సత్యనారాయణకి చాలవరకు ఆందోళన తగ్గింది. పొద్దుటినుంచి అతను [illegible] భార్య [illegible] వారం రోజులై కమల రావటంలేదు. ఆమె రాకపోతే తమ్ముడూ భార్యా ఇంట్లో ఏం ఇబ్బందులు పడుతున్నారో అన్న భయం మొదట కలిగింది సత్యనారాయణని.

సత్యనారాయణ తమ్ముడు ఆఫీసులో ఒక క్లర్కు [illegible] గుమాస్తాగా పనిచేస్తూ నెలకి నలభై రూపాయలు తెచ్చుకుంటున్నాడు. అక్కడే ఎనిమిది రూపాయలు అద్దె కట్టి ఒక యిల్లు తీసుకొని భార్యతో ఆయింట్లో వుంటున్నాడు. అతనికి ఆ నలభైరూపాయలే ఆధారం. మరేమీ సంపాదన కూడా లేదు. వచ్చేజీతంలో ఇంటద్దె పోగా మిగిలిన దానితో [illegible] ఎలా గడపాలి! — ముప్ఫయ్ రెండు రూపాయలతో ఇద్దరు మనుషులు నెలరోజులు గడపటం కష్టమే! — అందుకే సత్యనారాయణ తమ్ముడి సంసారాన్ని చూసి చాలా విచారిస్తూవుంటాడు.

అయితే తమ్ముణ్ణిగురించి అంత విచారించి, వాళ్ళకి సత్యనారాయణ అతనివాళ్ళని ఏమైనా [illegible] అంటే లేదనే చెప్పాలి! అసలు తమ్ముడి సంసారస్థితి చూస్తూవుంటే [illegible] సత్యనారాయణకి లేదు. సత్యనారాయణ కూడా గుమాస్తాయే! అయితే జీతంమాత్రం నెలకి యాభైరూపాయలు. కాని పదిహేనురూపాయలు ఇంటద్దె చెల్లించగా మిగిలిన ముప్ఫైయైదురూపాయలతో తనూ భార్యా యేం ఇబ్బంది లేకుండా [illegible] కాలక్షేపం చేయడం అతనికి బ్రహ్మాండంగానే వుంది. అప్పటికీ సత్యనారాయణ తమ్ముడికి చేతనైన సహాయమంతా [illegible] చేస్తూనేవున్నాడు. [illegible] అందిన నాలుగైదు రూపాయలు ఆ భార్యాభర్తలు పదిహేనురోజులు కాలక్షేపం చేయడానికి సరిపోయాయి. మిగిలినపదిహేను రోజులు [illegible] సత్యనారాయణ ప్రతినెలా తమ్ముడికి [illegible] అయినా పని [illegible], అతని ఇంట్లో లేని [illegible] ఇంటిలోనుంచి యిచ్చినవే [illegible] వున్నాయి. [illegible] ఒక్కొక్కరోజు ఇంట్లో భోజనాలు లేకుండా [illegible] వింటున్నాడు. అయినా మరి! [illegible] రూపాయలు సంపాదిస్తున్న తనకి [illegible] సంసారం నిర్వహించడం అంత సులభం కానప్పుడు నలభైరూపాయలతో సంసారం చెయ్యడం తమ్ముడికి [illegible] తనంత సహాయం చేసే అతనికి కష్టాలు తప్పాయి?

సత్యనారాయణ లోపలికి వెళ్ళాక ఆ యింటికి రెండే గదులు, ఒకదాని ప్రక్క ఒకటి వున్నాయి. అందులో ఒకటి వంటకి భోజనాలకీ, రెండోది పడకగది. రెండు గదులదగ్గరా చిన్న వరండా, వరండా దాటితే చిన్న [illegible], అదాటితే వీధిద్వారం!

సత్యనారాయణ వచ్చేవరికి అతని భార్య, తమ్ముడిభార్య, పడకగది ద్వారందగ్గర వరండాలో కూర్చొని మాట్లాడుకుంటున్నారు. సత్యనారాయణ రావటం చూచి తమ్ముడి భార్య లేచి నిల్చొని, "[illegible] బావగారూ!" అంది "[illegible] ఎప్పుడొచ్చావు? — ఒచ్చి ఎంతసేపయింది కమలా? — [illegible]" అంది సత్యనారాయణ భార్య "లేదక్కయ్యా! — ఇంకా వంటచెయ్యాలి! చాలా పనులున్నాయి మళ్ళీ వస్తాను!" అంది కమల "ఏదీ? [illegible] ఉన్నా వుండవయ్యా! — నువ్వు రాకపోతే మా [illegible] వుంటుంది!" అంది సత్యనారాయణభార్య ఆమెను సాగనంపుతూ "అలాగే అక్కయ్యా!" అంది కమల.

ఇంట్లోకివెళ్ళిన సత్యనారాయణ గడియారం దగ్గరనుంచి ఇద్దరు అపరాధుల్ని అడిగేదిలోగానే తిన్నగా గదిలోకిపోయి ఆలోచిస్తూ కుర్చీలో కూర్చున్నాడు. అతని కళ్ళముందు కేవలం ఆకొంచెం సేపుక్రితం చూసిన ఆమెను తలుచుకున్నప్పుడల్లా సత్యనారాయణకి ఆమెమీద అమితమైనజాలి కలుగుతూవుంటుంది. క్రిందటిసారి వచ్చినప్పటికీ ఇప్పటికీ చాలా తేడాకనిపిస్తోంది. కేవలం వారం రోజుల క్రిందట వచ్చినప్పుడు ముఖం ఇంత పాలిపోయి లేదు. ఈసారి మరీ కాంతిహీనంగా వుంది ముఖం. పాపం!—తన తమ్ముడితో ఎన్ని బాధలు పడుతోందో యేమిటో!—కట్టుకున్న చీరా, తొడుగుకున్న జాకెట్టు చాలా మాసిపోయి వున్నాయి బట్టలు కూడా చిరిగిపోయి వున్నాయి తమ్ముడిని పెళ్ళాడినది మొదలు అసలికి అన్ని కష్టాలేకాని సుఖం అన్నది లేకుండావుంది కాని తన తమ్ముడు మాత్రం యేం చేయగలడు?—భార్యకి చీరలు కొనలేడు, ఇంట్లోకి కావలసిన సామానులే లేవు అంటే నలభైరూపాయల జీతం తెచ్చుకుంటూ వాడేం చేయగలడు?—ఇంకా ఈ మాత్రం ఉద్యోగం దొరికబట్టి ఈపాటైనా విలువ గలుగుతున్నారు లేకపోతే ఆ చదివిన చదువుకిగాను దగ్గుకి ఈమాత్రం ఆధారమైనా దొరుకుతుందనుకున్నాడా తను?—అయితే అందుకని వాడి కర్మ వాడను భరిస్తాడంటూ తను ఊరుకోగలడా అంటే ఊరుకోలేడు చిన్నప్పుడు చదువుకొనేందుకు తనవ్యడు కేవలగిరిని చూసి విరుచుకొన్నాడు. పైగా అతనిలాగ తయారయేవని ఎంతోనా అతనిని అన్నా తను సహించడు.

సత్యనారాయణ అలాగే ఆలోచిస్తూ కూర్చున్నాడు భార్య కప్పుతో కాఫీ తెచ్చి టేబిల్ మీద వుంచింది. కాని సత్యనారాయణ అది గమనించనేలేదు.

"కాఫీ చల్లారిపోతోందండీ!" అని హెచ్చరించింది భార్య సత్యనారాయణ భార్యకేసి చూశాడు. ఆమె ఒంటి నిండా సొమ్ములు గల కంచికంచు రంగుచీర, తెల్ల నైలాన్ జాకెట్టు ధరించింది. మెళ్లో పుస్తెలతాడుకాక మూడుపేటల బంగారపు గొలుసు, చెవులకు రాళ్ళ తెమ్మెలు, చేతులకు ఒక్కొక్క బంగారపుగాజూ వున్నాయి. ముఖం చిరునవ్వుతో కళకళలాడి పచ్చగా పోంగారి శోభిల్లుతూ వుంది. చక్కని కాటుకవుంది తలలో మల్లెపువ్వులు పరిమళాన్ని గుబాళిస్తున్నాయ్ సత్యనారాయణ భార్యవంక చూస్తూ ఆమె అనుభవిస్తున్న జీవితానికీ, తన తమ్ముడిభార్య అనుభవిస్తున్న జీవితానికీ గల వ్యత్యాసాన్ని గురించి ఆలోచించసాగాడు తన భార్య మీద ఇంతవరకూ మనస్పర్థ మనసులో విరోధించిలేకుండావుంది అటు తన తమ్ముడిభార్య మెళ్ళో పల్లెపూసల దండ తప్పించి మరో ఆభరణం లేక, కట్టుకుంటకు మంచిబట్టయినాలేక ఒక్కొక్క రోజు తిండానికి తిండికూడాలేక నానాబాధలూ పడతోంది ఐశ్వర్యం అనుభవించలేకపోయినా జీవిక ఇచ్చింది ఎటువంటి ఉన్నదానితో సుఖంగానే సాగిపోతోంది తన సంసారం అటు తన తమ్ముడి సంసారం మాత్రం ఇంట్లో ఏ వస్తువూలేక ప్రతిదానికీ ఇబ్బంది పడుతూ ఏరోజుకారోజు ఎలా గడుస్తుందా అన్నట్టుగావుంది. ఊరివుండా అప్పులైపోయి తీర్చలేక నానాబాధలు పడుతున్నారు వారిద్దరు.

సత్యనారాయణ ఇంకా అలాగే కూర్చునేవుండటం చూసి, "కాఫీ చల్లారిపోతోందండీ!" అని మరోసారి జ్ఞాపకం చేసింది భార్య.

సత్యనారాయణ కాఫీ త్రాగేసి ఖాళీకప్పు టేబిల్ మీద వుంచాడు.

ఇంటికొచ్చినప్పట్నించి భర్త తనతో మాటాడకుండా ఆలోచిస్తూ కూర్చోవడం చూసి, "ఏమిటండీ ఇంటికొచ్చిన దగ్గర్నించి అంతతీవ్రంగా ఆలోచిస్తున్నారు?" అని అడిగింది భార్య సత్యనారాయణ కొంచెం గాలిచ్చిన కుర్చీలో కూర్చుంటూ

"ఆ(హాఁ!—ఏమీ లేదు!" అన్నాడు సత్యనారాయణ.

"ఏమీ లేకపోతే ఆఫీసునుంచి వచ్చిన దగ్గర్నుంచి మాటాడకుండా ఎందుకలా కూర్చున్నారు?" అని ప్రశ్నించింది భార్య.

"ఏంలేదు. మా తమ్ముడి సంసారం గురించే!—ఇవాళ కొంచెం రాచ్చిందేమో కానీ, ఇంట్లో ఎలా కాపురం చేస్తున్నారో ఎలావుంటున్నారో తెలిసిందనుకో అని!"

"తెలిసి పోయినదానికి ఏమంత రహస్యం కనకనా!—పాపం కొంచెం అప్పో సప్పో అయితే

తెలుసునా ? ఇంత కాలం ఎలా వుంటున్నారో ఇప్పుడూ అలాగే వుంటున్నారు కాని అంతకంటే మరేమీ సుఖ పడిపోలేదు ఇవాళొచ్చి మళ్ళీ ఇంట్లో ఏ కష్టమూ లేదంటే రెండుపూట్లా భోజనం పాపులకు కరువయ్యే పాపులేమున్నారు ఇద్దరు!" అంది భార్య.

సత్యనారాయణ భారంగా నిట్టూర్పు విడిచాడు

"అయినా ఇంత అన్యాయం యేమిటండీ?— అంటున్నారు !— ఈ కాలంలో ఇప్పటికి అప్పుడే రెండేసిపూర్ల భోజనం మానుకున్నాము ఎందరో వాలు తపార్లిచ్చాము. మాకి మాడుముగలొచ్చి పటు కెళ్ళింది పప్పులూ, ఉప్పులూ లెక్కలేదు" అంది భార్య

భార్య ఇలాగ అంటూంటే సత్యనారాయణ కళ్లలో దైన్యమయమైన కుటుంబాల స్వరూపం మెదిలి మాసిన్న చిరునవ్వు వుంది

"పాపం!— అపిల్ల యేంచేస్తుంది రాజ్యం ?— మనం కోరిపోతే వచ్చే ఆస్తితో మరెవ్వరి పాలం చేసాం ?— మనం కోరిపోతే ఆ అమ్మాయి ఇంకెవ్వరితో చెప్పుకుంటుంది ?— నా జీతం మనిద్దరికి చాలదని గ్రహించింగా వుండాలి కాని లేకపోతే నలుగురం కలసి ఒక్క కుటుంబంగా వుండాల్సిన మాట!— నల్గురూ మనమే ఎలా నిలుక్కుంటే లోకం నల్గుర్లో ఎంత హీనంగా చూస్తారు?" అని అన్నాడు

తన మాటలన్నింటి గుట్టుగా గ్రహించి మళ్ళీ అంది రాజ్యం "భా!— నీకా అమ్మాయి నేమీ అనడంలేదండీ!— పాపం అదేం చేస్తుంది?— అంత కొత్తగా!— మా తమ్ముడి మాట చెబుతున్నాను!— ఇంట్లో కలిసి కష్టపడు లేకపోతే అసలు ఎలాగ సంసారం చేస్తుందండీ?— ఏమి తమ్ముడా "నా స్వార్థం డబ్బు లేదు నష్టం చేసుకున్నావా?" అంటాడట!— అలాగని ఊరుకోకుండా తేలిక భోజనం అమర్చకపోతే బాధ పెట్టి తిరిగొడతాడట!— ఈ సంగతి చెప్పుకోని బిడ్డ సంసారం ఎలాగ చేసేవాళ్ళు!" అంటూ తేల్చింది పాపం కోడలు"

"అవునా అర్థం కాదంటే నా మాత్రం ఏం చేయగలను?"

"మగవాడు చేతలేకపోతే ఇంట్లో వున్న ఆడది చేసుకుంటుందండీ!— ఏ పాటూ తెలీకపోతే కొత్తగా ఎవ్వర్ని కని ఆవులిస్తున్నది పాపం ఆ పిల్ల!"

"ఇదేం!— అయితే వాళ్ళు రూపాయలు రాబడితో ఎవరు మాత్రం ఇంతకంటే చేయగలరో చెప్పు!"

సత్యనారాయణ ఈ మాటనడంతో "ఇప్పుడు తమ భార్య భర్త ఇద్దరే ఇలాగ సంసారం చేస్తున్న మనిషి, రేపొద్దున్న పిల్లా పాపా పుడితే ఇంకేం చేస్తారండీ?" అని అడిగింది రాజ్యం

తన తమ్ముడి పరిస్థితుల వర్ణం చేసుకోకుండా భార్య ఇలాగ తేలిగ్గా మాట్లాడటం సత్యనారాయణకు కొంచెం కష్టాన్ని కలిగించింది. తమ్ముడి ఇప్పటి పరిస్థితుల కేవలం అప్పుడే సత్యనారాయణకి తెలుసు. అంతవరకే తమ్ముడి ఇప్పుడు సంసారం చేసుకోలేకపోతున్నాడంటే అతనిని సత్యనారాయణ కొంచెం హీనంగా చూసేను అతని తెలివి తన భార్య అన్న మాటలకి కొంచెం కోపంతో అన్నాడు సత్యనారాయణ

"నువ్వన్నవన్నీ నిజమే రాజ్యం!— అయితే నా మాత్రం యేంచేయగలనంటావు దొరికినంత కాలం ఉరికించకుండా అప్పులు కూడా చేసిన రక్తంత లాటు రానీకుండా చేశాను ఇప్పుడెవ్వరూ అప్పివ్వడంలేదు, ఏ మాత్రం నమ్మకం ఆదుకోవడంలేదు. ఇంక ఎలా చేస్తాడు?"

భర్త ఇలాగ అనడంతో రాజ్యం ఏమీ అనలేక ఊరుకుంది. రెండు నిముషాలు ఊరుకున్నాక మళ్ళీ అంది

"పాపం, కోడలిని చూస్తే ఎంతో జాలివేస్తోందండీ!— ఆ కట్టుకున్న బట్టలూ ఆ మనిషీ ఎలావుందో చూశారా ?— రెండే రెండు చీరలున్నాయట. అందులో ఒకట రెండు చోట్ల చిరిగిపోయిందట కూడాను!"

"ఆపిల్ల అవస్థలు కూడా చూస్తున్నాను రాజ్యం!" భారంగా నిట్టూరుస్తూ అన్నాడు సత్యనారాయణ.

"మొన్న సంక్రాంతి పండగనాడు చీర కొనుక్కున్నావని ఎక్కడికైనా తెచ్చారా?— ఆ డబ్బు ఇంటి ఖర్చులకే ఖర్చయిపోయిందట!" అంది రాజ్యం.

చిన్న సంసారం

చాలా కష్టపడిపోయుండేది. పత్రిక జీతం చాలక ఇలాగే ఊరినిండా అప్పులు చేయవలసి వచ్చేది. వాటిని వాళ్ళకి వాళ్ళు తీర్చక అవి పెరిగిపోతూ వుండేవి. వాళ్ళంతా ఇంటిమీద పడి నానా మాటలూ అంటూండేవారు. అయితే అటువంటి పరిస్థితుల్లో కూడా మా నాన్నకి ఇంటి విషయాలలో శ్రద్ధ వుండేది కాదు. ఆస్తి పోయి అప్పుల కష్టం పడుతూన్నప్పటికీ ఆయన తల మీద బాధ్యతలు లేనివాడిలాగా తిరిగేవారు. ఆయన కెంత అంకాళం పెట్టినా మళ్ళీ ఏదో పని ఆయన ద్వారా జరిపించుకోడానికని వస్తూవుండేవారు. ఇలాగ ఆయన కష్టపడుతూ ఇతరుల విషయాలలో కి కాని ఇంటి విషయాలలో ఏమీ శ్రద్ధ వుంచేవారు కాదు. ఇలాగ మా తమ్ముడికి చదువు విషయంలో మా అమ్మా నాన్నా కూడా శ్రద్ధ తీసుకోలేదు. అది నాకెంతో ఇబ్బంది కలిగి తెచ్చిపెట్టింది. నా చిన్నప్పుడూ నాన్నగారికి అదే ఆవేశం, ఆగు వుల్లో చదివేటప్పుడు మాకే శ్రద్ధ చదువులో మాకే వాడు కొంచెం ప్రస్తుతం పట్టుకోవడం, బడికి వెళ్ళడమంటే గండంలాగ వుండేది వాడికి. మూడేళ్ళ కాలం ఏదో మనసో బడికి వెళ్ళేవాడు. అయితే మూడేండ్ల కాలం బడికి వెళ్ళకపోయినా, ఏనాడూ పుస్తకం పట్టుకు చదవకపోయినా ఆ విద్యల్లో బడిలో చెప్పినా విన్నది జ్ఞాపకం వుండేది. పరీక్షలలో ప్రైవేటుగా చదివేవాడు, ఇరవై, ముప్పై మార్కులు వస్తూండేవి. కాని ఆ మార్కులతో ఎలా పాసవుతాడు? అందుచేత మూడేళ్ళు ఒక్కొక్క క్లాసు రెండేసి సంవత్సరాలు చదవవలసి వచ్చేది. అప్పుడే నా అమ్మ, నాన్నా వాడిని చూపించి శ్రద్ధగా చదువుకొమ్మని, బడికి వెళ్ళమని చెప్పేవారు. కాని వాడిని విద్యావంతుడిగా చదివేలా కొంచెం శ్రద్ధవహించి చెప్పకపోతే ఆ వయస్సులో వాడికేమిటి తెలుస్తుంది? అమ్మ నాన్నా అన్నగారిలా నాకేం లోటు? అని అనుకుంటాడే గాని నాకెన్నాళ్ళు కాలం వుంటారని, అన్నా తనని పోషించలేరని, పెద్దయ్యాక తన స్వశక్తిమీద తను బ్రతకవలసి వుంటుందని, ఇన్ని బాధలుంటాయని వాడికప్పుడేం తెలుసు? అలాగ తెలుసుకొని వుంటే ఇప్పుడీ స్థితికి రాకపోను!"

సత్యనారాయణ కొంచెం ఆగాడు. కుర్చీలో బద్ధకంగా చేరబడ్డాడు.

"సరే, ఎలాగైతేనేం మీ తమ్ముడు ఒక్కొక్క క్లాసు రెండేసిసార్లు చదువుతూ ఎన్నాళ్ళకో సెకండుఫారంలోకి వచ్చాడు. సెకండుఫారంలోకి వచ్చాక మా తమ్ముడికి నాటకం అంటే పూర్తిగా ఇష్టం ఏర్పడింది. నాటకాలకి వెళ్ళడం అంటే ఇష్టం లేకపోయింది. ఒకరోజున మా అమ్మతో తనకింక చదవాలని లేదని, నాటకాలు మానేస్తానని అన్నాడు మా తమ్ముడు. ఈ సంగతి మా అమ్మ మా నాన్నగారితో చెప్పింది. మా నాన్నగారు మా తమ్ముడిని పిలిచి, "చదువు మానేసి ఏమిటి చేస్తావురా?" అని అడిగారు. "ఏదైనా ఉద్యోగం చేస్తాను నాన్నా!" అన్నాడు మా తమ్ముడు. "నీకు ఉద్యోగం దొరుకుతుందిరా?" అన్నారు మా నాన్న. "ఏది దొరికితే అది చేస్తాను. నేను ఇంక చదవలేను!" అన్నాడు మా తమ్ముడు. అంతే!—అలాంటప్పుడు మా నాన్నగారు ఏం చెప్పాలి? ఆగిపోక చేసేదేమీ లేక ఆయన ఊరుకున్నారు. దానితో వాడు చదువుకి స్వస్తి చెప్పేశాడు. చదువు మానేశాక ఇంక ఉద్యోగం చేస్తానని బయల్దేరాడు మా తమ్ముడు. కాని రెండవ ఫారం చదివిన వాడికి ఎక్కడేం ఉద్యోగం దొరుకుతుంది? — గోల్డుగోల్డు నగలమ్మే ఏజంటుగా కొంతకాలం, ఏదో మందులమ్ముతూ కొంతకాలం తిరిగాడు. కాని వాటిల్లో నాలుగు ముప్ఫయ్ రూపాయలకంటే ఎక్కువ వచ్చేవి కావు. అప్పటికి నువ్వు వచ్చావు వాడి సంపాదనా అని నువ్వు చూసే వుంటావు. ఆ తర్వాత వాడికి పెళ్ళి ఒకటి తలపెట్టారు. ఎందుకో ఒకడికి పెళ్ళిచేస్తే కూడా మనుష్యులవుతారని తన బాధ్యత ఒకటి వదిలించుకుందామని చూస్తున్న ఈ కాలం తల అన్నగారు అప్పుడు తన చెల్లెల్ని మా తమ్ముడికిస్తానంటూ మా నాన్నతో చెప్పాడు. ఆయనతో మాట్లాడాక మా నాన్నగారు కూడా రెండేళ్ళ మాట అనకుండా ఒప్పేసుకున్నారు. దాని ఫలితంగా పద్దెనిమిదో ఏట పెళ్ళి జరిగిపోయింది. వాడి పెళ్ళయిన తర్వాత ఏడాదిలోనే మా అమ్మా నాన్నా మూడు మాసాల వ్యత్యాసంలో చనిపోయారు. ఆ తర్వాత ఈ కుటుంబ ఎక్కువైన బరువుల భారమంతా పెరిగిపోవడంచే వాడెప్పుడు సంపాదిస్తాండే ముప్ఫయ్ రూపాయలతోను, నేను తెచ్చేదాంతోను ఇరవై రూపాయలు ఇంటద్దె చెల్లిస్తూ ఐదుగురు మనుష్యులం జీవించడానికి సరిపోకపోవడంచేత వాడూ మనం వేరయిపోవడం జరిగింది. అప్పటినుంచి వాళ్ళ సంసారం ఇలాగే వుంది. ఆ మందులమ్మే పనికంటే ఈ డిపో ఉద్యోగం అయితే మరో పది రూపాయలు ఎక్కువ దొరుకుతాయని, స్థిరంగా ఈ ఊళ్ళో వుండొచ్చునని వాడు

తెలిసిన పాత్రికేయులతో చెప్పి ఈ పని యిప్పించాను. అయినా వాడిస్థితి అలాగే వుంది. ఊళ్ళో మాత్రం నిండా అప్పులు పెరిగిపోయి వున్నాయి. ఇంట్లో దూర్తాంతో అన్నిటికీ ఇబ్బందిపడుతున్నారు. సరిగా తిండానికి తిండీ, కట్టుకోడానికి బట్టా కూడా లేక వాడూ ఆ పిల్లా పడరాని అవస్థలన్నీ పడుతున్నారు. ఇంత చిన్న వయస్సులోనే వాళ్ళిద్దరి జీవితాలకి సుఖం లేకుండా పోతోంది."

సత్యనారాయణ తను చెప్పేదంతా అయిపోయిందన్నట్టుగా భారంగా ఊపిరి వదిలి కుర్చీలో చేరబడ్డాడు. రాజ్యం ఒక అయిదు నిముషాలు ఏదో ఆలోచిస్తూ అలాగే కదలకుండా కూర్చుంది. ఆ తర్వాత ఇలాగ అంది:

"అయితే ఇంతకీ మీరు అనేదేమిటీ అంటే మీ తమ్ముడికి చిన్నతనంలో ఎవ్వరూ చెప్పకుండా వదిలేయడంవల్లనే అతని ఇప్పటి స్థితికి కారణ మంటారు. అయినా అతనికొచ్చిన కష్టం వుండాలికాని ఒకరు చెబితే తెలుస్తుందటండీ!—చెప్పినా వింటాడా?"

సత్యనారాయణ అన్నాడు:

"రాజ్యం, నువ్విలా అంటావని నాకు తెలుసు. అయితే నేను చెప్పదలచినది ఇంకా పూర్తి కాలేదు. చెప్పేదంతా పూర్తిగా విని తర్వాత సంకోచాలు తీర్చుకో!—ఎవరి విశేషం వారికుండాలి కాని ఒకరు చెప్పడంవల్ల తెలుస్తుందా? వింటారా? అన్నావు. చిన్నతనంలో ఎన్నాళ్ళయినా వదిలేసి పెళ్ళైనవాడికి, మనసుకి ఏ కష్టమూ ఎరుగకుండా తల్లిదండ్రులచాటున గారంగా పెరిగినవాడికి తను చదువుకోవాలనీ, చదువుకోకపోతే తను పెద్దవాడయాక ఉద్యోగం దొరకదనీ, ఉద్యోగం లేకపోతే పెళ్ళాన్నీ పిల్లల్నీ పోషించడం కష్టమని ఇవన్నీ ఏం తెలుస్తాయి!—ఇంక వినడం మాటా?—మొదట్లో ఏ పిల్లకైనా చదువు, బడి అంటే భయంగానే వుంటుంది. అయిష్టంగానే వుంటుంది. అలాగని చెప్పి ఊరుకుంటే వాళ్ళెంతవరకు పనికొస్తారు?—చిన్నతనం చేత వాళ్ళకి తెలియకపోయినా బడికి వెళ్ళడం చదువుకోడం అన్నవ్వటికి పెద్దవాళ్ళు వాళ్ళ వాళ్ళకి బోధపరచాలి. వాళ్ళు వినకపోతే కాస్త కఠినంగానైనా ప్రవర్తించాలి. మొదట్లో కొద్దికాలం అది వాళ్ళకి బాధగా అనిపించినా తర్వాత తర్వాత వాళ్ళంతట వాళ్ళే తెలుసుకొని దారిలో పడతారు. చెప్పకపోతే అనుభవించేవరకు ఇటువంటి విషయాలు తెలియవు. ఇందుకు తలిదండ్రులకు దానిలో తప్పిపోయింది కాని లేకపోతే శ్రీనివాసు కూడా ఈ మాత్రం ఉద్యోగం అయి ఈ మాత్రమైనా సంపాదించగలిగేవాడు కాడా?—నువ్వు ఈపాటి మంచిబట్టలు కట్టుకొని ఇంత నీటుగా ముస్తాబై ఇంత దర్జాగా తిరుగగలిగేదానివా?—మన సంసారం కూడా మా తమ్ముడి సంసారంలాగే వుండును!"

రాజ్యం ఊపిరి బిగబట్టుకొని వింటోంది. సత్యనారాయణ చెప్పాడు.

"పన్నెండేళ్ళవరకు నేను కూడా వాడిలాగే చదువూ సంధ్యా లేకుండా తోటలమ్మట, దొడ్లమ్మట తిరిగినవాణ్ణే!—అప్పుడు చిన్నతనం!—ఇప్పుడున్నంత జ్ఞానం అప్పుడెక్కడిది!—ఎంతసేపూ ఏ తోటలో దొంగతనంగా జామకాయలు కోసుకుందామా, ఏ చెరువులో దిగి ఈదుదామా అనే కాని చదువుకుందాం బడికి వెళదాం అన్న ఆలోచన ఉండేదికాదు. దీనికితోడు ఎన్ని రోజులు బడికి వెళ్ళకపోయినా మా అమ్మ ముద్దుచేసి, మా నాన్నగారు స్వంతవిషయాల్లో తలమునకలై ఉపేక్ష వంచేత వెళ్ళమని చెప్పేవారు కారు. నేను మూడు నాలుగు రోజులకాలం బడికి వెళ్ళేవాణ్ణి కాదు. ఇంటి దగ్గరైనా చదువుకునేవాణ్ణి కాను. ఎప్పుడూ ఇంటి దగ్గర మాత్రం ఉండకుండా తిరుగుతూ వుండేవాణ్ణి తోటలంటూ, చెరువులంటూ."

"ఇలాగ వుండగా మా అమ్మ అన్నగారు ఒకసారి మా యింటికి వచ్చారు. ఆయన కలెక్టరు ఆఫీసులో హెడ్ గుమాస్తాగా పనిచేస్తూ వుండేవాడు. ఆయన సంతానం అయిదుగురు కొడుకులు ముగ్గురు కూతుళ్ళు. వాళ్ళంతా ఇప్పుడూ ఉన్నారు. పెద్ద కొడుకు డాక్టరు, రెండవ కొడుకు వకీలు, అప్పటికి మూడో వాడు ఇంజనీరింగు, నాలుగవ వాడు ఎం. ఎస్సి., అయిదవ కొడుకు బి. కాం. చదువుతూ వుండేవారు. కూతుళ్ళలో ఇద్దరు కొడుకుల తర్వాత పుట్టిన పెద్ద కూతురు అయిదో ఫారంవరకు చదివి మానేసి పెళ్ళయి కాపురం చేస్తూవుండేది. ఆమె భర్త ఓ ప్లీడరుగా వుండేవాడు. తర్వాత ఇద్దరు కూతుళ్ళు మగపిల్లలందరి తర్వాత పుట్టినవాళ్ళు. రెండవ కూతురు అయిదవ ఫారం, మూడవ కూతురు మూడవ ఫారం చదువుతూ వుండేవారు.—ఆయన మా యింటికి వచ్చారు. పరిస్థి

చిన్న సంసారం

కూడాన్నీ చూశాడు. ఇంటిమీదపడి అప్పులవాళ్ళు అనరాని మాట లంటున్నా, ఇంట్లో వస్తువులు లేకని మా అమ్మ ఏడుస్తున్నా, నేను చదువు సంధ్యలు లేక పాడైపోయి తిరుగుతున్నా, ఈ శనీ పట్టనట్టు లేదన్నట్టుగా వున్న మా నాన్నగారి ధోరణి చూసి చాలా ఆశ్చర్యపడ్డాడు కోపంకూడా వచ్చింది మా నాన్నకి శ్రద్ధలేకపోయినా తనే నా అతనికి గట్టిగా చెప్పటందుకు మా అమ్మని మందలించాడు నేనింక మరి అక్కడుంటే దమ్మిడీకికూడా ఎవరికీ కాకుండా పాడవుతానని, తన దగ్గర పంపించేస్తే మంచి క్రమశిక్షణలో వుంచి చక్కగా తీసుకొస్తానని చెప్పి నన్ను వాళ్ళ యింటికి తీసుకొనిపోయాడు."

"మా మామయ్య చాలా క్రమశిక్షణగల మనిషి. పద్ధతైనవాడు అతను ఏర్పరచిన పద్ధతుల ప్రకారం అందరూ నడుచుకుంటూ వుండాలి!—పిల్లలందరికీ ఆయనంటే హడల్! అంత పెద్ద డాక్టరు ఉద్యోగం చేస్తూన్న పెద్దవాడికి, వకీలుగా ప్రాక్టీసు పెట్టుకొని అంతపేరూ, డబ్బూ వున్న రెండవవాడికికూడా పెళ్ళిళ్ళయి పిల్లల తండ్రులైనప్పటికీ తండ్రి అంటే గౌరవం, భయం రెండూ వుండేవి ఆయన అన్న మాటకు వాళ్ళుకూడా ఎదురుచెప్పే వాళ్ళుకారు ఆయన పిల్లలికి కొన్ని పద్ధతులేర్పరిచాడు ఆరుగంటలయేసరికి నిద్రలేవాలి! ఇలాంటివాటిలో మామూలుగానే వుండేవాడు కొంతమంది పెద్దలు కాఫీ పిల్లలకి అలవాటుచేస్తే పాడైపోతారని దగ్గర పిల్లలున్నా వాళ్ళకివ్వకుండా తాము మాత్రం తాగేస్తారు కాని మా మామయ్య యింట్లో కాఫీ నిషేధంకాదు. ఉదయం ఏడు గంటలకి కాఫీ, సాయంకాలం నాలుగు గంటలకి కాఫీ, ఏదో ఫలహారం రోజూ వుండేది ఉదయం కాఫీ అయాక పదిగంటలవరకు ఎవరి పనులలో వాళ్ళుండేవాళ్ళు పది గంటలకి భోజనం చేసి, కాలేజీకి కొందరు, హైస్కూల్కి కొందరు వెళ్ళిపోయేవారు. మామయ్య రెండో కొడుకు కోర్టుకు వెళ్ళిపోయేవాడు. పెద్దవాడికి ఆస్పత్రి ఉదయం ఏడున్నరనుంచి పదిగంటలవరకు, మధ్యాహ్నం మూడున్నరనుంచి అయిదున్నరవరకు ఉండేది మిగతా వేళల్లో ఆయన ఇంటిదగ్గర వుండేవాడు నేను అక్కడికి అప్పటికింకా ఏ స్కూల్లోను చేరలేదు. ఇంటిదగ్గర నాకు బాగా ట్యూషన్ చెప్పి ఆ మరుసటికి హైస్కూల్లో మొదటి ఫారంలో చేర్పించాలని మామయ్య ఉద్దేశం. నా కప్పటికి ఇంగ్లీషు అక్షరాలు మాత్రం వచ్చాయి పాఠాలు, ఎక్కాలుకూడా బాగా వచ్చేవికావు

"సాయంకాలం కాలేజీలనుంచీ, హైస్కూళ్ళ నుంచీ వచ్చాక కాఫీ టిఫిను అయాక పెద్ద పిల్లలంతా అలాగే షికార్లకని బీచ్‌లోకి వెళ్ళేవాళ్ళు ఏడున్నర వరకు తిరిగి ఏడున్నరకి అయేసరికి భోజనాలకి వచ్చే వాళ్ళు. భోజనాలయాక ఎవరి గదుల్లో వాళ్ళు కూర్చొని పదిగంటలవరకు చదువుకొనేవాళ్ళు పది గంటలకి అంత మంది నిద్రపోయేవాళ్ళు ఇది వాళ్ళింట్లో పిల్లల కేర్పరచిన పద్ధతి అంతమంది ఈ పద్ధతి ప్రకారమే నడిచే వాళ్ళు అయితే ఇంత పద్ధతిగా వున్నా ఆయన పిల్లల కెంతవరకు స్వేచ్ఛ అవసరమో అంతవరకు ఇచ్చే వాడు వాళ్ళ వినోదాలన్నీ తీర్చేవాడు చూడదలచిన సినిమా కాని, నాటకం కాని, సర్కసు కాని వచ్చిందంటే ఆ పిల్లలందర్నీ తీసుకొని వెళ్ళేవాడు ఇంట్లో ఎవ్వరికీ స్వతంత్రంలోటు రానిచ్చేవాడుకాడు కాని ఎవ్వరికి మంచి మార్కులు రాకపోయినా, చదువులో అశ్రద్ధ వహించినా అభివృద్ధి పడకపోయినా వాడు "ఏమిరా! ఇప్పుడు చదువుకోకపోతే ఆ తర్వాత ముసలితనాన కాని మగింగుకూ పనికి రావురా!" అంటూ తిట్టేవాడు. నాకు మొదట్లో ఆ పద్ధతులన్నీ చాలా బాధగా వుండేవి వెళ్ళిన మర్నాటి నుంచీ ఆయన నన్ను చాలా కట్టడింలో వుంచాడు. ఎక్కడికీ వదలిచ్చేవాడుకాడు చదువుకే కాని ఒప్పేవాడుకాడు మా ఊళ్ళో ఉన్నప్పుడు చెరువులంట, తోటలంట, ఇష్టం వచ్చినట్టు తిరిగే నాకు మా మామయ్య చేసిన కట్టుబాట్లు చాలా కష్టంగా వుండేవి నాకా యిల్లు అప్పట్లో జైలులాగే అనిపించేది ఆయన ఒక్కొక్క రోజున చదువుకోకపోతే గట్టిగా కసిరేవాడు నా కప్పుడు లోలోపల ఎంతో దుఃఖం వచ్చేది కాని ఇప్పుడు ఆలోచిస్తుంటే ఆ పద్ధతులెంత మంచివో తెలుస్తోంది నాకు ఆ యేడాదంతా బాగా ట్యూషన్ చెప్పి హైస్కూల్లో మొదటి ఫారంలో చేరేలాగ చేసే బాధ్యత తన పిల్లలందరిమీద వేశాడు మా మామయ్య నాకు కొద్దిరోజుల్లోనే పాఠాలు, ఎక్కాలు పూర్తిగా వచ్చేశాయి. అప్పటినుంచి నాకు ఆ ఇంటందరూ ట్యూషను చెప్పటం ఆరంభించారు ఎవరికి తీరిక వున్నప్పుడు వారు నాకు లెక్కల్లోను, తెలుగు, ఇంగ్లీషు, హిస్టరీ, జాగ్రఫీ, సైన్సు మొదలగు

నాటున్నిటిలోను పాఠాలు చెప్పేవారు ముఖ్యంగా నాలుగవవాడూ, అయిదవవాడూ నాకు తెలుసూ వుండేవారు. ఒక్కొక్కప్పుడు మా మామయ్య కూతుళ్ళుకూడా చెప్పేవారు. మా మామయ్య రెండవకూతురు నాకంటే సంవత్సరం పెద్ద. మూడవ పిల్ల అనూరాధ చిన్న. ఆ అమ్మాయిల్ని చూస్తుంటే నాకెంతో కినుకవేసేది. నాకెప్పుడెప్పుడే జ్ఞానోదయం అవుతోంది. ఆ అక్కచెల్లెళ్లు నాకంటే పెద్ద క్లాసులు చదవటం, నాకు ట్యూషన్ చెప్పటం చిన్నతనంగా అనిపించసాగింది. వాళ్ళంతా అలాగ పెద్ద పెద్ద క్లాసులు చదువుతూంటే నేనింకా మొదట్లోనే వుండటం నాలో కొంత అసూయ కలిగించేది. రోజులు గడుస్తున్న కొద్దీ వాళ్ళందరినీ చూస్తున్నకొద్దీ నాకుకూడా చదవాలంటే శ్రద్ధ యేర్పడటం ప్రారంభించింది. ఆ మధ్య, పెద్దకొడుకు రెండవ కొడుకు కూడా కుటుంబాలతో ఆ యింట్లోనే వుండేవారు. వాళ్ళ కుటుంబాల్ని చూస్తుంటే నాకు ఎంతో ముచ్చటవేసేది. ఇంట్లో అంతా చాలా నీటుగా వుండేవారు. మా మామయ్య మనవలు కూడా మామయ్యంటే భయమే. ఇంట్లో ఏమీ అల్లరి చేయకుండా గంభీరంగా వుండేవారు. అదంతా మా మామయ్య పెట్టిన క్రమశిక్షణ. ఆ పిల్లలు కూడా అటుగాలు సుశీలతో చదువుతూ వుండేవారు. మామయ్యగారింట్లో ఆ క్రమశిక్షణ, చదువులో శ్రద్ధ నాకెంతైనా నచ్చేవి. ఇంట్లో అంతమంది ఎప్పుడూ కులాసాగా, సరదాగా కన్పించేవారు. ఇల్లో అంతా పదిహేనుమంది వుండేవారు. అంతమంది వున్నా ఇంట్లో దేనికీ ఇబ్బంది వుండేది కాదు. ఎవరికేది కావాలన్నా వెంటనే వచ్చేది. అప్పుడు మగ! పెదవాడు, రెండవవాడు అమితంగా అల్లుకున్నారా!— ఎటు తొంగుతుంటుంది?— అయితే ఆ సంపాదనక్కడ వారి కెలాగ వచ్చింది?— మామయ్య పెంచిన కట్టుబాట్లతో పెరిగి బుద్ధిగా చదువుకుని వసంతేసి, వాళ్ళని మా మామయ్య అంత పెద్ద చదువులు చదివించటంచేత."

తాత్పర్యం కదలకుండా కుర్చీలో కూర్చొని, రెప్పవాల్చకుండా చూస్తూ ఏదో ఆలోచిస్తోంది తన తాను మరచి. ఎవ్వరితో ఇంకా చెప్పుకుపోతున్నాడు.

"నాకు క్రమంగా చదువులో ఉత్సాహం దీక్ష బలించసాగాయి. వాళ్ళందరిలాగా చదువుకోవాలన్న పట్టుదల ఏర్పడింది. దానితో రాత్రింబగళ్ళు చదవటం ప్రారంభించాను. నా అంకిత భావ తెలియనివాటిని అడిగి తెలుసుకోవటం ప్రారంభించాను. పుస్తకాలు పట్టుకొని వెళ్ళి ఎవరు తీరికగా వుంటే వాళ్ళ దగ్గర కూర్చొని ట్యూషన్ చెప్పమని వారిని. ఎవరికి పని లేనప్పుడు వారు నాకు చెప్పేవారు. మా మామయ్య తాలూకు కొడుకు కోడలు ఉపాధ్యాయిని గనుక, సాయంకాలంగంట నాకు ట్యూషన్ చెప్పేవారు. చాలా బాగా చెప్పేవారు. ఏ రోజు కారోజు అప్పు చెప్పిన పాఠం మామయ్య కూడా ఆ రోజుల కొకసారి అన్నిటిలోను పరీక్ష చేసి నా దగ్గర ఉండో చూస్తుండేవారు. ఇంటింటి నుండీ నా చదువు విషయం చాలా శ్రద్ధగా వుండేవారు. ఇలాగ మామయ్య దగ్గర ధైర్యంచేత పైకి చేరాం, వాళ్ళందరిలాగా చదువుకోవాలన్న పట్టుదల కల్గిందేకాం, గట్టిగానో నా సాంగు చూసిన క్రితల్లి నైకేకం బాగా చదవటం ప్రారంభిం, ఆ ఇంగ్లీషు అక్షరాలతో వ్రాసిని, మాటలు, పెక్కులు నిబంధన ఒక్క రోజు హైస్కూల్లో మొదటి ఫారంలో ప్రవేశించడానికి వీలుగా తయారయ్యాను. ఆ రోజే నన్ను హైస్కూల్లో చేర్పారు. నాకు ప్రవేశపరీక్ష నుండి ఖర్చులొచ్చాయి. హైస్కూల్లో ప్రవేశించాక నాకు మరెవ్వరూ చెప్పే అవసరం లేకపోయింది. రోజూ క్లాసులో చెప్పేదిన్ని జాగ్రత్తగా విని ఇంటికి వచ్చాక చదువుకుంటూంటేనే చాలు నాకు అన్నీ కంఠస్థమయ్యిపోయేవి."

"ఇలాగ ఆరు సంవత్సరాలు దీక్షగా చదివి పండొమ్మిదేళ్ళ వచ్చేసరికి స్కూల్ ఫైనల్ పాసయ్యాను. అన్నిటిలోను ఫస్టుగా మార్కులు వచ్చాయి. నాకు కూడా స్కూల్ ఫైనల్ పాసవగానే నన్ను కాలేజీలో చేర్పించమని మా మామయ్య మా నాన్నగారికి ఉత్తరం వ్రాశారు. కాని మా నాన్నగారు అంగీకరించలేదు. అక్కడ పరిస్థితులు ఏమీ బాగులేవని, పెద్ద ఉద్యోగం చేయకపోతే జరగటం కష్టం అని, ఇంకా చదువుతూ కూర్చుంటే అసలు ఉద్యోగానికి కూడా మించిపోతుందని, అందుచేత నన్ను వెంటనే పంపించేయమని ఉత్తరం వ్రాశారు. నాకు కాలేజీలో చేరి పెద్ద చదువు చదువుకోవాలని

కోరికగా వుంచేది. మా నాన్నగారు వ్రాసిన ఉత్తరం చూశాక ఆ కోరికలన్నీ అణగారి పోయాయి. నేను కాలేజీలో చదివే అనేక చదువు కాని ఇంటికి పనికిరాకపోయ్యేను. ఇంటికి వచ్చిన మర్నాటినుంచి ఉద్యోగప్రయత్నాలు సాగించాను. కనబడిన ప్రతీ ఉద్యోగానికల్లా అర్జీ కవర్లు పెట్టాను. అధికారుల్నీ తిరిగాను. అందరినీ ప్రార్థించాను. కాని ఫలితం లేకపోయింది. నాలుగేళ్లు ఉద్యోగం లేకుండా వున్నాను. చివరికి అనుకోకుండా ఈ ఉద్యోగం అయింది."

సత్యనారాయణ చెప్పటం ముగించాడు. రాజ్యం అతనివంకా అలాగే ఏదో ఆలోచిస్తూ కొంతసేపు వుండిపోయింది. చివరకు అంది

"పోనీ లెండి!—మీ మామయ్యగారు ఇప్పుడు కాని మీ వాళ్లు ఉదారంగా నీకా ప్రాణం లేకపోతే మీరున్నా మన సంసారంకూడా మీ తమ్ముడి సంసారంలాగే తయారయేదేమో!"

"నిస్సంకోచంగా!—మా మామయ్య చిన్నప్పుడే అక్కడికి తీసుకుపోయి అంతేపాటి చెప్పించకపోతే నాకు ఈనాటికి చదువుమీద శ్రద్ధ యేర్పడేది కాదు."

"పాపం, మీ తమ్ముడికి ఎవరు చెప్తారు!"

"[illegible]డివిగా తీసుకొచ్చేస్తా నంటూ వుంటే వాడు. నా దగ్గర పోయాక మా తమ్ముడిని తీసుకు వద్దామనుకుంటూ వుండగానే మా మామయ్య హఠాత్తుగా చనిపోవటం జరిగింది. వాడిలో ఆ విషయంలో శ్రద్ధతీసుకున్న ట్లేమీ లేకపోయాడు."

"పోనీ, యింట్లో మీరుంటేనా కదా!—మీరేనా అతనికి చెప్పవలసింది!"

"నే నెంతో చెప్పేవాడిని కాని వాడు వినే వాడుకాదు, అసలు ఇష్టం లేకుండా వున్నప్పుడు నేను ఎంత చెప్తే వాడికేం లక్ష్యం వుంటుంది?— నేను వాడిని గట్టిగా కోప్పడేవాడిని వాడు నా కెదురుతిరిగే వాడు. వాడి వరసచూస్తే భయంగా విసుగొచ్చేది. అంతేకాక ఎందుకూ కొరగాకుండా పోతాడని, కొంతకాలం అయినా ఇంటిలో వుండనివ్వమని మా నాన్నతోను అమ్మతోను చెప్పేవాడిని. మా నాన్నగారి వ్యవహారాలలో అతడు వదులుగా అశ్రద్ధచేసి, మా అమ్మ వాడిమాటలకు ముద్దుచేసి యేమీ అనేవారు కాదు. నేను ఒక్కొక్కప్పుడు వాడిని దండించడానికి ప్రయత్నిస్తే "అంతమంది పోతే పోయారు, వీడొకడే ప్రతికివున్నాడు!" అంటూ నాకే దెబ్బలాడేది మా అమ్మ. నాకు చదువు మానేస్తానన్నప్పుడు నేను చాలా తీవ్రంగా పోట్లాడేను. కాని లాభం లేకపోయింది. మా నాన్న మాట్లాడలేదు. మా అమ్మ 'వాడి ఖర్మ యెలావుంటే అలా జరుగుతుంది. నువ్వేమీ పోట్లాడక్కర్లేదు. వాడి కేమీ అవదు!' అంది."

"హుఁ!—ఏదియేమైనా మీ అమ్మగారు కూడా పిల్లలను గారాబంచేసి పాడుచేసుకున్నారు!"

"అంతే!—చిన్నప్పుడు పిల్లల్ని అదుపులో వుంచి, వాళ్ళ విషయంలో శ్రద్ధతీసుకోకపోతే ఆ పిల్లలు పెద్దవాళ్ళైనా అన్నిటికీ కష్టాలు. మా మామయ్య పిల్లల్ని చూడు!—ఇప్పుడెందరూ పెద్దపెద్ద ఉద్యోగాలలో వున్నారు. వాళ్ళకి అందరూ గౌరవిస్తున్నారు. ఎందుకలా?—మా మామయ్య వాళ్లని చిన్నప్పట్నుంచి మంచి శిక్షణలో వుంచి పెద్ద చదువులు చెప్పించడంచేత. మరి అయన ఆస్తి మా ఆస్తిలో నాలుగో వంతేనా వుండేదికాదు. ఉద్యోగంలో రాబడికూడా చెప్పుకో తగినంతలేదు. అయినా ఆయన అందులో కాస్త పొదుపుగా చేసుకొని పిల్లల్ని ప్రయోజకుల్ని చేశాడు. మా నాన్నగారు ఆ జాగ్రత్తలేక వాడుమీరిన ఖర్చులకి పోయి, అవసరమైనా లేని కట్టడి చేసుకొని, గొప్పవాళ్ళ మాటలకి బిగువుగా ఆస్తినంతటిని అప్పులపాల్జేసి అర్పించి చిన్న సంసారాన్ని అస్తిరత తెచ్చారు."

"పాపం మీరెంతల ఇంకా చెప్పడానికి వినపడే వారైనాకాని ఇంట్లో ఒక్కొక్కరిగా అప్పులపాలైనా కూడా వుంటున్నారు కదండీ!"

"అవునట రాజ్యం!—నాకుకూడా బాధగా తోస్తున్నాయి!" విచారంగా అన్నాడు సత్యనారాయణ.

"మనం ఇంకేం చేయగలం చెప్పండి!—తెలివైన వారితో మాట్లాడటం హాయిగా ఎప్పుడెంటే అప్పుడే దిస్తూనే వున్నాను. ఇదికాక మీరు అంటున్న పది ఎక్కడో అక్కడ తెచ్చి ప్రతి నెలా అతనికి పద్దు చూస్తున్నారు. ఇప్పుడు లేక కావటంతో ఇంటి అప్పు

ఎప్పుడు చీర కొనుక్కొమని ఇస్తున్నాను. ఇంతకంటే పాయసపుదానికి మన ఆదాయం మాత్రం యెంత చెప్పండి!" అంది రాజ్యం రెప్పె ముఖంలోకి చూస్తూ

"నిజమే రాజ్యం!" అన్నాడు సత్యనారాయణ ఏదో ఆలోచిస్తూ కొంతసేపు ఊరుకొని మళ్లీ అన్నాడు

"ఇక్కడ ఇక్కడుండేకంటే వాళ్లన్నగారింటికి వెళిపోయి కొంతకాలం అక్కడుంటే మంచిదని పిస్తున్నది!

అక్కడికి వెళితేమాత్రం యేం సుఖపడిపోవాలి ఆ వదినగారు నానా కొల్పులు కొల్పి పెడ్తుంది!"

"అప్పులవాళ్లు ఇంటి కొదలకుండా తిరుగుతున్నారట వాళ్ళందరిని తప్పించుకుంటూ నిన్ను కలవకుండా తిరుగుతున్నాడట వాళ్లంతా ఎక్కడ కనపడితే అక్కడ తంతాం అంటున్నారట"

"అయ్యబాబో! వాళ్లతో మీరైనా చెప్పాలి కాదండీ!" అని అడిగింది రాజ్యం

"చెబితే మాత్రం ఎంతకాలం ఊరుకుంటారు రాజ్యం మాపాలు, సంవత్సరం అయినా దమ్మిడీ కూడా తీర్చకుండా వుంటే!" అన్నాడు సత్యనారాయణ.

"వాళ్లు అన్నంత పని చేస్తారేమిటో!" అంది రాజ్యం భయంగా

"అయినా మనం ఏం చేయగలం రాజ్యం?— అప్పటికీ నేను చెబుతూనే వున్నాను వాళ్లతో!" అన్నాడు సత్యనారాయణ విచారంగా

"ఏవ్" అంది రాజ్యం ఘోరంగా.

వారంరోజులు గడిచాయి. పిల్లల ఉత్తరం బొంబాయినుంచి రాలేదు

ఆవేళ సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికొస్తూనే, "పిల్లలుత్తరం వచ్చిందా?" అని అడిగాడు సత్యనారాయణ భార్యని.

"ఆవేళనుంచి మరి రాలేదండీ!" అన్నది రాజ్యం.

"రాకపోతే మనమే వెళ్లి కనుక్కుంటే ఏమిబ్బందులు పడుతున్నారో చూసొద్దాం!" అన్నాడు సత్యనారాయణ.

"నాలుగురోజుల క్రితం వెళ్లాం కదటండీ?" అంది రాజ్యం

"అప్పుడు వెళితే సరే!— వాళ్ల పరిస్థితులు నానుతేలప్పుడు ఎలా వుంటున్నారో కనుక్కుంటూ వుండొద్దా మనం వుండేదీ?" అన్నాడు సత్యనారాయణ.

"ఇంకా ఇంతలాగ కనుక్కోవడమెందుకండీ?" అన్నది రాజ్యం

"అదికాదు రాజ్యం, వాళ్ల పరిస్థితి మరీ దయనీయంగా వుంది ఇవాళ పొద్దున్న ఎవడో అప్పులవాడు ఇంటికి కూడా వచ్చి బెదిరించి మర్యాదస్తుడివి అన్నా కే పిల్లల గోల పెట్టగా ఇరుగుపొరుగులవాళ్లొచ్చి దెబ్బలాడి బయటికి పంపించేశారట వాడిని

"ఇది మీకెవరు చెప్పారు?"

"మా ఆఫీసులో పనిచేస్తున్న సుబ్బారావు ఒకడు అవధిలోనే వుంటున్నాడు వాడు చెప్పాడు నేను వెళ్లి కనుక్కుందామంటే ఈ ఆఫీసుపనివల్ల అవకాశం లేకుండా వుంది అదీ కాకుండా ఆదివారం నా దగ్గర ఊరంత తిరగాటం!"

"కానీండి!" అన్నది రాజ్యం

"ఓసారి వెళ్ళి కనుక్కొని వచ్చేద్దాం వస్తావా?" అని అడిగాడు సత్యనారాయణ

"ఇప్పుడా?" అంది రాజ్యం ఆశ్చర్యంగా

ఏం?—రిక్షాలో వెళ్ళి మళ్ళీ అరగంటలో వచ్చేద్దాం!" అన్నాడు సత్యనారాయణ రాజ్యం నిముషం ఆలోచించి, "అయితే అలాగే!" అంది

"ఉండు నేను రెండు నిముషాల్లో ముఖం కడుక్కొచ్చేస్తాను!" అంటూ సత్యనారాయణ ప్యాంటు విప్పి ఒంటికి చుట్టుకొని తువ్వాలు, సబ్బుపెట్టె పట్టుకొని బాత్ రూంలోకి వెళ్లాడు

ఇంతలో వీధి తలుపు దభీమని తోసుకొని ఒక పదిహేనేళ్ళ కుర్రవాడు గాభరాపడుతూ లోపలికొచ్చి, "ఏమండీ, పిల్లల ఒంటిమీద కిరసనాయిల్ పోసుకొని నిప్పంటించుకుంది చాలా ప్రమాదంగా వుంది. మిమ్మల్ని వెంటనే రమ్మంటున్నారండీ!" అని చెప్పాడు. ఈ మాట వినగానే రాజ్యం "ఆఁ!" అంటూ అలాగే స్థాణువై నిల్చుండిపోయింది ప్రక్కనున్న బాత్ రూంలోవున్న సత్యనారాయణ ఈ మాట వినగానే సగం సగం ముఖం కడుక్కుంటూన్న

చిన్న సంసారం

వాడూ గభీమని బయటకువచ్చి "ఏమిటే?" అని అడిగాడు

"శకుంతల ఒంటికి నిప్పంటించుకుందటండీ!" అంది రాజ్యం.

"అవునండీ, ఇప్పుడే అరగంట క్రిందట, మంట లార్పి పక్కింట్లో పెట్టారు. చాల ప్రమాదంగా వుంది. మా నాన్నగారు ఇంజక్షను ఇస్తున్నారు." అన్నాడు వచ్చిన కుర్రాడు.

"మీ నాన్నగారెవరు"?

"డాక్టరు కోటేశ్వరరావుగారండీ!"

వెంటనే సత్యనారాయణ లాల్చీ వేసుకొని వీధిలో పోతున్న రిక్షాని పిలిచాడు అతను, భార్య వెంటనే రిక్షాలో బయల్దేరారు.

అయిదు నిముషాలలో రిక్షావాళ్ళ ఆ యింటి ముందు ఆగింది సత్యనారాయణ, రాజ్యం రిక్షా దిగి లోనికి వెళ్లారు. కాని అప్పటికే శకుంతల చనిపోయింది. ఆమె మృతదేహం మంచంమీద పడివుంది వారిద్దరు వెళ్ళేసరికి ఇంట్లో ఇరుగుపొరుగు స్త్రీలందరూ వుండి జనం చుట్టి కనిపిస్తున్నారు శకుంతల దేహాన్ని చూసి సత్యనారాయణ దుఃఖంతో అలాగే కూలబడిపోయాడు ఆమె దేహం చాలాచోట్ల కాలిపోయి ఎర్రగా కన్పిస్తూన్న మాంసంతో భయంకరంగా వుంది ముఖం పూర్తిగా కాలిపోయి వికృతంగా వుంది రాజ్యం చూడగానే కెవ్వుమని అరచి భయంతో కళ్ళుమూసుకుంది

శకుంతల మృతదేహంవున్న మంచం ప్రక్కనే చిన్న అల్మైరా వుంది ఆ అల్మైరాలో చిన్న హారికేన్ లాంతరు వుంది. ఆ లాంతరులోని కిరసనాయిలే ఒంటిమీద పోసుకుంది శకుంతల. ఆ లాంతరు క్రింద ఒక ఉత్తరం కన్పించింది సత్యనారాయణకి అతడా ఉత్తరం తీసి చూశాడు అది తన తమ్ముడు భార్యకి వ్రాసిన ఉత్తరం అందులో ఇలాగ వ్రాసి వుంది

శకుంతలా!

నువ్వు ఈ ఉత్తరం చూసేసరికి నేనిల్లు వదలి చాలా దూరం పోయివుంటాను నిన్నిలాగ విడిచిపెట్టి వెళ్ళిపోతున్నందుకు నామీద నీకు చాలాకోపం రావచ్చు అసలు నాకుకూడా నిన్నొదిలి వెళ్ళడం ఇష్టంలేదు కాని ఏంచేసేది? పరిస్థితులలాగ వచ్చాయి నాకొచ్చిన జీతం మునిసిపాలిటీ పదిహేను రోజులకే మాత్రమే సరిపోతోంది మిగిలిన పదిహేనురోజులు నువ్వు ఎవ్వరింటికో అడిగితెచ్చిన నాడు తినటం లేని నాడు ఉపవాసాలుండటం జరుగుతోంది ఊళ్లో ఎవ్వరూ అప్పు కాని, అరువు కాని ఇవ్వకుండా వున్నారు నాకు ఈ పరిస్థితులలో మనం ఎంతకాలం సంసారం సాగించగలం?— ఏమిటో శకుంతలా!— నామనసు ప్రశాంతంగా లేక పోతుంది మా అన్నయ్యలాగ చిన్నప్పుడు చదువుకొనివుంటే ఇప్పుడిన్ని కష్టాలు లేకపోయేవి కదా!— కాని అప్పుడేమిటో చిన్నతనంవల్ల ఇవన్నీ తెలియక చదువుకోకుండా తిరిగాను. మా అన్నయ్య నాన్న అయినా అప్పుడు శ్రద్ధ వహించి గట్టిగా చెప్పారు కాదు కాని ఇప్పుడవన్నీ తల్చుకొని విచారిస్తే యేం లాభం? అయితే ఇప్పుడు రెండు సమస్యలు నన్ను బాధిస్తున్నాయ్ మొదటిది సంసారం ఇంకెలాగ నడుస్తుందా అన్నది, రెండవది అప్పులవాళ్ళ బాధ ఇప్పుడు మొదటిదానికంటే రెండవ బాధే అధికంగావుంది ఎక్కడికి వెళ్ళినా ఈ అప్పుల వాళ్లు ప్రాణాలు తీస్తున్నారు చివరికి ఇంట్లో కూడా చొరబడి చేయిచేసుకోడానికి తయారవుతున్నారు ఇంకనల్ల కొంతకాలం ఎక్కడైనా తిరిగి కష్టాలు తప్పకాయన్న ఉద్దేశంతోను, ఇంతకంటే మంచి ఉద్యోగం దొరుకుతుందేమో అన్న ఆశతోను ఇల్లువిడిచి పోతున్నాను ఎటు పోతున్నానో మాత్రం ఇప్పుడు చెప్పలేను అసలు ఎటుపోవాలో నాకే తెలియటంలేదు నాగురించి నువ్వు మరేమీ విచారించకు నేనుండేమాత్రం నిన్నేం సుఖపెట్టను!— ఇలాగ నలభై రూపాయల జీతం తెచ్చుకుంటూ ఇక మీదట మాత్రం యేం సుఖపెట్టగలను?— అందేత నువ్వు మరి విచారించకుండా మా అన్నయ్యగారి దగ్గరకు వెళ్ళిపో!— మనరోజులు బాగుండి ఏనాటికైనా ఈ దారిద్ర్యం వదిలితే తిరిగి కలుసుకుందాం!—

శేషగిరి.

నక్షత్రాలు: గ్రహాలు

శ్రీ కాళ్ల మణిభూషణరావు

అనాది యుగములనుండి అనంతమైన నీలాకాశమున అసంఖ్యాకమై మినుకు మినుకు మెరయు నక్షత్రమండలములను చూచుటవలన వీటియందు ప్రాణి జీవించుటకు ఎవ్వైనను ఆధారములు కలవా ! లేవా ! యను సమస్య వచ్చి అనిర్ణీతమైయుండెను. ఈ విశాలవ్యాప్తిలో ఇట్టి అసంఖ్యాకమైన నక్షత్రములు దేనినుండి ఉద్భవించినవో యను తలంపు రాక మానదు.

యుగయుగములనుండి ఈ సమస్య అపరిష్కృతమైయుండెను. నేటి ఖగోళశాస్త్రము అత్యున్నత స్థితికి వచ్చిన తరువాత అనేక శాస్త్రజ్ఞులు ఈ విషయమై పలువిధముల చర్చలు జరిపిరి. మహాశాస్త్రవేత్త, మేధావి, యగు సర్ హెరాల్డ్ స్పెన్సర్ జోన్సు తన అనుభవజ్ఞానమేట ఈ విషయమునుగూర్చి కొన్ని ముఖ్యోద్దేశములను తెల్పుచు అనేక గ్రంథములను రచించెను. తన ముఖ్య పరిశీలనలబట్టి ఎల్లప్పుడు ఒకే పరిమాణము గొప్పతేజస్సు, భయంకరమైన అగ్ని, వాయువులు మొదలగు వానితో నిండిన ఈ సూర్యమండలము చుట్టూ పది దిక్కులగా తిరుగుచున్న నవగ్రహములలో భూమియు ఒక గ్రహమై యున్నదని తెలిపెను.

భూమిపై నివసించెడి ప్రాణికోటివలె ఇతర గ్రహములందుకూడ ప్రాణులుండుటకు కొన్ని అవకాశములు కలవని చెప్పుచున్నారు. సూర్యునకు మిక్కిలి దగ్గరగను దూరముగను సంచారము చేయు గ్రహములందు ప్రాణులు జీవించుటకు ఆధారములు లేవు. కొన్ని జీవులు మాత్రము హెచ్చు ఉష్ణముకంటె అనగా మరుగుచున్న నీటియావిరియందును, మంచు కన్న -10°C ఉష్ణము వద్దను జీవించగలవు. ఆయా ప్రదేశములందుండెడి వాతావరణమునందు ప్రాణి జీవించుటకు అనుకూలమగు వాయువులు అనగా ప్రాణవాయువు నత్రజని నీటియావిరి మున్నగునవి ఉండిన అప్పటికూడా ప్రాణులు జీవించగలవు

సూర్యుని చుట్టూ తిరుగుచున్న నవగ్రహములలో బుధుడు మిగిలిన గ్రహములకన్న దగ్గరగా నున్నాడు. బుధుని ననుసరించియే శుక్రుడు అను గ్రహము తిరుగుచున్నది. భూమి తరువాత పై గ్రహములకు ప్రత్యేక వృత్తములలో అంగారకుడు బృహస్పతి, శని, వరుణుడు, ఇంద్రుడు, యముడు అను గ్రహములు వరుసగా సూర్యుని చుట్టూ తిరుగుచున్నవి

గ్రహములు నక్షత్రములు కావు. వీటికి నక్షత్రములకువలె ప్రత్యేకమగు తేజస్సు లేదు గాని సూర్యుని కిరణములచే తేజోవంతముగా మన దృష్టికి గోచరించును. నక్షత్రములకు, సూర్యునకు మధ్యనుండెడి దూరముతో ఈ నవగ్రహముల దూరమును పరిశీలించిన ఈ గ్రహములు సూర్యునకు చాలా సమీపమునందున్నవని చెప్పుటలో సందేహము లేదు. ఈ గ్రహములలో మిక్కిలి దగ్గరగానున్న బుధుడు సూర్యునకు మూడు కోట్ల అరవది లక్షల మైళ్ళ దూరములో గలడు. నవగ్రహములలో చివరనుండెడి గ్రహములు ఇంద్రుడు, యముడు సూర్యునకు సుమారు 400 కోట్ల మైళ్ళ దూరములో గలరని చెప్పబడు. నవగ్రహము లన్నింటి పరిమాణము, సూర్యుని పరిమాణముతో పరిశీలించిన సూర్యునిలో 1/170 వ వంతు కూడా లేవు. నవగ్రహములలో సూర్యమండలమునకు దగ్గరగా నున్న గ్రహములు అనగా బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు అను వాటికి ఇహలోక గ్రహము లందురు

బుధుడు సూర్యునిచుట్టు ఒకసారి తిరుగుటకు సుమారు 88 దినములు పట్టును. అందుచేత అచ్చట సంవత్సరమునకు 88 దినములని చెప్పవచ్చును. బుధుడు భూమికన్న అనేక రెట్లు సూర్యునకుదగ్గరగా నుండుటచే సూర్యునకు భూమ్యాకర్షణశక్తికన్న బుధుని యందుండెడి ఆకర్షణశక్తి ఎక్కువ. ఈ గ్రహము తనలో తాను తిరుగుచు సూర్యునిచుట్టూ భూమివలె ఒకేరీతిగ

మూతో తిరుగుచున్నది. ఇచ్చటి వాయుమండలము భయంకరమగు విషవాయువులతో (Poisnous gass) నిండియున్నదని చెప్పగును. అచ్చటి ఉష్ణోగ్రత 850°c పైగా నుండుటచే ఎట్టిరకపు ప్రాణులును జీవించుటకు అవకాశములు లేవు

సూర్యమండలమునకు దగ్గరగానున్న రెండవ గ్రహము శుక్రుడు. ఈ గ్రహముయొక్క వ్యాసము సుమారు 8,000 మైళ్ళు గలదు. శుక్రగ్రహము, భూమికన్న సూర్యునకు సుమారు రెండుకోట్ల యాభైలక్షల మైళ్ళ తక్కువ దూరములో తిరుగుచున్నది. శుక్రుడు సూర్యునిచుట్టు ఒకసారి తిరుగుటకు 225 దినములు పట్టును. శాస్త్రజ్ఞుల పరిశోధనలు, ఈ గ్రహము సూక్ష్మ పరిశీలింపగా ఇచ్చటనుండు మేఘములు దట్టమైన కటి కార్బన్‌డయాక్సైడ్‌తో నిండి ఎట్టిరకపు విషవాయువు లుండుటకు అవకాశములు లేవని ఊహింపబడినది. కార్బన్‌డయాక్సైడ్ వాయువు అధికముగా నుండుటచే అచ్చటి ఉష్ణము మరికొంత హెచ్చు అనగా సుమారు 180°c ఉండునని ఊహించిరి. అచ్చటి వాతావరణముయొక్క దళముకూడ అధికముగా నుండుటచే అచ్చట ఉష్ణములు వర్షములు భూమిపైనుండెడివాటికన్న అధికముగా నుండును. ఈ గ్రహమందు ప్రాణి జీవించుటకు అనుకూలమైన వాయువు లెట్టియు లేనందున ఇచ్చట జీవరాసుల ఉనికి అసాధ్యంగా కనిపించును

భూమి, సూర్యునినుండి 9 కోట్ల 30 లక్షల మైళ్ళ దూరములో గలదు. సూర్యుని కాంతి భూమిని చేరుటకు సుమారు 8 నిముషములు పట్టుచున్నది. ఈ భూమండలము తనలో తాను తిరుగుచు, 365¼ దినములలో సూర్యునిచుట్టు ప్రత్యేక వ్యాసములో తిరుగుటకు 580,000 000, మైళ్ళు ప్రయాణము చేయుచున్నది. తనలో తాను తిరుగుటకు 24 గంటలు లేక ఒకదినము పట్టుచున్నది. తనలో తాను తిరుగుచు సూర్యునిచుట్టు తిరుగుటవలన రాత్రింబవళ్ళు, ఋతువులు కల్గుచున్నవి. భూమండలముయొక్క వ్యాసము సుమారు 8,000 మైళ్ళు గలదు. భూమి సూర్యునిచుట్టూ అండాకారముగా (Elliptical way) తిరుగుటచే ఉత్తర దక్షిణ ధ్రువములందు 175 నుండి 180 దినములు తిన్నగా పగలును రాత్రియు గలుగుచుండును. భూమిపై ఉష్ణోగ్రత 32° F నుండి 125° F వరకుండును. ఇదిగాక ఇచ్చటి వాయుమండలము ప్రాణులు జీవించుటకు అనుకూలమైన వాయువులు, ప్రాణవాయువు, నత్రజని, నీటిఆవిరి, మున్నగు వాటితో నిండియున్నది. భూమండలము చుట్టు చంద్రుడు తిరుగుచున్నాడు

అంగారకగ్రహమునందు ప్రాణి జీవించుటకు కొన్ని అవకాశములు గలవు. ఈ గ్రహము భూమికన్న సూర్యునకు ఒకటిన్నర రెట్లు దూరములోనున్నది. అచ్చట దినమునకు 24 గంటల 37 నిముషము లుండును. అంగారకగ్రహము భూమికన్న పదిరెట్లు తక్కువ బరువుగలది సుమారు, 4,230 మైళ్ళ వ్యాసము కల్గియున్నది. భూమ్యాకర్షణశక్తికన్న ఇచ్చటనుండెడి ఆకర్షణశక్తి చాలాతక్కువని చెప్పగును. ఈ గ్రహము చుట్టు ఉదజని, హీలియం (Helium) మున్నగు వాయువులు ఆవరించుకొనియున్నవని తెల్పుచున్నారు. ప్రాణి జీవించుటకు ముఖ్యాధారము ఉష్ణము. అచ్చటి శీతోష్ణస్థితి హిమాలయ పర్వతములపైనుండెడి శీతోష్ణస్థితికన్న చల్లగనుండును. దూరదర్శినియంత్రము (Telescope)ల సహాయమున తీసిన కొన్ని ఛాయాచిత్రములనుండి కొన్ని కాలములందు అంగారక గ్రహమందు కొన్ని ప్రదేశములు ఆకుపచ్చగనుండి, గోధుమ వర్ణముగా మారిపోవుటచే అచ్చట వనస్పత్యభివృద్ధి (Vegetation) ఉన్నదని తెలియుచున్నది. ఈ గ్రహమందు ఆదిమమైన వృక్షజాతికూడ కలదని కొందరు శాస్త్రజ్ఞులు విశ్వసించుచున్నారు. ఈ విషయము మొట్టమొదట నేషనల్ జియోగ్రాఫికల్ లోవెల్ అబ్జర్వేటరీ పరిశోధకదళ నాయకుడు ఇ. సి. స్లిఫర్ కనిపెట్టెను. ఈ పరిశోధకదళము దక్షిణాఫ్రికానుండి అనేక పరిశోధనలు గావించుచున్నది

బృహస్పతి అను గ్రహము భూమికన్న 1 800 రెట్లు వైశాల్యము కల్గియున్నది. ఈ గ్రహము చుట్టును ఆరు ఉపగ్రహములు (Satllites) గలవు. వీటిలో 3 ఉపగ్రహములు ఈ గ్రహముయొక్క దిశకు వ్యతిరేకముగా తిరుగుచున్నవి. ఇచ్చట మంచుకన్న అనేకరెట్లు చల్లగా నుండును.

సూర్యునినుండి ఆరవ గ్రహము శని (Saturn). ఈ గ్రహముచుట్టు మూడు వృత్తములు (Rings of Saturn) గలవు. ఇవియు చిన్న చిన్న ముక్కలుగా విడిపోవు ఉపగ్రహములని చెప్పవచ్చును. ఇవియుగాక ఈ గ్రహమునకు 9 ఉపగ్రహములు గలవు. ఈ గ్రహమందు ఉష్ణము మంచుకన్న —150°c తక్కువగా నుండును. ఈ గ్రహము చుట్టూ దట్టమైన మంచు అమోనియా (Ammonia) వాయువులతో ఆవరించుకొనియుండుటచే ఇచ్చట ఎట్టిరకపు ప్రాణులు జీవిం

చుట అసంభవము. శనిగ్రహము అన్నిటిలోని కెల్ల గ్రహము తేలికైనదని చెప్పుదురు.

మిగిలిన గ్రహములు వరుణుడు (Uranus), ఇంద్రుడు (Neptune), యముడు (Pluto) భూమికి అనేక కోట్ల మైళ్ళ దూరంలో గలవు. అందుచే ఇవియు నక్షత్రములవలె మన దృష్టికి గోచరించును, కాని కాంతిహీనములు. ఇచ్చట ఉష్ణము సుమారున్న —225°C తక్కువగా నుండును. వరుణుడు సూర్యునిచుట్టు ఒకసారి తిరుగుటకు 165 సంవత్సరములు పట్టును. అమెరికాదేశపు శాస్త్రజ్ఞుడు యముని 1930 సంవత్సరమున కనిపెట్టెను. భూమి కెట్లు ఒక చంద్రమండలముగలదో వరుణుని చుట్టు ఐదు ఉపగ్రహములు గలవు. అందులో ఒకదానిని 1947 వ సంవత్సరమున కనిపెట్టిరి. ఇంద్రునకు కూడ ఒక ఉపగ్రహము గలదు

సూర్యుడు, సూర్యునిచుట్టు తిరుగుచున్న గ్రహములు దేదీప్యమానమైన తేజస్సుతో తిరుగుచున్న నక్షత్రములనుండియే ఉద్భవించినవని చెప్పవచ్చును. సూర్యుడును సామాన్యమైన నక్షత్రమే. ఈ నక్షత్రములు కూడ కాంతిహీనమైన సూర్యమండలములని చెప్పవచ్చును. నక్షత్రములు మనకు అపరిమితమైన అసంఖ్యాకమైన దూరములో గలవు. సూర్యమండలము యొక్క వ్యాసము సుమారు 40 కోటమైళ్ళు గలదని చెప్పుదురు. సూర్యమండలమును మన భూమితో సరిపోల్చిన దాని ఆకారమునకు సుమారు 10 లక్షల భూమండలములు చాలవు. కాని సూర్యమండలముకన్న అనేక రెట్లు విస్తీర్ణముగల నక్షత్రములుకూడ గలవు. ఓరియాన్ (Orion) అను నక్షత్రవ్యాసము సూర్యుని వ్యాసముకన్న 800 రెట్లు పెద్దదిగానున్నదని చెప్పుదురు. అనగా 80 లక్షల సూర్యమండలముల ఆకారము గలదని చెప్పవచ్చును. హ్యూజ్ (Huge) అను నక్షత్రము 60 లక్షల కోట్లమైళ్ళ వ్యాసము గలదని చెప్పుదురు

నక్షత్రములు మనకు అపరిమితమైనట్టియు, అసంఖ్యాకమైనట్టియు దూరములో గలవని చెప్పియున్నాము. ఇట్టి సంఖ్యను మైళ్లలో ఊహించుట కష్టము. నక్షత్రములకును మనకును గల దూరమును కాంతి వత్సరము (Light year) అను పరిమాణముతో గుర్తింతురు. వెలుతురు (Light) ఒక లిప్త (Second)కు 186,000 మైళ్ళ దూరము ప్రయాణము చేయగలదు. దీనిని క్రమముగా గుణించిన గంటకు దినమునకు వత్సరమునకు ప్రయాణము చేయు దూరము వచ్చును. ఇట్టి వత్సరకాలము వెలుతురు ప్రయాణముచేయు దూరమునకే కాంతివత్సర మందురు. ప్రోక్సిమా (Proxima) అను నక్షత్రము మనకు 4.3 కాంతి వత్సరముల దూరములో గలదని చెప్పుదురు. పై రెండింటి మధ్యనుండు దూరమునుగూర్చి ఊహించినయెడల సుమారు 25 000 000,000,000 మైళ్ళు గలవు. భూమికి 10 కాంతివత్సరముల దూరములో నున్న నక్షత్రములు చాలా తక్కువ; వ్రేళ్ళపై లెక్కపెట్టవచ్చును. ఉత్తర దిక్కునందు మినుకుమినుకుమని మెరయు ధ్రువ నక్షత్రము (Pole Star) భూమికి 44 కాంతి వత్సరముల దూరములో గలదు. అనగా అచ్చటినుండి వెలుతురు మనవద్దకు వచ్చుటకు 44 సంవత్సరముల క్రిందటే బయలుదేరి యుండవలెనని చెప్పవచ్చును. ఇదిగాక దూర దూరాంతములలో గల నక్షత్రములు, శక్తివంతమైన దూరదర్శనీయంత్రసహాయముతో చూచిన కనిపించును. ఈ నక్షత్రములలోని కొన్నింటి కాంతి భూమిమీద పడుటకు అనేక కోట్ల సంవత్సరములు పట్టును. విశ్వమునుగూర్చి ఈ ఊహ విభ్రాంతిని కలుగజేయును. ఈ మహావిశ్వంలో ఈ భూగోళ మెంత? ఈ భూమిపై జీవించే మానవుడెంత? కాని మానవుని బుద్ధి స్వల్పమైనదైనా, మానసికంగా గొప్పది.

నేటి అణుయుగమందు, అంగారకగ్రహాన్ని, చంద్రుని చేరుటకు, విశ్వాంతరయానము సాగించుటకు విశ్వప్రయత్నములు చేయుచున్నట్లు మనము పత్రికల ద్వారా వినుచున్నాము. ఉన్నట్లుండి రష్యనులు గత అక్టోబరు 4వ తేదిని ఒక కృత్రిమ గ్రహము (Satellite)ను తయారుచేసి విశ్వాంతరంలోనికి వదిలివేసిరి. ఈ కృత్రిమగ్రహం మరియొక చంద్రమండలము వలె భూమిచుట్టూ తిరుగుట విశ్వప్రపంచాన్ని ఆశ్చర్యమయులను చేసినది. విశ్వవిజ్ఞానానికి ఇది మానవుడు విజయవంతంగా చేసిన తొలిసంచారయాత్ర. ఇదిగాక రష్యను విశ్వాంతర పరిశోధకులు గత నవంబరు 3వ తేది ఉదయం 11-45 నిముషములకు మరియొక కృత్రిమ గ్రహమును తయారుచేసి అందులో ఒక కుక్కను ఉంచి గగనమార్గంపైకి పంపివేసిరి. దీనివలన విశ్వాంతరయానమునకు గల అవకాశములనుగూర్చి ప్రపంచమంతా ఆశ్చర్యముతో వేచియున్నది. తరువాత అమెరికనులు కూడ మరియొక గ్రహాన్ని విజయవంతంగా వదలిపెట్టిరి. ఉభయ దేశాలు విశ్వాంతరంలోని గ్రహములను చేరుటకు తీవ్రమైన ప్రయత్నములు సాగిస్తున్నారు. ఇది ఎంతైన ఆశ్చర్యకరమగు విషయం

మానవుడు ఒకానొకప్పుడు ఈ గ్రహములేగాక నక్షత్రములనుకూడ జయించబోవునని చెప్పుటలో అతిశయోక్తి లేదు.

కలగూరగంప

సంఖ్యారత్నకోశం: చతురంగ సార సర్వస్వం

శ్రీ వేదము వేంకటకృష్ణశర్మ

సంస్కృత సాహిత్యంలో సంఖ్యలను బహుళంగా వాటిని సూచించే సాంకేతికాలు వాడేపద్ధతి కావ్యయుగంలో ప్రారంభమయింది మనవాళ్లు— వ్యాకరణాలంకార ఛందశ్శాస్త్రాలతో పాటు ఈ సంఖ్యా సాంకేతికాలను కూడా గీర్వాణ సారస్వతాన్నించి దిగుమతి చేసుకున్నారు. తద్వారా దీన్ని ప్రయోగించడంవల్ల — ఇదిన్నీ ఒక కవిసమయంగా పరిణమించింది. 'సుక్షేత్రం'—'ఏకైకరదనం' అనేవి ఏకసంఖ్యా నిరూపకాలు. 'పదిహేలం'—'రామ నందనులు'— అనేవి, ద్విసంఖ్యా ద్యోతకాలు. ఇక అన్ని సంఖ్యలను యిలాటి భావాలతో సాంకేతికాలు నిర్ణయింపబడినవి

ఈ శాస్త్రాన్ని కొందయేండ్ల క్రిందట మైసూరు పరిపాలిస్తూ వచ్చిన శ్రీ కృష్ణరాజ మహారాజ కంఠీరవుడు కూలంకషంగా నేర్చుకొని, తనకత్యంత ప్రీతిపాత్రం అయిన చదరంగపుటాటకు దాని తోడ్పాటు చాల అవసరమయిందని తలచి 77 అనుష్టుప్పులలో ఈ సాంకేతికాలను ఇమిడ్చాడు. సద్గ్రంథం కావడంవల్ల అందరికీ కంఠస్థం చేయడానికి చాలా సులువుగా కూడా వుంటుంది అంతేగాకుండా సాంకేతిక భావాల కొప్పదం అయిన పురాణగాథలు మొదలయిన వెన్నో బయటపడుతుంది.

నాకీ గ్రంథం సమగ్రంగా కనబడడం శ్రీ గోదూరు రామయ్యశాస్త్రిగార్ల చేకూరింది. గ్రంథంలోని శ్లోకాలు ఒకయెత్తు అయితే, యిందులోని చిత్రాలు ఒకయెత్తు నానా వర్ణాలతో చిత్రింపబడ్డ చిత్తరువులూ —చదరంగపుకళ్లూ—మహారాజులతో కంటి ప్రాణ కేత్రపట్యాలుగా ఉన్నాయి. దేశీయకళారీతిలో ఆ కాలంలోని కళాకారులు ఈలాటి అద్భుతచిత్రాలను దిద్ది తీర్చడంలో తమ ప్రతిభను అంతటినీ ప్రదర్శిస్తూ— కదిలిపోయిన తమచేతులమాలంగా — అంతేకాదు కాగితపాలతో — బంగారు రంగులను దగ్గరిచ్చి కాగితం మీద చిత్తరువులు రూపొందించారు. వాడుకలోని ప్రతి శ్లోకం ఒక చిత్రంగా తయారయ్యేది. అమూల్యమైన హస్తకౌశలం ప్రాచ్య భావాలంకరణం చేసుకుంటూ తమ చిత్రకళాకౌశలం, తమకున్న కళాప్రతిభను అతి తీర్చేదిద్దే తమ యుక్తిని అనేకాకారం చేసుకున్నారని తోస్తుంది

'సంఖ్యారత్నకోశం'—'చతురంగ సార సర్వస్వం' ఈ రెండూ కలిపి బైండుచేయబడింది, నాదగ్గర ఉన్న గ్రంథం ఇందులోని గ్రంథాంతర్భాగాలలో కట్టి కాగితాలున్న పుటలు నాదావు తొంబది పైన కలవు. ఒక్కొక్క పుటలోను—చదరంగపు ఆటకు సంబంధించిన శ్లోకాలు పైభాగంలోను వాటిని వివరించే తెలుగు తాత్పర్యాలు అడుగుభాగంలోను ముద్రింపబడింది ఈ రెంటి నడుమగల ఖాళీ చదరపు చక్రాలు వున్నవి వీటివల్ల చతురంగక్రీడా చమత్కారాలు, రహస్యాలూ — మొదలయినవి సులభంగా అవగింపుకోవచ్చును

ప్రకృతం సంఖ్యారత్నకోశంలోని సాంకేతిక సంఖ్యాశబ్దాలను కవి ప్రయోగించిన ధోరణిని తెలపటానికై ఒక ఉదాహరణం—

ప్రథమసంఖ్యాభిద్యోతక పదాని వందనే —
పరబ్రహ్మ నిరాకార మూలప్రకృతి భూమయః
నిరామత్ సుక్షేత్రం నిర్మితేకరదనో ధ్రువః

అద్వైతశ్రేష్ఠాత్మ చ ప్రపంచశ్చంద్రమా స్థిరా
తత్త్వ ద్విద్యుత్స్వరూపో పార్థో సర్వ్వ చైతన్య బోధకాః॥

ఈ విధా ప్రకటనగా నీ యూపాంశములు పొందుపోతూ వుంటాయి. ఈ గ్రంథముందలి ముఖపత్రంలోని అంగాలు నాలుగింటిని—కవి, కృతి, కాలముల నిరూపణను తెల పకపోతున్నవి ఈ క్రింది ముఖపత్రాంశాలు:—

శ్రీ

—కృష్ణరాజ మహారాజ కంఠీరవ వరేణ—ప్రతిష్ఠిత కవి ధీమణి సంధివిసంధి సంధివివర దంత దంతోక దంతోశీ విధి దోర్దండ మండిత చాముండికా చరణ పుండరీక సేవాభావిత భంసవోద్ధత ప్రచండ రిపు మండ ఖండనోద్దండ మండనాగ్ర ధూ ఖండలాఖండలత్వ మార్తాండసుత సాండిత్య సందీరణ కాంచ ప్రాకార వార్ధి ప్రాబంధిక తనుదా సుగాంధోగణ గంభీర మందార మంజరీ మకరంద మాధురీ మాధురీ సౌకుమార్య వినూత ప్రముఖ ప్రబంధ నిబంధన నైపుణ్య ధౌరేయ చిత్ర తర చరిత్ర పరిశిక్షిత శిష్ట మహాన్ముత చామరాజ ధీ కోంతి ర్వాంత కుమార చంద్రవిభూషణ హేమ పాంత ప్రతిబింబ విహారుణా ప్రాతాగ ధీకేం—దుండిరా తిదా జ్ఞయా తిక్కులమంత్రిప్రవర శ్రీశైలార్య దౌహిత్రేణ

శ్రీ తిరుమలాచార్యేణ ప్రకటితా

—సంఖ్యా సంక్షిప్త కోశ:—

(తెలుగు అర్థ సహితా)

చిన్నపురి గ్రామ బహిర్భాగ తటవిలసితి ముద్రాక్షర

శాలాయాం

—ద్వితీయవారం ప్రముద్రితా—

శకాబ్దాః ౧౭౬౮

దీని ఆంధ్రానువాదం కూడా గమనించదగినదే — పై ముఖపత్రానికి ప్రక్క పుటలో ఇది ప్రచురింప బడ్డది — అది యీ క్రిందిది —

కృష్ణరాజ మహారాజ కంఠీరవ

వరాంటే

శ్రీమత్సకల ప్రభూమండల మండనాయమాన నిఖిల దేశావతంస కర్ణాటజనపద సంపదధిష్ఠానభూత, శ్రీమ న్మహీశూర మహాసంస్థానమున్న గోదిద్యగారావిశేష కళా నిధి కుల శ్రీమాగతి రాజ పుత్రపాల ప్రముఖ నిఖిల నిజ రాజాధిరాజ మహారాజ చక్రవర్తి మండలాధుభూత, దక్షిణాత్య సింహాసనారూఢ, శ్రీమద్రాజాధిరాజ రాజ పరమేశ్వర, ప్రౌఢప్రతాప ప్రతిమవీర, నరపతి బిరుదు గలగారల గండపెండేరమువిర, యదుకుల పయఃపారావార కలానిధి, శంఖచక్రాంకిత మకార మకర మత్స్య శరభ సాళ్వ గండభేరుండ ధరణీవరాహ, హనుమ ద్గరుడ కంఠీరవాద్యనేక బిరుదాంకిత శ్రీకృష్ణ రాజ మహారాజ సార్వభౌమ చంద్రవంశోద్భవాంతా గమ్య ముద్రాంకిత రాజ్యధురంధరాయమాన—శ్రీ చాముండి కొండా తత్ప్రసాదోద్భవులగు వారిచే—

చిరంజీవియుక్త

తదాజ్ఞానుసారేణ

తిక్కులమంత్రిపుత్ర శ్రీశైలార్యదౌహిత్రుడైన

—శ్రీ తిరుమలాచార్యునిచే—

ప్రచురము చేయబడిన

సంఖ్యా సంక్షిప్తకోశము

దానిరంగీక చతుర్ముఖ్యాద్యా ప్రకరణము

చతురంగ పారావర వ్యంజన గ్రంథంబువండుల

ప్రతిపాదితంబులు

౧౪౪ యంత్ర చతురంగ ప్రక్రమములతో

౬౪ యంత్ర చతురంగ ప్రక్రమములతో

ఇతర ప్రకారములగా నన్నగతి

పరిపంచితయుం మె నాని యుం

డా ప్పగ్రహరంబులెన కొన్ని ప్రకంబులు

చిన్నపట్నపు బహిర్భాగంగల

ముద్రాక్షరశాలయందు

రెండవ తడవ

ముద్రింపబడినది

శకాబ్దాః ౧౭౬౮

ఈ కృతికర్తలయిన శ్రీకృష్ణరాజ మహారాజ కంఠీరవులు — వందయేండ్ల నాటివారైన గ్రంథస్థాధార రీత్యా తెలుస్తున్నది. ఇప్పటి మైసూరురాజ్యాధి నేతన్నగారైన శ్రీ జయచామరాజేంద్ర ఒడెయరు, ఇతనికి పూర్వం ప్రభుత్వం చేసిన శ్రీ కృష్ణరాజేంద్ర ఒడయర్లు ఈ కృతి రచయిత,—కాక తిరంవాడని ఊహించుకోవచ్చును — ఒక్కతిరం ప్రభువుకు, మరొక్కతిరం రాజుకు 85 సంవత్సరాల అంతరం ప్రకారం చూచినట్లయితే ఈ గ్రంథకర్త కంద యేండ్ల (పుస్తకము ప్రకటన కాలము శకాబ్దాః ౧౭౬౮) క్రిందటివాడని చరిత్రాత్మకగా నిర్ణయించుకోవడంలో ఆ గింజంత సందేహములకు యోచనకుల నా. చాముండికొండపై వారి కులదైవం సాధార ణంగా వారిపేర్లు చామరాజో — కృష్ణరాజో అయి వుంటుంది. ఇట్టి ఆచారాయత్త తక్కిన రాజకులాల్లో

వ్యక్తిత్వం. పైన చూపిన గ్రంథాలలో వివరించిన విషయాలన్నీ బోధిస్తాయి.

కృతికర్త అయిన శ్రీ కృష్ణరాజు తండ్రి శ్రీ చామరాజ మహారాజులు, తల్లి శ్రీ కెంపనంజ మాంబ. ఇతడు సంస్కృతంలోనే కాకుండా, తెలుగులోను ఉండించినందుకు, కన్నడంనాడి శ్రీ దులలో విహారించడం ఇతడు ఈ వసంతంగాల్లోని కీటుకులన్నీ స్పష్టంగా ఎరిగినవాడు కనుక అప్పటికే అనగా మూలిందిన్నేటి శ్ర్తాన దేశంలో తెలుగు సాహిత్యం విరామంగా ప్రచారం చేస్తూవున్నట్టు బోధపడుతూవున్నది. పైగా, ఆంధ్రసంబంధమైన పుస్తక అభిపండితుని మహారాజు వారికి అంకితంగా భావంలో మరా ప్రతిపత్తి చర్చిలు తెలుపుతున్నవి వివక్షీత మతి గ్రంథాలు దాదాపు తెలుగులో ప్రాయబడ్డవి. తన్నతిక్తాంతమైయున్న బవనేశ్వరుని కోలాటి వివేక ప్రచార విషె తచ్చినట్లు కన్నడముల్లోనివి రాశేగ. అంటు బం.శిక్యుడూ నన్ను చెప్తే

కొన్నయేండ్లలో, గాలివి కర్ణాటకలోయున్న వాడు—తిప్పు సుల్తాను మనా—ఉన్నవాసేరాల్లో ఉప దూ కిట్టా ఇచ్చినా గ్రంథరచన ప్రస్తావము ఇచ్చేటప్పుటిః తెలుగువి చక్క శ్రీ భాష్యము విచ్చినాగా శ్రీ కృష్ణదేవరాయలు కృతి కర్తలుగా అయినా తెలుగుకే ఎంతటి ప్రాశస్త్యం ఇచ్చి ఆదరించాడు అదెంతగానే ఈ కృష్ణరాజ మహారాజ కంఠీరవుడు ఆంధ్రాన్ని ఎక్కువగా అభిమానించినట్లు కనబడుతున్నది అంతే కాదు విచారం కృష్ణప్ప నాయకుల కన్నడుడే అయినా వారు తెలుగులో వరలు, నశిస్తు పాలే గొప్పసంగీత విద్వాంసులుగా పైగానూ మహారాజా ప్రాపకంలో వెలసిన అయినారు ఆయా సంస్థానాలు పురస్కరించుకొని మా — నన్నవారిని ఆంధ్రులే తోలినుండి ప్రోత్సాహించి, లిపికి ఎనో, తక్కిన గ్రంథాలన్ని (తమ తెలుగుభాషయందే) ఉపచ్చిస్తున్న ఇది విషయంతరం.

గ్రంథాంతంలో ఈ క్రింది వాక్యాలు కనబడుతున్నవి —

"శ్రీమత్సురవ సరణీమండల పుండరీక ప్రస్తాయమాన కర్ణాటకదేశ మహా విద్యావిశాల విశ్వత శైశవ ధీకలాయమాన శ్రీ మన్మహీసూర పురవరాధీశ్వర రాజాధిరాజ రాజమార్తాండ ధర్మపత్ని రత్న కెంప నంజాంబికా గర్భ సుధాంబుధి సుధారాయమాన శ్రీ కృష్ణరాజ మహారాజ కంఠీరవ నగాలచే రచితమైన ఈ కల్పరంబులు ౧౭౭౪ కి పరియుండిన శక సంవత్సరము కార్తీకశుద్ధ ౧౦ గురువారంబున లోకోపకారార్థంబుగా వివరించబడినది

ఇవ్వటుగానే చేరిన తిరువటీశ్వరుని కోటలో మహిళలారత్న గర్భ శిల్పశాల ముద్రాక్షరాలు అధిపతిచేత కం కృష్ణరాజాచారి అచ్చువేసి ఇంకులు తీర్చి ఉంచారు

ఈ మాటలనుబట్టి—ఇది కర్ణాటక రంగనాథ ముద్రాక్షరాలలో ౧౭౮౪ లో ముద్రితం అయినా శ్రీ కృష్ణరాజమహారాజ కంఠీరవునిచే ౧౭౭౪ లోనే విరచితమయినదని తెలుస్తున్నది అనగా, రచనాకాలం ముద్రణాని 10 యేండ్ల అనంతరం ఉండేదని స్పష్టమవుతున్నది. పైగా, రచనాలన్నీ ఈ స్వరాక్షరాంగిలో ముద్రించుట తప్పదే శిల్పాలయమాత్రం ఈ కళారత్న గర్భ శిల్పశాల

ముద్రాక్షరశాలలో బద్ధి తీర్చబడింపని విశదమవు తున్నది. ప్రతిచతురంగ దర్శకంలోను అత్యంత ప్రముఖ్యమైన రంగులలో వేయబడినట్లు— ఆ క్రీడలోని ఆత్యంతికులను విస్పష్టంగా తెలిపేందుకవి ఎక్కువగా తోడ్పడుతున్నవి. పరదేశాల స్వదేశ అభ్యంతర క్రీడలు (Indoor Games) చదరంగ మువంటివి, చిరకాలంనుండి మిక్కిలి ఉత్సాహం కలిగించే దేశీయక్రీడలు హాయిగా మలచినారు. అన్యదేశీయానుకరణంవల్ల ఆర్థికంగాను, సాంఘిక గాను, జాతీయంగాను మనవారి వ్యాయామరంగం శీలం పెద్దఎత్తు కొంపమునిగే దనంగా తయారు కావడం కోసం అన్ని కళలతోపాటు ఈ క్రీడా కళనుకూడా పునరుద్ధరించవలసి ఉన్న మన కర్తవ్యం.

కాన—ఈ సంఖ్యారత్నాకర చతురంగ సార సర్వస్వాలను—ఎవరయినా తెలుగులోకి తేవడానికి పూనుకుంటే—సంగ్రహంలోని ముద్రణపేర విశోధ్యక్రమ పద్ధతిలో మకుటాయమానమనిన్నీ విరామసమయాల్లో మహారాజుల మొదలు పేదల వరకు—ఎల్లరకు ఆనందదాయకమనిన్నీ—బుద్ధికి పదునిచ్చే ఉత్కృష్ట వినోదకారి అనిన్నీ, ప్రఖ్యాతిపొందిన యీ చతురంగపు బాట ఇంపాదకమైన ఆటిపోతాకోని తీరింతవానికి ఆధారం కలగడమేకాకుండా, సంఖ్యారత్నాకరం కూడా మనసారస్వతంలోని ఒక అనర్ఘరత్నంగా ప్రకాశింపగలదని నా ఆశయం.

కృష్ణాతీర శిలాలయములు విష్ణుకుండినులవే

శ్రీ మాజేటి ప్రసాదరావు

ఉండవల్లి, మొగల్రాజపురం, భైరవకోన మొదలైన శిలాలయాలన్నీ కృష్ణాతీరమందున్నవి. మొదటిది గుంటూరుజిల్లాలోను, చివరి రెండు కృష్ణాజిల్లాలోను యున్నవి.

క్రీ. శ. మూడవ శతాబ్దము ప్రారంభమునకుపూర్వ దక్షిణ హిందూదేశమందు శాతవాహన రాజులు ఏలుబడి పరిపాలన ముగించినది. వారి తరువాత ఆంధ్ర దేశమును చూటులు, అభీరులు, ఇక్ష్వాకులు, పల్లవులు మొదలగువారు ఛిన్నాభిన్నముచేసి స్వతంత్ర పరిపాలన సాగించియున్నారు. వీరి తరువాత ఆంధ్రదేశమును పరిపాలించినవారు శాలంకాయనులు. వీరి తరువాత విష్ణుకుండినులు. వీరి పరిపాలన దాదాపు క్రీ. శ. 4వ శతాబ్దము ప్రారంభమునుండి క్రీ. శ. 6వ శతాబ్దము వరకు సాగియున్నది.

శ్రీ డూబ్రియేల్ (Dubriel) మహాశయుడు కూడ వీరు పైకాలమందే యాంధ్రదేశమును పరిపాలించినారనియు, వీరు లలితకళలను ఎక్కువగా పోషించినారనియు, వైదిక మతాన్ని కూడా ఆదరించారనియు తెలియుచున్నదనియు వ్రాసియున్నారు.

ఉండవల్లి, భైరవకోన, మొగల్రాజపురం మొదలగు శిలాలయాల నిర్మాణం, అలంకరణ మొదలగు వానిని పరిశీలించినయెడల యీ క్రింది అంశము లగుపించును.

1 ఈ దేవాలయములన్నియు పర్వతములు తొలిచి చెక్కబడినవి.

2. ఈ దేవాలయములలో ముందు మంటపములు (Halls) చతురస్రాకారపు స్తంభాలపై ఆధారపడి యుండును

3 మందిరద్వారము లన్నిటి కిరుప్రక్కల ద్వారపాలకుల విగ్రహములు శిల్పంలో చెక్కబడి యుండును

4. ఈ ద్వారపాలకుల బొమ్మలు జుట్టుముడి తోను, తలమీద రెండు కొమ్ములతోను, విచిత్రాలంకరణలతో ఉంటాయి

5. స్తంభములు చెక్కబడినట్టు, వానిమీద చెక్కబడిన లతలు, పద్మములు.

అన్నిటికన్న ఎక్కువగా ఈ దేవాలయములందు కానవచ్చు ముఖ్యలక్షణములు రెండు గలవు 1 ఈ దేవాలయా లన్నిటియందు చెక్కబడియున్న 'పూలకుండి' బొమ్మలు స్తంభాలయొక్క అడుగుభాగమందు ఒక పూలకుండిబొమ్మ, దానినుండి పుష్పములు బయటకు వచ్చుచున్నట్లు చెక్కబడియున్నవి Flowers in the vase) 2. దేవాలయ మంటపము) అడుగుభాగమున గోడలమీద పంజా పైకెత్తి, తోకలు పైకిలేపియున్న సింహపు బొమ్మలు.

ముఖ్యముగా పై రెండు విషయములు పరిశీలించిన యెడల ఈ శిలాలయములు విష్ణుకుండిన నిర్మితములే అను

టలో సందేహ ముండరాదు. కారణమేమన విష్ణుకుండినుల శాసనములందు మనకు 'శ్రీపర్వత' ముద్రను గాంచగలము. ఈ విష్ణుకుండినులు పరిపాలించిన ప్రాంతమందు దొరకిన నాణెములమీద కూడ ఒక వైపు పూలకుండీ బొమ్మ, రెండవవైపున సింహము తల పైకి ఎత్తి ముందు కాలు పైకి లేచియున్న సింహపు బొమ్మ కాంచగలము. ఈ నాణెములు బంగారు, వెండి లోహముతో చేయబడియున్నవి. ఈ నాణెములను ఎక్కువగా ఉత్తర సర్కారు జిల్లాలలో కమీషనరుగా పనిచేసిన సర్ వాల్టర్ ఇలియాట్ (Sir Walter Ell ot) సంపాదించెను.

సర్ వాల్టర్ ఇలియాట్, ప్రొఫెసర్ రాప్సన్ మొదలగువారు ఆ నాణెములు పల్లవరాజులకు చెందిన వని తప్పుగా సిద్ధాంతీకరించియున్నారు. వారి సిద్ధాంతములు తప్పుగా పేర్కొనడానికి తగినంత ఆధారము కలదు 1 ఈ నాణెములమీద నున్న సింహము పూలకుండీ, శంఖము మొదలగు ముద్రలన్నియు ఈ శిలాలయములకు సంబంధించినవై యున్నవి 2 విష్ణుకుండిన రాజుల శాసనములమీద శ్రీపర్వతముద్రలు ఉన్నవి 3 వీరు ఈ సిద్ధాంతము చేసియున్న కాలమునకు విష్ణుకుండినులను రాజవంశము ఆంధ్రదేశమును పరిపాలించినదని విషయము చరిత్రకారులకు తెలిసియుండలేదు. 4 ఈ నాణెములు ఎక్కువగా విష్ణుకుండినులు పరిపాలించిన ఉత్తరసర్కారు జిల్లాలయందే లభించినవి

పై సూచించిన కారణములయందు ముఖ్యముగా గమనింపదగినవిషయము వారు ఈ నిర్ణయము చేసిన కాలమునాటికి ఆంధ్రదేశమును పాలించిన రాజుల వంశక్రమము నిర్ణయింపబడి యుండలేదు. మరియొక కారణ మేమనగా వీరికి లభించిన నాణెములయందు ఒక నాణెముమీద పూలకుండీ, సింహము ముద్రలేకాక, 'శ్రీపర్వత' యను అక్షరములుకూడ నున్నవి. విష్ణుకుండినరాజులు "శ్రీపర్వతస్వామి"ని ఆరాధించియున్నారని తెలియుచున్నది.

ఉండవల్లి గుహాలయందు ఒక గోడమీద రెండు మాటలలో 7 అక్షరముల పేరు ఒకటి చెక్కబడియున్నది. ఆ అక్షరములు "శ్రీ ఉత్పత్తి పిడుగు" అను పేరు సుందరి కాలంలో కానవచ్చుచున్నది. ఇంకొక విచిత్ర మేమనగా ఈ పేరు విజయవాడ ఇంద్రకీలాద్రి పర్వతముపైనున్న "అక్కన్న—మాదన్న" గుహాలయ ద్వితీయ క్రీడాకుండునం స్తంభములపైన (Supporting walls) మీదకూడనున్నది. ఈ విషయము ఆర్కియాలజికల్ డిపార్టుమెంటు (Archaeological Department) వారు కూడా గుర్తించినట్లు కనబడుటలేదు.*

పై సూచించిన వాస్తవములను పరిశీలించిన యెడల ఈ శిలాలయములు లేక గుహలు ఎక్కువగా అవతరించిన విష్ణుకుండిన రాజవంశీయులే నిర్మించిరని యెందురనియనుటలో సందేహ మణుమాత్రయులేదు

---

* ఈ పేరు ఈ గుహాలు నిర్మించిన, నిర్మింప జేసినవారిలో ఎవరిదో తెలియదు.

గ్రంథ విమర్శనము

శ్రీ శాంతి సామ్రాట్టు అశోక చరిత్రము

శ్రీ కల్లూరి వేంకటనారాయణరావు ప్రతులకు శ్రీ కె. ఆర్. కృష్ణశర్మ, రైల్వే స్టేషన్ దగ్గర, అనంతపురం. వెల 5 రూపాయలు

శ్రీ కల్లూరి వేంకటనారాయణరావుగారు 'ఆంధ్ర వాఙ్మయ సంగ్రహ చరిత్ర' రచించిన 'విద్యావేది' గా ఆంధ్ర పాఠకలోకానికి చిరపరిచితులు. వీరి ప్రస్తుత కావ్యం 'శోధార్హ' అనే కథని మాధుర్యంతో రచించారు.

ఇది సుమారు 14 వందల పద్యాలతో సప్త కాండాత్మకంగా రచించిన ఉద్గ్రంథం. కథాగమనానికి అనుకూలంగా రచయిత కాండాలన్నీ తిరిగి చిన్న చిన్న 'ధార' లుగా విభజించుకొన్నారు.

అశోక చక్రవర్తి కళింగానంతర శాంతి సందేశము ఈ కావ్యం పరమలక్ష్యం. అయితే 'శాంతి సామ్రాట్టు అశోక చరిత్రము' అని ఈ కావ్యానికి పేరు పెట్టినందువల్ల దీనిలో అశోక చరిత్ర, ఆ చక్రవర్తి బాల్యంనించీ వర్ణించడం కొంతవరకు సమంజసం కావచ్చును.

కథా గమనం చూస్తే ఆ చక్రవర్తి తాత ధర్మోద్ధరణకాలంనాటికి, చాణక్య నీతికి ఉపాంగంగా వర్ణించినప్పటికీ ఈ కథాగమనము సాహిత్యం విస్తృత కలిగి దీనికి అశోకుని బాల్యకథలు, వివాహాది కథలు ఈ కావ్యలక్ష్యంతో అంతగా పొసగ లేదు, అంగాంగి భావం గాని లేదు.

పైగా ఈ కావ్యం అశోకచక్రవర్తి చరిత్ర కాక, అతని జనకుడు బిందుసారుని చరిత్రతోనూ, దానికి పూర్వం మౌర్యచక్రవర్తుల సంగ్రహచరిత్రతోను ప్రారంభం అవుతుంది. ఇంకా దీనికిపూర్వం ఈ కావ్యకర్తలకు చాందిగా, కవి ఈ అశోకచరిత్ర అంతా వేదాంగాలకు సముచితమైన మహోదాత్త భావములను వాటిలో విలసింపజేశారు. కవి ఈ కావ్యం అంతా చాలా ప్రౌఢంగా రచించారు.

ఈ కావ్యంలో తృతీయ కాండంలోగాని అశోకుడు ప్రవేశించడు. కళింగయుద్ధము, అశోకుని వైరాగ్యము, మొదలయినవన్నీ షష్ఠ కాండంలో వస్తాయి.

కావ్య లక్ష్యదృష్ట్యా, కథా కథనదృష్ట్యా పరిశీలిస్తే కళింగ యుద్ధానికి పూర్వం జరిగిన అశోక చరిత్ర గాథలన్నీ ఈ కావ్యానికి అప్రస్తుతంగా పరిణమించాయని కేవలం అశోకచరిత్ర వర్ణనకే ఈ కావ్యానికి పరమలక్ష్యమని అనుకొన్నా, మొదటి మూడుకాండాలుగాక ఈ కావ్యానికి కేవలం ప్రాగ్భూతంగానే కనిపిస్తున్నది.

కళింగ యుద్ధానికి పూర్వరంగంతో ఈ కావ్యం ప్రారంభించితే దీని కథారచనలో చక్కని సంక్షిప్తత, అంగాంగి భావము అమరి ఉండేది.

ఈ కావ్యరచన అంతా సుసంపన్నమయిన సాంప్రదాయక శైలిలో చక్కని ధారాశుద్ధితో ప్రశస్యంగా సాగిపోయింది.

ఈ క్రింది పద్యాలనుబట్టి వీరి రచనా శక్తి, కవితా పటిమ గుర్తించవచ్చును. ఇవి ద్వితీయ కాండంలో బిందుసారుని సుభద్రాంగి ప్రథమ సమాగమ ఘట్టంలోని పద్యాలు.

'అప్పటినీ పవిత్రముఖ
పద్మము విప్రకుమారి యానవం
పకుంతొలిచె బిందుమాల్
మానిని నొక్క తేజాపహాస్త్రము
దృష్టి నీయ పుంఖిత
ధారణ తీవ్రత, సుప్రయోగ దృ
ష్టి ప్రమదప్ప జూచి, యధికంబుగ
నవ్వెనందు తెల్లరన్'

'పరిచర కోటులయల్ చెని
తోఁట భూజాలమూల సుందరరమణిన్
అది వద్ద లీల వనా
త్తర, విరసంధాన కార్య తత్పరు తరుణీన్'

'విభుని నోక దనకరముల్
మూపుల గన్గొని మ దీన నోర్పులయు, రమల్
తాపిల గంపెము, తొక్క మ
మూపున తా తివముకంటు యందుటులరసల్'

'శాస్త్రి'

గ్రంథ విమర్శనము

సూ క్తి ని ధి

శ్రీ విన్నకోట సుబ్బారాయశాస్త్రి వెల 1-8-0 ప్రతులకు రచయిత, బ్రాడీపేట, గుంటూరు 2.

'నీతిలీల' 'భావలీల' అని ఈ పద్యకావ్యం రెండు భాగాలు. మళ్ళీ నీతిలీలలో రెండాశ్వాసాలు, భావలీలలో రెండాశ్వాసాలు ఉన్నాయి.

నీతిలీలలో ప్రథమాశ్వాసంలోని పద్యాలన్నీ ప్రాచీన సంస్కృత సూక్తులకు అనువాదాలు. రెండవ భాగంలోని పద్యాలన్నీ కవిస్వకపోల కల్పితాలు.

ఈ భావలీలలో మొదటి ఆశ్వాసం సంస్కృతకవి నాగానంద రచనకు ఆంధ్రానువాదము. ఈ నాటకం... భావానికి ... ఇతని ... ఉంటుంది. అయితే కొంత ఆలోచిస్తే ఆ భావం సుభంగా గోచరిస్తుంది. వివాదిని ఈ శ్లోకాలను ప్రహేళికలన్నా అనవచ్చును. ఈ క్రింది అనువాదాన్ని బట్టి వీటి స్వభావము గ్రహించవచ్చును.

> "అలుకల విడ్తు చేయుల ఫుల్ల
> టమ్ములన్ 5వది చ్రిరి తో ...
> దలచుమ ...
> ... మునవ్వది ముంట ...
> ... డయుయుంప, దప్పిగొని
> ...
> ...
> ... "

ఇక్కడ ... నాయకుడు మధ్యాహ్నం వేళ దప్పిగొని నీళ్ళు లేని ఒక సరోవరం సమీపించాడు. నీళ్ళు మిగిలి పోయినా ... ఉన్నాడు ... ఇది చదవగానే నీళ్ళు లేక దప్పిగొని అప్పటికి ... పంకం ... ఉండ ... సంశయం కలుగుతుంది. ... అతడు ముదనాతుడు. ... ఆ ... అని ... కుంది నీళ్ళు త్రాగలేదు ... అని ... ఇదే దీనిలో భావం!

నాకం ... శ్లోకాల ... అంతా ... గా సాగిపోతుంది. ... శైలిలో అక్కడక్కడ మాల ... కూడా ... ఈ కృతి ... ఈ కవి స్వకపోలకల్పితంగా ... రచనకూడా ... సాగింది:

> "... వీటి ... గలగల వరిగ నడిచి
> ...
> ...
> ... "

ప్రాచీన నీతిసూక్తులకు ఈ కవి చేసిన అను వాదంకూడా పరిశీలించదగినదే:

> "... దంపతులు ...
> తిలు, ... ధూ
> ములు దధి ...
> ... "

స్వకపోలకల్పితంగా ఈ కవి రచించిన నీతుల ప్రాచీన కవుల నీతులతో తులతూగుతున్నది:

> "...
> విగురు తోపు గంటి ...
> ...
> ... లేదు! ... !"

శ్రీ విన్నకోట సుబ్బారాయశాస్త్రిగారి 'సూక్తినిధి' కవితాభిమానులందరు పరిశీలించవలసినది 'శాస్త్రి'

విజ్ఞాన యాత్ర కుటీర పరిశ్రమలు

శ్రీ ... సత్యనారాయణ శాస్త్రి ప్రతు లకు ... సత్యవీర వెంకటేశ్వరరావు ... నారాయణ వీధి గాంధీనగరం ... వల ... దొరుకును

ఆంధ్రదేశంలో కుటీర పరిశ్రమలను గురించి విజ్ఞాన యాత్ర ధోరణిలో వ్రాసిన చిన్న గ్రంథం ఇది. ... గ్రంథకర్త దీనికి 'విజ్ఞానయాత్ర కుటీర పరిశ్రమలు' అని పేరు పెట్టారు. దీనికి 1957 ...

ఆరంభంలో సాహిత్య గ్రంథాల కోటలో భారత ప్రభుత్వం బహుమతి లభించింది

ఇందులో గ్రంథకర్త పాలకొల్లు నరసాపురం ప్రాంతాలలో అల్లికలను గురించి, ఏలూరు తివాచీ నేతను గురించి, కొండపల్లి బొమ్మలు, బందరు కలంకారీ అద్దకాలు మొదలైన ఆంధ్రదేశంలోని ప్రసిద్ధ మయిన కొన్ని కుటీర పరిశ్రమలను గురించి సంగ్రహంగా వివరించారు. అయితే కుటీరపరిశ్రమల వివరణలో చేర్చిన ఛాయాచిత్రాలు ఆయా పరిశ్రమల స్వరూప స్వభావాలు అవగాహన చేసుకోవడానికి బాగా సహకరిస్తున్నాయి.

శ్రీ సత్యనారాయణగారి గ్రంథంలో వివరాల లోను, ఇతర శాస్త్రాలలోను ప్రసిద్ధికెక్కిన మన ఆంధ్రదేశపు కుటీర పరిశ్రమలను గురించి మాత్రమే సంగ్రహంగా వివరించారు.

ఈ గ్రంథం ముగించగానే అంతగా ప్రసిద్ధి పొందని కుటీరపరిశ్రమ లెన్నెన్నో మన గ్రామసీమలలో ఛాయాసహాలో ఉన్నాయని స్ఫురిస్తుంది. కొబ్బరి పీచు మొదలైనవి చేసి తాళ్లు తయారుచేయడం ఈ జాతి పరిశ్రమలకిందికే వస్తుంది. ఇలాగే అనేక గ్రామా లలో కంచు పాత్రలు పోతపోస్తారు, ఇత్తడిపాత్ర లు తయారుచేసే కుటీరపారిశ్రామికులు, ఇంకా ఇతర కుటీర పారిశ్రామికులు ఎందరెందరో ఉన్నారు.

ఈ పారిశ్రామికుల ఆర్థికమయిన స్థితిగతులు వారికి కావలసిన ముడిసరుకు సరఫరా, రవాణా సౌకర్యాల ఏర్పాట్లు మొదలైనవి వ్యాపకంగా ఏర్పాటు చెయ్యగలిగిన అవసరం చాలా ఉన్నది. ఇటువంటి కుటీర పారిశ్రామికులందరూ కొద్దో గొప్పో ప్రతిపత్తి లోను నడిపిస్తున్నారు. ఆయా పరిశ్రమలలో కొన్ని ప్రత్యేకంగా పేరు ప్రసిద్ధివచ్చి ఉండకపోవచ్చును. ప్రసిద్ధిపొందిన కుటీర పారిశ్రామికుల సంఖ్యకన్న కీర్తి సంఖ్య పెద్ద ప్రసిద్ధిపొందనివారి పరిస్థితులే అంతం తగా ఉన్నప్పటికీ చిరునామా తెలియ చెప్పు కోలేకపోతున్నారు.

ఈ గ్రంథంలో సమగ్రంగా అనేకాది వస్తు వ్యాపారాలతో ఆంధ్రదేశపు కుటీరపరిశ్రమలను గురించి చెప్పించి ఉంటే ఈ పుస్తకం మరింత ఉప యుక్తంగా ఉండేది. ఏది ఏమైనా మన దేశంలో బాగా ప్రసిద్ధికెక్కిన కుటీరపరిశ్రమలనుగూర్చి సంగ్రహంగా పరిచయం సంపాదించుకోడానికి మాత్రమే ఈ చిన్న గ్రంథం ఉపయోగించగలదు. 'శాస్త్రి'

ప్రణతి

శ్రీ కవిరాజమూర్తి ప్రచురణ ప్రజాసాహిత్య పరిషత్తు, ఛావ్యం తెనాలి. వెల ఒక రూపాయి.

ఇది ఎరిమేశ్వరుని గూర్చి స్వేచ్ఛా పద్య ఛందస్సులో రచించిన కావ్యం. విస్తృతమైన భావా లతో వరకంగా సాగిన రచన ఈ కావ్యంలో అంతటా ప్రతిధ్వనిస్తున్నది.

"అమావాస్య నిశిలో
జడులుల సవ్యడిలేని
ధిక్కరించి శ్వాసనాళంలో
ప్రాణే దహించనలె
మృత్యువు ఆగమనంలో
బెదరి పోయిందని
నా లోనే ఇమిడిఉన్న
పరిరూప పు దానవుండు
నీ ఉనికి మూసె నీకు
నీ మరణం విముక్తినిడు"

శ్రీ కృష్ణదేవరాయలు

శ్రీ వి. రామ్మూర్తి పంతులు, జయహింద్ పోలంకి బుక్ సెంటర్, మచిలీపట్టణం వెల రూపాయి.

ప్రాచీన సంప్రదాయ ధోరణిలో గద్య పద్యాత్మకంగా రచించిన రూపకం అక్కడక్కడ రచయిత ఈ రూపకంలో పాటలుకూడా చేర్చారు.

వీరాంబ

శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు, పెదకళ్లేపల్లి వెల: అర్ధరూపాయి

అయోధ్యలో గ్రామదేవత చరిత్రను గురించి ప్రజలలో అనుశ్రుతంగా వినవస్తున్న గాథతో రచించిన గద్యరచన రచయిత ఈ చరిత్ర అంతా ఒక కథగా సులభశైలిలో రచించారు.

Printed & Published For Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras—1. Editor. S. Sambhu Prasad.